సంపుటము–XXV
సమావేశము–XIII - 14వ శాసన సభ
నంబరు. 2

వెల : రూ. 24–00
06 ఫిబ్రవరి, 2019
బుధవారం (నాల్గవ రోజు)
(శక సంవత్సరము–1940
మాఘం – 2)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 9.00ని.)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు–సమాధానాలు	....	01–47
3.	సంతాప ప్రతిపాదన	....	47–47
4.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	47–48
5.	ప్రజా పద్దుల సమితి నివేదిక సభకు సమర్పణ	....	48–48
6.	ప్రభుత్వ బిల్లులు సభలో ప్రవేశపెట్టుట	....	49–52
	1. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2019 2. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2019 3. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT)BILL, 2019 4. THE ANDHRA PRADESH BACKWARD CLASSES SUB-PLAN (PLANNING, ALLOCATION AND UTILISATION OF FINANCIAL RESOURCES) BILL, 2019 5. THE ANDHRA PRADESH ECONOMICALLY WEAKER SECTIONS OF CITIZENS (RESERVATION OF SEATS IN EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENT OR POSTS IN THE PUBLIC SERVICES UNDER THE STATE FOR KAPUS) BILL, 2019 6. THE ANDHRA PRADESH ECONOMICALLY WEAKER SECTIONS OTHER THAN KAPUS (RESERVATION OF SEATS IN THE EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENTS OR POSTS IN THE PUBLIC SERVICES UNDER THE STATE) BILL, 2019		
7.	జీరో అవర్ (శూన్యగంట)	....	52–60
8.	గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ	....	61–105
9.	గవర్నర్ గారి ప్రసంగంపై గౌ. ముఖ్యమంత్రిగారిచే సమాధానం	....	105–145
10.	ప్రభుత్వ తీర్మానం ప్రవేశం, చర్చ మరియు సభచే ఆమోదం (మతమార్పిడి చేసుకున్న షెడ్యూల్డు కులాల క్రిస్టియన్లకు, ఇతర షెడ్యూల్డు కులాలవారితో సమాన హోదాకు అవసరమైన రాజ్యాంగ సవరణకై భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం)	....	145–151

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
11.	ప్రభుత్వ బిల్లులపై చర్చ మరియు ఆమోదం	....	152-184

1. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT) BILL, 2019 (L.A, BILL NO. 10 OF 2019)
2. DAMODARAM SANJIVAYYA NATIONAL LAW UNIVERSITY (AMENDMENT) BILL, 2019 (L.A, BILL NO. 1 OF 2019)
3. THE ANDHRA PRADESH STATE COUNCIL FOR PHYSIOTHERAPY BILL, 2019 (L.A. BILL NO.2 OF 2019)
4. THE ANDHRA PRADESH SRI SIMHACHALAM VARAHA LAKSHMI NARASIMHA SWAMY DEVASTANAM PANCHAGRAMALU (REGULARISATION OF OCCUPATIONS OF HOUSES AND HOUSE SITES) BILL, 2019 (L.A. BILL NO. 3 OF 2019)
5. THE ANDHRA PRADESH DOTTED LANDS (UPDATION IN RE-SETTLEMENT REGISTER (AMENDMENT) BILL, 2019
6. THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) (AMENDMENT) BILL, 2019
7. SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES UNIVERSITY (AMENDMENT) BILL, 2019
8. THE FACTORIES (ANDHRA PRADESH AMENDMENT) BILL, 2019
9. THE INDUSTRIAL DISPUTES (ANDHRA PRADESH AMENDMENT) BILL, 2019
10. THE LABOUR LAWS (ANDHRA PRADESH AMENDMENT FOR COMPUNDING OF OFFENCES) BILL, 2019
11. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2019
12. THE ANDHRA PRADESH INTELLIGENT GLOBAL HUB FOR DIGITAL PEDAGOGIES BILL, 2019

12.	సభ వాయిదా (సాయంత్రం గం. 5.21 ని. లకు)	....	184-184

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం,తేది : 06, ఫిబ్రవరి 2019

***

(సభ ఉదయం ఉదయం 09.00 గం. లకు ప్రారంభం అయింది.

గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

మిష్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్, ప్రశ్న నంబరు 4235 (1) Minister for Civil Supplies.

ప్రశ్న నంబరు 4235 (1)

సర్వశ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి
కాకాని గోవర్ధన రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కౌలు రైతులందరూ రూ.1.00 లక్ష వరకు వడ్డీలేని రుణాలకు అర్హులనే విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తించిన కౌలు రైతుల సంఖ్య ఎంత : వారికి రుణ అర్హత కార్డులను జారీ చేయడమయిందా ?

ఇ) రుణ అర్హత కార్డులున్న కౌలు రైతులందరికి రణాలను మంజూరు చేయడమయిందా, లేనట్లయితే అందుకు గల కారణాలు ఏమిటి ?

వ్యవసాయ శాఖ మంత్రి గారి తరఫున పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి సమాధానం :

అ) లేదండీ. రూ.1.00 లక్ష వరకు రుణాలను వినియోగించుకొని నిర్ధిష్ట సమయం లోపు తిరిగి చెల్లించిన (గరిష్టంగా ఒక సంవత్సరం లోపు) రైతులందరికి వడ్డీలేని రుణాలను కొనసాగిస్తూ 22-11-2011 తేదీ

గల వ్యవసాయ మరియు సహకార (ఎఫ్.పి II) శాఖ, జి.ఓ.ఎంఎస్. నం.270 లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ) రాష్ట్రంలో " మౌఖిక కౌలు ప్రాతిపదిక " పై దాదాపు 15.36 లక్షల మంది రైతులు భూములను సాగు చేస్తున్నారు. కౌలు రైతులకు రెవెన్యూ శాఖ రుణ అర్హతా కార్డులను (ఎల్ఇసిలు) జారీ చేస్తున్నది. 2018-19 సంవత్సర కాలంలో 5,68,465 ఎల్ఇసిలను జారీ చేయాలని రెవెన్యూ శాఖ లక్ష్యంగా చేసుకొంది. నేటి వరకు రెవెన్యూ శాఖ 5,13,224 ఎల్ఇసిలను జారీ చేసింది.

ఇ) 2018-19 సంవత్సర కాలంలో, నేటి వరకు 2,62,217 మంది ఎల్ఇసి కార్డుదారులకు రుణాలను పంపిణీ చేయడమయింది. ఎల్ఇసి కార్డుదారులు బ్యాంకులను సంప్రదించిన చోట, అర్హులైన ఎల్ఇసి కార్డుదారుల (కౌలుదారులు) కు బ్యాంకర్లు పంట రుణాలను జారీ చేస్తున్నారు. పంట రుణాల క్రింద ఎల్ఇసి కార్డుదారులకు మంజూరు చేసిన కాలాతీత బకాయిలు అధికంగా ఉండటం రుణాల మంజూరులో పురోగతి మందకోడిగా ఉండటానికి ఒక కారణంగా ఉన్నది. కొన్ని కేసులలో, అదే సర్వే నెంబరుపై కౌలు రైతుల కంటే చాలా ముందుగానే యాజమాన్య రైతులు ఇప్పటికే పంట రుణాలను వినియోగించుకొంటున్నారు.

మిష్టర్ స్పీకర్ : ప్రశ్న నంబరు 4205 (2)

ప్రశ్న నం.4205 (2)

సభ్యులు

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కడప జిల్లాలో స్టీల్ ప్లాంటును ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ వెంకట సుజయ కృష్ణ రంగారావు) గారి సమాధానం :

అ) అవునండీ

ఆ) స్టీల్ ప్లాంట్ (స్టీల్ ప్లాంట్ ఎస్.పి.వి) అంటే రాయలసీమ స్టీల్ కార్పోరేషను లిమిటెడును ఏర్పాటు చేసేందుకోసం, మరియు గనుల త్రవ్వకం పనిని చేపట్టేందుకోసం స్టీల్ ప్లాంటుకు ఇనుప ఖనిజాన్ని సరఫరా చేసేందుకు రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎపిఎండిసి (మైనింగ్ ఎస్పివి) మధ్య జేవిని రూపొందించేందు కోసం ప్రభుత్వం నూటికి నూరు శాతం రాష్ట్రం సొంత కంపెనీని ఏర్పాటు చేసింది, అంతేగాక రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కోసం ఒక కొత్త పోస్టును ఏర్పాటు చేసేందుక ఉత్తర్వులు జారీ చేయడమయింది. తదానుసారంగా రూ.2కోట్ల అధీకృత మరియు చెల్లించిన మూలధనంతో రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సి & ఎండి) గా శ్రీ పి.మధుసూధన్‌ను నియమించటమయింది. గౌరవ ముఖ్యమంత్రి 27-12-2018 తేదీన వైఎస్ఆర్ కడప జిల్లాలోని మైలవరం (మండలం) ఎం. కంబాలదిన్నె గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. మెస్సర్స్ రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు మూలధన వాటాను చెల్లించేందు కోసం ప్రభుత్వం రూ. 2 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

మిస్టర్ స్పీకర్ : ఎస్.వి. మోహన్ రెడ్డి గారూ..

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి(కర్నూలు): అధ్యక్షా, "కడప ఉక్కు – రాయలసీమ హక్కు" అనే నినాదంతో రాయలసీమ వాసులందరూ కూడా కడప ఉక్కు గురించి చాలా ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన అంశంలో పొందుపరచి కూడా మోసం చేసి రాయలసీమ పారిశ్రామికంగా అభివృద్ధి చెందకుండా మోకాళ్లొడ్డే పరిస్థితి చేసినప్పటికీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రప్రభుత్వమే ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభిస్తుందని చెప్పడం అనేది నిజంగా రాయలసీమ వాసుల అదృష్టమే. భారతదేశంలో ఒక రాష్ట్రప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చి ప్రారంభించడం అనేది నాకు తెలిసీ ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమే ఈ నిర్ణయం తీసుకుంది. రాయలసీమ ప్రారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సి ఉంది. ముఖ్యంగా కడప జిల్లాల్లో పరిశ్రమలు చాలా తక్కువ. అనంతపూర్‌లో కియా కంపెనీ ఇప్పటికే ఏర్పడింది అలాగే కడప ఉక్కు కర్మాగారంతో కడప కర్నూలు జిల్లాలకు ఉపయోగకరంగా ఉంటుంది. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే కడప ఉక్కు కర్మాగారానికి భూమి పూజ జరిగింది, ఎప్పటిలోగా పనులు మొదలు పెట్టగలరు? ఆ కర్మాగారానికి కావల్సిన ముడి ఇనుము అందుకు గాను కావల్సిన గనులు కేటాయించే కార్యక్రమం ప్రభుత్వం

చేపట్టిందా? చేపట్టి ఉంటే ఏ ప్రాంతంలో ఆ గనులు తీసుకుని, కేటాయించబడి ఉందో తెలియజేయాల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేసి, రాయలసీమ వాసులకు అన్యాయం చేసి మళ్లా రాయలసీమ డిక్లరేషన్ అనిచెప్పి రాయలసీమ వాసులను రెచ్చగొట్టే విధంగా చేశారని ఈ శాసనసభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. బీజేపీ ప్రభుత్వం వారికి సిగ్గు వచ్చే లాగా చంద్రబాబు నాయుడు గారు ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభించినందుకు ఈ సభద్వారా రాయలసీమ ప్రజలందరి తరఫున చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు(విశాఖపట్టణం-ఉత్తరం) ః అధ్యక్షా, ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ భారతీయ జనతా పార్టీ మీద బురద చల్లడం తప్ప వాస్తవాలు మాత్రం బయటకు చెప్పడం లేదు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు తమ స్థానం నుండి లేచారు. రైల్వే జోన్ ఇచ్చారా అన్నారు.)

అధ్యక్షా, మనం కడప ఉక్కు కర్మాగారం గురించి మాట్లాడుతున్నాము. రామకృష్ణ బాబు గారు రైల్వే జోన్ గురించి మాట్లాడుతున్నారు. కడప స్టీల్‌ను, రైల్వే జోన్‌ను రెండింటినీ కలిపేయండి..

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎస్.వి. మోహన్ రెడ్డి తమ స్థానం నుండి లేచారు.)

ఎంత సేపు బురద చల్లడం, చల్లీచల్లీ అసలు చెప్పడానికి మనసు రానప్పటికీ కూడా.. ఈ విధంగా ప్రిపరేషన్ చేస్తున్నారు అధ్యక్షా, వాస్తవాలను తొక్కిపెట్టి అవాస్తవాలను ప్రజలలోకి తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ పైన బురద చల్లడమే కార్యక్రమంగా పెట్టుకున్నారని చెప్పి ప్రజలందరూ అనుకుంటున్నారు. అధ్యక్షా కడప స్టీల్ ప్లాంట్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అందుకు SAIL అనే అత్యున్నతమైన సంస్థకు Feasibility Report ఇవ్వమని చెప్పిన తరువాత, ఆ Report Technical గా suitable కాదు అని చెప్పినప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికారంతోటి కలిపి ఒక Special Task Force ఏ విధంగా చేస్తే, కడప ప్రజలకు ఆంధ్ర రాష్ట్రానికి మేలు జరుగుతుందో అని ఆలోచించి ఎట్టి పరిస్థితుల్లోనూ కడప స్టీల్ ప్లాంట్‌ను మనం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం

అపారమైన ప్రేమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద చూపిస్తోంది. భారతీయ జనతా పార్టీకి ఉండేది డెవలప్‌మెంట్. అంతే కానీ ఓట్లు గురించి కాదు అధ్యక్షా. భారతీయ జనతా పార్టీ ఉద్దేశ్యం ఎప్పుడు చూసినా కేవలం అభివృద్ధే. అటువంటిది MECHAN సంస్థకు ఇచ్చి Feasibility Report తయారు చేయడానికి టాస్క్‌ఫోర్స్ వేసినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇవ్వాల్సిన సమాచారాన్ని కూడా ఇవ్వనప్పటికీ కూడా Feasibility Report ఇద్దామని అనుకున్నప్పటికీ కూడా ఎందుకు Information ఇవ్వడం లేదు? ఎందుకు ఇవ్వడం లేదు అనుకుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం ఇవ్వక పోయినా మేమే పెట్టేస్తాము.. .ఆఖరకు మన వెలగపూడి రామకృష్ణ బాబు గారు రైల్వే జోన్ గురించి చెబుతున్నారు. ఏ మాత్రం ఆలస్యం చేసినా గౌరవ ముఖ్యమంత్రి గారు మేమే రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పేస్తారు అధ్యక్షా.

9.10 AM

ఆఖరికి ఏ స్థాయికి వెళ్తుందంటే, రైల్‌ని కూడా తయారుచేసి విశాఖపట్నం హెడ్‌క్వార్టర్స్‌గా రేపు వచ్చి గౌరవ ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు అధ్యక్షా. అన్నింటికీ పాలిటిక్స్. అరే, డెవలప్‌మెంట్ చేస్తామని చెప్పినప్పటికీ కూడా పాలటిక్స్‌తో కావాలని, సమాచారం ఇవ్వకుండా ఈవిధంగా చేయటం ఏవిధమైన న్యాయం అధ్యక్షా? ఇది చాలా చాలా ముఖ్యమైనది. సభ్యులకు, అందరికీ ఈ విషయం తెలిసే ఉండొచ్చు.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులచే అభ్యంతరం)

MR. SPEAKER: Now, tell me what is your supplement?

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: (చేతిలో ప్రెస్ రిపోర్టును పట్టుకుని) నా పాయింట్ చెబుతున్నాను. ఇది Government of India, Ministry of Steel ఒక ప్రత్యేకమైన "setting up of Steel Plant in YSR Kadapa District in Andhra Pradesh" అని చెప్పి తేది:27.12.2018న దానిమీద ప్రెస్ నోట్ కూడా రిలీజ్ చేసింది. దయచేసి నాకు రెండు నిమిషాలు సమయం ఇస్తే ఈ ప్రెస్ రిపోర్టు చదువుతాను. ప్రజలందరికీ తెలుస్తుంది.

MR. SPEAKER: No, Raju garu, రిపోర్టును మీరు చదవాల్సిన అవసరం లేదు. Put your question. మినిష్టరుగారు ఆన్సర్ చేశారు. మీరు క్వశ్చన్ అడగండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అట్లాగే అధ్యక్షా. మినిష్టరుగారు ఆన్సర్ చేశారు. కానీ ప్రజలందరికీ చెబుతున్నాను. దయచేసి ఈ ప్రెస్ రిపోర్టు చదవండి.

మిస్టర్ స్పీకర్: అవసరం లేదు.. నో..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: తేది:27.12.2018. అధ్యక్షా, ఇప్పుడు స్టీల్ ప్లాంటు, ఈ స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లో వారు అడిగిందేంటి? మీరు Zoological Survey చేసి availability of mines, availability of water, Resources అవన్నీ ఇమ్మని చెప్పినప్పటికీ కూడా, ఇవ్వకుండా.. డిలే చేస్తూ శంఖుస్థాపనకు ఒక కొబ్బరికాయ కొట్టేసి, పబ్లిసిటీ చేసి, wide publicity చేసి, ప్రజలకు అబ్బే, కడప స్టీల్ ప్లాంట్ మేమే సొంతంగా చేసేస్తాము, అంటే, కేంద్రప్రభుత్వ సహాయసహకారాలు లేకుండా కూడా..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వి. జోగీశ్వరరావు ఏమి మాట్లాడుతున్నారు అని అన్నారు)

నేను తెలుగే మాట్లాడుతున్నాను, నేను ఏమి మాట్లాడినా తెలుగే మాట్లాడతాను, వాస్తవాలే మాట్లాడతాం. మేం తెలుగు మాట్లాడినా మీకు అర్థం కానట్టు ఉంటారు. వాస్తవాలు మాట్లాడితే అవాస్తవాల కింద చిత్రీకరిస్తారు. అధ్యక్షా, కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎప్పుడూ, మీరు రిపోర్టు ఇమ్మని, సమాచారం ఇమ్మని ఎన్నిసార్లు అడిగినా సరే ఇవ్వకపోతే ఏమి చేస్తుంది అధ్యక్షా. అది చాలా అన్యాయం. కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి మీరు చేస్తున్న పని అధ్యక్షా.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వి. జోగీశ్వరరావు ఏమి మాట్లాడుతున్నారు అని, ఏమి నిధులు వస్తున్నాయి అని అన్నారు, అదే సమయంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ గారు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు. అదేసమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గుజరాత్‌కు ఓఎన్‌జీసీ ఎలా ఇచ్చారని అన్నారు.)

మిస్టర్ స్పీకర్: మీరు క్వశ్చన్ అడగండి రాజుగారూ. ఓకె, పల్లె రఘునాథరెడ్డిగారు. Be brief please.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(పుట్టపర్తి) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేజి నంబరు 70 లో షెడ్యూల్–13 లో, అత్యున్నతమైన చట్టసభల్లో కూడా కడపలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పి హామీ ఇచ్చారు. అదేసమయంలో మెకాన్ సంస్థ కూడా తమ ప్రాథమిక నివేదికలో కడపలో మౌలిక సదుపాయాలున్నాయి, భూమి ఉంది, నీళ్లు ఉన్నాయి, తగిన ముడిసరుకు ఉందని చెప్పి ప్రాథమిక నివేదిక ఇచ్చినప్పటికీ నాలుగు సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వం దానిమీద స్పందించని మాట వాస్తవమా కాదా?

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు సిగ్గు సిగ్గు అని అన్నారు)

రెండవది, కేంద్రప్రభుత్వం నిరాకరించినప్పటికీ ఆ కడప జిల్లా ప్రజల మీద అభిమానంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉక్కు ఫ్యాక్టరీకి శంఖుస్థాపన చేసినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదే సమయంలో మంత్రిగారిని అడుగుతున్నాము. ఈ ఉక్కు ఫ్యాక్టరీకి ఎన్ని వేల ఎకరాల భూమిని సేకరించారు, దానికి ఎన్ని టిఎంసీల నీళ్లు కావాలి, ఆ నీరు ఎక్కడినుంచి వస్తుంది, ఎంతమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయి, అదేవిధంగా ఎన్ని వేల కోట్లు దీనికి అవసరం ఉంటుంది, ఎన్ని రోజుల లోపల దీనిని పూర్తి చేస్తారు? ఎందుకంటే, ఇది విభజన చట్టంలో ఉండే హామీలలో, దాదాపు 19 అంశాలుంటే ఏ ఒక్కటి కూడా కేంద్రప్రభుత్వం స్పందించకపోతే, మన విష్ణుకుమార్‌రాజుగారు ఏవిధంగా స్పందిస్తున్నారో నాకైతే అర్థం కాలేదు గానీ, కళ్లకు కట్టినట్టు కనబడతోంది. మెకాన్ సంస్థ చెప్పింది. అప్పట్లో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ముడి సరకు లేకపోయినప్పటికీ విశాఖకు ఉక్కు ఇచ్చారు. కడప ఉక్కుకు అన్ని సదుపాయాలూ ఉన్నాయి. ఎందుకు ఇవ్వలేదో అనేది మనకు స్పష్టంగా అర్థమవుతోంది. కేంద్రప్రభుత్వం కక్ష గట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్రమైన ద్రోహం, అన్యాయం చేసింది. నరేంద్రమోదీగారు చరిత్రహీనుడిగా నిలిచిపోతారని చెప్పి ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వర్మ గారూ.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ(పిఠాపురం)ః నమస్కారం అధ్యక్షా. మరి విష్ణుకుమార్ రాజుగారు చెబుతున్నారు, అమ్మ పెట్టా పెట్టదు – అడుక్కు తిననివ్వదనండీ. కేంద్రప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేక అసమర్థత పరిస్థితిలో ఉండి ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రాయలసీమ వాసులకు స్టీల్ ప్లాంటు కడుతుంటే బాధపడటం చాలా విడ్డూరంగా ఉంది.

(ఈ సమయంలో బిజెపి శాసనసభాపక్ష నేత శ్రీ పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ నేనేమీ బాధ పడటం లేదు అని అన్నారు)

ఎందుచేతంటే, ఫీజిబిలిటీ రిపోర్టుకు ఎన్ని సంవత్సరాలు పడుతుందండీ? 5 సంవత్సరాలు, ఫీజిబిలిటీ రిపోర్టు మాకు రావాలి, అది కావాలి, అన్నీ ఇచ్చారు. ప్రతీ దానికీ ఇచ్చారు. పోలవరానికి కూడా యూసీలు లేవు, డబ్బులు ఇవ్వట్లేదు అన్నారు. యుసీలు ఇచ్చారు, రూ.4,000 కోట్లు రావాలి. ఆ డబ్బులు ఇవ్వట్లేదు. మరి అక్కడ మైనింగ్ ఉందా లేదా అంటే మరి వాళ్ల పార్టీలో ఉన్న గాలి జనార్ధనరెడ్డిగారిని అడిగినా సరే కడప ఏరియాలోని మైనింగ్ గురించి రిపోర్టు ఇస్తారండి. అది కూడా ఆయన తెలుసుకోవాలి.

అదేవిధంగా, రైల్వే జోన్ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు కడతారని చెప్పి విమర్శిస్తున్నారు. రైల్వే జోన్ కట్టడానికి, ప్రత్యేక హోదా తేవడానికి విభజన చట్టంలోని అన్ని అంశాలనూ పూర్తి చేయడానికే థర్డ్ ఫ్రంట్ పెట్టాం మేము. దానితోనే అన్నీ అవుతాయని గుర్తు పెట్టుకోండి. మీరందరూ ఇంటికెళ్లడానికి టైం దగ్గర పడింది. థర్డ్ ఫ్రంట్ వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగారు ఇవన్నీ కూడా చేస్తారు. అంతేగానీ మీరు ఈ విధంగా విమర్శించడం కరెక్ట్ కాదు. అలాగే SEZ లో Hindustan Petro Chemical Limited ఇస్తామని చెప్పారు. అది కూడా అక్కడ రాకుండా కేంద్రప్రభుత్వం చేసింది. Viability gap వేల కోట్లలో కట్టమంటే రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉంటే ఎక్కడినుంచి కడతారు? దానికి ఫీజిబిలిటి అంతా కూడా ఓకె అయిందండి. దానికి వయబిలిటీ గ్యాప్ కట్టమని అడుగుతున్నారు. ఇవన్నీ కూడా తప్పుడు ప్రకటనలు చేయకూడదు.

రెండవది, మీరు 19 అంశాల్లో ఏ ఒక్క అంశం కూడా పూర్తి చేయలేదు. అది చర్చకు సిద్ధం అవ్వండి. మేము అవి ఇచ్చాం, ఇవి ఇచ్చాం అని కాకుండా, ఆ 19 అంశాల్లో ఈ కడప ఉక్కు కర్మాగారం

ఒక అంశం కాబట్టి దీనిని మీరు పూర్తి చేయలేదు. పూర్తి చేయకుండా సభను తప్పుదోవ పట్టించొద్దు. ప్రజలందరికీ తెలుసు. దానికి ఉదహరణే ఉత్తరాంధ్ర సభ అని కూడా మీ అందరికీ తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు(బొబ్బిలి)ః అధ్యక్షా, దురదృష్టం. మరి గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడుతూ మేము అవాస్తవాలు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు అనటం చాలా దురదృష్టకరం. అవాస్తవాలు ఏంటో కొంచెం చెప్పే ప్రయత్నం చేస్తాను. విభజన చట్టం 2014లో నూతన రాష్ట్రానికి ఈ అంశం ఒక ముఖ్యమైన అంశం అని ప్రతీ ఒక్కరూ కూడా భావించి ఆ ప్రకారంగా ముందుకు వెళ్లటానికి అన్ని విధాలా కేంద్రప్రభుత్వానికి సహకరిస్తూ, కేంద్రప్రభుత్వం నుంచి సానుకూలంగా ఈ నిర్మాణానికి ప్రయత్నం చేస్తే మరొక టాస్క్‌ఫోర్స్ ప్రత్యేకంగా ఆగస్టు 2015లో నియమించి, మన రాష్ట్ర ప్రతినిధిగా APMDC MD గారు కూడా ఉండటం, మరి 2015లో నియమించిన టాస్క్‌ఫోర్స్ ఇప్పటిదాకా 8 సమావేశాలు అయితే అంటే, మూడు సంవత్సరాల్లో కేవలం 8 సమావేశాలే పెట్టటానికి వాళ్లకు తీరిక ఉంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఇంత కీలకమైన అంశానికి మరి ఏవిధమైన ప్రాధాన్యత కేంద్రప్రభుత్వానికి ఉందో ఒకసారి మనందరం కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. అదేకాకుండా మెకాన్ సంస్థ ఏదైతే ఉందో, వాళ్లది ఒక Preliminary Report. Preliminary Financial Feasibility Report ను జులై 24, 2018 Taskforce Meeting లోనే అది వాళ్లు సమర్పించటం జరిగింది. దాంట్లో ఈ Preliminary Financial Feasibility 18.95% అని చెప్పటం జరిగింది. సాధారణంగా, లాభదాయకంగా ఒక ఉక్కు కర్మాగారం నడవాలీ అంటే 12శాతం ఉంటే చాలు. 18.95 శాతం అని వారే తెలియజేసి మరి ఎందుకు కేంద్రప్రభుత్వం ముందుకెళ్లట్లేదో, నిర్ణయం తీసుకోవట్లేదో నాకైతే బోధపడట్లేదు. ఇంత Financial Feasibility ఉందని తెలిపినప్పటికీ కూడా ఆ తర్వాత మరి బహుశా కేంద్రప్రభుత్వం నుంచి మెకాన్‌కు ఏమి ఆదేశాలు వెళ్లాయో తెలియలేదు. 11 సార్లు వేరే వేరే తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేక ప్రశ్నలు మెకాన్ అడిగే ప్రయత్నం చేసింది. నిజంగా, చిత్తశుద్ధిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విషయలూ తెలుసుకోవలసిన అవసరం ఉంటే ఒకే లేఖ ద్వారా అన్నీ తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కానీ జనవరి 18న ఒక లేఖ, మార్చి 18న ఒక లేఖ, అదేవిధంగా జూన్‌లో ఒక లేఖ, జులై లో ఒక లేఖ, ఈవిధంగా కాలయాపన చేయటానికి, జాప్యం చేయటానికి ఈవిధంగా మెకాన్ సంస్థ కూడా ప్రయత్నం చేయటమనేది చాలా దురదృష్టకరం. అదేకాకుండా మరి ముఖ్యమంత్రిగారు, ఎప్పుడైతే కాలయాపన జరుగుతుందో, ఇది రాయలసీమ ప్రాంతానికి, మరీ

ముఖ్యంగా కడప జిల్లాకు సంబంధించి ఇది అభివృద్ధి చెందటానికి, ఇది ముఖ్యమైన అంశం అని ఆలోచించి, మరి ఇలా కాలయాపన జరుగుతోందని ముఖ్యమంత్రిగారే స్వయంగా ప్రధానమంత్రిగారికి, అదేవిధంగా స్టీల్ మినిస్టరుగారికి నాలుగు లేఖలు రాయటం జరిగింది.

9.20 AM

ఈ నాలుగు లేఖలకు కూడా ఒక్క లేఖకు సమాధానం వాళ్లు రాసే తీరిక లేదన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

అదేవిధంగా కేబినెట్ తీర్మానం చేసి దీని గురించి ప్రత్యేకంగా జీవోలు కూడా జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ముందుకువెళ్లడానికి నిర్ణయించింది. ఆ విషయాన్ని ఈరోజు తప్పుపడుతున్నారంటే వాళ్లు ఏవిధంగా ముందుకు రాకుండా, అవాస్తవాలు సభ దృష్టికి తీసుకొచ్చేవిధంగా ప్రయత్నం చేస్తున్నారు.

ముఖ్యంగా ఏదైతే కేంద్ర ప్రభుత్వం అడిగిందో అవి సమర్పించలేదని తెలియజేస్తున్నారు. ఒక లేఖ మన చీఫ్ సెక్రటరీ గారికి Ministry of Home Affairs రాశారు. ఏదైతే మన విభజన చట్టం హోం అఫైర్స్ క్రింద వస్తుందో, వారి నుంచి అక్టోబర్ 22, 2018 లేఖలో స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నీ సమర్పించడం జరిగింది. విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక ఉక్కు కర్మాగారం పెట్టాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం సమర్పించాల్సినవి సమర్పించలేదు, కనుక వాటి గురించి వేచిచూస్తున్నామని స్వయంగా Ministry of Home Affairs ఒక లేఖ రాశారు. కానీ గౌరవ సభ్యులు (బీజేపి శాసనసభాపక్షనేత పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) ఇంకా ఏదీ సమర్పించలేదు, దాని గురించే వేచిచూస్తున్నామని అవాస్తవాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు, అది చాలా దురదృష్టకరం.

(కొందరు అధికారపార్టీ సభ్యులు 'సిగ్గు, సిగ్గు' అని అన్నారు)

దయచేసి ఆవిధమైన తత్వం మానుకొని మీ హోం మినిస్ట్రీ ఏదైతే ఉందో వాళ్లు తప్పుదోవ పట్టిస్తున్నారా, లేదా మీరు (బీజేపి శాసనసభాపక్షనేత పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) తప్పుదోవ పట్టిస్తున్నారా స్పష్టంగా తెలియవలసిన అవసరం ఉంది.

ఈవిధంగా కేంద్రప్రభుత్వం ముందుకు రాకుండా లేఖలు రాసినా సమాధానం చెప్పని పరిస్థితి ఉండడం వల్ల, తేదిః06-11-2018 లో ఒక కేబినెట్ తీర్మానం చేసి రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా ముందుకు వెళ్లడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి చిత్తశుద్ధితో వేగవంతంగా భూమి కూడా 3,155 ఎకరాలు ఇప్పటికే గుర్తించడం జరిగింది. దానికి సంబంధించి రాయలసీమ స్టీల్ కార్పోరేషన్ సంస్థకు ఫిబ్రవరి 20 లోపల అప్పచెప్పడం జరుగుతుంది.

(బెల్)

దీనికి సంబంధించి టౌన్‌షిప్ కూడా ఉండాల్సిన అవసరం ఉంది. దీనిని పూర్తిస్థాయిలో నిర్మించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం వల్ల 1,100 ఎకరాలు అదనంగా తీసుకోవడం జరుగుతుంది.

అదేకాకుండా, రాష్ట్రప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందంటే, రాష్ట్రప్రభుత్వం చేతుల్లో ఉన్న స్టేట్ జీఎస్టీ ఏదైతే ఉందో దానికి మినహాయింపు ఇచ్చేవిధంగా, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన సీజీఎస్టీ కూడా కనీసం ఏడు సంవత్సరాలకు మినహాయింపును ఇవ్వమని కోరడం జరిగింది. అదేవిధంగా ముందు 15 సంవత్సరాలలో కనీసం 10 సంవత్సరాలు ఐటీ మినహాయింపు ఇవ్వమని కోరడం జరిగింది. అదేవిధంగా ఇంపోర్ట్ డ్యూటీ పది సంవత్సరాలకు సంబంధించి ముందుకాలంలో కేపిటల్ గూడ్స్‌కు సంబంధించి ఇంపోర్ట్ చేయాల్సివుంటుందో దానికి సంబంధించి కేంద్రప్రభుత్వానికి కోరడం జరిగింది. ఏఒక్క దానికి కేంద్రప్రభుత్వం సహకరించలేదన్న విషయాన్ని తెలియపరుస్తున్నాను.

(బెల్)

మనకు రా మెటీరియల్, ఇనుప ఖనిజాలు, ప్రపంచస్థాయిలో వేలాది కిలోమీటర్లు రవాణా చేసి, లాభదాయంగా నడిచే పరిస్థితులు అనేకచోట్ల ఉన్నాయి. మనకు ఓబులాపురంలో అదృష్టవశాత్తు 200 కిలోమీటర్లకు తక్కువ దూరంగానే ఈ మైన్స్ ఉండటం దానిద్వారా 150 మిలియన్ టన్స్ మనకు అవసరమైతే 176 మిలియన్స్ టన్స్ అక్కడ ఉన్నాయని అంచనా వేయడం జరిగింది. ఈ ప్రకారంగా చిత్తశుద్ధితో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ముందుకు వెళుతున్న దాన్ని కూడా

గౌరవసభ్యులు (బీజేపి శాసనసభపక్షనేత పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) తప్పు చూపిస్తున్నారంటే ఇంకో దారి లేదు అధ్యక్ష.

(ఈ సందర్భంలో బీజేపి శాసనసభపక్షనేత శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని అడిగారు)

ఈరోజు రాజధానికి సంబంధించి ఏవిధంగానైతే రూ.1,500 కోట్లు ఇచ్చినా సరే రూ.50,000 కోట్ల పనులు ఏవిధంగా జరుగుతున్నాయో, పోలవరానికి మీరు (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) ఏవిధమైన సహాయం అందించకపోయినా అతివేగవంతంగా ముందుకు వెళుతుందో, ఈ స్టీల్‌ప్లాంట్ కూడా అదేవిధంగా, రాష్ట్రప్రభుత్వం అతివేగంగా పూర్తిచేసి రాయలసీమ ప్రాంతం మంచిగా అభివృద్ధి చెందే విధంగా ఈ స్టీల్‌ప్లాంట్ నిర్మించడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో బీజేపి శాసనపక్షనేత శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని మళ్లీ, మళ్లీ అడిగారు)

MR.SPEAKER: No, Question number 4252 (3). Minister for Human Resources Development.

(ఈ సందర్భంలో బీజేపి శాసనపక్షనేత శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని మళ్లీ, మళ్లీ గౌరవ సభాపతి గారిని అడిగారు)

క్లారిటీగా మొత్తం వివరంగా మంత్రిగారు మీకు చెప్పారు రాజు గారు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :(మైక్‌లేకుండా) మంత్రి గారు అన్నీ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఎంత వస్తుందో, ఎంతపోతుందో బేసిక్ సమాచారం ఇవ్వకుండా..

MR.SPEAKER: Please be seated.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :(మైక్‌లేకుండా) ఈరోజుకు కూడా ఇవ్వలేదు అధ్యక్షా. అవాస్తవాలను సభలో మాట్లాడడం, పబ్లిక్‌లో తీసుకువెళ్లడం న్యాయం కాదు అధ్యక్షా. ఉన్నది నేనొక్కడిని, నా నోరు కూడా మూసివేయడం సబబు కాదు, ఇది చాలా అన్యాయం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీరు చాలా వివరంగా మాట్లాడారు. మినిష్టర్ గారు ఉండండి. Please don't make an allegation against the Chair (Addressing the BJP Floor Leader). Kindly remember, you are not a signatory to this question, inspite of that I have given you an opportunity. You have spoken of everything. మీరు మాట్లాడిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు. ఏమండీ అలిగేషన్స్ ఏమిటది?

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :(మైక్‌లేకుండా) అదికాదు అధ్యక్షా, వాస్తవాలు చెప్పడం లేదు. మేము ఇచ్చినవి రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ క్వశ్చన్‌లో మీరు సైన్ చేసి పెట్టాల్సింది. You are not a signatory, but I had given you a chance. అలా ఎందుకు మాట్లాడుతారు. ఎందుకు రావండీ, ప్రతీదీ వస్తున్నాయి మీకు. Yes, Minister for Human Resources.

ప్రశ్న నెం. 4252(3)

సర్వశ్రీ / శ్రీమతి

అనిల్ కుమార్ పోలుబోయిన,

ఆర్.కె. రోజా,

గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన మానవ వనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విభజన తరువాత అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల జిల్లా వారీ వివరాలేమిటి;

ఆ) 2014, జూన్ నుండి ఇప్పటివరకు భర్తీ అయిన టీచర్ పోస్టుల జిల్లా వారీ వివరాలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల శాఖ మంత్రి(శ్రీ గంటా శ్రీనివాసరావు) :

అ) 2014 సంవత్సరంలో 9061 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2018 సంవత్సరంలో 6523 ఖాళీలు ఉన్నాయి. జిల్లా వారీగా ఖాళీల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) 2014 డిఎస్సిలో 8055 టీచర్ పోస్టులను భర్తీ చేయడమయింది. 2014 డిఎస్సిలో భర్తీ చేసిన పోస్టుల జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

పాఠశాల విద్యా (పరీక్షలు) శాఖ

ఎల్‌ఏక్యూ నెం. 4252

వివరణ

అంశం (ఎ)

2014, డిఎస్‌సిలో ప్రకటించిన జిల్లావారీ ఖాళీల వివరాలు

వరుస సంఖ్య	జిల్లా	ప్రకటించిన పోస్టుల సంఖ్య				
		ఎస్‌ఏ	ఎల్‌పి	పిఇటి	ఎస్‌జిటి	మొత్తం
1	శ్రీకాకుళం	220	86	18	313	637
2	విజయనగరం	104	28	6	178	316
3	విశాఖపట్నం	307	48	25	676	1056
4	తూర్పు గోదావరి	194	106	15	751	1066
5	పశ్చిమ గోదావరి	123	68	0	341	532
6	కృష్ణా	104	40	10	172	326
7	గుంటూరు	159	36	19	548	762
8	ప్రకాశం	79	13	17	579	688
9	నెల్లూరు	57	36	8	249	350
10	చిత్తూరు	221	147	9	959	1336
11	కడప	104	33	5	171	313
12	అనంతపురము	57	87	12	901	1057
13	కర్నూలు	122	84	12	404	622
	మొత్తం	1851	812	156	6242	9061

2018 డిఎస్‌సిలో ప్రకటించిన జిల్లావారీ ఖాళీల వివరాలు

వరుస సంఖ్య	జిల్లా	ప్రకటించిన పోస్టుల సంఖ్య					
		ఎస్ఏ	ఎల్‌పి	పిఇటి	ఎస్‌జిటి	సంగీతం	మొత్తం
1	శ్రీకాకుళం	119	46	38	388	1	592
2	విజయనగరం	92	17	13	107	5	234
3	విశాఖపట్నం	50	3	22	548	3	626
4	తూర్పు గోదావరి	200	75	56	400	5	736
5	పశ్చిమ గోదావరి	181	32	16	202	4	435
6	కృష్ణా	100	11	14	90	5	220
7	గుంటూరు	144	7	24	286	2	463
8	ప్రకాశం	68	0	23	196	5	292
9	నెల్లూరు	133	19	13	48	2	215
10	చిత్తూరు	162	47	47	71	6	333
11	కడప	113	9	21	90	5	238
12	అనంతపురము	108	32	29	427	6	602
13	కర్నూలు	90	12	34	482	10	628
	మొత్తం	1560	310	350	3335	59	5614
14		ఆదర్శ పాఠశాలలు					909
		వెరశి మొత్తం					6523

ఎల్‌ఏక్యూ.నెం.

అంశం (బి)

2014 డిఎస్‌సిలో భర్తీ చేసిన జిల్లా వారీ ఖాళీలు మరియు ఎస్.జిటి (ఉర్దూ) కోసం పరిమి

రిక్రూట్‌మెంట్ 2018

వరుస సంఖ్య	జిల్లా	భర్తీ చేసిన పోస్టుల సంఖ్య				
		ఎస్‌ఏ	ఎల్‌పి	పిఇటి	ఎస్‌జిటి	మొత్తం
1	శ్రీకాకుళం	185	61	14	249	509
2	విజయనగరం	91	22	5	154	272
3	విశాఖపట్నం	292	48	25	498	863
4	తూర్పు గోదావరి	175	92	11	620	898
5	పశ్చిమ గోదావరి	113	61	0	219	393
6	కృష్ణా	100	37	10	171	318
7	గుంటూరు	149	35	19	536	739
8	ప్రకాశం	77	13	17	567	674
9	నెల్లూరు	57	30	7	229	323
10	చిత్తూరు	196	133	6	925	1260
11	కడప	91	28	3	137	259
12	అనంతపురము	51	82	12	850	995
13	కర్నూలు	98	79	10	364	551
	మొత్తం	1675	721	139	5520	8055

మిస్టర్ స్పీకర్ : రఘునాథరెడ్డి గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి) : సార్ రాష్ట్రంలో ఎన్ని కె.జి.బి.వి పాఠశాలలు ఉన్నాయి, జిల్లాల వారీగా ఎన్ని ఉన్నాయో మంత్రి గారు చెబుతూ, అన్నింటికీ ఇంటర్మీడియట్ కోర్సులను ప్రవేశపట్టే అవకాశం ఉందా?

శ్రీ గంటా శ్రీనివాసరావు : (మైక్ లేకుండా) మీరు చెప్పేది తరువాతి ప్రశ్నకు, దానికంటే ముందు ప్రశ్నకు ఉపాధ్యాయ పోస్టుల గురించి నేను సమాధానం ఇచ్చాను.

MR.SPEAKER: Read the question of the supplementary.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఆ ప్రశ్నకే వస్తున్నాను. 2014లో డీఎస్సీలో ఇచ్చిన పోస్టులు అన్నీ భర్తీ చేశారా? ఏమైనా మిగిలినాయా? వాటిని ఎందుకు భర్తీచేయలేదో మంత్రి గారిని కోరుతున్నాను. రెండవది, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని డిఎస్సీలు కండక్ట్ చేశారు, ఎన్ని పోస్టులు భర్తీ చేశారు, కనీస మౌలిక సదుపాయాలు వీటికి కల్పించారా లేదా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి) : అధ్యక్షా, ఏదైతే సభ్యులు రఘునాథ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటిసారిగా 2014 లో మొదటి డీఎస్సీని నిర్వహించడం జరిగింది. అందులో క్వాలిఫైడ్ అయిన వారికి దాదాపు పది వేలమందికి ఫస్ట్ డీఎస్సీలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మళ్లీ లేటెస్టుగా మరియొక డీఎస్సీ పూర్తి అయ్యింది. ఆ ప్రాసెస్ మొత్తం పూర్తి చేసుకొని ఈ నెల 15వ తేదీన రిజల్ట్స్ కూడా ఫైనలైజ్ చేయబోతున్నాం.

ఈసారి డీఎస్సీకి మొత్తం 6,08,155 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాళ్లల్లో 5,89,110 మంది అంటే 85.81 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఆన్‌లైన్లో పరీక్షలు నిర్వహించి, ఎక్కడా

కూడా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూశాం. ఫలితాలు ఇచ్చిన తరువాత పోస్టింగ్స్ ఇస్తాం.

MR.SPEAKER: Question number 4256 (4) Minister for Human Resources Development.

ప్రశ్న నెం. 4256(4)
శ్రీ బొబ్బిలి చిరంజీవులు, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన మానవ వనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విజయనగరం జిల్లా, పార్వతీపురం మండలం, కవిటిభద్రలో ఉన్న కె.జి.బి.వి పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల శాఖ మంత్రిగారు (శ్రీ గంటా శ్రీనివాసరావు) ః

అ) అటువంటి ప్రతిపాదన ఏదీ పెండింగులో లేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

9.30AM

శ్రీ బొబ్బిలి చిరంజీవులు(పార్వతీపురం) ః అధ్యక్షా, ఏదైతే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ఇటీవల చేపట్టిన విద్యాసంస్కరణలు గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో మరియు మానవ వనరుల శాఖమాత్యుల చొరవతో రాష్ట్రం మొత్తం మీద రూ.300కోట్ల పైచిలుకు నిధులతో రాష్ట్రంలోఉన్న అన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చారు. గత ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలు పరిపాలన చేసినా, ఎంతకాలం పరిపాలనలో ఉన్నా కూడా విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నటువంటి తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం ప్రభుత్వం నేతృత్వంలో ప్రతీ పాఠశాలకు బిల్డింగులు, గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారి చొరవతో ప్రతీ పాఠశాలకు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ప్రహారి గోడల

నిర్మాణం, బాలిక విద్యను ప్రోత్సహించడం కోసం 1కోటి 70లక్షలతో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది. మరి ఏదైతే సర్వ శిక్షా అభియాన్ ద్వారా గానీ ఆర్ఎంఎస్ ద్వారా గానీ చేపట్టినటువంటి కార్యక్రమాలన్నింటికి కూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రివర్యులకు ఒక్కటే మనవి చేస్తున్నాను. మా పార్వతీపురం నియోజకవర్గం బాగా వెనుకబడి ఉంది. అన్ని కెజిబివి పాఠశాలలకు ఇంటర్మీడియట్ కోర్సులు ఇస్తున్నారు. దయచేసి మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేది ఒక్కటే. మా నియోజకవర్గం కవిటిభద్ర కెజిబివి పాఠశాలకు ఇంటర్మీడియట్ కోర్సు అవకాశం కల్పిస్తూ వెనుకబడ్డ బాలిక విద్యను ప్రోత్సహించవలసిందిగా మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ...

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా గౌరవ సభ్యులు ....

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ వన్ మినిట్.... రవి కుమార్ గారూ.

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస) : అధ్యక్షా, కెజిబివి పాఠశాలల్లో చాలా వరకు వసతి సదుపాయాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. డార్మిటరీలు సరిపోయే పరిస్థితిలో లేవు. ప్రతీ స్కూల్లో కూడా మినిమం 200 మందిని మెయింటైన్ చేస్తున్నారు. డార్మిటరీలు గానీ, క్లాస్‌రూంలు గానీ, వర్చువల్ క్లాస్ రూంలు గానీ ఇవన్నీ కూడా లేవు. As per with the high schools ఏదైతే ఉన్నాయో కెజిబివి పాఠశాలలో తప్పనిసరిగా సఫిషియన్స్ ఎకామిడేషన్ ఉండాలి, నేను చాలా దగ్గర చూశాను. ఏదైతే క్లాస్‌రూంలు ఉన్నాయో అక్కడే పడుకుంటున్నారు. డైనింగ్ హాల్స్‌లో పడుకుంటున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గం అయిన ఆముదాలవలస గానీ,పొందూరు గానీ, బూర్జగానీ, కొల్లివలసలో ఉన్నాయి. నేను స్వయంగా పరిశీలన చేశాను. డార్మిటరీల్లో అకామిడేషన్ సరిపోక పిల్లలు తాలుకు సామాన్లు అక్కడ ఉన్నాయి. రెండవది మౌలిక వసతిసదుపాయాలు... ఇప్పుడు ఏవైతే కళాశాలలు పెట్టారో శ్రీకాకుళం జిల్లాలో రెండో,మూడో వీళ్లు ఎస్టాబ్లిష్ చేశారు. దీనిని ఇంకా దశల వారీగా అన్ని కెజిబివిల్లో కూడా ఈ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ని ప్రవేశపెట్టే అవకాశం ఏదైనా ఉందా అని ఈ ప్రభుత్వాన్ని సభ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ అత్తర్ చాంద్‌బాషా(కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఈ ప్రభుత్వం చదువుల మీద ప్రత్యేకమైన శ్రద్ధవహించి ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా మంత్రివర్యులు చాలా శ్రద్ధ తీసుకున్నారు.

అయినా కెజిబివి పాఠశాలలో ఇంటర్మీడియట్ ఏదైతే ఉందో నా నియోజకవర్గంలో కూడా ఐదు కెజిబివి పాఠశాలలున్నాయి. అందులో ఇంటర్మీడియట్ రెండు తీసుకున్నారు. కదిరిలో ఒకటి కస్తూర్బా మైనార్టి పాఠశాల ఉంది. ఆ కాలేజిలో ఇంటర్మీడియట్ పెట్టి ఉర్దూ మీడియం పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే నా నియోజకవర్గంలో అంతా మైనారిటీ సోదరులు ఎక్కువ కాబట్టి మైనారిటీ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ఉర్దూ మీడియం పెట్టాలని చెప్పి ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ఉర్దూకి సంబంధించి డిఎస్సీలో పోస్టులు ఎన్ని ఇచ్చారు? అందులో ఎన్ని పోస్టులు భర్తీ చేశారు? ఎంతమంది క్వాలిఫై అయ్యారు? ఇంకా ఎన్ని ఖాళీలున్నాయి అనే విషయాన్ని ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బి.చిరంజీవులు, శ్రీ కూన రవికుమార్ , శ్రీ అత్తర్ చాంద్‌బాషా గారు ఈ కెజిబివీల గురించి అడగటం జరిగింది. మొత్తం రాష్ట్రంలో 352 కెజిబివీలు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా రాయలసీమ ప్రాంతంలో ఉన్న అనంతపురం 62, కర్నూలులో 52, ప్రకాశం జిల్లాలో 37, ఇలా జిల్లాల వారీగా మొత్తం 352 కెజిబివిలు ఉన్నాయి. అయితే ముఖ్యంగా కెజిబివిల్లో చదువుతున్న బాలికలు పదోతరగతి పరిక్షలో మంచి ఫలితాలు సాధించారు. వాళ్లలో ఎక్కువ మంది ఫర్దర్ కోర్సులు చదవకుండా డ్రాప్ అవుతున్నారనే ఉద్దేశంతో గౌరవ ముఖ్య మంత్రిగారు అకడమిక్ ఇయర్ 2018-19కు సంబంధించి కొన్ని ప్రాంతాల్లో పైలట్ కింద కెజిబివిల్లో ఇంటర్మీడియట్ ప్రవేశపెడితే బాగుంటుందనే ఉద్దేశంతో ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 31 కెజిబివిలను సెలెక్టు చేశాం. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ కూడా రాస్తున్నారు. వాటిల్లో మంచి ఫలితాలు సాధిస్తారని అనుకుంటున్నాం. ఏదైతే గౌరవ సభ్యులు చెప్పినట్టుగా మిగతా అన్ని కెజిబివిల్లో ఇంటర్మీడియట్ పెడితే బాగుంటుందనేది ఏమైనా పరిశీలనలో ఉందా అని అడిగారు. తప్ప కుండా దీనికి సంబంధించి పాజిటివ్‌గానే కన్సిడర్ చేద్దామనే ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే ఇందాక సభ్యులు రవికుమార్ గారు చెప్పినట్టుగా ఇంటర్మీడియట్ ప్రారంభించడంతోపాటు అక్కడ మౌలిక సదు పాయాలు సమకూర్చాలి, దానికి కావలసిన ఫాకల్టీ, అన్ని సపోర్టింగ్ అంతా పెట్టాలి కాబట్టి ఫేజ్డ్ మ్యానర్‌లో చేద్దామనే ఉద్దేశంతో మొదట 31 కెజిబివిల్లో ఇంటర్మీడియట్ విద్యను పెట్టాం. ఈ ఇంటర్మీడి యట్‌ను 70 కెజిబివిల్లో పెట్టాలనే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉంది. కెజిబివిల్లో ఇంటర్మీడియట్ ప్రారంభించామో ఒక్కొక కెజిబివికి రూ.కోటి పదిలక్షలు పెట్టి అకామిడేషన్, మిగతా ఫాకల్టీకి సంబంధించి సమకూర్చాం. రాబోయే సంవత్సరంలో 100కెజిబివిల్లో ఇంటర్మీడియట్ ప్రారంభిస్తామని తెలియజేస్తు న్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.4253 (5) Minister for Primary Health and Family welfare also Tribal Welfare and Empowerment.

ప్రశ్న నెం. **4253**

సర్వశ్రీ
డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,
ఎం.సునీల్ కుమార్,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, సాధికారత మరియు ప్రాథమిక ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఎపివివిపి, ఆయుష్, ఔషధ నియంత్రణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(ఎ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎటువంటి కనీస మౌలిక సదుపాయాలు లేవన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ; అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యఏమిటి ;

(బి) ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరీక్షలను చేపట్టే పనిని ఏదేని ప్రైవేటు ఏజన్సీకి అప్పగించడమయిందా : అయితే, ఆ వివరాలు ఏమిటి ;

(సి) ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను మరియు ఇతర సిబ్బంది పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేయడమవుతుంది ?

శ్రీ కిడారి శ్రవణ్ కుమార్ గారు

సమాధానం

(ఎ) లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(బి) అవునండీ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(సి) ప్రభుత్వం, గిరిజన ప్రాంతాలతో కలుపుకొని, **1171** డాక్టర్ల (సిఎఎస్) ఖాళీలను భర్తీ చేయడానికి **12-09-2018** తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (బి2) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. **163** ద్వారా అనుమతినిచ్చింది. తదనుసారంగా, ప్రకటనను జారీ చేయడమయింది. నియామకం కోసం అభ్యర్థులను ఎంపిక చేసి, కౌన్సిలింగ్ కు పిలవడమయింది. గిరిజన ప్రాంతాలతో సహా **1171** ఖాళీలకు గాను **966** సిఎఎస్

లకు పోస్టింగ్ ఆర్డర్లను జారీ చేయడమయింది. తదుపరి కౌన్సిలింగ్‌లో ఇతర పోస్టులను కూడా భర్తీ చేయడమవుతుంది.

ప్రభుత్వం, 12-07-2018 తేదీగల హెచ్ఎంఅండ్ ఎఫ్డబ్ల్యు (జి2) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.85 ద్వారా 1900 పిహెచ్ (ఎఫ్) ఖాళీలను భర్తీ చేయడానికి అనుమతిని ఇచ్చింది. ఈ అంశం ప్రక్రియలో ఉంది.

(పై సమాధానం గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, సాధికారత మరియు ప్రాధమిక ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఎపివివిపి, ఆయుష్, ఔషధ నియంత్రణ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది)

ప్రభుత్వ ఆసుపత్రులలోని మౌలిక సదుపాయాల గురించి డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎంఎల్ఏ మరియు శ్రీ ఎం. సునీల్ కుమార్, ఎంఎల్ఏ గారలు ఇచ్చిన నోటీసులోని శాసన సభ ప్రశ్న నెం. 4253 (బి) కి సమాధానం.

- **పిపిపి విధానంలో కొన్ని డయాగ్నోస్టిక్ పరీక్షలను ప్రభుత్వం ఈ క్రింది ప్రైవేటు ఏజన్సీలకు అప్పగించింది.**

i) **13 జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా 1390 ఆసుపత్రులలో ఉచిత ల్యాబ్ డయాగ్నోస్టిక్ సేవలను అందించేందుకు ప్రభుత్వం 07-11-2015 నుండి చెన్నైలోని మెడాల్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడుకు కాంట్రాక్టును ఇచ్చింది. (జిల్లా ఆసుపత్రులు -8, ఉప జిల్లా ఆసుపత్రులు (ప్రాంతీయ) 34, సిహెచ్.సిలు 191, పిహెచ్.సిలు 1156)**

ii) **17-12-2015 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ట్రాన్స్‌మిషన్ ఆధారిత ఇమేజీలు & రేడియాలజీ ఇమేజీల రిపోర్టింగు & సెలక్టివ్ రేడియాలజీ సర్వీసుల (టెలిరేడియాలజీ) కోసం మరియు 20-01-2016 నుండి ట్రాన్స్‌మిషన్ ఆధారిత ఇమేజీలు & సిటి-స్కాన్ ఇమేజీల రిపోర్టింగు కోసం ఎన్ఎహెచ్ క్రింద ఉచిత డయాగ్నోస్టిక్ సేవలను అందించేందుకు కాంట్రాక్టును మెస్సర్స్ కృష్ణా డయాగ్నోస్టిక్ ప్రైవేటు లిమిటెడుకు ఇవ్వడమయింది.**

- **పిపిపి విధానంలో చేసిన డయాగ్నోస్టిక్ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ఇప్పటికే అందుబాటులో ఉన్న పరీక్షలకు అదనం మరియు ఉచితం.**

శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ (అరకు): అధ్యక్షా ఎ ప్రశ్నకు లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. బి ప్రశ్నకు అవునండీ. వివరాలు సభ ముందు ఉంచడమయింది. సి ప్రశ్నకి ఏదైతే ఖాళీలు ఉన్నాయో మెడికల్ ఆఫీసర్లకు 1171 ఉన్నాయి. దాంట్లో 966 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది.. ఇంకా మిగతా పోస్టులకు కౌన్సిలింగ్ జరుగుతోంది. 8వ తారీఖున మూడవ కౌన్సిలింగ్ ఉంది. అదేవిధంగా ఏపి వివిపిలో సిహెచ్ఎస్‌లోగానీ ఏరియా ఆసుపత్రుల్లో గాని జిల్లా ఆసుపత్రుల్లో గానీ స్పెషలిస్టు పోస్టులు 150 ఖాళీలు ఉన్నాయి. ఇప్పటివరకు దాంట్లో 136 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. డెంటిస్ట్ పోస్టు లకు సంబంధించి 36 పోస్టులు ఉంటే 34 భర్తీ చేయడం జరిగిందని ఈమధ్యనే మనందరకి తెలుసు. కెఎస్ఎంఎస్‌లో 1900 ఏఎస్ఎం పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు(విశాఖపట్టణం– ఉత్తరం)ః అధ్యక్షా, ఇది గౌరవ మంత్రివర్యులకు సంబంధం లేకపోయినా నేను మీ ద్వారా ఈసభ దృష్టికి తీసుకువస్తున్నాను. నాలుగున్నర సంవత్సరాల నుంచి నేను మొత్తుకుంటున్నాను. స్టాఫ్ నర్సులు పెట్టలేదు. మిగిలిన ఆసుపత్రుల్లో కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయని తమరి ద్వారా మంత్రివర్యులకు చెప్పాం. ఆరోగ్య శాఖలో ఇప్పటివరకు ముగ్గురు మంత్రులు మారారు. ఏదో విధంగా ప్రజలకు మేలు చేయాలి కాబట్టి గౌరవ ముఖ్య మంత్రిగారిని, మంత్రిగారిని నేను కోరుతున్నాను. కెజిహెచ్‌లో నర్సులు గానీ డాక్టర్స్ గానీ లేకపోవడంతో కనీసం మంచి సదుపాయాలు లేకపోవడం వలన ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళ్లే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటు ఆసుపత్రులు విపరీతమైన దోపిడీ చేస్తున్నారు. దానికి కంట్రోలింగ్ మెకానిజం కూడా ప్రభుత్వం ఆలోచించి అప్పీల్ చేసుకునేందుకు ఏదో ఒక సంస్థని ఏర్పాటు చేయకపోతే.. కేవలం సాయంత్రం వెళ్లి అడ్మిట్ అయ్యి బిడ్డ గానీ ఎవరైనా చనిపోతే బిల్లు వచ్చేసరికి లక్ష రూపాయలు వస్తోంది. అంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పుడు ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తోంది కాబట్టి బ్రహ్మాండంగా చేస్తున్నామని చెప్పుకుంటున్నాం. కాబట్టి దానికి ఏదో ఒక మెకానిజం చేయకపోతే మీరు కూడా డాక్టర్ ... ఏదో ఒక మెకానిజం పెట్టకపోతే పబ్లిక్‌ని విపరీతంగా కొన్ని ఆసుపత్రులు దోపిడి చేస్తు న్నాయి. దీని మీద తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మొడియం శ్రీనివాసరావు(పోలవరం)ః అధ్యక్షా, మా పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో గతంలో గిరిజనుల మరణాలు సంభవించాయి. అలాంటి సందర్భంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేపట్టిన చర్యల వల్ల పూర్తి స్థాయి వైద్య సదుపా యాలు ఏర్పాటు చేసి అటు వైద్య సిబ్బందిని గానీ, శిశు మరణాలు గాని, గతంలో చిన్న జ్వరం వస్తే మర ణించే పరిస్థితి నుంచి ఇప్పుడు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. పోలవరం ప్రధాన గ్రామంలో ఇప్పటికీ వైద్య సిబ్బంది, మత్తు మందు డాక్టర్‌ని, గైనకాలజిస్ట్ డాక్టర్‌ని, అలాగే అటువంటి పరిస్థితి పిడియాట్రిషన్‌ని ఇంతవరకు భర్తీ చేయలేదు. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మీ ద్వారా సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.40

అలాగే ముంపు ప్రాంతంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలోని గ్రామాలను తెలంగాణలోని ఖమ్మం జిల్లానుంచి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన గ్రామాలలో ఇప్పటికీ 104, 108 సేవలను అందించడంలేదు. జీలుగుమిల్లి మండలంలో రాచన్నగూడెం పిహెచ్‌సీని ప్రారంభించి ఇప్పటికి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు వైద్య సిబ్బందిని నియమించలేదు. వైద్య సిబ్బందిని పూర్తిస్థాయిలో

ఏర్పాటుచేయగలిగితే ముఖ్యమంత్రిగారు ఆశిస్తున్న పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో నెలకొంటుంది కాబట్టి తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు(విశాఖపట్టణం- తూర్పు) ః అధ్యక్షా, విశాఖ మహానగరంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆయువుపట్టు అయిన విమ్స్ హాస్పిటల్‌లో 876 పోస్టులు మంజూరు చేశారు. ఆరోగ్య శాఖమంత్రి ఫరూక్‌గారు విమ్స్ వహాస్పిటల్‌కు వచ్చిన సందర్భంగా పోస్టులు మంజూరు చేసినందుకు వారికి, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా కెజిహెచ్‌లో నర్సుల కొరత ఉన్న మాట వాస్తవం. నెలరోజు క్రితం కొన్ని పోస్టుల భర్తీ జరిగింది. ఇంకా నర్సుల పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం చాలా ఉంది. విమ్స్ హాస్పిటల్‌కు మంచి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కిడారి శ్రవణ్‌కుమార్(అరకు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు అడిగినట్లు ఇప్పటికే టీచింగ్ హాస్పిటల్స్‌లో వెయ్యి నర్సుల పోస్టుల భర్తీకి ప్రక్రియ చేపట్టడం జరిగింది. పోలవరం శాసనసభ్యులు కోరినట్లు ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో మరీ ముఖ్యంగా గిరిజన ప్రాంతంలోని అన్ని పిహెచ్‌సీలో 24X7 చేయడం జరిగింది. ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో వాటిని వెంటనే భర్తీ చేయడం జరుగుతుంది. స్పెషలిస్టుల నియమకాలు కూడా జరుగుతున్నాయి. ఇంకా స్పెషలిస్టుల కొరత ఉన్న పక్షంలో పిపిపి విధానంలో నియామకాలు చేపట్టడం జరుగుతుంది. చంద్రన్న సంచార చికిత్స కూడా గిరిజన ప్రాంతంలో ప్రారంభించాం. 104 సేవలు కూడా పోలవరం శాసనసభ్యులు కోరినట్లు గిరిజన ప్రాంతంలో కూడా అందుబాటులోకి వస్తున్నాయని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.4239 (6) is postponed at the request of the Member.

Now, Question No.4255 (7)

ప్రశ్న నెం. 4255 (7)

సర్వశ్రీ డా. పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, ఆదిమూలపు సురేష్, మేకపాటి గౌతమ్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో వారివారి నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు చేపట్టడం కోసం శాసనసభ్యులకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్నదా; అయితే, నియోజకవర్గంవారీగా, ఆర్థిక సంవత్సరం

వారీగా విడుదల చేసిన నిధులు, నిర్వహించిన పనుల వివరాలు ఏమిటి; 2014 జూన్ నుండి 2018, నవంబరు వరకు ప్రభుత్వం నిధులను ఎవరికి విడుదల చేయడం జరిగింది;

ఆ) సంబంధిత నియోజకవర్గాల నుండి ఎన్నికైన శాసనసభ్యులకు కాకుండా ఇతరులకు సదరు నిధులను మంజూరు చేయడమవుతున్నదా; అయితే అందుకు గల కారణాలు ఏమిటి ?

గౌ. ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అంటే వాస్తవాలను పక్కన పెట్టినట్లు అవుతుంది. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ బీజేపీ కలిసి ఉన్నప్పుడు మాకు ఎస్‌డిఎఫ్ నుంచి నిధులు ఇచ్చేవారు. మొన్నటినుంచి మానివేశారు. నేను ముఖ్యమంత్రిగారికి, ప్రధాన కార్యదర్శిగారికి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగారికి పలు లేఖలు రాశాను. ఆ నిధులు నా సొంతానికి కాదు, నా నియోజకవర్గ ప్రజలకు అవసరాలకు అడుగుతున్నాను. నేను విశాఖపట్నం ఉత్తరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను కాబట్టి నాకు ఇవ్వడానికి ఇబ్బంది ఉంటే మా పక్క నియోజకవర్గ శాసనసభ్యులైన వాసుపల్లి గణేశ్‌కుమార్‌గారి ద్వారా అయినా, వెలగపూడి రామకృష్ణబాబు గారి ద్వారా అయినా, లేకపోతే గణబాబుగారి ద్వారా అయినా నిధులివ్వాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని ప్రజలు మెట్లు లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం పక్క నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా అయినా నిధులు మంజూరుచేసి నన్ను పక్కన పెట్టి అయినా పనులు చేయాలని కోరుతున్నాను. అలా కోరుతున్నా నిధులు ఇవ్వడంలో ప్రభుత్వం కనికరం చూపడంలేదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులందరికీ పార్టీలతో ప్రమేయం లేకుండా వారు మిత్రపక్షమా, ప్రతిపక్షమా అనే అంతరం చూడకుండా అందరు పార్లమెంటు సభ్యులకు రూ.5కోట్లు నియోజకవర్గ అభివృద్ధికోసం నిధులు కేటాయిస్తున్నది. నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు ఇస్తున్నారంటే ఆ మొత్తం శాసనసభ్యులకు ఇచ్చినట్లు కాదు కదా! నియోజకవర్గంలో ప్రజల అభివృద్ధికొరకు నిధులు ఇస్తున్నారు. నిధులు తక్కువగా ఉంటే కొంచెం తగ్గించి ఇవ్వవచ్చు. అధికార పక్ష శాసనసభ్యులకు రూ.2కోట్లు ఇస్తే మేం ప్రతిపక్షంలో ఉన్న పేదవారిమి కాబట్టి మాకు కనీసం కోటి రూపాయలైనా ఇవ్వమనండి. మేం ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి అలా తగ్గించి ఇచ్చినా వాటిని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ నిధులు మేమేమీ తినం కదా! ప్రభుత్వానికి మా మీద కోపం ఉంటే ఆ విధంగా నిధులు నిలిపివేయడం ఎందుకు? మాకు కావలసినవారికి కాంట్రాక్టులు ఇప్పించడం లేదు. మేం ప్రజల ప్రయోజనాలకోసం పనిచేస్తున్నా కూడా ఈ విధంగా వివక్ష చూపడం

ప్రజాస్వామ్యంలో మంచిది కాదు. ప్రజలకోసం ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేయాలి కాబట్టి ఈ విధంగా చేయడం మంచిది కాదు. ఇప్పటికైనా సమయం ఉంది కాబట్టి నేను ప్రతిపాదించిన పనులకు అవసరమైన రూ.2కోట్లను దయచేసి ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. ఆర్థికాశాఖామంత్రి చాలా ప్రేమ చూపిస్తుంటారు కానీ నిధుల విడుదలకు మాత్రం సంతకం చేయరు. ఆ నిధులిస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది. నా ద్వారా కాకపోయినా పక్క నియోజకవర్గ శాసనసభ్యులద్వారా అయినా ఇవ్వమని కోరినా కూడా ఇవ్వకపోవడం న్యాయం కాదు.

శ్రీ వి.ప్రభాకర చౌదరి(అనంతపూర్ అర్బన్)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా శాసనసభ్యులకు నిధులు ఇస్తున్నట్లుగా మాకు తెలియడంలేదు. ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి ఎస్‌డిఎఫ్ నుంచి లేదా ఇతర నిధులు ఇవ్వమంటే ప్రాధాన్యతను బట్టి ముఖ్యమంత్రిగారు నిధులిస్తున్నారు. పార్లమెంట్ సభ్యులకు నియోజవర్గ అభివృద్ధి నిధులు కేటాయించినట్లుగా శాసనసభ్యులకు కూడా నిధులు ఇచ్చేందుకు చట్టం తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించేట్లుగా చట్టం వస్తే మేం కూడా సంతోషపడతాం.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసన సభ వ్యవహారాల మంత్రి)ః అధ్యక్షా, ఈ ప్రశ్న విష్ణుకుమార్ రాజుగారు వేయలేదు. వైకాపా సభ్యులు వేసిన ప్రశ్నకు వారు వకాల్తా పుచ్చుకున్నట్లున్నారు. అందుకనే వారి తరఫున వాదిస్తున్నారు. ఇక్కడ రెండు అంశాలున్నాయి. అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధి వేరు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఎవరికీ అనగా అధికార పార్టీ శాసనసభ్యులకు కూడా ఇవ్వలేదు. ఆ పథకం ప్రస్తుతం అమలులో లేదు. ప్రస్తుత ప్రశ్న ఎస్‌డిఎఫ్‌కు సంబంధించినదా, ఎసిడిపికి సంబంధించినదా అనే విషయంలో స్పష్టత లేదు. స్పష్టత లేకపోయినా నేను సమాధానం చెబుతాను. ఎస్‌డిఎఫ్ అనేది ఆర్థిక శాఖకు సంబంధించినది కాదు. ఎస్‌డిఎఫ్ అనే నిధిని ముఖ్యమంత్రిగారి విచక్షణాధికారం మేరకు మంజూరు చేసేందుకు పెట్టడం జరిగింది. శాసనసభ్యులు కోరినపుడు ముఖ్యమంత్రిగారు విచక్షణాధికారం వినియోగించి వారు మంజూరు చేస్తున్నారు. ఈ సంప్రదాయం గత ప్రభుత్వంలో కూడా ఉన్నది. పార్లమెంట్ సభ్యులకు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించినట్లుగా శాసనసభ్యులకు కేటాయించినది ఎసిడిఎఫ్ నిధి. కానీ ప్రస్తుతం ఎసిడిపికి నిధులు లేవు. ప్రస్తుతం ఆ నిధి లేనపుడు దానికి కింద ఎవరికైనా నిధులు కేటాయించడానికి అసలు అవకాశమే లేదు. ఎస్‌డిఎఫ్ ముఖ్యమంత్రిగారి విచక్షణాధికారం మేరకు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి కోరినవారికి వీలైనంతవరకు, అవకాశం ఉన్నంతవరకు పరిశీలించి ఇవ్వడానికి అవకాశముంది. ఏ నియోజకవర్గానికి ఎంత నిధి ఇచ్చినదీ లిస్టు కూడా తయారుచేస్తున్నారు. 2015-16లో రూ.340కోట్లు, 2016-17లో రూ.470కోట్లు, 2017-18లో రూ.784కోట్లు, 2018-196లో నవంబరు వరకు రూ.629కోట్ల పైచిలుకు ఇవ్వడం జరిగింది. కానీ నిధుల విడుదల ఎక్కువగా చేసినా కూడా ఖర్చు అనుకున్నంతగా లేదు. ఎస్‌డిఎఫ్ నిధులను ముఖ్యమంత్రిగారు కేవలం అభివృద్ధికే ఖర్చుపెడుతున్నారు. శాసనసభ్యులు కోరినట్లుగా కొంత నిధులు

ఇస్తున్నారు, వారికి విచక్షణాధికారం ఉంది కాబట్టి నీటివనరుల అభివృద్ధికోసం ఖర్చుచేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేసే నిధి తప్ప శాసనసభ్యులద్వారా ఖర్చుపెట్టాలనే నిబంధన ఎక్కడా లేదు. ఇపుడు దానికింద కూడా కొత్తగా నిబంధనలు తీసుకొచ్చాం, ఎస్సీ, ఎస్టీల ఏరియాలకు ఎంతమేరకు ఖర్చు పెట్టాలనేది చూసుకొని ముఖ్యమంత్రిగారు మంజూరు చేస్తున్నారు. బహుశా రాజుగారి కోరిక కూడా పెండింగ్‌లో ఉన్నట్లుంది. వారు ముఖ్యమంత్రిగారిని అడిగితే ఇస్తారో, లేదో చూద్దాం.

MR.SPEAKER: Now, Question No.4272 (8) Deputy Chief Minister for Revenue.

ప్రశ్న నెం. 4272 (8)

శ్రీ శ్రీరాం రాజగోపాల్, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో చుక్కల భూముల పట్టాదారుల సమస్యలను ప్రభుత్వం గుర్తించిందా; అయితే ఆ వివరాలేమిటి;

ఆ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

<u>గౌ.ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) (కె.ఇ. కృష్ణమూర్తి):</u>

అ) అవునండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రభుత్వం తీసుకున్న చర్య వివరాలు

ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూములుగా గుర్తించబడిన భూములను సాగుచేస్తున్న ప్రజలు ఆ భూములపై హక్కు పొందడంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి, 2017, ఆంధ్రప్రదేశ్ చుక్కల భూముల (ఆర్ఎస్ఆర్ లో తాజాపరచిన) చట్టాన్ని రూపొందించడమయింది.

జాయింట్ కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులతో క్రమతప్పకుండా వారం వారీ వీడియో కాన్ఫరెన్స్‌లలో భూ పరిపాలనా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు ప్రధాన కమీషనరు ఈ అంశాన్ని సమీక్షిస్తున్నారు. ప్రచార విధానంలో చర్యను పూర్తి చేయాలని కలెక్టర్లందరికీ రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలను జారీ చేశారు. ఆర్ఎస్ఆర్ లో చుక్కల భూములు నమోదు అయివున్న గ్రామాలన్నింటిలో గ్రామ సభలను సంయుక్త కలెక్టర్లు నిర్వహించారు. అవసరమయిన అన్ని భూ రికార్డులను గ్రామ సభలలో తనిఖీ చేయడమయింది. పెండింగులో ఉన్న క్లెయిమ్ లను త్వరితగతిన పరిష్కరించేందుకు చుక్కల భూములులేని చోట జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి సిబ్బందిని జిల్లా కలెక్టర్లు సమీకరించారు.

12 సంవత్సరాల కాలానికి లేదా ఈ చట్టం ప్రారంభంకావడానికి ముందుగానే నిరంతర స్వాధీనతకు లోబడి, చట్టంలోని విభాగం 2(ఎ)లో నిర్వచించిన డాక్యుమెంట్లలో ఏదేని ఒకదానిని పరిగణనలోకి తీసుకుంటూ, పరిష్కరించటానికి 06-11-2018 తేదీగల సర్క్యులరు మెమో నెం.57443/అసైన్.I/2012 ద్వారా ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.

అంతేగాక, 1908, రిజిస్ట్రేషను చట్టంలోని 22 ఎ విభాగం పరిధి నుండి 18-06-1954 కు పూర్వం కేటాయించిన ప్రభుత్వ భూముల తొలగింపు కోసం 16-11-2018 తేదీగల రెవెన్యూ (అసైన్.I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.575 లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది

చుక్కల భూములతో సహా, విభాగం 22 ఎ(1)-(ఎ) నుండి (డి) క్రింద రిజిస్ట్రేషన్ అధికారులకు ఇప్పటికే కమ్యూనికేటు చేసిన జాబితాలను పునఃపరిశీలనను సుమోటోగా చేపట్టడం ద్వారా 22-ఎ జాబితాల నుండి నమోదులను తొలగించడం కోసం కార్యవిధానాన్ని సరళీకృతం చేసేందుకు 04-01-2019 తేదీగల సర్క్యులరు మెమో నెం.57443/అసైన్.I/2012 ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఈ తేదీ నాటికి, అందిన మొత్తం 86,307 క్లెయింలకుగాను, 95.42 శాతం సాఫల్యతతో 82356 క్లెయింలను పరిష్కరించడమయింది. క్లెయిలను నూటికి నూరు శాతం పరిష్కరించడం కోసం చర్యను చేపట్టడమవుతున్నది.

2017, ఆంధ్రప్రదేశ్ చుక్కల భూముల (పునః పరిష్కార రిజిస్టరును తాజాపరచడం) చట్టంను సవరించేందుకు బిల్లును క్రింది విధంగా ప్రస్తుత శాసనసభ సమావేశం ముందు ఉంచడమవుతున్నది.

I. నిరంతరం భూ స్వాధీనతను ఏర్పాటు చేసేందుకు చట్టంలో పేర్కొన్న డాక్యుమెంట్లలో ఏవైనా సరిపోతాయని వివరించటానికి "డాక్యుమెంట్లు" అనే పదం నిర్వచించడం.

II. క్లెయింల పరిష్కారం కోసం జిల్లా స్థాయి కమిటీకి బదులుగా సబ్-కలెక్టరు లేదా రెవెన్యూ డివిజనలు అధికారి అధ్యక్షునిగా ఒక సబ్-డివిజనల్ స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం.

III. క్లెయిందు ఫైలు చేసే తేదీ నుండి క్లెయిం పరిష్కార కాలాన్ని ఆరు (6) నెలలు నుండి రెండు (2) నెలలకు తగ్గించడం.

IV. సబ్-డివిజనల్ స్థాయి కమిటీ ఉత్తరువులపై జిల్లా జాయింట్ కలెక్టరు ముందు అప్పీలు కోసం సదుపాయం.

V. భూ పరిపాలన ప్రధాన కమీషనరు సుమోటోగా లేదా ఆయనకు దరఖాస్తు చేయమని కోరడం ద్వారా క్లెయిం రికార్డును పరిశీలించి ముప్పై (30) రోజుల వ్యవధిలోపల సముచిత ఉత్తరువులు జారీ చేయవచ్చునని సవరణ కోసం కొత్త నిబంధనను చేర్చడం.

VI. 14-06-2017 తేదీ అంటే, 2017, ఆంధ్రప్రదేశ్ చుక్కల భూముల (పునః పరిష్కార రిజిస్టరులో తాజాపరచడం) చట్టం ప్రారంభం నాటికి చుక్కల భూమిని స్వాధీనం చేసుకున్న ఒక వ్యక్తిని 1971, ఆంధ్రప్రదేశ్ భూమి, పట్టాదారు పాస్ పుస్తకాల హక్కులులోని నిబంధనల క్రింద పట్టాదారు పాస్ పుస్తకం లేదా హక్కు దస్తావేజు లేదా పిపిబి-కం-టిడిని కలిగివున్న వ్యక్తిని 18-06-1954 తరువాత అన్యాక్రాంతం చేసిన లేదా బదిలీ చేసిన లేదా కేటాయించిన చుక్కల భూములు మినహా, సదరు భూమి యజమానిగా పరిగణించాలి.

9.50 AM

శ్రీ శ్రీరాం రాజగోపాల్(జగ్గయ్యపేట): సంతోషం అధ్యక్ష. ప్రత్యేకంగా చుక్కల భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల యజమానుల యొక్క సమస్యలు పరిష్కారం చేసినందుకు ముందుగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ఇప్పటికి 90 శాతం వరకూ అటువంటి సమస్యలను పరిష్కారం చేశామన్నారు. మిగిలిన 10 శాతం కూడా తొందరలో పరిష్కారం చేసి చుక్కల భూముల యజమానులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా,ఈ ప్రశ్నకు సంబంధించినది కాకపోయినా రెవెన్యూకి సంబంధించిన ఈనాం భూముల సమస్య రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారం కావాలి. అది రాష్ట్రపతి గారి వద్ద ఉంది. ఈనాం ల్యాండ్స్ ఇష్యూని పరిష్కారం చేయవలసిందిగా మీద్వారా రెవెన్యూ శాఖను కోరుతున్నాను. అదే విధంగా అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ యొక్క బిల్లు నిన్ననే సభలో పెట్టారు. దేవాదాయశాఖ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు రెగ్యులరైజ్ చేయాలని ఈ రెండూ రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాబట్టి ఈనాం ల్యాండ్స్, అసైన్డ్ రెగ్యులరైజేషన్ యొక్క, ఎండోమెంట్స్ భూముల్లో ఎవరైతే పేదవారు ఉన్నారో వాళ్లకు పట్టాలివ్వాల్సిందిగా కోరుతూ త్వరితగతిన సమస్యలను పరిష్కారం చేయాలని మీద్వారా రెవెన్యూ శాఖను కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్టణం –ఉత్తరం): అధ్యక్షా, చుక్కల భూముల సంగతి ఎట్లా ఉన్నా ప్రజలకు మాత్రం చుక్కలు కనబడుతున్నాయి. 22–ఎ లో పెట్టినవి, 22–ఇలో పెడుతున్నారు, చచ్చిపోతున్నాము. అధ్యక్షా, ఒక సర్వే నెంబరులో ఏదన్నా స్మశానం ఉంటే దానిని 22–ఎలో పెట్టి పబ్లిక్

ప్రాపర్టీ కింద అది పెట్టినా పరవాలేదు. కానీ మొత్తం సర్వే నెంబరు 22-ఎ లో పెడుతున్నారు. దాని వలన వాళ్లకు రిజిస్ట్రేషన్లు ఆగిపోయి రకరకాలైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నోసార్లు తమరి ద్వారా ప్రభుత్వానికి, మంత్రివర్యుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని రావడం జరిగింది. దీనికి ఏదో విధమైన పరిష్కారం చేయకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ ఇబ్బంది మాటలతో చెప్పలేని ఇబ్బంది. అంత బాధపడుతున్నారు. ప్రతీ ఒక్కరూ మానసిక క్షోభకు గురవుతున్నారు. బ్యాంకులో పెట్టినప్పుడు బాగానే ఉంటుంది తరువాత మరలా రెన్యువల్ చేసేందుకు, రీవాల్యూయేషన్ చేసేందుకు చూస్తే అది 22-ఎలో పెడుతున్నారు. ఎందుకు పెడుతున్నారో అర్థం కాని విషయం. అది గౌరవ మంత్రివర్యుల దృష్టికి చాలాసార్లు తీసుకుని వచ్చాను. ముఖ్యంగా మధురవాడ, గంభీరం ప్రాంతంలో ఎక్కడ వీలైతే అక్కడ ఎవరికన్నా నచ్చిన విధంగా వాళ్లకు ముట్టకపోతే వెంటనే 22-ఎలో పెట్టేస్తున్నారు. విపరీతమైన దోపిడీ అయిపోయింది. తమరి ద్వారా మరలా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ మంత్రివర్యులు దీని మీద స్పందించి ఏదో ఒక రకమైన చర్య తీసుకోకపోతే మొత్తం అశాంతికి గురైపోతున్న పరిస్థితి.

అధ్యక్షా, అట్లాగే ఎండాడ కోఆపరేటివ్ సొసైటీ ల్యాండుని 22-ఎలో పెట్టేశారు. అట్లాగే మా నియోజక వర్గంలోని పట్టాభిరెడ్డి గార్డెన్స్‌ను 22-ఎలో పెట్టేశారు. ఒకటి కాదు. ఎక్కడ చూసినా ప్రజలు రేషన్ కార్డుల కొరకు ఎవరూ రావడం లేదు.పింఛన్ల కొరకు ఎవరూ రావడం లేదు. ఎందుకంటే ప్రభుత్వం బాగా చేస్తున్నది. రేషన్ కార్డులు, పింఛన్లు అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇస్తోంది. I really appreciate that. కానీ అదే సమయంలో ఈ భూముల విషయంలో మాత్రం మీకు మరొక్కసారి నమస్కరిస్తూ, మంత్రివర్యులకు కూడా నమస్కారాలు తెలియచేసుకుంటున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా నమస్కరిస్తున్నాను. దయచేసి దానిని ఏదో విధంగా పరిష్కరించకపోతే మానసిక క్షోభతో క్రుంగిపోయే పరిస్థితి ఉంది. కమిటీలు వేస్తున్నారు. కలెక్టర్లకు పవర్స్ ఇచ్చామంటున్నారు. కలెక్టర్ గారు మార్చాలంటే కింద ఎవరో గుమస్తా చేస్తారు. ఆ గుమస్తాకు సరైన తడుపులు లేకపోతే ఆ యాపిల్స్ ఇవ్వకపోతే, యాపిల్ అంటే మామూలు యాపిల్ కాదు. యాపిల్ ఫోన్ అలాంటివి ఇవ్వకపోతే వాళ్లు పంపరు. వాళ్లు క్వొరీ వేశారు కాబట్టి కలెక్టర్ గారు ఇది క్వొరీ వేశారు, కింద నుంచి ఇలాగ వచ్చిందని పంపించేస్తారు. పై అధికారులేమో కలెక్టర్ గారు కింద నుంచి ఈ విధంగా రాశారని, ఆ విధంగా మరలా క్వొరీ వేస్తున్నారు. దయచేసి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనకు సమయం కూడా ఎక్కువ లేదు. మరలా ఒకసారి దీనిమీద ఒక సమగ్ర సర్వే చేసి ప్రజలను ఈ బాధల నుంచి విముక్తులను చేయండి.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు(విశాఖపట్టణం-తూర్పు) : ధన్యవాదాలు అధ్యక్ష. ముఖ్యంగా విశాఖనగరం పరిసర ప్రాంతాల్లో చికెన్‌గున్యా, డెంగ్యూ వ్యాధుల లాగా ఈ 22-ఎ అనే వ్యాధి కొత్తగా సోకింది. గత నాలుగైదు సంవత్సరాలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ, కలెక్టర్ ఆఫీసు చుట్టూ ప్రజల

కన్నా శాసనసభ్యులం ఎక్కువ తిరిగాము. మీకు తెలుసు. బీచ్‌రోడ్డులో ఉన్న పాండురంగాపురం వుడా లేఅవుట్ అది. ఆసియాలోనే పెద్ద కాలనీ ఎం.వి.పి.కాలనీ, వుడా వేసిన లేఅవుట్. అదే రకంగా సీతమ్మధార యలమంచిలి శాసనసభ్యుడు పంచకర్ల రమేష్‌బాబు గారు సంవత్సరం క్రితం డిఆర్సీ మీటింగులో చెప్పారు. ఆయన ఇల్లు అమ్ముకుందామన్నా 22–ఎలో ఉంది. సీతమ్మధార, మధురవాడ, ఎండాడ, 104 ఏరియా ఈ విధంగా ఒక ప్రాంతం కాదు. అన్నీ 22–ఎలో ఉన్నాయి. ఇంతవరకూ జిల్లాలో సమావేశాలు పెట్టాము. అధికారుల దృష్టికి తీసుకువచ్చాము. కలెక్టర్ గారిని అడిగితే ఆర్‌డిఓ అంటారు, ఆర్‌డిఓ గారిని అడిగితే తహశీల్దారు అంటారు, తహశీల్దారుని అడిగితే సిసిఎల్ఏ అంటారు. అదేమో గొల్లపూడిలో ఉంది. మాకు తిరగడానికి ఒక పూట పడుతుంది. దయచేసి తక్షణమే దీనిమీద తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి(పత్తికొండ) : స్పీకర్ సర్, చుక్కల భూముల పరిష్కారంలో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే. చుక్కల భూములపై హక్కులు పొందడానికి 12 సంవత్సరాలు ఆ భూమిలో వ్యక్తి లేదా, వ్యక్తుల చేతిలో ఉండాలి. దీనికి ఆధారాలు ఈ క్రింద సూచించిన వాటిలో ఏదో ఒకటి సరిపోతుంది. ఇంతకు ముందు రిజిస్టర్ చేయబడిన దస్తావేజులు; రిజిస్ట్రీకరణ శాఖ ద్వారా నిర్వహించబడిన కమతముల రిజిస్టర్‌లోని నమోదులు; 10(1) గ్రామఖాతా; 1–బి–నమోదు; పట్టాదారు పాసుపుస్తకం/హక్కు దస్తావేజులు; ఏదైనా న్యాయస్థానపు ఉత్తరువు లేదా డిక్రీ; లేదా సమర్థ ప్రాధికార సంస్థ యొక్క ఉత్తరువు ఇట్లాంటివన్నీ ఇంతకు ముందు ఉండినది. అయితే జిల్లా అధికారి పై ఆధారాలు ఉంటేనే చుక్కల భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పడంతో ఇబ్బంది ఏర్పడింది. తదుపరి పై వాటిలో ఏ ఒక్కటి చూపినా సరిపోతుందని సవరణ తీసుకుని వచ్చాము.

అధ్యక్షా, చుక్కల భూమి క్రమబద్ధీకరణకు జిల్లా స్థాయి కమిటీకి అప్పజెప్పడం జరిగింది. దీనివలన చాలా జాప్యం జరుగుతుందని తెలిసి సబ్–డివిజన్ స్థాయి కమిటీని దాఖలు పరస్తూ చట్టంలో సవరణ తీసుకుని వచ్చాం. అలాగే సబ్–కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ ఆర్‌డిఓ ఛైర్‌పర్సన్‌గా మరియు తహశీల్దారు సబ్‌కన్వీనర్ కలిగిన సబ్–డివిజనల్ స్థాయి కమిటీకి ఈ చట్టం క్రింద దాఖలు చేయబడిన క్లెయిమ్‌లు పరిశీలించి ఉత్తరువు జారీ చేయుటకు అధికారాలు కల్పిస్తున్నాం. క్లెయిమ్‌ను దాఖలు చేసిన తేదీ నుండి క్లెయిమ్ పరిష్కారానికి ఇప్పుడున్న ఆరు నెలల వ్యవధిని రెండు నెలలకు తగ్గిస్తూ సవరణ తీసుకుని వచ్చాం. సబ్ డివిజనల్ స్థాయి కలెక్టర్ ఉత్తరువుపై 30 రోజుల కాల వ్యవధిలోపల జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో అప్పీల్ దాఖలు చేసుకొనుటకు సవరణ తీసుకుని వచ్చాం.

అధ్యక్షా, సభ్యులు వారి కాలనీల గురించి చెప్పారు. ఇప్పటికే మేము భూదార్ అనే వ్యవస్థను కూడా తీసుకుని వచ్చాం. దీనిపైన మునిసిపల్ పట్టణ ఆస్తులు దాదాపు 32,02,000 వరకు సవరించడం జరిగింది. అది రెగ్యులరైజ్ కూడా చేయడం జరిగిందని తెలియచేస్తూ అసైన్డ్ చేసిన

వివరాలు మీకు కావలసి ఉంటే నేను ఇవ్వగలను. 2,39,00,000 ఎకరాల రెవెన్యూ వ్యవసాయ భూములు, పంచాయతీరాజ్ గ్రామీణ ఆస్తులు 24,21,140, మునిసిపల్ పట్టణ ఆస్తులు 32,02,115 ఇవన్నీ ఇప్పటి వరకూ చేయడం జరిగింది. ఇదేకాకుండా విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఎవరైతే ఆక్రమణలో ఉన్నారో వారు జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పి ఇది వరకే ఆదేశాలిచ్చాం. కానీ రైతులు జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లకుండా పట్టణవాసులుగా వేరే దానికి పోతే తిరస్కరిస్తారు. అందుకోసమే చాలాసార్లు స్పష్టంగా ఆదేశాలివ్వడం జరిగింది. దీనికి ఒక కమిటీ కూడా వేశారు కాబట్టి ఆ కమిటీకి వెళితే, అలాంటి వారికి ఎంఎల్‌ఏలైనా వారికి నచ్చజెబితే రైతులకు గానీ, రెసిడెన్షియల్‌లో ఉన్న వారికి నచ్చజెబితే అవన్నీ సార్టవుట్ అవుతాయి. అవి కాకుండా ఇప్పుడు భూసేవ, భూదార్ అని దీనికి అనుసంధానం చేస్తున్నాం. ఎక్కడైనా సబ్–డివిజన్స్ ఉంటే, సబ్–డివిజన్స్‌లో తప్పనిసరిగా దానిని భూధార్ క్రింద చేసి మరలా ఆక్షేపణ కూడా లేకుండా చేసే విధంగా అమలు పరుస్తున్నాం. దాదాపుగా ఇప్పటికే 85 శాతం సాధించామని నేను తెలియచేస్తున్నాను. పర్సనల్‌గా ఏదైనా ఉంటే నాకు లెటర్స్ రాస్తే నేను పరిశీలిస్తాను.

MR.SPEAKER: Question No.4266 (9) Minister for Marketing.

ప్రశ్న నెం. 4266(9) **శ్రీమతి ఉప్పులేటి కల్పన, ఎం.ఎల్.ఏ.,**

గౌరవనీయులైన మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో మార్కెటు యార్డ్ నిధులను వెచ్చిస్తూ లింక్ రోడ్లను నిర్మించాలని అనేక మంది రైతులు కోరుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడ మయిందా;

ఆ) అందుకు ఖర్చుచేసిన నిధుల పరిమాణంతో పాటు మార్కెటు నిధులను ఖర్చుపెడుతూ 2014 నుండి ఇప్పటి వరకు నిర్మించిన పాత్‌వేల సంఖ్య ఎంత;

ఇ) ప్రస్తుత సంవత్సరంలో పాత్‌వేలను నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.ఆది నారాయణరెడ్డి)

అ) అవునండీ.

ఆ) ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ నిధులతో మిళితం చేస్తూ గ్రామీణ లింక్ రోడ్లను వేయడం కోసం 2014–15 సంవత్సరానికి ఎఎంసి నిధులలో 20 శాతాన్ని వినియోగించుకోవడానికి 29–02–2016 తేదీగల జి.ఓ.ఎం.ఎస్ నెం.17 ద్వారా ప్రభుత్వం అనుమతించింది. ఆప్రకారంగా, 50 శాతం ఎఎంసి నిధులు & 50 శాతం ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ నిధుల ఆర్థిక

విధానంతో మొత్తం రూ. 163.05 కోట్ల వ్యయంతో 3062 లింక్ రోడ్లను మంజూరు చేయడమయింది. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అయిన పి.ఆర్ & ఆర్.డి శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం పై వాటిలో 1963 లింక్ రోడ్లు పూర్తయ్యాయి. మిగిలిన 1099 లింక్ రోడ్లు పురోగతిలో ఉన్నాయి.

ఇ) గ్రామీణ లింక్ రోడ్లు/క్షేత్రాలకు పాత్‌వేలను మంజూరు చేయడం కోసం ప్రజా ప్రతినిధుల నుండి అందిన వినతి పత్రాలను దృష్టిలో ఉంచుకొని, 50 శాతం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వాటాను తగురీతిగా వినియోగించుకుంటూ 2016-17 & 2017-18 ఆర్థిక సంవత్సరాలకు సంబంధిత ఎ.ఎం.సిల వార్షిక ఆదాయంలో 20 శాతాన్ని వినియోగించుకునేందుకు అవసరమైన ఉత్తురువులను జారీ చేయాలని అభ్యర్థిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడమయింది.

అనుబంధం –I

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల సహకారంతో ఎ.ఎంసి నిధులతో చేపట్టిన లింక్ రోడ్లపై నివేదిక

వరుస సంఖ్య	జిల్లా పేరు	మంజూరు చేసిన లింక్ రోడ్ల సంఖ్య	పూర్తి చేసిన లింక్ రోడ్ల సంఖ్య	పురోగతిలో ఉన్న లింక్ రోడ్ల సంఖ్య	ఏఎంసి వాటా 50 శాతం రూ. లక్షలలో	ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వాటా 50 శాతం రూ. లక్షలలో	మొత్తం రూ. లక్షలలో
1	శ్రీకాకుళం	202	114	88	339.24	339.24	678.48
2	విశాఖపట్టణం	51	19	32	120.015	120.015	240.03
3	విజయనగరం	65	4	61	351.35	351.35	702.7
4	తూర్పుగోదావరి	485	339	146	1015.14	1015.14	2030.28
5	పశ్చిమగోదావరి	337	324	13	2235.14	2235.14	4470.28
6	కృష్ణా	435	271	164	517.965	517.965	1035.93
7	గుంటూరు	675	424	251	2090.83	2090.83	4181.66
8	ప్రకాశం	196	165	31	491.56	491.56	983.12
9	నెల్లూరు	156	133	23	312.55	312.55	625.1
10	చిత్తూరు	75	41	34	120.08	120.08	240.16
11	కడప	116	0	116	97.00	97.00	194.00
12	కర్నూలు	197	90	107	371.665	371.665	743.33
13	అనంతపురం	72	39	33	89.805	89.805	179.61
	మొత్తం	3062	1963	1099	8152.34	8152.34	16304.68

10.00 AM

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు) : ధన్యవాదాలు అధ్యక్షా మంత్రిగారు ఇప్పటికే చాలా రోడ్లను పూర్తి చేశాము, కొన్ని రోడ్లు పురోగతిలో ఉన్నాయని చెప్పడం జరిగింది. ఈ రోడ్లు ఊరి నుంచి రైతులు పొలాలకు వెళ్లే రోడ్లు. రాష్ట్రంలో ఈ లింక్ రోడ్ల కోసం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అయితే

గతంలో ఎక్కువగా లింక్ రోడ్లంటే మార్కెటింగ్ యార్డ్ నిధుల నుంచి ఎక్కువగా నిర్మాణం జరుగుతుండేవి. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2014-15, 2015-16 ఈ రెండు ఆర్థిక సంవత్సరాల్లోనే ఎక్కువగా నిర్మాణాలు జరిగాయి. ఆ తర్వాత లింక్ రోడ్ల నిర్మాణం అనేది జరగలేదు. మార్కెటింగ్ అధికారులను గానీ ఛైర్మన్లను గానీ అడిగితే వాళ్లు నిధులు ఫ్రీజ్ అయినాయని చెబుతున్నారు. నిధులు రిలీజ్ కావడంలేదు అందువల్ల మేము చేయలేకపోతున్నామని చెప్పారు. అయితే నిధులైతే ఉన్నాయని చెబుతున్నారు. దీనిలో ఎక్కువగా లింక్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణం జరుగుతుంది. అయితే ఎన్ఆర్ఇజిఎస్ నిధులు మొన్నటి వరకు కేవలం సిసి రోడ్లకే లింకప్ అయి ఉంది. సిసి రోడ్లకు ఎన్ఆర్ఇజిఎస్ నిధుల లింకప్ అనేది తర్వాత అయ్యింది గానీ, ముందు లేదు. దాని వల్ల గ్రావెల్ రోడ్లను, బిటి రోడ్లను ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో లింకప్ చేయడానికి వీలు కాలేదు. అయితే పొలాలకు వెళ్లేందుకు సిసి రోడ్లను వేయలేము కాబట్టి, సిసి రోడ్లను కేవలం ప్రజలు ఎక్కడైతే నివాసం ఉంటారో అక్కడే నిర్మించే విధంగా గతంలో పర్మిషన్ ఉంది. అయితే దానిని ఇప్పుడు మార్చాము. జీఓ ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. చాలా సంతోషం. ఈ నిధులను వినియోగించు కోవడానికి ఉత్తర్వులను జారీ చేయమని ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించామని చెప్పారు. ఇంకా ఎలాంటి జీఓ అయితే రాలేదు. రైతులు మాత్రం చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వందల లింక్ రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. కాబట్టి వెంటనే ఏదైతే జీఓను జారీ చేయాలో, దానిని ప్రభుత్వం వెంటనే జారీ చేస్తే రైతులకు ఉపయోగపడుతుంది. అంతేకాదు, మొత్తం జిల్లా వైజ్ లిస్ట్ ఇచ్చారు. అయితే నియోజకవర్గం వైజ్‌గా ఎన్ని రోడ్లు వచ్చాయి, ఆ రోడ్లు ఏమిటనే వివరాలను కూడా ఇస్తే మాకు కొంత క్లారిటీ ఉంటుందని తమరి ద్వారా మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి)ః ధన్యవాదాలు అధ్యక్షా, సోదరీమణి కల్పన గారు కొత్త రోడ్లను అడుగుతున్నారు. గత మూడేళ్లుగా మార్కెట్ కమిటీ లింక్ రోడ్లు ఎన్ఆర్ఇజిఎస్ మ్యాచింగ్‌తో పని చేసి, మార్కెట్ నుంచి ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు రిలీజ్ కాలేదు. పనులు అయిపోయి మూడేళ్లు అయ్యింది. రేపోమాపో కోడ్ కూడా వస్తుంది. గత మూడేళ్లుగా మార్కెట్ కమిటీ లింక్ రోడ్లు ఏవైతే ఇండికేషన్ ఇచ్చారో, రూ.80 లక్షలు లెక్కన, కోటి రూపాయలు లెక్కన, ఒక పైసా కూడా రిలీజ్ చేయకపోవడం వలన అక్కడి కాంట్రాక్టర్లు, వివిఎస్‌సిలు చాలా ఇబ్బంది పడుతున్నారు. తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాము, ఈ సమస్య మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా? ఎందుకు రిలీజ్ చేయడం లేదు? ఇండికేషన్ మీరే ఇచ్చారు. వర్క్స్ కంప్లీట్ చేయమన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ మ్యాచింగ్ చేసుకున్నాం. మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయకుండా

పెండింగ్ పెట్టారు. అయిపోయిన వర్కులన్నింటికీ, ఇవాళ విలేఎల్సిలు గానీ కాంట్రాక్టర్లు గానీ చాలా ఇబ్బంది పడుతున్నారు. తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. తక్షణం నిధులను మంజూరు చేయాలి. పనులు అయిపోయాయి మీరు డబ్బులు ఇవ్వడం లేదు. ప్రాబ్లం ఏమిటి? మీరు చెప్పిన పనిని మేము చేశాము. కాబట్టి తక్షణమే నిధులను విడుదల చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు – పశ్చిమం)ః అధ్యక్షా ఇది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న. ఎందుకంటే అనేక గ్రామాలలో ఒక యూరియా కట్టను కొనడానికి ఎంత ఖరీదవుతుందో, ఆ యూరియా కట్టను పొలానికి చేర్చడానికి అంతే ఖర్చవుతుంది. ముఖ్యంగా మార్కెట్ యార్డ్కు వచ్చే ఫండ్లో 25 పర్సెంట్ (సిఎంఎఫ్) సెంట్రల్ మార్కెటింగ్ ఫండ్కు తరలించడం జరుగుతోంది. ఆ సెంట్రల్ మార్కెటింగ్ ఫండ్ను వీళ్లు ఏమి చేస్తున్నారనేది మంత్రిగారు ఈ సభ ముందు ఉంచాలి. రెండోది అసలు అర్బన్-రూరల్లో ఉన్న ఇంటర్ లింక్ రోడ్లను.... ఉదాహరణకు గుంటూరు మార్కెట్ యార్డ్ ఉంది. గ్రామాల నుంచి గుంటూరు మార్కెట్ యార్డ్కు వచ్చే రోడ్లను అర్బన్లో మీరెందుకు ఇగ్నోర్ చేస్తున్నారు? మూడు, అసలు మీరు మార్కెట్ యార్డ్లో వచ్చిన డబ్బుల్లో ఇంత పర్సెంటేజ్ అని గనుక రూరల్ రోడ్లకు, పొలాలకు వెళ్లే బాటలకు మీరు రిజర్వ్ చేయకపోతే ఈ ఫండ్ తప్పకుండా నిరుపయోగమవుతుంది. ఈరోజు పంట పండించడానికి రైతులు తీసుకువెళ్లే యూరియగానీ, ఎరువులు గానీ – మళ్లీ పంటను ఇంటికి చేర్చుకోవడానికి ఉండే సప్లైగానీ.. ఎందుకంటే నార్త్ ఈస్టర్న్ స్టేట్స్లో కాఫీ గానీ, టీ గానీ పండిస్తే ట్రాన్స్పోర్టుకు అయ్యే ఖర్చు మొత్తం ఈరోజు ఆ బోర్డులే భరిస్తున్నాయి. అట్లాగే ఈరోజున రైతులు పొలాల నుంచి ఇంటికి తీసుకెళ్లడానికి గానీ, మార్కెట్కి తీసుకురావడానికి గానీ అయ్యే ఖర్చులను భరించే పరిస్థితుల్లో మీరు ఉన్నారా? ఖర్చులను భరించలేనప్పుడు కనీసం మౌలిక సదుపాయల నిమిత్తం, మీకు వచ్చిన ఫండ్లో 25 పర్సెంట్గానీ 30 పర్సెంట్గానీ తప్పకుండా రిజర్వ్ చేయకపోతే, ఈ మార్కెట్ ఫండ్కి అర్థం లేదు. అందుకని మంత్రిగారిని స్పష్టంగా అడగదల్చుకున్నాను. Definitely you please make a bill. దయచేసి, సిఎంఎఫ్లు గానీ లేక మార్కెట్ ఫండ్లో ఉన్న పర్సెంటేజీని గానీ గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లకు ఇవ్వకపోతే డెఫినెట్గా హాస్యాస్పదమవుతాం. అందుకని మీ దగ్గర ఉన్న (సిఎంఎఫ్) సెంట్రల్ మార్కెట్ ఫండ్లో మీరు ఎంత పర్సెంటేజ్ని రూరల్ రోడ్లకు ప్రకటిస్తారనే వివరాలను ఈ సభ ముందు ఉంచాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు): అధ్యక్షా కల్పన గారు గానీ, వేణుగోపాలరెడ్డిగారు, బండారు సత్యనారాయణమూర్తి గారు అడిగిన ప్రశ్నలకు సంబంధించి, వాస్తవం అధ్యక్షా, నేను దీనిని దృష్టిలో పెట్టుకొని, ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళతాను. మార్కెట్ కమిటీ ఛైర్మన్లందరితో ఆల్‌రెడీ సమావేశమై చెప్పడం కూడా జరిగింది. మనం ఈ మొత్తాన్ని రిలీజ్ చేయకపోతే, గత మూడు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభ్యులు అడగటం ఇస్తామని చెప్పడం కూడా జరిగింది. పాత పేమెంట్ అయితే అది ఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్. ప్రతి జిల్లా కలెక్టర్ వాళ్ల అమౌంట్ నుంచి ఇవ్వాలి. 20 పర్సెంట్ మాత్రమే మార్కెట్ యార్డ్ నిధులు ఉంటాయి. అది సిఎంఎఫ్ కావచ్చు లేక స్థానిక ఫండ్స్ కావచ్చు. ఆ ఫండ్స్ అయితే మేము రిలీజ్ చేశాము. మిగతా 80 పర్సెంట్ ఫండ్స్‌ని ఆ యొక్క స్థానిక జిల్లా కలెక్టర్ రిలీజ్ చేయాలి. ఉదాహరణకు గుంటూరైతే గుంటూరు కలెక్టరు, కృష్ణా అయితే కృష్ణా జిల్లా కలెక్టరు, విశాఖపట్నం అయితే విశాఖపట్నం జిల్లా కలెక్టర్ రిలీజ్ చేయాలి. మా కడప జిల్లాలో కూడా మేము స్టడీ చేశాము. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, మార్కెట్ యార్డ్ ఫండ్స్ తక్కువ వస్తున్నాయనే ఉద్దేశంతో గౌరవ పంచాయితీరాజ్ శాఖా మంత్రి గారి దగ్గర కూర్చొని, జవహర్‌రెడ్డి గారు అందరం కూర్చున్న తర్వాత, మెమో నెంబర్. 28028 ద్వారా గ్రామీణ ఉపాధి ఫండ్స్ 85 పర్సెంట్ మెటీరియల్ కాంపోనెంట్, 15 పర్సెంట్ లేబర్ కాంపోనెంట్‌ని దృష్టిలో పెట్టుకొని, మార్కెట్‌యార్డ్ ఫండ్స్ లేకపోయినా, ఒకవేళ ఖర్చు వేరే విధంగా అయినాయని ముఖ్యమంత్రి గారు చెప్పడంతో దానిని దృష్టిలో పెట్టుకొని, నేను మా జమ్మలమడుగు నియోజకవర్గంలో 216 రోడ్లను ఇవ్వడం జరిగింది. అమౌంటును కూడా రిలీజ్ చేశారు.

ఏమైనా స్థానిక సమస్యలు ఉంటే గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాము. ఇక్కడ మా సెక్రెటరీ గారు, కమీషనర్ గారు కూడా ఉన్నారు. వాళ్లకు చెప్పి కలెక్టర్లందరితో పర్సనల్‌గా మాట్లాడి ఎక్కడైనా పనులు చేసి, బిల్లులు పెండింగ్ ఉంటే ఫండ్స్‌ని రిలీజ్ చేస్తామని చెబుతున్నాం. అంతేకాకుండా 20 పర్సెంట్ సిఎంఎఫ్ గానీ మా నిధులు గానీ, లింక్ రోడ్లతోబాటు కొన్ని చోట్ల సిసి రోడ్ల అవసరం ఉంది. కొన్ని చోట్ల కాంపౌండ్ వాల్స్ అవసరం ఉంది. కొన్ని చోట్ల వాటర్ సౌకర్యం లేదని ఇవ్వాల్సిన అవసరం ఉందనే ప్రతిపాదనలను తయారు చేసి పంపించడం జరిగింది. ఆ ప్రతిపాదనలు సెక్రెటరీ గారి దగ్గరకు వెళ్లాయి. అక్కడ క్లియర్ చేస్తే ఆటోమేటిక్‌గా సభ్యులు కోరిన పనులన్నీ అయిపోతాయి. ఎందుకంటే మళ్లా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్లి వెంటనే ఫండ్స్‌ని రిలీజ్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి): అధ్యక్షా మినిస్టర్ గారు రిలీజ్ చేశామని చెప్పారు. ఇప్పుడే మెసేజ్ వచ్చింది. మా దగ్గర ఈ ప్రశ్న పైన చర్చ జరుగుతుండగా, Market Committee funds not released to Visakhapatnam... అని మెస్సేజ్ వచ్చింది. (సెల్ ఫోన్‌లో మెసేజీని మార్కెటింగ్ శాఖా మంత్రి గారికి చూపిస్తూ) దీనిని మీ ఆఫీసర్లకు పంపించి ఫండ్స్‌ని రిలీజ్ చేయించండి. మీ అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. విశాఖపట్నానికి మాత్రం 20 పర్సెంట్‌లో ఒక్క రూపాయి కూడా రిలీజ్ కాలేదు. ఇప్పుడే మెసేజీ కూడా వచ్చింది. ఆ మెసేజీని తమరికి కూడా (గౌరవ సభాపతికి) చూపిస్తాను. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అధికారులు మంత్రిగారికి తప్పుడు సమాచారమిచ్చారు.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి : అధ్యక్షా నేను కడప జిల్లా జమ్మలమడుగు శాసనసభ్యుడ్ని, మా జిల్లాలో అయితే ఆ ప్రాబ్లం లేదు.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (మైక్ లేకుండా) : సంబంధితశాఖా మంత్రి కాబట్టి రిలీజ్ చేసి ఉంటారు.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి : అక్కడ పర్సనల్‌గా జరిగి ఉండొచ్చు దానిని వెరిఫై చేస్తాము.

10.10 AM

MR. SPEAKER: Question No. 4284 (10) Minister for Civil Supplies.

ప్రశ్న నం. 4284 (10) **శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి,ఎమ్మెల్యే.**

అ) వ్యవసాయ రంగంలో నాణ్యమైన విత్తనాలకు అధిక గిరాకీ ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ) సకాలంలో రైతులకు అవసరమైనన్ని విత్తనాలను అందించడానికి విత్తనాల విక్రయం కోసం తగిన యంత్రాంగమేదీ లేని విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, రైతులందరికీ సంవత్సరమంతా తగినన్ని నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేటట్లు చూడడానికి ప్రభుత్వం ఏదైనా యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తున్నదా;

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయం, అనుబంధ రంగాలు శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి) గారి తరఫున గౌరవ పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) గారి సమాధానం:

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) రాష్ట్రంలో రైతులందరికీ సంవత్సరమంతా తగినన్ని నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేటట్లు చూడటానికి ఒక యంత్రాంగం ఉంది.

ఈ)జిల్లాల జె.డి.ఎ.ల నుండి అందిన విత్తన జాబితాల ప్రకారం, విత్తన సరఫరా సంస్థలు (ఏపిఎస్ఎస్‌డిసిఎల్, ఏపి ఆయిల్ ఫెడ్, ఎన్ఎస్‌సి మొదలైనవి) జిల్లాలలోని మండలాలలో వారి సంబంధిత విక్రయ కేంద్రాలలో విత్తన పరిమాణాలను లభ్యగా ఉంచి, రాష్ట్రంలోని '' ఆధార్ ఆధారిత డి.క్రిషి యాప్'' ద్వారా రైతులందరికీ పంపిణీ చేస్తాయి. అంతేకాకుండా, రాష్ట్రంలోని 5759 మంది విత్తన లైసెన్సు డీలర్ల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా అయ్యేటట్లుగా చూస్తాయి.

***

మిస్టర్ స్పీకర్: వేణుగోపాల రెడ్డి గారూ.......

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి(గుంటూరు – పశ్చిమం): అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారిని స్పష్టంగా అడగదలచుకున్నాను. ఏమిటంటే, ఇంత వరకు ఈ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీని నియమించలేదు. ఇంక వీళ్లు ఒక స్పష్టమైనటువంటి క్వాలిటీ సీడ్స్‌ను ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిస్ట్రిబ్యూషన్ చేయడానికి ఒక సీడ్ సర్టిఫికేషన్ అథారిటీయే authenticated గా లేనప్పుడు ఇంక క్వాలిటీ సీడ్స్‌ను ఏ విధంగా రైతులకు డిస్ట్రిబ్యూట్ చేస్తారు? అందుకని, ఈరోజున గౌరవ మంత్రి గారు ఏదైతే చెప్పారో, నేను గుంటూరు జిల్లాలో వారానికి ఒకసారి తప్పనిసరిగా న్యూస్ వింటూనే ఉంటాను. విజిలెన్స్ వాళ్లు సీడ్స్‌ను సీజ్ చేసినారనే వార్తలు నిత్యం వినబడుతుంటాయి. ఈరోజున సీడ్ బిల్ వచ్చిన దగ్గర్నుంచి మీరు అక్కడున్నటువంటి చట్టాలను ఉపయోగించి ఈరోజున fake seeds ను గానీ, spurious seeds ను గానీ అమ్మేటటువంటి వాళ్ల మీద మీరేమైనా ఇంతవరకు కేసులు నమోదు చేసినారా? లేకపోయినట్లైతే రైతులు చాలా....... భారతదేశంలో దాదాపు 8 శాతం మంది రైతులు only fake seeds and spurious seeds వల్ల నష్టపోతున్నారు. అందుకని, ముఖ్యంగా distribution system వల్ల కూడా కొంచెం అక్కడున్నటువంటి అవకతవకలు గానీ కొంచెం ఛేదించారే తప్ప fake seeds ను మాత్రం నియంత్రించలేకపోతున్నారనే భావన నాలో ఉంది. అందుకని, నేను ముఖ్యంగా మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ సభ ముందు రైతుల పేరున వేరే వాళ్లు దళారులు వ్యాపారం చేసి, ఈరోజున fake seeds అందించే దాని మీద వీళ్లు కఠిన చర్యలు తీసుకోవల్సినటువంటి బాధ్యత ఉంది. Definite గా రబీ గానీ, ఖరీఫ్ గానీ ఉన్నటువంటి డిస్ట్రిబ్యూషన్‌కు

ముందు, ఆ సీజన్‌కు ముందు తప్పనిసరిగా అక్కడ ఎమ్మెల్యే గారు గానీ, లేకుంటే లోకల్ ప్రజాప్రతినిధులతోటి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ సీజన్‌కు ముందుగానే ఒక మీటింగ్‌ను పెట్టి ఎన్ని టన్నుల సీడ్ కావాలి, ఏ రకమైనటువంటి సీడ్ కావాలని చెప్పి చూసినట్లైతే కొంతవరకు రాబోయే రోజుల్లో monitoring easy అవుతుందనేది నేను మంత్రి గారికి సెలవు చేస్తూ, ముందు మీరు సీడ్ సర్టిఫికేషన్ అథారిటీని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? అది కనుక అసలు ఏ రకమైనటువంటి సీడ్స్‌ను సర్టిఫై చేస్తుందనే భావనను కూడా ఈ హౌస్ ముందుంచాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రావణ్ కుమార్ గారూ......

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్(తాడికొండ): స్పీకర్ సార్, ధన్యవాదాలు సార్. గుంటూరు కేంద్రంగా ఈ కల్తీ, నకిలీ విత్తనాల యొక్క దందా బాగా కొనసాగుతోంది. ముఖ్యంగా అనేక చోట్ల మరీ ముఖ్యంగా మా పేరిచర్ల కొండల మధ్య spurious mirchi seeds ను సీజ్ చేశారు. కానీ, యాక్షన్ లేదు. ఈ విత్తనాభివృద్ధి సంస్థకు, గుంటూరులో విత్తనాలు తయారుచేసే ఏజెన్సీలకు మధ్య ఒక nexus నడుస్తోంది. అధికారులకు బాగా తెలుసు. కేవలం దాడులు చేస్తూ సీజ్ చేస్తున్నారు తప్ప వారి మీద చర్యలు లేవు. సర్టిఫికేషన్ ద్వారా సీడ్స్‌ను సప్లై చేయాలనుకున్నప్పుడు కొంత మంది ఏజెన్సీలను ఐడెంటిఫై చేసుకుని కొద్ది మంది వ్యక్తులు మాత్రమే ఈ విత్తనాభివృద్ధి సంస్థలో ప్రభావితం చేసి వారికి నిజంగా భూమి ఉందా, లేదా, ఈ సీడ్స్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన విషయాల మీద అనేది పరిశీలన చేయకుండా చాలా గొప్ప nexus నడుస్తోంది. తరువాత కొన్న వారికే గానీ తరువాత ఏమి చర్యలు లేవనేది తెలుస్తుంది. తరువాత ఆఖరుకు వరి విత్తనాల విషయంలో కూడా ఇటీవల అభివృద్ధి చేసి విత్తనాభివృద్ధి సంస్థ ఇచ్చిన ధృవీకరణాలతో పండించిన రైతులు ఆ వరి విత్తనాల వల్ల కూడా ఇబ్బందులు పడి నారనే విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే ఆ రైతులకు మీరిచ్చిన compensation ఏమిటనేది కూడా నేను తమ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, ఈ కల్తీ సీడ్స్ సప్లై అనేది నిజం. It is a serious matter. మరి Agriculture Department certify చేసిన సీడ్స్ sub standard or spurious అనేది commercial crops like Cotton, Chillies, కంది వంటి వాటిని చూస్తే, అన్నింటిలో కూడా, at least నేను నాలుగైదు చోట్ల తిరిగినప్పుడు, నా దృష్టికి కూడా ఆ విషయం వస్తోంది. నకిలీ విత్తనాల వల్ల రైతు సంవత్సరానికి పెట్టిన పెట్టుబడి పోతుంది. తద్వారా రైతు చేసిన చాకిరి పోతుంది. మొత్తం పంట అంతా పోతుంది. ఎందుకంటే, పత్తి పంట విషయంలోనైతే, కంది పంట విషయంలోనైతే తోటలు చూడటానికి ఆరడుగుల ఎత్తున పెరుగుతాయి కానీ, ఒక గింజ కూడా కనిపించదని చెబుతున్నారు. ఇలాంటివాటిలో Department లో lethargy ఉంది. లేకపోతే collusion ఉంది. కానీ, ఉందనే మాట నిజం. వాటి మీద మీరు stern action తీసుకోకపోతే loss అయ్యేది రైతులు, అగ్రికల్చర్. Indirect గా State. దాని మీద కఠిన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే, ఇందాక శ్రావణ్ కుమార్ గారు చెప్పినట్టుగా కేవలం

డిపార్ట్‌పరంగా విజిలెన్స్ రైడ్ జరుగుతోంది, విజిలెన్స్ విచారణలో కల్తీ సీడ్ అంటున్నారు కానీ, వాళ్ల మీద చర్యలు మాత్రం బయటకు రావడం లేదు. So, ఇటువంటి వాటి మీద సీరియస్‌గా చర్యలు తీసుకోకపోతే చాలా నష్టం స్టేట్‌కు జరుగుతుందనేది మీ దృష్టికి తీసుకువస్తున్నాను and kindly show in how many cases have you took action and in how many such traders are caught and punished.. అనే విషయాలన్నీ చెప్పాలి మీరు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి గారు, శ్రావణ్ కుమార్ గారు......... మరియు అధ్యక్షా, మీరు ఏవైతే ఇష్యూస్ తీసుకువచ్చారో, ఆ ఇష్యూస్ మీద వివరంగా తెలియజేస్తాను. ముఖ్యంగా వేణుగోపాల రెడ్డి గారు సర్టిఫికేషన్ గురించి అడిగారు. సబ్సిడి సీడ్స్ అన్ని కూడా A.P. Seed Certification Agency ద్వారా సర్టిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే రైతులకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది.

రెండవది మిగతా విత్తనాలు truthful label seed market లో అమ్మకాలు జరుపుతున్నారు.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా..

MR. SPEAKER: No, Let him answer.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమైన అంశం. What I am saying is ; Andhra Pradesh State Seed Certification Authority నే నియమించకుండా, రాష్ట్రంలో విత్తనాలను అమ్మే అధికారం మీకు ఎవరిచ్చారని అడుగుతున్నాను. విత్తనాలను సర్టిఫికేషన్ చేసిన తరువాత అమ్మడమనేది వేరు. అథారిటీయే లేకుండా ఎట్లా సీడ్స్‌ను అమ్ముతున్నారని అడుగుతున్నాను. How do you finalize such things? ఏ కంపెనీ ఏ సీడ్స్‌ను తయారు చేస్తోంది? ఏ రకమైన సీడ్ వల్ల ఏ రకమైన ఉత్పత్తులు వచ్చినాయనేటటువంటిది.. Certification Authority లోని మెంబర్స్ లేకపోతే ఇంకా హైదరాబాద్, నాంపల్లి వంటి అడ్రస్‌లను పెట్టుకుని వెబ్‌సైట్‌లు నడుస్తుంటే, ఈ రాష్ట్రంలో సీడ్ మీద ఈ అగ్రికల్చర్ మంత్రి గారు గానీ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ గానీ ఏ రకమైనటువంటి అభిప్రాయాన్ని మీరు బయటకు పంపిస్తారని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: విత్తనాభివృద్ధి సంస్థ, సీడ్ సర్టిఫైంగ్ ఏజెన్సీ ఏ.పి.కి వేరుగా ఉన్నాయని అనుకుంటాను. లేవా?

SRI MODUGULA VENU GOPALA REDDY: Seed Certification Authority is not constituted.

మిస్టర్ స్పీకర్: వెరిఫై చేసుకోండి మంత్రి గారూ. ఎందుకంటే, you are answering on behalf of Minister for Agriculture.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, అథారిటీయే ఏర్పాటు కాలేదు.........

మిస్టర్ స్పీకర్: ఓ.కె. మీకు తెలిస్తే చెప్పండి మంత్రి గారూ........ లేకపోతే concerned Minister గారికి pass on చేయండి, so that he will give reply to the Member.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, నా దగ్గర ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్ ప్రకారం నేను సభకు తెలియజేస్తాను. మిగతా విషయాలు concerned Minister గారికి కూడా inform చేసి అవసరమైతే ఒక మీటింగ్ కూడా call for చేయమని నే ను చెబుతాను. ఇప్పుడైతే మనకున్నటువంటి సమాచారం ప్రకారం సబ్సిడి సీడ్స్ అంతా కూడా Andhra Pradesh State Seed Certification Agency ద్వారా certification చేసిన తరువాత మాత్రమే రైతులకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతోంది.

రెండవది మిగతా విత్తనాలు ఏవైతే ఉన్నాయో, truthful label seeds market లో అమ్మకాలు జరుపుతున్నారు. గౌరవ సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి గారు చెప్పింది కరెక్టు. దాంట్లో ఇంకా మనం చేయవల్సిన అవసరం ఉంది. అందు నిమిత్తం ఒక మీటింగ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు 986 క్వింటాళ్లు, రూ. 986.00 లక్షల విలువైన సీడ్స్‌ను ఇప్పుడు సీజ్ చేయడం కూడా జరిగింది.

మూడవది ఈ 2018-19 వ సంవత్సరంలో లైసెన్స్ క్యాన్సిల్ చేసిన విత్తనాల కంపెనీల వివరాలను గానీ, అదే విధంగా సస్పెండ్ చేసినటువంటి విత్తన కంపెనీల వివరాలను సభ ముందు ఉంచుతాను. విచారణలో తేలినట్టుగానే నకిలీ విత్తన కంపెనీలను one year suspend కూడా చేసినారు. అందులో 1. నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు వారిదేమో లైసెన్స్ రద్దు చేశారు. రెండవది ఒక పదమూడు కంపెనీలను one year పాటు market లో సీడ్స్ అమ్మకుండా సస్పెండ్ చేశారు. దాంట్లో నూజివీడు సీడ్స్ లిమిటెడ్, గుంటూరు; Western Seeds Limited, Kurnool; Neo Seed India Private Limited, Vijayawada; Sri Rama Agri. Genetic Private Ltd., Kurnool; Kaveri Seeds Company Limited, Guntur; Sri Satya Seeds, Guntur; Ankur Seeds Private Limited, Kurnool; Indus Valley Agro Seeds Pvt. Ltd., Kurnool; Paturu Agri Bio Tech Private Ltd., Kurnool; Pro Seed Genetics Private. Ltd., Kandukuru, Prakasam District; Azadi Bio-Science Private. Ltd., Guntur; My Seeds Private Ltd., Kandukuru, Prakasam District; Bhavya Seeds, Nellore. ఈ పదమూడు విత్తన కంపెనీల లైసెన్స్‌ను one year suspend చేయడం కూడా జరిగింది. తరువాత 2016-17 సంవత్సరంలో నేను అగ్రికల్చర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు రెండు విత్తన కంపెనీలు ఏదైతే మిరప విత్తనాలు అమ్మిన దాంట్లో..... చిల్లీస్..... బ్రహ్మపుత్ర సీడ్ కంపెనీ మరియు జీవా అగ్రిటెక్స్ సీడ్ కంపెనీ. ఈ రెండు కంపెనీల విషయంలో మనం లైసెన్స్ రద్దుచేయడంతో పాటు పి.డి. యాక్ట్ కూడా అమలుచేసి సంబంధిత కంపెనీల యాజమాన్యం మీద చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. ఆ టైమ్‌లో కావేరి సీడ్స్‌లో కూడా కొంత ఏదైతే జనరేషన్‌లో మార్పు వచ్చిందో వారి చేత మనం నష్టపరిహారం కూడా రైతులకు ఇప్పించడం జరిగింది.

ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మరియు పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని రైతులకు కూడా మనం నష్టపరిహారం కట్టించడం జరిగింది.

10.20 AM

పీడీ యాక్ట్ పెట్టి చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. ఆ సమయంలో కావేరీ సీడ్స్‌లో కూడా.. కొంత ఏదైతే జనరేషన్‌లో మార్పు వచ్చిందో అందుచేత చిలకలూరిపేట, పెదకూరపాడు నియోజకవర్గ రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించడం జరిగింది. సభ్యులు శ్రీ మోదుగుల వేణు గోపాల్ రెడ్డి గారు, శ్రావణ్ కుమార్ గారు, ఇచ్చినటువంటి సలహాలను సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చి అవసరం అని భావించిన పక్షంలో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకుని నకిలీ విత్తనాలు కానీ, కల్తీ విత్తనాలు కానీ మార్కెట్‌లోకి రాకుండా చూసేందుకు ప్రభుత్వం మరింతగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ మోదుగుల వేణు గోపాల్ రెడ్డి తమ స్థానం నుండి లేచారు.)

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి : లైసెన్స్ రద్దు చేస్తే మాకేమి వస్తుంది అధ్యక్షా, the Seed Code Bill clearly says that అటువంటి వారికి ఆరు నెలల జైలు శిక్ష విధించే అధికారం కూడా ఈనాడు ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే seizure of seeds తరువాత .. పత్రికల్లో వార్తలు వస్తాయి, కేసు ఒకటి కూడా నమోదు కాదు. దయాదాక్షణ్యాలు మీద వాళ్లను వదలిపెట్టడం ఎందుకు అధ్యక్షా? క్లియర్‌గా మీకున్న చట్టం ప్రకారం రూ.50,000/- ల జరిమానా గాని ఆరునెలలు జైలు శిక్ష విధించే అధికారం చట్టం ద్వారా కలిగి ఉంటే ఆ చట్టం అమలు చేయకుండా వాళ్ల లైసెన్సులు రద్దు చేశాము, సస్పెండ్ చేశాం అంటే ఉపయోగం ఏమిటి అధ్యక్షా. Definitely I want a clear statement from the Minister. ఐనా ఇంతటి ముఖ్యమైన ప్రశ్న సందర్భంలో సంబంధిత మంత్రి గారు ఎక్కడ అధ్యక్షా?

MR. SPEAKER: He took my permission.

SRI MODUGULA VENUGOPAL REDDY : OK.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు నేనేమంటాను అంటే, the question is very serious and pertinent one. సకాలంలో ఇటువంటి ప్రశ్న రావడం సభ్యులు వేణుగోపాల్ రెడ్డి గారు చెప్పినట్లుగా Certifying Agency మనం constitute చేయలేదు అందులో మెంబర్స్‌ను పెట్టాలి. తరువాత అటువంటివి దొరికినప్పుడు seizure is not the solution. Seizure తోపాటుగా వ్యక్తులను కూడా

పరీక్ష చేయాలి. లేకపోతే ఇవి సీజ్ చేస్తూ లైసెన్స్ క్యాన్సిల్ చేశారనుకోండి మరో మూడు రోజులో అదే మనిషి ఇంకొక పేరుతో వస్తారు. ఇలాంటి వాటిని ప్రివెంట్ చేయడానికి పటిష్టమైనటువంటి చట్టం తీసుకు రావాలి. అల్టిమేట్‌గా ఏమిటంటే 70% of the people are in agriculture. వాళ్ల హక్కులను మనం కాపాడ లేకపోతే చాలా నష్టపోతారు. కాబట్టి అటువంటి చర్యలు తీసుకోడానికి మీరు సంబంధిత మంత్రి గారితో మాట్లాడి చర్యలు చేపట్టండి.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా, సంబంధిత మంత్రి గారితో మాట్లాడి 8వ తారీఖునే ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుని ఏ విధమైన చర్యలు తీసుకుంటే నిరోధించడానికి అవకాశం ఉంటుందో ఆ విధంగా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిష్టర్ స్పీకర్ ః ఓ. కే., నౌ క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్. ఇప్పుడు సంతాప ప్రతిపాదన

<u>సంతాప ప్రతిపాదన</u>

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జాగర్లమూడి రాఘవరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. శ్రీ జాగర్లమూడి రాఘవరావు గారు 1989-94 సంవత్సర కాలంలో ప్రకాశం జిల్లా అద్దంకి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019వ సంవత్సరం ఫిబ్రవరి 03 వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి మృతికి సంతాపంగా ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(అనంతరం సభ్యులు తమ స్థానం నుండి లేచి నిలుచొని మౌనం పాటించారు.)

MR.SPEAKER: Papers included in the agenda are deemed to be have been laid on the Table of the House.

<u>PAPERS LAID</u>

1."A copy of the 41st Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the Year 2017-18, as required under Section 394 of the Companies Act, 2013."

2."A copy of the 18th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2017-18, as required under Section 394 of the Companies Act, 2013."

3."A copy in each of the Annual Reports of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2014, 2014-15 and 2015-16 as required under Section 619 (A) (3) of the Companies Act, 1956."

PRESENTATION OF REPORTS:

MR.SPEAKER: Vishnu Kumar Raju Garu to lay the Reports of the Public Accounts Committee.

SRI P.VISHNU KUMAR RAJU: On behalf of the Chairman of the Public Accounts Committee, I beg to present:

i) Report (Ninth) on the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) of Government of Andhra Pradesh for the year 2012-13 and Para 2.1 of Chapter 2 of 2015-16 Pertaining to Water Resources Department.

ii) Report (Tenth) on the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) of Government of Andhra Pradesh for the year ended March 2012 pertaining to Energy, Infrastructure and Investment Department.

iii) Report (Eleventh) on the Report of the Comptroller and Auditor General of India (State Finances) of Government of Andhra Pradesh for the years 2014-15 & 2015-16 pertaining to Finance Department.

iv) Report (Twelfth) on the Report of the Comptroller and Auditor General of India (G & SSA) for the year 2015-16 pertaining to Revenue Department.

v) Report (Thirteenth) (Special) Report on action taken by Tirumala Tirupati Devasthanam on the recommendations of the Committee on Public Accounts contained in their earlier report (2004-2005) pertaining to Accounting System and Audit of accounts of Tirumala Tirupati Devasthanams."

MR.SPEAKER: Reports presented. Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) (AMENDMENT) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Human Resources Development to move the motion for the introduction of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2019.

SRI GANTA SRINIVASA RAO (MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

2. THE ANDHRA PRADESH INTELLIGENT GLOBAL HUB FOR DIGITAL PEDAGOGIES BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Human Resources Development to move the motion for the introduction of the Andhra Pradesh Intelligent Global Hub for Digital Pedagogies Bill, 2019.

SRI GANTA SRINIVASA RAO (MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Intelligent Global Hub for Digital Pedagogies Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Intelligent Global Hub for Digital Pedagogies Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

3. **THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT) BILL, 2019.**

MR.SPEAKER: I shall now request the Minister for Transport, BC Welfare and Empowerment, Handlooms & Textiles to move the motion on behalf of the Minister for Finance & Planning, Commercial Taxes and Legislative Affairs for the introduction of the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS & TEXTILES)(DEPUTISING THE MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

4. **THE ANDHRA PRADESH BACKWARD CLASSES SUB-PLAN (PLANNING, ALLOCATION AND UTILISATION OF FINANCIAL RESOURCES) BILL, 2019.**

MR.SPEAKER: I shall now request the Minister for Transport, BC Welfare and Empowerment, Handlooms & Textiles to move the motion for the introduction of the Andhra Pradesh Backward Classes Sub-Plan (Planning, Allocation and Utilisation of Financial Resources) Bill, 2019.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS & TEXTILES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Backward Classes Sub-Plan (Planning, Allocation and Utilisation of Financial Resources) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Backward Classes Sub-Plan (Planning, Allocation and Utilisation of Financial Resources) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

10.30 AM

5. THE ANDHRA PRADESH ECONOMICALLY WEAKER SECTIONS OF CITIZENS (RESERVATION OF SEATS IN EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENTS OR POSTS IN THE PUBLIC SERVICES UNDER THE STATE FOR KAPUS) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Transport, BC Welfare and Empowerment, Handlooms & Textiles to move the motion for the introduction of the Andhra Pradesh Economically Weaker Sections of Citizens (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State for Kapus) Bill, 2019.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS & TEXTILES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Economically Weaker Sections of Citizens (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State for Kapus) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Economically Weaker Sections of Citizens (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State for Kapus) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

6. **THE ANDHRA PRADESH ECONOMICALLY WEAKER SECTIONS OTHER THAN KAPUS (RESERVATION OF SEATS IN THE EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENTS OR POSTS IN THE PUBLIC SERVICES UNDER THE STATE) BILL, 2019.**

MR.SPEAKER: I shall now request the Minister for Transport, BC Welfare and Empowerment, Handlooms & Textiles to move the motion for the introduction of the Andhra Pradesh Economically Weaker Sections other than Kapus (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State) Bill, 2019.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS & TEXTILES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Economically Weaker Sections other than Kapus (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Economically Weaker Sections other than Kapus (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Public Services under the State) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, Zero Hour. కల్పనగారు.

శ్రీమతి ఉప్పులేటి కల్పన(పామర్రు)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో గత ప్రభుత్వంలో ఆదర్శ రైతులు ఉండేవాళ్లు. వాళ్లంతా అనర్హులని, క్వాలిఫికేషన్ లేనివాళ్లని,

వాళ్ల పార్టీ కార్యకర్తలను ఆదర్శ రైతులుగా అప్పుడు నియమించటం జరిగింది. మన ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబరు 19, 2014 నుంచి క్వాలిఫికేషన్స్ ఉన్నవాళ్లని, నైపుణ్యం ఉన్నవాళ్లని MPEOల వ్యవస్థను తీసుకు రావడం జరిగింది. వ్యవసాయ శాఖలో రైతుల అభివృద్ధి కోసం, అదేవిధంగా ప్రభుత్వ పథకాలను రైతుల దగ్గరకు తీసుకెళ్లి వాటన్నిటినీ కూడా సక్రమంగా అమలు చేయటం కోసం ఈ MPEOలను ఒప్పంద ప్రాతిపదికన ఏర్పాటుచేసుకోవడం జరిగింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా 4,095 మంది MPEOs ఉన్నారు. ఈ MPEO లందరూ కూడా ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధులుగా ఉంటున్నారు. వీళ్లంతా కూడా మంచి నాణ్యమైన సేవలను అందిస్తూ ఉన్నారు. అయితే వీళ్లు ప్రభుత్వానికి, గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి కూడా ఒక విజ్ఞప్తి చేసుకుంటున్నారు. ఒప్పంద ఉద్యోగులుగా కాకుండా వాళ్లకు ఇప్పటివరకూ గౌరవ వేతనమే ఇస్తున్నందున దానిని పే స్కేల్ రూపంలో మార్చి వాళ్లకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆ 4095 మంది ఒప్పంద ఉద్యోగులు కోరుతున్నారు. వీళ్లు సంప్రదాయ వ్యవసాయం కాకుండా ఎక్కువగా ప్రకృతి వ్యవసాయం చేసేవిధంగా రైతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ శాఖలో ఎన్నో సేవలు చేస్తున్నారు. కాబట్టి ఇది consideration లోకి తీసుకోవాలని, ఏదైతే గౌరవ పే స్కేలు ఇవ్వాలని వాళ్లందరూ కోరుతున్నారో దానిని కొద్దిగా పరిగణలోకి తీసుకోవాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కల్పనగారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ ఎం.మణి గాంధి (కోడుమూరు): అధ్యక్షా, గూడూరు, మునగాల, మల్లాపురం, కొత్తకోట రోడ్డుకు సంబంధించి మన గౌరవ ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేసేటప్పుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు అది టెండర్ అయింది గానీ కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టలేదు. మొన్న జన్మభూమిని కూడా బహిష్కరించారు. కర్నూలు, పరిదంపాడు, పూడూరు రోడ్డులో కూడా ఇదే జరిగింది. పోయినసారి జన్మభూమిని బహిష్కరించారు. ఈసారి కూడా జన్మభూమి బహిష్కరిస్తే కలెక్టరుగారు దానిని తీసుకొని.. ఎందుకంటే ముఖ్యంగా రోడ్లకు అయితే టెండర్లు అయ్యాయి గానీ, ఈ రెండు రోడ్లూ మొదలుపెట్టడం లేదు.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు): ధన్యవాదాలు అధ్యక్షా. ఏలేరు రిజర్వాయరు అక్కడ కట్టడానికి ప్రధానమైన కారణం, 11 గ్రామాలకు సంబంధించిన ప్రజల యొక్క భూములు, ఊళ్లు కూడా పోయాయి. 1989లో వాళ్ల భూములు అప్పగించడం జరిగింది. ఇవాల్టికి కూడా వాళ్లకు ఎవరికీ నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందలేదు. మ్యాటర్ అంతా కోర్టులో ఉన్నాయి. మన ప్రభుత్వం నుంచి అనుకున్న విధంగా నిధులు కూడా రాకపోవటం వల్ల వాళ్లందరికీ ఇవ్వాల్సిన డబ్బులన్నీ ఆగిపోయి పాపం అందరూ కూడా చాలా ఇబ్బందిపడిపోయి చాలా ప్రాంతాలకు వలసపోయారు. వాళ్లకు ఇండ్లు లేక, ఇండ్ల స్థలాలు కూడా లేకుండా ఉన్నారు. కాబట్టి మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే తక్షణం ఎంతో కొంత నిధులు వెచ్చించి ఆ కోర్టులో ఉన్న మేటర్‌ని తక్షణం పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి): స్పీకర్ సర్, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి చెప్పి పరిష్కరిస్తాము.

శ్రీ కలమట వెంకట రమణమూర్తి (పాతపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా. మారుమూల ప్రాంతమైనటువంటి మా పాతపట్నం నియోజకవర్గంలో కొత్తూరు మండలం అనేది ఒక మూడు మండలాలకు కూడలి. అటు సీతంపేట గాని, ఇటు భామిని గాని, ఇటు కొత్తూరు గాని, అక్కడ ఎక్కడా కూడా పూర్తిగా డిగ్రీ కళాశాల లేదు. దీనివల్ల డిగ్రీ కళాశాల వెళ్లాలంటే ఆముదాలవలస వరకూ వెళ్లాలి తప్పితే ఇంకెక్కడా డిగ్రీ కళాశాల లేదు. మరి గౌరవ ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మినిష్టరుగారికి కూడా పలు దఫాలుగా మేము రిప్రజెంటేషన్స్ ఇచ్చి తెలియజేయటం జరిగింది. ప్రాసెస్‌లో ఉందీ అని అన్నారు గానీ ఆ డిగ్రీ కళాశాల ఇప్పటివరకూ మంజూరు కాలేదు. వెనుకబడిన ప్రాంతమైన ఆ ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే నివగం జూనియర్ కళాశాల కూడా ఒక మారుమూల ప్రాంతంలో ఉంది. ఆ వెనుకబడిన నియోజకవర్గానికి మారుమూల ప్రాంతంలో విద్యను అందుబాటులోకి తీసుకొస్తే కొంత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి కొత్తూరులో డిగ్రీ కళాశాల, అదేవిధంగా నివగంలో జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాం.

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా. చరిత్రాత్మకమైనటువంటి, పండుగలా చేసుకున్నటువంటి ఈ పసుపు-కుంకుమ ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఆడపడుచులందరికీ అందించినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి మా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఆడపడుచులందరి తరఫున ముందుగా వారికి ధన్యవాదాలు, హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. అయితే ఏదైతే పసుపు - కుంకుమ మొన్న ఇచ్చారో, చాలా చక్కగా అందరికీ చెక్కుల ద్వారా ఇవ్వటం జరుగుతోంది. కానీ మా నియోజకవర్గంలో గతంలో ఇచ్చిన రూ.10,000లు పసుపు - కుంకుమల కింద ఏదైతే నాలుగు విడతలుగా ఇచ్చారో, ఇంకా మారుమూల ప్రాంతాల్లో కొంతమందికి, అది వాళ్లకు అవగాహన లేక బ్యాంకులకు వెళితే బ్యాంకు మేనేజర్లు ఇవ్వక కొంచెం ఇబ్బంది అవుతోంది. గతంలో కూడా ఈ సభలో నేను తెలియజేశాను. దయచేసి సంబంధిత వెలుగు శాఖ వారి ద్వారా APD గార్లు, APM, CC వాళ్లకు చెప్పి వాళ్ల అకౌంట్లో ఉన్న పసుపు -కుంకుమల డబ్బులు ఆ మహిళలకు అందేవిధంగా చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే దీనివల్ల పాపం వాళ్లకు తెలియక, గతంలో ఇచ్చినటువంటి పసుపు - కుంకమలు మాకు ఇవ్వలేదని చిన్న బాధలో ఉన్నారు. ఇంత గొప్ప వరాన్ని ఇచ్చినప్పటికీ వాళ్ల చేతికి అందలేదు, కేవలం అధికారుల వలనే అందలేదన్నటువంటి ఇబ్బందిని, దయచేసి తమద్వారా సంబంధిత శాఖ వారికి తెలియజేస్తున్నాను. అది చేయిస్తే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఇచ్చినటువంటి ఆ పసుపు -కుంకమలు మా మహిళలకు కూడా అంది ఆనందంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీమతి పరిటాల సునీతమ్మ(రాప్తాడు): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా, మా భీమవరం నియోజకవర్గంలో డెల్టా మోడర్నైజేషన్‌లో రూ.50 కోట్లు పెట్టి నాలుగు బ్రిడ్జీలు కట్టాము. బ్రిడ్జీలు పూర్తయిపోయి నాలుగు సంవత్సరాలు అయింది. ఆ బ్రిడ్జీలకు అప్రోచెస్ లేక నిరూపయోగంగా పడి ఉన్నాయి. రూ.50 కోట్లు పెట్టి కట్టిన బ్రిడ్జీలకు రూ.4 కోట్లతో అప్రోచెస్ వేయలేకపోతున్నాము. దీనిని ప్రతీ ఒక్కరూ కూడా కామెంట్ చేస్తున్నారు. పబ్లిక్‌కు చాలా ఇబ్బందిగా ఉంది. వెంటనే ఆ బ్రిడ్జెస్‌కు అప్రోచెస్ వేయాలని చెప్పి మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాం.

10.40 AM

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): నేను అడగబోయే సమస్య మేజర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన ప్రశ్న. ప్రధానంగా మా కోవూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న కోవూరు చక్కెర కర్మాగారాన్ని సాక్షాత్తు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మొట్టమొదట జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంలో, మా ప్రాంతంలో మా నియోజకవర్గంలో తిరిగి ఈ కోవూరు షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని చెప్పి హామీ ఇచ్చారు. ఉన్న వాస్తవ పరిస్థితుల్లో గానీ, అక్కడ మిషనరీ పరికరాలు ఉన్న ఆలోచనతో అనేక కమిటీలను కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఏర్పాటుచేశారు. అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం ఫ్యాక్టరీని మరలా తెరిపించే అంశాన్ని కూడా రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్న విషయం మా దృష్టికి రావడం జరిగింది.

దాదాపు 15 సంవత్సరాల పైబడి కొవూరు షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు రాక, వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం మంచి మనస్సు చేసుకొని ఫ్యాక్టరీని తెరిపించే విషయం కొంత ఆలస్యం అయినా కూడా కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు త్వరితగతిన చెల్లించి, కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని మీద్వారా సంబంధిత గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

మొన్న జరిగిన పసుపు-కుంకుమ కార్యక్రమంలో కూడా ఆ కుటుంబాలకు సంబంధించిన ఆడబిడ్డలు వచ్చారు. వారు చాలా మనస్తాపానికి గురైన విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. కార్మికులకు త్వరితగతిన జీతాలు చెల్లించి వారిని, వారి కుటుంబాలకు ఆదుకోవాలని, కుటుంబాలను నిలబెట్టాలని కోరుతున్నాను. వారి బిడ్డలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు. వారి చదువులకు, వైద్య ఖర్చులకు డబ్బులు లేవు, అనేక సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మంచి మనస్సు చేసుకొని కొవూరు షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. నాకు అవకాశాన్ని కల్పించిన మీకు ధన్యవాదాలు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారికి చెప్పి తప్పనిసరిగా పరిష్కరిస్తాం.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : 2006లో Child Marriage Restraint Act కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. అది తేది.01-11-2007 నుంచి అమల్లోకి వచ్చింది. అప్పటినుంచి అమల్లోకి వచ్చినప్పటికీ కూడా పిల్లలు వారి వయస్సు 18, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా పెళ్లిళ్లు జరుగుతున్నాయి.

ఒకసారి ఆ అనాలసిస్ చూస్తే (పేపర్‌ను చూస్తూ), ఈ అనాలసిస్ శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు చెప్పినవి. దీనిలో 1,71,083 మంది అమ్మాయిలు, 1,72,934 మంది అబ్బాయిలు మన ఆంధ్ర రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల్లో 18 సంవత్సరాలు, 21 సంవత్సరాలు వయస్సు రాకుండా కూడా పెళ్లిళ్లు జరిగాయి.

కృష్ణా జిల్లాలో బాల్యవివాహాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. 20,854 మంది అమ్మాయిలకు 18 సంవత్సరాలు వయస్సు రాకుండానే పెళ్లిళ్లు చేయడం జరిగింది. 19,557 మంది అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయస్సు రాకుండానే పెళ్లిళ్లు చేయడం జరుగుతోంది. నవంబర్ ఒకటవ తేదీని Child Marriage Prohibition Day గా గుర్తించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తే కనీసం ప్రజల్లో అవేర్‌నెస్ పెరుగుతుంది. కేసులు బుక్ చేస్తున్నామని చెబుతున్నారు గానీ, అసలు అవేర్‌నెస్ పెంపొందించడంలో ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిన బాధ్యత ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకొవెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

శ్రీమతి వంతల రాజేశ్వరి (రంపచోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గంలో 11 మండలాలు ఉన్నాయి. అందులో ఐదు ముంపు మండలాలు ఉన్నాయి. వి.ఆర్.పురం, కూనవరం, యెట్టపాక, దేవిపట్నం మండలాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీని పూర్తిచేయించలేదు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఉన్న అమౌంట్ కూడా ఇంకా రిలీజ్ చేయలేదు. ఎవరైతే పోలవరం నిర్వాసితులు ఉన్నారో వారికి ఆర్ అండ్ ఆర్ నిధులు విడుదల చేయించి, ఆర్ అండ్ ఆర్ కాలనీని

పూర్తిచేయించాలని పోలవరం నిర్వాసితులు కోరుకుంటున్నారన్న విషయాన్ని మీ ద్వారా మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకొవెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం) : అధ్యక్షా, మా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మహిళా జూనియర్ కాలేజ్ ఇస్తామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారు. అది ఇంతవరకు నెరవేరలేదు.

అలాగే 2016-17లో రైతులకు అవగాహన లేనందున ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదు. రూ.3.80 కోట్లకు ప్రతిపాదనలు కూడా నియోజకవర్గం నుంచి ఒక సెట్ జిరాక్స్ కాపీలు కూడా పంపారు. అది ఫైనాన్స్ శాఖలో ఉంది. దానిని మంత్రి గారు పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ డా.కొండపల్లి అప్పలనాయుడు(గజపతినగరం) : అధ్యక్షా, వైద్య రంగంలో మన ప్రభుత్వం చాలా మార్పులు తీసుకురావడమే గాకుండా పేద ప్రజలు ఈరోజు ఏ ఇబ్బంది వచ్చినా కూడా పర్వా లేదు, మనకు ఆరోగ్య పరంగా అయితే సమస్యలు ఉండవని ఒక భరోసాతో ఉంటున్నారు. మన సౌత్ ఇండియాలోనే మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అవకాశం వల్ల, బడ్జెట్‌లో కూడా కేటా యింపులు ఇవ్వడం వల్ల ఒక వైపు మౌలిక సదుపాయాలు పెరగడం, మరోవైపు వైద్య సిబ్బంది కూడా మెరుగైన సేవలు అందించడానికి బాగా పనిచేయడం జరుగుతోంది.

మనం ఎప్పటినుంచో నామిన్‌క్లేచర్స్ పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు వర్క్ డిస్ట్రిబ్యూషన్ చేసుకోవడానికి పెట్టుకున్నాం. ముఖ్యంగా సిహెచ్‌సి ఆసుపత్రులను చూసుకుంటే ఒక గైనకాలజిస్ట్, పీడియాట్రీషన్ ఉంటారు. మంచి ఎక్విప్‌మెంట్‌కి, ఆపరేషన్ థియేటర్‌కి కోట్లాది రూపాయల ఖర్చు పెడుతున్నాం. కానీ అక్కడ ఒక జనరల్ సర్జన్ గానీ, అనస్తీషియా పోస్టులు లేక

పోవడం వల్ల వారిని నియమించడానికి ఈ నామినిక్లేచర్‌లో ఆ పరిమితులు లేకపోవడం వలన, అక్కడ ప్రజలకు సేవలు అందించలేకపోతున్నాం. అయినా సరే ఇంత మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాత ఒక జనరల్ సర్జన్ గానీ, అనస్తీషియా పోస్టులను గానీ మనం అక్కడ నియమించగలిగితే ఇంకా ఎక్కువ మెరుగైన సేవలు చేయడానికి అవకాశముంటుంది.

గతంలో కూడా ఈ రెండు సంవత్సరాలుగా నా ఉద్దేశాన్ని తమరితో చెప్పాను. దయచేసి మంత్రి వర్యులను, ప్రభుత్వాన్ని కూడా అభ్యర్థిస్తున్నాను. కచ్చితంగా జనరల్ సర్జన్ గానీ, అనస్తీషియా పోస్టులను గానీ మనం ఇవ్వగలిగితే చుట్టు పక్కల ప్రాంతాలకు కూడా మెరుగైన సేవలు చేయగలుగుతామని చెప్పి మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఇప్పటికే రాష్ట్రంలో వైద్యశాఖలో నేషనల్ అవార్డులు చాలా తీసుకున్నాం. వైద్యులు కూడా చాలా చక్కగా పనిచేయడంతో మనం ఈ అవార్డులు తీసుకున్నాం. దయచేసి ఈ పోస్టులు ఇప్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాం. తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

శ్రీ బెందాళం అశోక్(ఇచ్ఛాపురం): అధ్యక్షా, ధన్యవాదాలు. మొన్న అక్టోబర్‌లో వచ్చిన తిత్లీ తుపాను గురించి మీ అందరికి తెలుసు. మీరు కూడా ఆ ఏరియాని చూడటం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రివర్యులు తొమ్మిది రోజులు జిల్లాలోనే ఉండి తొమ్మిది రోజుల్లో నార్మల్ స్థితికి తీసుకువచ్చి మొత్తం అందరికీ కూడా న్యాయం చేస్తూ, ఎన్యూమరేషన్ కూడా రికార్డు స్థాయిలో చేయడం జరిగింది. 85శాతం వరకు కూడా పరిహారం ఇవ్వడం జరిగింది. ఇంకా 15 నుంచి 20శాతం వరకు ల్యాప్సెస్ ఉన్నాయి. అవికూడా తొందరలోనే క్లియర్ చేయమని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కూడా కోరుకుంటున్నాను.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, ఈవిషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. త్వరగా పరిష్కరిస్తాం.

శ్రీమతి మీసాల గీత(విజయనగరం): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పరిపాలనలో అన్ని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని చోట్ల కూడా అవకాశాలు ఇస్తున్నారు. అయితే వెనుకబడిన జిల్లాగా ఉన్న మా విజయనగరం జిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా ముందుకు తీసుకువెళుతున్నారు. అన్ని జిల్లాలో మెడికల్ కాలేజీలు ఉన్నాయి. మరి విజయనగరానికి కూడా ప్రభుత్వ వైద్య కళాశాలని మంజూరు చేయాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులను అదేవిధంగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, సభ్యురాలు చెప్పిన విషయం నోటు చేసుకున్నాం. తప్పనిసరిగా మంత్రిగారితో చెప్పి పరిష్కరిస్తాం.

ఉ.10.50

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి(భీమవరం) : ధన్యవాదాలు అధ్యక్షా, 2004వ సంవత్సరానికి ముందు ఎవరైతే ఎంప్లాయిస్ సెలెక్టు అయిన టీచర్స్ ఉన్నారో వాళ్లందరికీ కూడా పెన్షన్ వర్తింపజేసేటట్లు చేశారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వాళ్లకు ఉద్యోగ పరిమితి ఇచ్చాం కానీ 2004 వ సంవత్సరం తరువాత ఎంప్లాయిస్ ఎవరైతే ఉన్నారో వాళ్లకు పెన్షన్ లేదు. ఉద్యోగ పరిమితి 60 సంవత్సరాలు చేసిన వారికి పెన్షన్ రావడం లేదని చాలా మంది ఎంప్లాయిస్ వాపోతున్నారు. మీ ద్వారా ఎంప్లాయిస్‌కి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాం.

శ్రీ పి.సునీల్ కుమార్(గూడూరు) : ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా ఈరోజు ముఖ్యమంత్రి గారు ముసలి వాళ్లకు, వితంతువులకు, అలాగే ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, ఎవరైతే అణగారిన వర్గాలు ఉన్నారో వారందరికీ కూడా సంక్షేమం రెట్టింపు చేయడం జరిగింది. అందరూ కూడా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ అభయహస్తం రూ.500లు పొదుపు గ్రూప్‌లో ఉన్నటువంటి వారున్నారు. దయచేసి అభయహస్తం ఉన్న వాళ్లకి కూడా ఈ రూ.500లను రెట్టింపు చేస్తే బాగుంటుందని మీ ద్వారా సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోటు చేసుకున్నాం. తప్పనిసరిగా సంబంధిత మంత్రిగారితో చెప్పి పరిష్కరిస్తాం.

MR.SPEAKER: Now, Tea Break for 15Minutes.

(Then the House adjourned at 10.51 am for tea break)

మ.12.00

(విరామానంతరం సభ మ.12.05 గంటలకు తిరిగి సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్: గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను శ్రీ కూన రవికుమార్ ప్రారంభిస్తారు.

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అధ్యక్షా, ధన్యవాదాలు. గత నాలుగున్నర ఏళ్ల క్రితం విభజన తరవాత కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మనది. మన కొత్త రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చేశామో ఆ విషయాన్ని గవర్నర్‌గారి ప్రసంగంలో చాలా ప్రస్ఫుటంగా ప్రస్తావించారు. దానికి నిదర్శనం భారతదేశంలో వృద్ధి రేటు 7.3శాతం ఉంటే మన రాష్ట్రంలో వృద్ధి రేటు 10.66శాతం సాధించాం. అలాగే వ్యవసాయంలో చూస్తే దేశవ్యాప్తంగా వృద్ధి రేటు 2.4శాతం ఉంటే మన రాష్ట్రంలో 11శాతం వృద్ధి రేటు ఉంది. హార్టీకల్చర్‌లో 11శాతం వృద్ధిరేటును మనం సాధించాం. తెలుగుదేశం ప్రభుత్వానికి ఎప్పుడూ మార్గదర్శిగా ఉండి మార్గదర్శకత్వం వహించినది దూరదృష్టి కలిగిన నాయకులు కీ.శే.శ్రీ నందమూరి తారకరామారావుగారు. వారిచ్చిన సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ప్రబోధం అభివృద్ధిలో గానీ, సంక్షేమంలో గానీ మార్గదర్శకత్వం వహిస్తున్నది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలలో నెరవేరనివి చాలా ఉన్నాయి. ప్రతిసారీ ఈ విషయాలను ఎందుకు మాట్లాడాల్సి వస్తున్నదంటే, మన రాష్ట్రం కొత్తగా ఏర్పాటైనపుడు లోక్‌సభలో ఆమోదించి రాజ్యసభలో ఈ విభజన చట్టం గురించి చర్చ జరిగినపుడు అప్పటి ప్రధానమంత్రిగారు రాజ్యసభలో హామీ ఇచ్చినపుడు అపుడు జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ ఉంది. అపుడు విభజన చట్టం ఆమోదించే సమయంలో తెలంగాణ ఏర్పాటును కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇవ్వలేదు, మేం కూడా చేశామని, దానిలో పెద్దమ్మ పాత్రే కాదు చిన్నమ్మ పాత్ర కూడా ఉందని అపుడు గొప్పగా చెప్పుకొన్నది భారతీయ జనతా పార్టీ. అపుడు రాజ్యసభలో అరుణ్ జైట్లీ గారు గానీ, వెంకయ్య నాయుడుగారు గానీ భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ తరఫున మొసలి కన్నీరు కార్చారనే దానికి నిదర్శనం ఈరోజు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. అప్పటి ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అయిదు సంవత్సరాలపాటు ఇస్తామంటే, బీజేపీ సభ్యులు అయిదు సంవత్సరాలు కాదు, పదేళ్లు కావాలన్నారు. ఎందుకంటే తదుపరి ఎన్నికల్లో గెలిచేది మేమే కాబట్టి చేయనిదానికి అయిదేళ్లు ఎందుకు, పదేళ్లు, పదిహేనేళ్లు అడిగినా మాకు నష్టం ఏముంది అన్నట్లు వారు అలా కోరినట్లుగా వారి ధోరణి మనకు కనిపిస్తున్నది. కానీ వారి వాస్తవరూపం ఈరోజువరకు దాచలేరు. మన రాష్ట్రానికి జరిగిన

అన్యాయాన్ని ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఈ సభద్వారా తెలియజేయాలని, ఈ సభద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సిన అవసరం కూడా ఉంది.

కం .

12.10 PM

అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ సభ్యులు సభలో కావొచ్చు, బయట కావచ్చు, వారి నాయకులు కావచ్చు, మేము అన్నీ ఇచ్చేశాం, మేము అన్నీ చేసేశాం అని ఏదేదో మాట్లాడుతున్నారు. అన్నీ ఇచ్చాం, అన్నీ చేశామంటే నిన్న అమిత్‌షా గారు శ్రీకాకుళం జిల్లా పలాస వచ్చారు. పలాస వస్తే కనీసం అమిత్‌షా గారిని, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అయిన వ్యక్తిని పలుకరించే నాధుడే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరువయ్యారు అంటే ప్రజలు భారతీయ జనతా పార్టీ పైన ఎంత ఆగ్రహంగా ఉన్నారనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి? ఈరోజు సభలో ఏ సభ్యుడైనా సరే విభజన జరిగినటు వంటి తీరును గానీ, విభజన వలన జరిగిన నష్టాన్ని గానీ పూరించాల్సిన, బాధ్యత వహించాల్సిన భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించలేదనేది మేము ఎందుకు అనేక పర్యాయాలు ప్రస్తావన చేస్తున్నామంటే ప్రజల్లో ఎంత ఆగ్రహం ఉందనేది సభ ద్వారా ప్రభుత్వం దృ ష్టికి తీసుకు రావాలని తప్ప ఇక్కడ ఎవరినో కించపరచాలనో, ఎవరినో మెచ్చుకోవాలనేది కాదని భారతీయ జనతా పార్టీ సభ్యులు గ్రహించాలి.

అధ్యక్షా, ఇక్కడ ఒకటుంది. మనకు గత మూడు సంవత్సరాల నుంచీ ప్రతిపక్షం కూడా లేదు. మొత్తం ఈ రాష్ట్రానికి ఉండే ప్రజా సమస్యలను ప్రతిపక్ష పార్టీగా మన విష్ణుకుమార్ రాజు గారే... ఆయనకు కూడా కాస్త బాహుబలి దారుఢ్యం ఉంది, ఆయన ఒక్కరే ఈరోజు రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ తాలూకు పాత్రను పోషిస్తున్నారు. బాధ్యత కలిగిన వ్యక్తి రోడ్డుమీద తిరుగుతున్నాడు. బాధ్యతలు లేకపోయినా సరే ఈరోజు ఒక ప్రతిపక్ష పార్టీగా, ఫ్లోర్ లీడర్‌గా బాధ్యత తీసుకున్నందుకు వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రజా సమస్యలు, కొన్ని విషయాలు చాలా స్పష్టంగా సభ దృష్టికి తీసుకు వస్తున్నందుకు ఈ సభ ద్వారా వారిని అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఆరోజు ప్రధానమంత్రి గారు ఇచ్చిన హామీల్లో రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ అనేది రూ.16,078 కోట్లు అయితే రూ.3,979 కోట్లు ఇచ్చారు. ఇది కాగ్ సర్టిఫై చేసింది. నేనడుగుతున్నాను. మొన్న రాజ్యసభ మెంబరు జి.వి.ఎల్.నరసింహారావు గారు ఇన్ని పి.డి.అకౌంట్స్ దేశంలో ఏ రాష్ట్రంలో లేవు, ఇన్ని అకౌంట్స్ ఓపెన్ చేశారు, ఇదొక పెద్ద స్కాము అని ఏదేదో మాట్లాడిన జి.వి.ఎల్. గారికి ఇదే కాగ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.16,079 కోట్లు లోటు బడ్జెట్ ఉంది, దీనిని కేంద్ర ప్రభుత్వం ఆరోజు సమకూర్చాలి అని చెప్పినటు వంటి పరిస్థితిలో ఎందుకు దానిని పరిగణనలోకి తీసుకోవడం లేదు? అంటే మీరు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేయాలనేటు వంటి ఆలోచనే తప్ప ఇందులో

ఇంకొకటి కనిపించడం లేదు. అలాగే రెండవది కేపిటల్‌కు సెక్షన్ 94 – 3(4) ప్రకారం న్యూ క్యాపిటల్‌కు ఫైనాన్షియల్ సపోర్ట్ చేస్తామన్నారు. ఈరోజు న్యూ క్యాపిటల్‌కు రూ.62,623 కోట్లు అవసరమని మనం అడిగితే ఇంత వరకూ ఇచ్చింది రూ.1500 కోట్లు. అదే విధంగా సెక్షన్ 46-2(3) ప్రకారం ప్రధానమంత్రి గారి హామీ Special Development Package రూ.24,350 కోట్లు అయితే రూ.1050 కోట్లు ఇచ్చారు. అంటే ఆరోజు చట్టంలో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ గానీ, కోరాపుట్, బులహంగీత్ ప్యాకేజీ స్థాయిలో ఇస్తామన్నారు. బిజెపి వాళ్లు వెనుకబడిన ప్రాంతాల గురించి, రాయలసీమ గురించి మాట్లాడటం, వెనుకబడిన ప్రాంతాలు శ్రీకాకుళం అని మాట్లాడటం మాటలైతే కోటలు దాటుతున్నాయి, కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదు. ఇంత వరకూ ఇచ్చింది రూ.1050 కోట్లు మాత్రమే. అసలు చట్ట ప్రకారం ఇవ్వాల్సింది రమారమి రూ.24,360 కోట్లు. అధ్యక్షా, ఇంకా దౌర్భాగ్యం, దుస్థితి ఏమిటంటే ఏదైతే రూ.350 కోట్లు, గత సంవత్సరం వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన జిల్లాకు రూ.50 కోట్లు కూడా ప్రధానమంత్రి కార్యాలయం వాళ్లు అకౌంట్‌లో పడినది కూడా వెనక్కు తీసుకోమన్నారు కాబట్టి వెనక్కు ఇచ్చేయండి అని చెప్పి వెనక్కు తీసుకున్న దౌర్భాగ్యం ఈ దేశంలో బహుశా 70 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. మోడీ గారి పరిపాలన, మోడీ మార్కు అనేది చాలా స్పష్టంగా కనబడుతోంది. మోడీ గారి మార్కు అంటే కక్షసాధింపు చర్యలు, ఒక గల్లీ లీడర్‌గా అంటే ఒక ప్రధానమంత్రి స్థాయిలో కాకుండా ఒక గల్లీ లీడర్ స్థాయిలో ఆలోచన చేసి రాష్ట్రాలను ఈ రకంగా discriminate చేయడమనేది చాలా దారుణం. ఇవన్నీ కూడా ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రధానమంత్రి గారి హామీ – స్పెషల్ కేటగిరి స్టేటస్. స్పెషల్ కేటగిరి స్టేటస్‌ను 14వ ఆర్థిక సంఘం వాళ్లు ఇవ్వొద్దన్నారు కాబట్టి మేము ఇవ్వడం లేదని చెప్పారు. అరుణ్‌జైట్లీ గారు ఏ రాష్ట్రానికి ఇవ్వడం లేదని సాక్షాత్తూ పార్లమెంటులో చెప్పారు. మరలా దానికి దొడ్డిదారిన అన్ని రాష్ట్రాలకు స్పెషల్ స్టేటస్ ఇస్తూనే, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ఇస్తూనే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆరోజు ప్రధానమంత్రి గారు రాజ్యసభలో చేసిన హామీ ఏదైతే ఉందో దానిని ఈరోజు వరకూ అమలు చేయలేదు. దానికి బదులుగా స్పెషల్ ప్యాకేజీ ఇస్తాం. ఆ స్పెషల్ ప్యాకేజీ కూడా మేము మీకు నేరుగా ఫండింగ్ ఇవ్వం, మీరు స్పెషల్ పర్పస్ వెహికిల్ పెట్టండి, ముందు మీరు అప్పు తీసుకోండి, అంటే ఇవన్నీ కూడా ఈ రాష్ట్రాన్ని ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టారనేది ఒక్కసారి సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచెప్పడానికి ప్రస్తావన చేశాను. ఇన్ని ఇబ్బందులకు గురి చేసినా ఈ రాష్ట్రాన్ని సహేతుకంగా విభజించకపోయినా విభజన చేసేనాటికి తలసరి ఆదాయం, ఈ సవరణలో ఉన్న 5 రాష్ట్రాల్లో అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. నేటికి కూడా మనకు రూ.33,000 తలసరి ఆదాయం తక్కువ ఉంది. ఈరోజు మనకు రావలసిన డబ్బులు గానీ, ఏదైతే చట్టంలో పొందుపరచిన అంశాలు తు.చ.తప్పకుండా చేసినప్పుడు గానీ, స్పెషల్ ప్యాకేజీ గానీ, స్పెషల్ స్టేటస్ గానీ ఇవన్నీ కూడా ఇస్తే, ఈరోజు మన రాష్ట్రంలో కూడా తలసరి ఆదాయం పెరిగేది. వీటన్నింటికీ కారణం ఇప్పటికీ కూడా

ఈ భారతదేశంలో ఉన్నటు వంటి అనేక రాష్ట్రాల్లో ఏదైతే స్పెషల్ స్టేటస్ లేని రాష్ట్రాల్లో గానీ, స్పెషల్ స్టేటస్ ఉన్న రాష్ట్రాల్లో గానీ అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఆరోజు విభజన చూస్తే ఆస్తులన్నీ భౌగోళిక ప్రాతిపదికన పంచారు. తెలంగాణలో ఉన్న ఆస్తులన్నీ తెలంగాణ రాష్ట్రానికి చెందుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆస్తులన్నీ ఆంధ్రప్రదేశ్‌కు చెందుతాయని చెప్పారు. అప్పుల పంపిణీ మాత్రం జనాభా ప్రాతిపదికన అన్నారు. 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నారు కాబట్టి అప్పులన్నీ ఎక్కువ ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చి మూడున్నర కోట్ల మందే తెలంగాణలో నివసిస్తున్నారు కాబట్టి అక్కడ అప్పులు తక్కువ ఇచ్చారు. అలాగే రాబడులు చూస్తే రెండు రాష్ట్రాల్లో ఉన్న రాబడిని 46 శాతం ఉండేలా పంచారు. దానిని కూడా మనలో మనం ఆస్తుల పంపకానికి 55:42 శాతం పంచుకోమని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా సరే కేంద్ర ప్రభుత్వం అలా కాదు, మీరు 46:54 ప్రకారం పంచుకోండని మరలా కేంద్ర ప్రభుత్వం చెప్పడమనేది ఈ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం ఎంత ద్రోహం చేసింది, దుర్మార్గంగా ఎంతలా ఈ రాష్ట్రాన్ని అణగదొక్కాలని చేస్తున్నదో ఇవన్నీ తేటతెల్లం చేస్తున్నాయి. ఆనాడు ఎన్‌టి రామారావు గారు ఇచ్చిన ప్రభోదం ఏదైతే ఉందో ఆరోజు గానీ, ఈరోజు గానీ ఎప్పటికీ కూడా తెలుగుదేశం ప్రభుత్వం పార్టీ విధానం ఒక్కటే. తెలుగువాడి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన ఏ రాజకీయ పార్టీనైనా, ఏ ప్రదేశం నుంచైనా ఎట్టి పరిస్థితుల్లోనూ వారితో పోరాడతామనేది మా తాలూకు తెలుగుదేశం పార్టీ విధానం, సిద్ధాంతం. మా నాయకుడు ఇచ్చిన ప్రభోదం. దానిని అనుసరించే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు కూడా పరిపాలన కొనసాగిస్తున్నారు.

12.20 PM

అందుకనే ఈ ప్రభుత్వం వయోడక్ట్ అనే దానిని ఏర్పాటు చేసుకున్నది. వయోడక్ట్ అంటే ఏదైనా ఒక రాష్ట్రం పురోగతిని సాధించాలి, అభివృద్ధి చెందాలి, ప్రగతి పథంలో నడిపించాలంటే ఒక విజన్ ఉండాలి. అలాగే విజన్-ఇన్నోవేషన్-అకౌంటబిలిటీ-డిజిటలైజేషన్-ఊబరైజేషన్-కన్వర్జెన్సీ - కమ్యూనికేషన్ అండ్ టెక్నాలజీ. ఇవన్నీ కూడా వయోడక్ట్ అనే ఈ రకమైన స్ట్రాటజీని పెట్టుకొని, ఈ రాష్ట్రం ఒక వైపున అభివృద్ధి మరోప్రక్కన సంక్షేమం. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఎంత చక్కగా పరిపాలన చేస్తున్నామనడానికి నిదర్శనం. ఏదైతే టెక్నాలజీని వినియోగించడం ద్వారా, సంక్షేమ కార్యక్రమాల్లో జరిగే అవినీతినిగానీ, మాల్‌ప్రాక్టీసెస్‌ని గానీ కంట్రోల్ చేయడం ద్వారా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రూ.2,585 కోట్లను ఆదా చేశాము. అంటే అవినీతిని అరికట్టాం. ఉదాహరణకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో ఇందిరమ్మ ఇళ్లని పేరు పెట్టి 14 లక్షల ఇళ్లను భూమి మీద కట్టకుండా, అసలు నిర్మాణాలను చేపట్టకుండా రూ.4,500 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఈరోజు రాష్ట్రంలో ఎక్కడా ఆ విధమైన అవినీతి లేకుండా, సంక్షేమ కార్యక్రమాలకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయడం ద్వారా రూ.2,585 కోట్లను ఆదా చేయగలిగాము.

అంతేకాదు, ఈ మధ్య కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలు వాటి ఆర్థిక స్థితిగతులను, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఏ ఏ రాష్ట్రం ఎంతెంత ఖర్చు పెడుతుందనే వివరాలను ఒక నివేదిక రూపంలో వెల్లడించింది. భారతదేశంలో స్పెషల్ కేటగిరీ స్టేటస్ లేని రాష్ట్రాలు ఏవైతే ఉన్నాయో, ఆ రాష్ట్రాలన్నీ 2018-19 నాటికి 61.5 శాతం అభివృద్ధి పైన ఖర్చు చేస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 72.4 శాతం ఖర్చు చేసింది. సంక్షేమ రంగంలో 51.12 శాతం ఖర్చు చేయడం జరిగింది. అలాగే అప్పుల నిర్వహణను చూస్తే, 2014-15 నాటికి ఈ రాష్ట్రానికి వచ్చిన అప్పులు రూ.1,48,744 కోట్లు. 2017-18 నాటికి రూ.2,23,000 కోట్ల అప్పులు పెరిగాయి. జిఎస్‌డిపిలో అది చూసుకుంటే, 2014-15 నాటికి 28.33 శాతం కాగా 2017-18 నాటికి 27.83 శాతంగా నమోదైయ్యింది. అంటే ఈరోజు ప్రక్కనున్న తెలంగాణా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం, మేము ఆర్థికంగా బాగున్నామని చెప్పుకుంటున్న తెలంగాణా రాష్ట్రం కూడా రూ.1,08,000 కోట్లు అప్పులు చేస్తే, ఇక్కడ మనకు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ఇచ్చారు. అసమానతలతో మనల్ని విభజించి, ఆస్తులను కూడా తెలంగాణాలో ఉంచి, ఇన్ని అసమానతలు ఉన్నప్పటికీ ఈ రాష్ట్రంలో కొత్తగా రూ.70 వేల కోట్లు అప్పులు చేశారు. అంటే ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి నాయత్వంలో ఆర్థిక విధానాలను కాపాడుకుంటూ సిస్టమ్యాటిక్‌గా, అభివృద్ధి - సంక్షేమం ఈ రెండు రంగాలను రెండు కళ్లుగా నడిపిస్తున్న పరిస్థితి ఉంది.

గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో భారతదేశం వృద్ధి రేటు 7.3 శాతంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు 10.66 శాతంగా ఉంది. అలాగే వ్యవసాయ రంగాన్ని చూస్తే, 2.4 శాతంగా భారతదేశం మొత్తంలో ఉంటే, 11 శాతంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అలాగే పారిశ్రామిక రంగంలో భారతదేశం వృద్ధి రేటు 7.1 శాతంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ సగటు వృద్ధి రేటు 9.52 శాతం నమోదైయ్యింది. సేవా రంగంలో భారతదేశం మొత్తంలో 8.8 శాతం ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 9.5 శాతం ఉంది. అంటే మన భారతదేశాన్ని మోది గారు బ్రహ్మాండంగా పరిపాలిస్తున్నారని, అద్భుతాలను సృష్టిస్తున్నారని ఇటువంటి మాటలు చెప్పే పరిస్థితి. మొన్ననే ఒక కమిటీ వాళ్లు ఒక నివేదికను ఇచ్చారు. మోదిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగింది దానికి కారణం demonetization, బ్యాంకింగ్ వ్యవస్థలు కుప్ప కూలిపోవడం, పారిశ్రామిక రంగం కుంటుపడిపోవడం, సేవా రంగాలు కుంటుపడిపోవడం, రియల్ ఎస్టేట్ రంగం కుదేలైపోయే పరిస్థితి వచ్చింది. ఈరోజు ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితులు వచ్చాయి. ఇవన్నీ ఏదో ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన నివేదికలు కాదు. కేంద్రంలో ఉన్న స్వతంత్ర్య సంస్థలుగా ఉన్న వ్యవస్థలు ఇచ్చిన నివేదికలు. ఈ రోజు ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఆనాడు వాజ్‌పేయిగారు భారతదేశంలో ఉన్న అన్ని నదుల అనుసంధానం చేయాలన్నారు. నేను కూడా అది కొనసాగిస్తానని చెప్పిన మోది గారు, ఒక్క నదుల అనుసంధానం చేయలేకపోయినా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, పట్టిసీమ ద్వారా ఇటు గోదావరి–కృష్ణా నదుల అనుసంధానం చేయడం జరిగింది. నాగావళి–వంశధార నదుల అనుసంధానం ఆల్‌రెడీ చేపట్టడం జరిగింది. అలాగే గోదావరి–పెన్నా నదుల అనుసంధానాన్ని కూడా చేసి పంచ నదుల మహా సంగమంగా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరానికి సాగు నీటిని అందించాలి. ఈరోజు వ్యవసాయ రంగంలో చూసుకుంటే, గత సంవత్సరం మైనస్ 30 శాతంగా తక్కువ వర్షపాతం నమోదైనా, ఈ సంవత్సరం మైనస్ 13.43 శాతంగా తక్కువ నమోదైనా, వ్యవసాయ రంగంలో ఈరోజున ప్రొడక్షన్ పెరిగింది. దానికి కారణం ఇరిగేషన్‌కి రూ.65 వేల కోట్లను ఖర్చు పెట్టి 34 లక్షల ఎకరాలు అంటే 4 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 30 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేసే దిశగా ఈరోజు ప్రొడక్షన్‌ని పెంచడం జరిగింది. అలాగే వ్యవసాయ రంగంలో మైక్రో ఇరిగేషన్‌ని పెంచాము. దేశంలోనే మైక్రో ఇరిగేషన్‌కి 10 జిల్లాలు ఉంటే, అందులో ఆరు జిల్లాలు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉన్నాయి.

అలాగే, పట్టిసీమకు మీరు అంత ఖర్చు పెట్టారు ఇంత ఖర్చుపెట్టారని ప్రతిపక్షాలు, విష్ణుకుమార్‌రాజు గారు కూడా చాలా సార్లు మాట్లాడారు. పట్టిసీమకు రూ.1665 కోట్లను ఖర్చు పెడితే, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రూ.40 వేల కోట్ల విలువైన దిగుబడులను సాధించాం. అంటే ప్రొడక్షన్‌ని పెంచాము. ఈ రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచాము. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం, ఎక్కువ ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేశాము. వ్యవసాయం రంగంలో చూసుకుంటే రైతులకు 24 వేల కోట్ల ఋణమాఫీ ఇచ్చాము. రైతుల విషయంలో ఈరోజు మోది గారు చెబుతున్నారు, నేను 75 వేల కోట్లు ఇచ్చాను, ఒక రైతుకి రూ.2000 ఇస్తాం, ఒక రైతుకి రూ.6000 ఇస్తాం, అది కూడా మూడు విడతలుగా ఇస్తామంటున్నారు. ఎక్కడ సరిపోతుంది అధ్యక్ష? ఈరోజు కొత్త బడ్జెట్లో తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆ అన్నం పెట్టే రైతన్నని ఈరోజు ఏ విధంగా ఆదుకుంటామనేది చెబుతూ, ఈ బడ్జెట్‌లో చాలా స్పష్టంగా కేటాయించడం జరిగింది. అలాగే పెన్షన్ల కోసం మన రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల్లో రూ.24,618 కోట్లను ఖర్చు చేశాము.

12.30 PM

పెన్షన్లను పది రెట్లు పెంచాం. ఆనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో రూ.75/- ల పెన్షన్ మొత్తాన్ని రూ. 200/- లకు పెంచి, డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆ మాటను రెండు వేల సార్లు చెప్పారు. ఈనాడు ఆ మొత్తాన్ని పది రెట్లు పెంచాం.

MR. SPEAKER: Yes, please conclude.

శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస): అధ్యక్షా, అలాగే ఈరోజు సంక్షేమం గురించి కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాం. ఆదరణ పథకం కావచ్చు. అలాగే ముస్లిమ్‌లకు కావచ్చు. చేనేత కార్మికులకు రుణ మాఫీ కావచ్చు. అలాగే, ఈరోజు ఇండ్ల నిర్మాణం. ఈరోజు రాష్ట్రంలో 30 లక్షల ఇండ్లను కట్టాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటికే పది లక్షల ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. మరి కొన్ని ఇండ్లు under progress లో ఉన్నాయి. ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో వాళ్లు sanction ఇచ్చింది 2.50 లక్షల ఇండ్లకే. కానీ, వారు నిర్మాణం పూర్తిచేసినటువంటి ఇండ్ల సంఖ్య 14 వేలు మాత్రమే. మిగులు బడ్జెట్‌గా ఉన్నటువంటి రాష్ట్రాల్లో కూడా చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమాన్ని కేవలం చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలో తన కాయ కష్టంతో, పదహారు గంటల పాటు నిత్యం కష్టపడుతూ ఈ రాష్ట్రం కోసం, ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం, రాష్ట్రంలో ఉండే భవిష్యత్తు తరాల కోసం ఈ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే ఒక ఉన్నతమైనటువంటి రాజధాని నగరాన్ని నిర్మించాలని, దేశంలోనే ఉన్నతమైనటువంటి రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన చేస్తున్నటువంటి కృషికి ఈరోజున గవర్నర్ గారి ప్రసంగం పూర్తిగా ప్రతిబింబిస్తోంది. దీనిని నేను పూర్తిగా సమర్థిస్తూ, ఈ తీర్మానాన్ని ఆమోదిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: వాసుపల్లి గణేశ్ కుమార్ గారూ. You have been given seven minutes of time.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(విశాఖపట్టణం-దక్షిణం): ధన్యవాదాలు అధ్యక్షా, గవర్నర్ గారి స్పీచ్, అది మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతున్నది. ప్రధానంగా చెప్పాలంటే, రామాయణం చదవడం, చెప్పడం వంటివి మనం విన్నామే కానీ రాముడంటే ఇలా ఉండాలని, పరిపాలన అంటే రామరాజ్యంగా ఉండాలి అని అందరూ చెబుతుంటారు. కానీ, ఈరోజు నా అదృష్టమో, ఏమో గానీ కళ్లారా శ్రీరామరాజ్యం అనేది ఈరోజున చూస్తున్నానని నేను చెబుతున్నాను. ఎందుకంటే, ప్రతిదాంట్లో కూడా మన భారతదేశంలో పుట్టినటువంటి మహానీయులు బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిని గానీ, మహాత్మా గాంధి గారిని గానీ, స్వామి వివేకానంద గారిని గానీ, అందరూ వారిని ఆదర్శంగా తీసుకుంటుంటారు. వారి మాటలను ప్రభుత్వాలు ఆశయాలుగా తీసుకుని ముందుకు తీసుకువెళ్లాలని చెబుతారే గానీ, ఎవరూ ఇంత వరకు కూడా ఆచరణలో పెట్టలేనటువంటివన్నీ కూడా ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆచరణలో పెట్టిందని సగౌరవంగా గవర్నర్ గారేమో స్వయంగా వారి యొక్క ఉపన్యాసంలోనే చక్కగా కొనియాడడమనేది కూడా జరిగింది. అదే కాదు మొదటిగా చెప్పాలంటే ఒకసారి CII Summit లో విశాఖపట్టణానికి గవర్నర్ గారు వచ్చి ఒక

మాట చెప్పడం జరిగింది. ఏమిటంటే, "I don't know why C.M. Chandrababu Naidu garu calling Andhra Rashtra a Sun rising State. The leader who doesn't know what is sunrise and what is sun set" అని చమత్కారంగా అన్న మాటలు. అంటే, చంద్రబాబు నాయుడు గారు సూర్యుడు ఉదయించేటప్పుడు పనిచేస్తూ ఉంటారు, అదే విధంగా సూర్యుడు అస్తమించే సమయంలో కూడా పనిచేస్తూనే ఉంటారని వారు చెప్పడం జరిగింది. So, అలాంటి వ్యక్తికి it doesn't make a big difference అని చెప్పేసి చెప్పినటువంటి మాటలు ఆరోజున CII Summit సందర్భంగా విశాఖపట్టణంలో గవర్నర్ గారు చెప్పిన సమయంలో మేం వినడం జరిగింది. దానికి వేల కోట్ల అధిపతులు కొట్టిన చప్పట్లతో హాల్ అంతా పొంగి పోయిన రోజు. అటువంటి కొన్ని విషయాలను నేనేమో పరిగణనలోకి తీసుకుని ప్రసంగిస్తాను.

మొదటిగా ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు. గతంలో పరిపాలన చేసిన వాళ్లేమో కేవలం రూ. 200/- లు పెన్షన్ రూపంలో పేదలకు ఇచ్చేవాళ్ళు, అది కూడా సెంట్రల్ గవర్నమెంటు రూ. 200/- లు ఇస్తే, అదే రూ. 200/- ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇచ్చి మేం చాలా పెన్షన్లు ఇచ్చామని చెప్పేసి చెప్పుకున్న రోజులు ఆనాడు 2014వ సంవత్సరానికి ముందు ఉండేటివి. ఆనాడు పెన్షన్లను కేవలం రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మందికి మించకుండా ఇచ్చి చాలా మందికి పెన్షన్లు ఇచ్చామని చెప్పేసి చాలా ఉబలాటపడిపోయి భుజాలు ఎగరేశారు. అదే, ఈరోజున ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల క్రింద రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని అందిస్తోంది. ఇది చెప్పేటప్పుడు ఒకటి మాత్రం గుర్తుంచుకోవాలి. ఐక్యరాజ్య సమితి ఒక నివేదిక ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అరవై సంవత్సరాలు దాటిన వారేమో ఈ 2025 వ సంవత్సరానికి సుమారు 120 కోట్లు జనాభా ఉంటారు. ఈ 120 కోట్ల జనాభాలో నాలుగు నుండి ఆరు శాతం జనాభా వేధింపులకు గురి అవుతున్నారని ఐక్యరాజ్య సమితి ఒక నివేదిక ఇచ్చింది. అంటే, వేధింపులు ఏ విధంగా ఉంటాయి? అంటే కడుపు నిండా తిండి పెట్టకపోవడం, వైద్యం నిమిత్తం మందులు కొని ఇవ్వకపోవడం, Emotional tortures నేమో బెదిరింపుల వంటి వాటికి పాల్పడటం, emotional blackmails చేయడం, లేకుంటే వాళ్ల మీద అరవడం, తిట్టడం, కొట్టడం. ఇంకా దివ్యాంగుల విషయంలోనైతే కాళ్లు కట్టేసి ఏదో రూమ్‌లో పడేసే పరిస్థితి కూడా ఉంటుంది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, మొన్న ఒక నివేదిక Agewell Foundation అనే సంస్థ మన దేశంలో ఉన్న 322 జిల్లాల్లో తిరిగి సుమారు 65% బాగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఒక నివేదిక ఇచ్చింది. అంటే, ఈరోజు దేశంలో కళ్లకు కట్టినట్టుగా ఉండేట్టు ఐక్యరాజ్య సమితి ఇచ్చిన నివేదిక గానీ, లేదంటే, అన్ని జిల్లాలు తిరిగిన Agewell Foundation అనే సంస్థ ఇచ్చిన నివేదక గానీ, అటు బి.జె.పి. ప్రభుత్వానికి కనిపించకపోయినా మన రాష్ట్రంలో చక్కగా అలాంటి 65% ఎవరైతే ఆర్థిక బలంగా లేని ఈ నిరుపేదలు వయస్సు పైబడుతున్న వారినందరిని కూడా చక్కగా ఆదుకోవాలని, ఈరోజున ఎన్.టి.ఆర్. భరోసా అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిరుపేదలకు పెన్షన్ రూపంలో ఇస్తోందంటే, ఆ నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని రాముడు అని కాకపోతే ఇంకేమని అనాలి? ఇది ముందు చూపుతో వారు తీసుకున్న

నిర్ణయం. లబ్ధి పొందిన వాళ్ల ఇళ్లల్లో ఆనందాన్ని నింపే ఒక ప్రక్రియ అని చెప్పేసి నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తమరు మరి కొంత సమయం ఇవ్వాలి. మాట్లాడేందుకు చాలా సబ్జక్ట్ నా ముందు ఉంది. ఇది మంచి సబ్జక్ట్.

మిస్టర్ స్పీకర్: నిజమే. అందరూ మాట్లాడగలరు. మరి టైమ్ లేదు.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్(విశాఖపట్టణం దక్షిణం): అధ్యక్షా, ఈరోజున చంద్రన్న పెళ్లి కానుక. చంద్రన్న పెళ్లి కానుక అనేది కూడా ఒక foreseen thing. చాలా మంది ఏమంటున్నారంటే, ఏముంది, ముప్పై వేల రూపాయలు ఇచ్చేశారులే, లేకుంటే లక్ష రూపాయల వరకు ఇచ్చేశారులే అని Inter caste marriages కు సబంధించి ఇచ్చిన వాటి పైన మాట్లాడతారు. కానీ, ఆశ్చర్యమేమిటంటే, గతంలో ఈ చంద్రన్న పెళ్లి కానుక అనే కార్యక్రమం అమలు కాకముందు రాష్ట్రంగా child marriages జరిగేవి. కానీ, ఈ పథకం అమలు అయినప్పటి నుంచి ఈరోజున ఆంధ్రరాష్ట్రంలో పూర్తిగా ఈ child marriages అనేవి జీరో అయిపోయినాయి. అంటే, See, such a leadership, Sir. ఇది foreseen thing అని చెప్పాల్సిన మాట. మనమేమో కేవలం ఇచ్చింది రూ. 30 వేలు అని గానీ, రూ. 1.00 లక్ష అని మాత్రమే చూస్తున్నాం గానీ ఆ విధంగా child marriages ను రాష్ట్రంలో అరికట్టేటటువంటి యంత్రాంగం కూడా దీంట్లో అక్షరాల ఉందని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఈరోజు చంద్రన్న పెళ్లి కానుక కార్యక్రమాన్ని అమలు చేయడం మొదలుపెట్టాక రాష్ట్ర వ్యాప్తంగా 35,985 పెళ్లిళ్లు జరిగినాయి. అంటే, 35,985 లో మనం ఒక పది శాతం పరిగణనలోకి తీసుకున్నా సరే, ఈ child marriages క్రింద సుమారు 3,500 మందిని అరికట్టునట్టుగా భావించవల్సిన అవసరం ఉందని నేను చెప్పదలిచాను. మరీ ముఖ్యంగా మొన్న హార్వర్డ్ యూనివర్శిటి ప్రపంచవ్యాప్తంగా 18 ఏళ్ల లోపు 70 కోట్ల child marriages జరిగాయని ఒక నివేదిక ఇచ్చింది. ఇదే 2030 వ సంవత్సరానికి వచ్చేసరికి సుమారు ఆ సంఖ్య వంద కోట్లకు చేరుకోవచ్చు అని కూడా ఒక నివేదిక ఇచ్చింది. ఇప్పుడు ప్రజెంట్‌గా బాలిక స్టేజిలో ఉండే వాళ్లేమో వేలల్లో కాకుండా సుమారు ప్రపంచవ్యాప్తంగా 28 కోట్ల మందికి child marriages జరిగే ప్రక్రియ కనిపిస్తోందని కూడా ఒక నివేదిక ఇచ్చింది. అంటే, భారత దేశంలో కూడా ఈ child marriages ఏ మాదిరిగా ఉన్నాయనే విషయాన్ని ఒకసారి మనం గమనించాలి. దీనికి పూర్తిగా ఈ చంద్రన్న పెళ్లి కానుక అనే కార్యక్రమం ద్వారా full stop పడిందని నేను అక్షరాల చెబుతున్నాను. అదే మాదిరిగా ముఖ్యంగా ఆడపిల్లలు గానీ, పుట్టిన బిడ్డలు గానీ, ఈరోజున పుట్టిన దగ్గర్నుండి కూడా అంటే మహిళ గర్భం దాల్చిన దగ్గర్నుంచి కూడా ఆ కన్న తల్లి ఆఖరు స్టేజి వరకు కూడా మనమే ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటున్నాం. తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ అని గానీ, ఎన్.టి.ఆర్. బేబి కిట్ అని గానీ, చంద్రన్న సంచార చికిత్స అని గానీ, National Free Dialysis Programme, అలాగే ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు వంటివన్నీ ఉన్నాయి. దాంట్లో ఒక విషయం నేను చెప్పాలి.

12.40 PM

అధ్యక్షా, ఇటీవల నా నియోజకవర్గంలోని ఆసుపత్రిలో నెలలు నిండక మునుపే ఒక స్త్రీ ఆరు నెలలుకే బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. పుట్టిన ఆ శిశువు బరువు కేవలం 750 గ్రాములు మాత్రమే అధ్యక్షా. నేనే కనుక తండ్రిని అయితే ఆ బిడ్డ ఇంక బ్రతకడు అని చెప్పి give up చేస్తాను. కానీ డాక్టర్లు మాత్రం దైవం మాదిరిగా, ఎందుకంటే వారికున్న ఆ నమ్మకం మాత్రం... ఈ శ్రీరామ రాజ్యంలో ఎంతైనా ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అన్న నమ్మకంతో ఆ బిడ్డను మేము బ్రతికిస్తాము కాని కొంత సొమ్ము ఖర్చు కాగలదని చెప్పగా ఎంత అవుతుందో అని ఎస్టిమేషన్ వేయించుకుంటే రూ.7.00 లక్షలు అవుతుందన్నారు. నేను స్వయాన ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చి ఆ ఏడు లక్షల చెక్కును తీసుకువెళ్లి ఆసుప్రతిలో ఇస్తే, ఆ బిడ్డ బరువు సుమారు 02.200 కేజిలు. గ్రాములు అయింది. అంటే ఒక బిడ్డకోసం చెబుతున్నాను అధ్యక్షా, ఈ రోజు Harvard University శాస్త్రవేత్తలేమో మొత్తానికి 137 దేశాల్లో సుమారుఇప్పటికి 12.30 కోట్ల మంది నెలలు నిండక మునుపే జన్మించిన శిశువుల కారణంగా రూ.11,81,610 కోట్ల రూపాయలు ఆర్థికంగా లోటు వస్తుందని అందులో ముఖ్యంగా మన భారతదేశానికి రూ.2,60,000 కోట్లు నష్టం వస్తుందని చెప్పడం జరుగుతుంది. ఈరోజు మనం తీసుకున్న ఇటువంటి చర్యలవలన భారతదేశంలో ఈ నివేదికలు వస్తున్నాయి. కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం కనీసం ఇలాంటివి అన్నీ అరికడితేనే ఒక రియల్ గవర్నెన్స్, మంచి గవర్నెన్స్.. రాముడి గుడి కడుతామంటారు కానీ రాముని లాంటి రాజ్యం ఇస్తామనే ఆలోచన ఈ బీజేపీ ప్రభుత్వం చేయలేదు. అలాంటివన్నీ కూడా..

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా..

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ తమ స్థానంలోనే నిలుచొని ఉన్నారు.)

MR. SPEAKER: Please Conclude.

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ : అలాంటివి మన రాష్ట్రంలో జరుగకూడదు, పుట్టిన బిడ్డలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలి ఆరోగ్యంగా ఉండకపోతే చదువుకునే వయస్సులో తోటి పిల్లలతో సమానంగా చదువు రాక, ఉద్యోగ దశలో తోటి వారితో సమానంగా పని చేయలేకపోవడం వలన ఆ కుటుంబంపై ఆర్థికంగా భారం పడటమే కాకుండా ఆ భారం రాష్ట్రంపైన, దేశం పైన పడుతుంది. కాబట్టి ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు, ఎన్‌టీఆర్ వైద్య సేవలు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సేవల ద్వారా ఆదుకుంటున్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవలు రూ.2.50లక్షలు నుండి రూ.5.00 లక్షలు చేయడం జరిగిది. ఈనాడు సుమారు 12,00,706 మందికి సేవలందించడం రూ.5,330 కోట్లతో వైద్య

చికిత్సలు రాష్ట్రంలో అందించడం జరుగుతోంది. ఇటువంటివన్నీ ఆరోగ్యం కోసం ఇచ్చిన భరోసా అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ ః సార్, సార్ ఐదు నిమిషాల్లో ముగిస్తాను.

MR.SPEAKER: No more five minutes, please cooperate.. ఇంకా సభ్యులు మాట్లాడాల్సి ఉంది, ముఖ్యమంత్రి గారు కూడా వచ్చి మాట్లాడుతారు. He wants to reply at 01.30 P.M. Before that at least six people have to speak, please cooperate...

శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్ ః ఓన్లీ టూ మినిట్స్, ఈ రోజు ఎడ్యుకేషన్ గురించి చెప్పాలంటే ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి చెప్పాలి. If there are ten Doctors in any community, 20 Engineers in any community, 30 Lawyers in any community, no one will dare to rise their eyebrows against that Community. అని చెప్పేసి, ఒక కమ్యూనిటీ వైపు కన్నెత్తి చూడాలంటే ధైర్యం చాలదు. ఒక వేళ పదిమంది డాక్టర్లు కానీ, ఇరవైమంది ఇంజనీర్లు కానీ ముప్పైమంది లాయర్లు కానీ ఆ కమ్యునిటీలో ఉంటే అన్నారు. అంటే అధ్యక్షా, బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చదువుకు ఇచ్చిన విలువ అధ్యక్షా. అటువంటి విలువలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈనాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకు తీసుకు వెళుతున్నారు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014వ సంవత్సరానికి ముందు సుమారు రూ.15,681 కోట్లతో బడ్జెట్ ఉండగా ఈనాడు రూ.24,961కోట్లు బడ్జెట్, చదువుకు ఇస్తున్నటువంటి విలువలు ఉన్నాయి అధ్యక్షా. ఈనాడు 35 లక్షల మంది విద్యార్థులకు 45,528 పాఠశాలలో చక్కని వేడివేడి మధ్యాహ్న భోజనం అందించడం, అలాగే గత నాలుగు సంవత్సరాల్లో 3640 డిజిటల్ తరగతుల ఏర్పాటుతో ఈనాడు చదువుకు విలువ ఇవ్వడం వంటివి చేయడం వలన రాష్ట్రం మొదటి స్థానంలో ముందుకు సాగుతూ అన్నీ రంగాల్లో అవార్డులను తీసుకువస్తూ చంద్రబాబు నాయుడు గారి పరిపాలన ఏమో ఒక శ్రీ రామరాజ్యంగా అందరకూ కూడా ఉందని చెబుతూ నేను ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణు కుమార్ రాజు గారు.. టెన్ మినిట్స్ ప్లీజ్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, దయచేసి వాసుపల్లి గణేష్ కుమార్ గారికి ఏడు నిమిషాలు తమరు ఇస్తే, 16 నిమిషాలు తీసుకున్నారు. ప్రతిపక్షంలో నేను ఒక్కడినే ఉన్నాను. దయచేసి కనీసం ఒక అర్ధగంట సమయం ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః సాధ్యం కాదండి, ప్లీజ్ కోఆపరేట్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : 20 నిమిషాలు ఇవ్వండి అధ్యక్షా,

మిష్టర్ స్పీకర్ : నో 10 నిమిషాలు. You will get number of opportunities. You can also speak when discussion was taken up on Vote on Account. చాలా మాట్లాడొచ్చు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : నిన్న కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు. కనీసం 15 నిమిషాలు ఇవ్వండి. ఈ బడ్జెట్ మన అమరావతిలో మూడవ బడ్జెట్ సమావేశం. దీంట్లో కేంద్రప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న మూలాన మన రాష్ట్రానికి వృద్ధి రేటు 10.66 శాతం వచ్చింది. ఈ రోజు తమరితోపాటుగా ముఖ్యమంత్రి గారితోపాటు వెళ్లి అవార్డులను చూడటం జరిగింది. బ్రహ్మాండమైన అవార్డులు చాలా బాగున్నాయి, సంతోషం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సంతోషం. అధ్యక్షా ఇంకొకటి మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆ అవార్డులను ప్రధానం చేసింది కూడా కేంద్ర ప్రభత్వ సంస్థలు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా నేరుగా ఇచ్చింది. ఒక ప్రక్కన అవార్డులు తీసుకుంటున్నాము మరొక పక్కన విమర్శనాస్త్రాలతోటి నా మీద కొడుతున్నారు అధ్యక్షా. ఆఖరుకు అమీత్‌షా గారి ప్రోగ్రామ్ మీద కూడా కామెంట్ చేస్తున్నారు. ప్రధానమంత్రి గారిని గల్లీ లీడరు అంటున్నారు. కారణం ఏమిటంటే అధ్యక్షా ప్రధానమంత్రి గారు గల్లీలో ఉన్న ప్రతి ఒక్కరకూ చిన్నచితకా కింద ఉన్న వాళ్లకు కూడా అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందుకే కూన రవికుమార్ గారు గల్లీ లీడరు అనిచెప్పడం జరిగింది. అందరుకూ కూడా పై నుండి కింద వరకు కూడా ప్రతీ ఒక్కరుకూ న్యాయం చేయడానికే భారతీయ జనతా పార్టీ ఉందని ఈ సభద్వారా మీకు తెలియజేస్తున్నాను, ఈ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడిన గౌరవ ప్రధానమంత్రి గారికి కేంద్ర మంత్రి వర్యులకు అలాగే చంద్రబాబు నాయుడు గారు కూడ బాగా కష్టపడి చేస్తున్నారు, మంత్రులు అందరకూ ఒక్కసారి ధన్యవాదములు తెలియజేసుకోవలసిన అవసరం ఉంది. అలాగే పబ్లిసిటీ కూడా చాలా బాగా చేస్తున్నారు. నంబర్ వన్ పబ్లిసిటీ ఏ రాష్ట్రంలో కూడా ఇంతటి పబ్లిసిటీ ఉండదు అధ్యక్షా, చేస్తున్నారు మంచిదే సంతోషం. దానికి కూడా అవార్డు ఇవ్వ వలసిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు, మంత్రులు శ్రీ కాల్వ శ్రీనివాసులు తమ స్థానం నుండి లేచారు.)

అధ్యక్షా, మధ్యలో అంతరాయం.. అధ్యక్షా, ప్రతి ఒక్కరూ కూడా Let us confine to the subject అధ్యక్షా, వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం మంచి పని చేసినప్పుడు మంచి పని చేశారని చెప్పాలి.

అందులో లోటుపాట్లు ఉంటే సరిదిద్దాల్సిన అవసరం ఉంది. తమ ద్వారా ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్ప వలసిన అవసరం ఉంది. లేకపోతే ప్రతి ఒక్కరూ రామరాజ్యం అంటున్నారు, లేకపోతే ఏదో పొగడ్తలతోటి పైకి ఎత్తేస్తున్నారు అధ్యక్షా, ఎత్తడంలో తప్పులేదు గాలినింపి బెలూన్‌ను చేసినంత నింపుతున్నారు అధ్యక్షా. కానీ వాస్తవాలను చెప్పకపోతే బ్యాలెన్స్ కాదు అధ్యక్షా. అందుకే వాస్తవాలను కూడా తమరి ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. అధ్యక్షా, పెన్షన్ రూ.1000/- నుండి రూ.2000/- లకు చేయడం అనేది It is a very good thing. దాంట్లో I appreciate the Government there is no doubt about.

12.50 PM

And at the same time అధ్యక్షా, వేలిముద్రలు పడక, ఐరిష్ కూడా పడక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అట్లాగే ఒకే రేషన్‌కార్డు మీద ఇద్దరికీ అర్హులైన వాళ్లకి ఇవ్వట్లేదు. రేషన్‌కార్డు ఒకటే ఉంది, అందుకని ఒకటే పెన్షన్. అరే, ముసలివాళ్లు అయి ఉండి, వితంతువు పెన్షన్ వస్తున్నప్పుడు వాళ్ల ఫ్యామిలీలో దురదృష్టవశాత్తు ఒక వికలాంగురాలు గనుక ఉంటే వాళ్లిద్దరికీ కూడా పెన్షన్ ఇవ్వాలని చెప్పి ఎంతో కాలం నుంచి మేము చెబుతున్నాము. ఒకే ఫ్యామిలీలో ఇద్దరికీ పెన్షన్ ఇవ్వటం, అటువంటి వాళ్లు ఎంతమంది ఉంటారు? ఎంతోమందికి ఇస్తున్నారు. 50 లక్షల 51 వేల మందికి పెన్షన్ ఇచ్చేటప్పుడు ఒక రేషన్‌కార్డులో ఇద్దరు ఉన్నప్పుడు వాళ్లకి కూడా పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. అది కూడా తమరి ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, అట్లాగే ఎవరైతే దివ్యాంగులు ఉన్నారో వారికి సదరం సర్టిఫికేట్లు మాత్రం రావడం లేదు. మా కెజిహెచ్ విశాఖపట్నంలో చూస్తే ఎంతో కాలం నుంచి, ఇప్పుడు మనం ఆన్‌లైన్లో అప్లై చేద్దామనుకుంటే మళ్లీ ఏప్రిల్‌లో రమ్మంటున్నారు. ఏప్రిల్ వరకూ ఆ సిస్టం పనిచేయదు, సిస్టం మూసేశారు. దానిమూలాన జెన్యూన్‌గా ఉండాల్సిన వాళ్లకీ పెన్షన్ రావడం లేదు. దీనిని కూడా ప్రభుత్వం చేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, చంద్రన్న బీమా. ప్రధానమంత్రి పేరే మర్చిపోయారు. ప్రధానమంత్రి – చంద్రన్న బీమా. ఎక్కడ చూసినా చంద్రన్న బీమా. అంటే, ఏదో చంద్రబాబునాయుడుగారు ఒక్కాయనే సొంత డబ్బులు, లేకపోతే పార్టీ డబ్బులు ఇచ్చినట్టు.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులచే అభ్యంతరం)

అదేంటి అధ్యక్షా? ఇది ప్రధానమంత్రి పెట్టిన... ఆయన (శ్రీ నారా చంద్రబాబునాయుడిగారిని ఉద్దేశించి) పేరు పెట్టుకోవడంలో నాకేమీ అభ్యంతరం లేదు అధ్యక్షా. చంద్రబాబునాయుడిగారి పేరు పెట్టడంలో అబ్జెక్షన్ లేదు. We have no objection for that. కానీ, ప్రధానమంత్రిగారి పేరు ఎంత తెలివిగా పెడతారంటే, ఏదో PMJJBY ఏదో అట్లా..

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కాలవ శ్రీనివాసులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన అని చిన్న అక్షరాలతో, ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ అక్షరాలతో, మిగిలింది మీరు పబ్లిసిటీ గురించి పెద్ద పెద్ద ఓ, తాటికాయ అంత అక్షరాలతోటి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలియజేశారు)

దేనికైనా సమన్యాయం ఉండాలి. అధ్యక్షా, మా నియోజకవర్గంలో రూ.15 లు కట్టిన వాళ్లు.. ఇది చాలా సీరియస్. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి. ఇంకా మనకున్న సమయం చాలా తక్కువ. లాస్ట్ సమావేశాలు ఇవి. అధ్యక్షా, ఈ రూ.15లు చెల్లించిన మా నియోజకవర్గం నుంచి 39 మందికి బీమా రాలేదు. రూ.15 లు కట్టారు. నేను ఎన్నిసార్లు రిప్రజెంటేషన్స్ ఇచ్చినా చూస్తాము, చూస్తాము, చెందుతాము అంటారు తప్ప పట్టించుకునే నాథుడే లేడు. అయినప్పటికీ కూడా సభ్యులు శ్రీ వాసుపల్లి గణేష్‌కుమార్‌గారు "రామన్న రాజ్యం – రాముడి రాజ్యం" అని అంటారు. ఇదేంటి అధ్యక్షా?

చంద్రన్న పెళ్లి కానుక. దానికి లిమిటేషన్స్. ఆ లిమిటేషన్స్‌లో 15 రోజుల లోపల ...

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు గారు మాట్లాడుతూ ఏమండీ, పసుపు – కుంకుమలకు రూ.10,000లు ఎవరు ఇచ్చారో చెప్పాలన్నారు)

అధ్యక్షా, పసుపు – కుంకుమ గురించి చెప్పారు. పసుపు – కుంకుమలకు రూ.10,000లు ఇవ్వటం మంచిది. సంతోషం. కానీ, నాకే గనుక అధికారం ఉంటే రూ.11,000లు ఇద్దును. ప్రజల డబ్బు ప్రజలకు పంచుతున్నారు దాంట్లో పెద్ద విశేషం ఏముంది?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలియజేశారు)

MR. SPEAKER: No, cross talking please..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అరే, ప్రజల డబ్బు, ప్రజల డబ్బు మీ ఖాతాలో వేసుకోడానికి కాదు. ప్రజల డబ్బు, ప్రజలకు ఇవ్వాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలియజేశారు)

MR. SPEAKER: No, cross talking please. Kindly address the Chair.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఇప్పుడు చంద్రన్న పెళ్లి కానుక. 15 రోజులే టైం ఇస్తున్నారు. ఆన్‌లైన్లో రిజిష్టరు చేయడానికి 15 రోజులు ముందు చేసుకోవాలని ఉంది. దానికి కూడా అన్ని రికార్డులు ఉండి, ఫొటోలు ఉండి, అన్ని విధాలుగా మనదగ్గర ఉన్నప్పుడు, proof ఉన్నప్పుడు కనీసం పొరపాటున గనుక ముందు రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోతే, వాళ్లకి కూడా కల్పిస్తే వాళ్లకు కూడా సంతోషంగా ఉంటుందని తమరి ద్వారా నేను తెలియజేసుకొంటున్నాను. అధ్యక్షా, దీంట్లో EBC category లో ఉన్నవాళ్లకు, అగ్ర కులాల్లో ఉన్న పేదవాళ్లకు మాత్రం రావడం లేదు అనేది తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. దీనిని కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అసలు ఎప్పుడూ కూడా భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అద్భుతమైన Reforms తీసుకొచ్చింది భారతీయ జనతాపార్టీ నేతృత్వంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం. ఇది 10 శాతం.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు గారు మాట్లాడుతూ అన్నీ సత్య దూరమైన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు)

ఆర్థికంగా వెనుకబడిన సామాజికవర్గాల వారికి కేంద్రప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్స్ తీసుకురావడం జరిగింది.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు గారు మాట్లాడుతూ ఎన్.టి. రామారావుగారు తీసుకొచ్చారు అని, మీకు రాజకీయం తెలియదు అని అన్నారు)

ఇది చాలా అదృష్టం. భారతదేశంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అదృష్టం. అంటే ఏది చేసినా వివక్షే అంటున్నారు. అంటే, అవార్డులు ఇచ్చినా వివక్షే. ఏది చేసినా వివక్షే. ఆఖరికి ఏదో తుపాన్ వస్తే అది కూడా భారతీయ జనతా పార్టీ తెచ్చినట్లు. అన్నీ దారుణంగా మాట్లాడతారు. బ్యాలెన్స్ అనేది కోల్పోతున్నారు. వాస్తవాలు మాట్లాడటం మానేసి రకరకాలైన ఆరోపణలు చేస్తూ, ప్రజలు కూడా విని విని విసిగెత్తిపోయి ఉన్నారు. నేను ఇక్కడ కూర్చుంటే చెప్పిందే చెబుతారు. నాకు కూడా నీరసం వచ్చి నిద్ర వస్తోంది.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ జరిగింది చెబుతున్నామని అన్నారు)

అధ్యక్షా, మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్థికంగా వెనుకబడి ఉన్న సామాజికవర్గమైన క్షత్రియ కులంలో ఉన్నవారికి రూ.50 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. I really appreciate the Hon'ble Chief Minister for doing a wonderful job. At the same time, మిగిలిన సామాజిక వర్గాల్లో కూడా ఉన్నారు కదా. కమ్మాస్‌లో ఉన్నారు, రెడ్డీస్‌లో ఉన్నారు, వెలమాస్‌లో ఉన్నారు, వారికి కూడా చేయాల్సిన బాధ్యత ఉంది.

(ఈ సమయంలోతెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలియజేయసాగారు)

మీలాగా డబ్బున్నవాళ్లు తక్కువ మంది ఉండొచ్చు. మిగిలిన కులాల్లో కూడా తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు గానీ ఇది కరెక్ట్‌గా చేసినట్లు కాదు. దీనిని కూడా ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా ఇందాక నేను చెప్పాను. పసుపు – కుంకమ గురించి చెప్పాను. అది మాట్లాడితేనే చాలు ఉలిక్కి పడుతున్నారు. అరే, పసుపు – కుంకమకు రూ.10,000లు ఏంటి, ఇంకా ఎక్కువ ఇవ్వొచ్చు. నాకు అధికారం లేదు కాబట్టి నేను ఇవ్వలేదు. ప్రభుత్వం డబ్బు అనేది ప్రజల డబ్బు. ప్రజల డబ్బు ప్రజలకు పంచకపోతే ఖాతాల్లో వేసుకొని తాళాలు పెట్టుకోడానికి కాదు కదా అధ్యక్షా. ఇది పెద్ద ఇష్యూ కాదు.. That is not a problem, and that is not a greatest thing. మేమేదో బ్రహ్మాండంగా చేసేశాం, పసుపు –కుంకుమ రూ.10,000లు అని చెప్పడమనేది కరెక్ట్ కాదు.

(ఈ సమయంలోతెలుగుదేశం పార్టీ సభ్యుల అభ్యంతరం తెలియజేయసాగారు)

అరే, ప్రభుత్వం డబ్బు ప్రజలకు ఇస్తున్నారు, దాంట్లో పెద్ద ఇష్యూ ఏముంది?

అధ్యక్షా, ఇంకొకటి గృహ నిర్మాణం. చాలా చాలా ముఖ్యమైనది. 9వ తేదీన సుమారు నాలుగు లక్షల గృహాలు ఇనాగ్యురేషన్ చేయటం జరుగుతోంది. It is a very good programme. No doubt about it. But, programme ప్రకటించింది కేంద్రప్రభుత్వం నరేంద్రమోదీగారు. 2015, జులైలో ప్రతీ ఒక్కరికీ కూడా, ఈ భారతదేశంలో ప్రతీ ఒక్కరికీ కూడా ఇల్లు లేని వారంటూ ఉండకూడదు అనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం అది ప్రకటించింది. దానిమూలానా ఇల్లు లేనివారి అంటూ ఉంటే రూ.1.50 లక్షలు కేంద్ర ప్రభుత్వం ద్వారా వాళ్లకు వస్తోంది. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.1.50 లక్షలు ఇస్తోంది. దాంట్లో సందేహం లేదు. కాబట్టి రెండూ కలిపి అర్బన్ ఏరియాలో రూ.3.00 లక్షలు సబ్సిడీ వస్తోంది.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు గారు మాట్లాడుతూ గ్రాంటు గురించి చెప్పండని, అదేవిధంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ అర్బన్ గురించి కాకుండా మిగతావి మాట్లాడటం లేదు అని అన్నారు)

తర్వాత అధ్యక్షా, దీంట్లో మనం ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏంటంటే, 300Sft ఇల్లుకి మనం ముందుగా రూ.500లు కట్టాలి. తర్వాత ఇంటిలో దిగిన తర్వాత ప్రతీ నెలా రూ.2,500లు, 20 సంవత్సరాలు కట్టవలసిన పరిస్థితి ఉంది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ రూ.2,500లు కట్టనక్కర్లేకుండా, లేకపోతే తగ్గించి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పి తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అట్లాగే ఏదైతే 365 Sft ఉందో దానికి నెల నెలా రూ.2,900లు కట్టాలి. మామూలుగా కాదు, 25 సంవత్సరాలు కట్టాలి. 25 సంవత్సరాలు మనం బతుకుతామో లేదో అనేది కూడా తెలియదు. అయినప్పటికీ రూ.2,900లు చొప్పున వాయిదాల పద్ధతిలో కట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి దానిని కూడా కొంత తగ్గించే ఏర్పాట్లు చేయాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే టు బెడ్‌రూం ఇల్లు అయితే రూ.3,500లు కట్టాలి. ముందు లక్ష రూపాయలు కట్టిన తర్వాత, ఈ సబ్సిడీ పోయిన తర్వాత కూడా అప్పుడు రూ.3,500లు, 25 సంవత్సరాలు కట్టడమంటే

చాలా కష్టమైన విషయం. దీనిని కూడా తమరు దృష్టిలో పెట్టుకొని తగ్గించే ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, వైద్య రంగం. అబ్బా, బ్రహ్మాండంగా వైద్య రంగం అభివృద్ధి చెందేస్తోందని అనుకోవడంలో చాలా పొరపాటు. ఎక్కడా కూడా కెజిహెచ్ గాని, లేకపోతే విమ్స్ గాని. విమ్స్ బాగానే ఉంది. కానీ కెజిహెచ్ విషయంలో చూస్తే నర్సింగ్ స్టాఫ్ లేరు, డాక్టర్స్ లేరు. ఆ డాక్టర్స్, నర్సింగ్ స్టాఫ్ కూడా ఎప్పుడో పురాతన కాలంలో నేను పుట్టకముందు పెట్టిన నార్మ్స్ ప్రకారమే ఉన్నారు. ఇప్పుడు ఎంతమంది షార్టేజ్ అంటే 30 మంది అని చెబుతారు. కానీ ఉట్టిదే. ఎందుకంటే అప్పుడు inpatient number వేరు, ఇప్పుడు inpatient number వేరు. ఇప్పుడు ఇంకా చాలా చాలా ముఖ్యమైన విషయం ఏంటంటే అక్కడ కొంతమంది బ్రోకర్స్ తయారయ్యి ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళ్లిన పేషెంట్ల దగ్గర ఇక్కడ ట్రీట్‌మెంట్ బాగోదు, వేరేచోటుకు వెళ్లండి అని చెప్పి వేరే ప్రైవేటు హాస్పిటల్స్‌కు తీసుకొని వెళ్లి దారుణాతి దారుణమైన దోపిడీకి గురవుతున్నారు. ఎందుచేతంటే ఈ పేషెంట్లకు ఇక్కడ ట్రీట్‌మెంట్ సరిగా జరగదు అనే ఉద్దేశంతో అక్కడికి వెళ్లిన మూలాన దోచుకొని తింటున్నారు. ఆఖరికి పాపం ఎంత ఇబ్బందికరమైన పరిస్థితి అంటే, చనిపోయిన తర్వాత కూడా కనికరం లేకుండా, ముందు డబ్బులు కడితేనే గాని బాడీని కూడా ఇవ్వము అని చెబుతున్నారు.

1.00 PM

ఇంత డబ్బులు కట్టిన తరువాత, ఈ డబ్బు ఇవ్వడం న్యాయమా, కాదా అని అడగడానికి ఒక అప్పీల్ చేసుకోడానికి అప్పీల్ ఏజెన్సీ లేదు. ఎవరైనా ఒక ప్రయివేట్ హాస్పిటల్‌లో ఒక ఇంజెక్షన్ చేస్తే వాళ్లు రూ.10,000 గానీ, రూ.5,000 గానీ, రూ.3,000 గానీ బిల్లు వేయవచ్చు. అడగడానికి మనకు అవకాశం లేదు. ఇది కడతారా కట్టరా అని అడుగుతున్నారు. దాని మూలంగా చాలా ఇబ్బందులు వస్తున్నాయి. దీనిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాను.

పోలవరం ప్రాజెక్ట్ గురించి, ఈవాళే Guinness Book of World Records చూశాం, సంతోషం, బాగా చేశారు. కానీ ఈ డబ్బంతా ఎవరిది అధ్యక్షా. డబ్బంతా కేంద్రప్రభుత్వానిది, నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులని, కాదు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కడుతున్నామని డబ్బాలు కొట్టుకుంటున్నారనేది ఏ మాత్రం సందేహం లేదు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

(రూ.3,500 కోట్లు ఇవ్వాలి అని గ్రామీణ గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కాలవ శ్రీనివాసులు అన్నారు)

ఏదైనా తేడా ఉంటే నాకు చెప్పండి, నేను వెళ్లి తీసుకొస్తాను, నో ప్రాబ్లం. అధ్యక్షా, ఎంత దారుణంగా మాట్లాడుతున్నారంటే, విద్యా రంగం గురించి కూడా ఏమీ ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సంస్థలు, IIT, IISER, NIT, IIIT, గిరిజన విశ్వవిద్యాలయం, రాష్ట్రంలో ఏది లేనిదంటూ లేదు. ఇవన్నీ మంజూరు చేస్తే వీటి నిర్మాణం 30 సంవత్సరాలు పడుతుందని కామెంట్స్ చేయడం ఎంతవరకు కరెక్ట్. మేము ఇచ్చిన భూమి విలువ రూ.11,000 కోట్లు, మీరు ఇచ్చింది కేవలం రూ.2,000 కోట్లు, రూ.3,000 కోట్లు అని రకరకాలుగా మాట్లాడడం న్యాయం కాదు. ఎంత, ఎప్పుడు ఇచ్చామనేది కాదు ఆయా విద్యా సంస్థల నుంచి విద్యార్థులు బయటికి వస్తున్నారా లేదా అనేది చూడాల్సిన అవసరం ఉంది. ఊరికే నిందలు వేయడం సరికాదు.

MR.SPEAKER: Yes, please conclude, so far, you have taken 16 minutes. Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : ఫైవ్ మినిట్స్‌లో ముగిస్తాను అధ్యక్షా. 2014వ సంవత్సరంలో విద్యుచ్ఛక్తి గురించి, ఐస్‌క్రీం తినడానికి దొరకేదు కాదు, ఐస్‌క్రీం ఉండేది కాదు, కారణమేమంటే కరెంట్ లేని మూలాన ఐస్‌క్రీం ఉండేది కాదు. అటువంటి సిట్యువేషన్ నుంచి ఈవాళ ప్రతి ఒక్కరికీ కూడా బ్రహ్మాండమైన వెలుగులతో నింపింది కేంద్రప్రభుత్వం అధ్యక్షా. దాన్ని కూడా మరచిపోయి, అది కూడా ఏదో ఇక్కడున్న సభ్యులే విద్యుత్‌ను తయారుచేసి ఎలక్ట్రిసిటీని తెచ్చినట్లు మాట్లాడుతున్నారు. అభివృద్ధికి కారణం కేంద్ర ప్రభుత్వమని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయినప్పటికీ కూడా బురద చల్లడమే.. చల్లడం, అంతకంటే ఏమీ లేదు, ఫుల్‌గా చల్లి.. చల్లి ఎక్కడ వీలైతే అక్కడ చేస్తున్నారు.

MR.SPEAKER: Yes, please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు, ఏ రాష్ట్రంలో కూడా లేని పరిస్థితి భారతీయ జనతా పార్టీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంపైన, ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ప్రేమ చూపించడంలో ఇదొక్కటే

నిదర్శనం. International Airports - Vishakapatnam, Vijayawada, Tirupati ఉన్నాయి. భోగాపురంలో కూడా కొత్తగా ప్రయత్నం చేస్తున్నారు. కడపలో కూడా విమానాశ్రయం ఉంది. ఒక్క రాష్ట్రంలో ఇన్నిచోట్ల ఏయిర్‌పోర్ట్స్ ఎక్కడైనా ఉన్నాయా? 13 జిల్లాలతో ఉన్న రాష్ట్రంలో ఇన్నిచోట్ల ఎయిర్‌పోర్ట్స్ పెట్టడంలో ఎవరు సహాయసహకారాలు అందించారు, ఒక్క కేంద్ర ప్రభుత్వమే.

ఇక రోడ్ల గురించి చెప్పాలంటే, లక్షల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం జరిగినప్పటికి కూడా కాలవ శ్రీనివాసులు గారు గుజరాత్‌కు ఎంత ఇచ్చారు అని అంటారు, గుజరాత్ రాష్ట్రం సైజ్ ఎంత, మన రాష్ట్రం సైజ్ ఎంతో చూడడం మానేశారు. ఎక్కడ వీలుంటే అక్కడ కట్ చేసి మాట్లాడుతారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : టూ మినిట్స్‌లో పూర్తి చేస్తాను అధ్యక్షా. ఇక ప్రత్యేక హోదా గురించి సభ్యులు మాట్లాడారు. ఏదో మోసం చేసినట్లు మాట్లాడారు. హోదా బదులు ప్యాకేజీ ఇస్తామని చెప్పిన తరువాత, రూ.17,500 కోట్లు ఇస్తామని చెప్పిన తరువాత మాట్లాడరు. Political gains గురించి.. ఇదంతా జగన్మోహన్ రెడ్డి గారు మొదలుపెట్టారు. అప్పుడు Political gains మనకు మైలేజ్ తగ్గిపోతుందనే ఉద్దేశంతో మళ్లీ మొదలుపెట్టి యూటర్న్ తీసుకున్నా, మళ్లా ముఖ్యమంత్రి గారు నేను చేసింది రైట్ అని అంటున్నారు. పోనీలే అధ్యక్షా, అది రైట్ టర్నా, యూటర్నా అనేది ప్రజలకు తెలుసు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

(ఈ సమయంలో గ్రామీణ గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ కాలవ శ్రీనివాసులు గారు తాను చిన్న క్లారిఫికేషన్ ఇస్తానని మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : రాజు గారు ఒక నిమిషం ఉండండి. యస్, శ్రీనివాసులు గారూ.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం): రాజు గారు ఇప్పుడు ప్రత్యేక హోదా విషయంలో జగన్మోహన్ రెడ్డి గారికి ఏదో క్రెడిట్ ఇవ్వాలనే తాపత్రేయం తప్ప.. జగన్మోహన్ రెడ్డి గారు ఒకటిన్నర సంవత్సరం ప్రత్యేక హోదా గురించి అసలు మాట్లాడలేదు. చంద్రబాబు నాయుడు గారు నరేంద్ర మోదీ

గారికి ఇచ్చిన ప్రతి అర్జీలోనూ మొదటి డిమాండ్ ప్రత్యేక హోదాతోపాటు 18 హామీలను మేము ఎప్పుడూ అడుగుతూ వస్తున్నాం. దీనిని రాజు గారు గుర్తుపెట్టుకోవాలి. జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడు అడిగారంటే రాహుల్ గాంధీ గారు అనంతపురం జిల్లాకు వచ్చి ఈ రాష్ట్రంలో మేము అనౌన్స్ చేసినా, ప్రతిపక్ష నాయకుడు ప్రత్యేక హోదా గురించి మాట మాత్రం మాట్లాడడం లేదన్న తరువాతనే జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేక హోదా గురించి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడక ముందు, చంద్రబాబు నాయుడు గారు, ఈ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అనేకసార్లు ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని డిమాండ్ చేసిన సంగతిని రాజు గారు మర్చిపోకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : దురదృష్టమేమంటే అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు, వారి సభ్యులు సభకు వచ్చే ప్రయత్నం చేసి వారు వచ్చి ఉంటే వారు సమాధానం చెబుతారు. అంతేగానీ నేనేమో జగన్మోహన్ రెడ్డి గారిని వెనుకేసి రావలసిన అవసరం లేదు. భారతీయ జనతా పార్టీ (బీజేపి) ఏమేమి చేశామో చెబుతున్నాం.

అధ్యక్షా, ఇదివరకు తమరు కూడా చాలాసార్లు విన్నారు. బిజెపిలో 'బి' అంటే భారతీయ జనతా పార్టీ, 'జె' అంటే జగన్, 'పి' అంటే పవన్ అని చెబుతున్నారు. ఈమధ్యన పవన్ ఎక్కడా కనపడడం లేదు. పవన్ కళ్యాణ్ గారు ఒక్క మాట మాట్లాడడం లేదు (అధికార సభ్యులవైపు చూస్తూ) ఎందుకొచ్చేసింది అంత ప్రేమ అప్పుడే. ఎన్నికలు దగ్గరకొస్తున్నాయి, ప్రేమ బాణాలు తగిలిస్తున్నారు, పూల బాణాలు వేస్తున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

గులాబీ పూలతో సంధిస్తున్నారు.

(ఈ సమయంలో గ్రామీణ గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ కాలవ శ్రీనివాసులు గారు 'కమలాలు అన్నీ లోటస్‌పాండ్‌కి అంకితం చేశారు' అని అన్నారు)

వాస్తవాలు మాట్లాడాలి, ఈ విషయం కూడా చెప్పాలా అధ్యక్షా, ఇంతకుముందు ఊగిపోతూ పవన్ కళ్యాణ్ గారిని తిట్టేవారే, ఇప్పుడు ఎందుకు మానేశారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

పవన్ కళ్యాణ్ గారి గురించి ఒక్క మాట మాట్లాడరు. ఎంతో.. అబ్బో.. చాలా ప్రేమ చూపించేస్తున్నారు. ఈ ప్రేమంతా ఎక్కడ నుంచి వచ్చింది. అంతకు ముందు ఎందుకు hatredness వచ్చింది, ఇప్పుడు ఎందుకు ప్రేమ వచ్చేసింది. ఇప్పుడు కేసీఆర్ గారిని ఇక్కడకు దించుతున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

ఏదో మేమంతా కలిసిపోయినట్లు.. ఏదిఏమైనా I am just concluding. I really appreciate the Central Government and also the State Government officials for doing their best, and making Andhra Pradesh as one of the most successful states.

మిస్టర్ స్పీకర్ : గీత గారూ.. మృణాళిని గారూ.

(సభలో సభ్యులు శ్రీమతి మీసాల గీత గారు అందుబాటులో లేనందున తదుపరి సభ్యులను పిలవడం జరిగింది)

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, ఈరోజు..

(ఈ సందర్భంలో వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : మృణాళిని గారూ వెయిట్ వన్ మినిట్.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి(వ్యవసాయ శాఖ మంత్రి) : విష్ణుకుమార్ రాజు గారు ఎవరిని ప్రేమించాలో కూడా ఆయనే సలహా చెబుతున్నారు, ఇంకోమాట అన్నారు, 'మీ డబ్బు కాదు, అది ప్రభుత్వ డబ్బు, ఎంతమందికి పెన్షన్స్ ఇస్తే ఏమి' అని అన్నారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం రూ.200 లెక్కన ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది లక్షల మందికి ఇస్తున్నారు. అది మీ డబ్బు కాదు కదా, మీ సొత్తు కాదు

కదా, మీరు రూ.1,000 చేసి ఇవ్వచ్చు కదా! మేము రూ.2,000 ఇస్తుంటే మీరు కనీసం యాభై శాతం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసు రాలేదు. మీ సొంత డబ్బు కాదు. రెండొందలు.. రెండొందలు..

(షేం..షేం..షేం... అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

కేంద్ర ప్రభుత్వానికి పేదలంటే నిర్దయ, మోదీ గారికి పెద్ద పెద్ద కంపెనీలు, కోటీశ్వరులు, ఇతర దేశాలకు పోయేవాళ్లపై ఉండే ప్రేమ ఈ రాష్ట్రంలోనుండే వృద్ధులు, వికలాంగులపై ప్రేమ లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తే అప్రీషియేట్ చేయకుండా మీ సొత్తు కాదు కదా అని అడుగుతున్నారు. కేంద్ర నిధులు మీ సొత్తు కాదు కదా! ప్రజల కోసం చేయవచ్చుకదా!

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః మృణాళిని గారూ, సిక్స్ మినిట్స్ ప్లీజ్.

డా.(శ్రీమతి) కిమిడి మృణాళినిః అధ్యక్షా, ఈరోజు గవర్నర్ గారి ప్రసంగ తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్గించినందుకు చాలా సంతోషం. ప్రతిసారీ, గవర్నర్ గారి ప్రసంగం తరువాత జరిగే తీర్మానంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడే పరిస్థితులుంటాయి. కానీ ఈ రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి. ఎందుకంటే ఈ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, విభజన జరిగిన రాష్ట్రం. ఆ విభజన కూడా సహేతుకంగా, హేతుబద్ధత లేకుండా, అశాస్త్రీయంగా జరిగిందనేది వాస్తవం. దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు ఆ విషయం తెలుసు అధ్యక్షా. అలాంటి పరిస్థితుల్లో అప్పుడున్న ప్రభుత్వం విభజన చట్టంలో హామీలు ఏమేమి అమలవ్వాలి, ఎప్పుడు అమలవ్వాలి అనేది అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు పార్లమెంట్ సాక్షిగా హామీలివ్వడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు తరువాత కొత్తగా కేంద్ర ప్రభుత్వంలో బీజేపి అధికారంలోకి రావడం, ఏవైతే విభజన చట్టంలో హామీలున్నాయో అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో 22 సార్లు కేంద్రప్రభుత్వం దగ్గరికి వెళ్లి విజ్ఞప్తులు ఇచ్చి మాకు విభజన చట్టంలోనున్న హామీలు అమలు కావాలని పదే పదే చెప్పినా కూడా, గత నాలుగున్నర సంవత్సరాలుగా విభజన చట్టంలోని హామీలు అమలు కాలేదు. ప్రత్యేక హోదా అనేది ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు.

1.10 PM

ఎందుకు ఈవిధమైనటువంటి కక్ష సాధింపు? ఇలాంటి సమయంలో రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్, ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, విభజన అశాస్త్రీయంగా జరగడం, మరి జనాభా ప్రాతిపదికన అప్పులు ఇవ్వడం, ప్రాదేశికంగా ఆస్తులు ఇవ్వడం. వినియోగం ద్వారా విద్యుత్ ఇవ్వడం. ఇవన్నీ కూడా మనల్ని ఇంకా కష్టాల్లోకి నెట్టేసేటువంటి పరిస్థితులు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిధులు కూడా మూడు సార్లు ఇచ్చి నాలుగోసారి వెనక్కి తీసుకునే పరిస్థితి. ఈరోజు ఇన్ని ప్రతికూల పరిస్థితులను కూడా అధిగమించి ముఖ్యమంత్రిగారు ఈరాష్ట్రాన్ని ఒక సన్‌రైజ్ రాష్ట్రంగా, ఇంత క్లిష్ట తరమైనటువంటి పరిస్థితుల్లో కూడా లక్ష్యాలు పెద్దగా పెట్టుకోవాలి, లక్ష్యాలు పెద్దగా పెట్టుకొని నిరంతర సాధనతో, నిరంతర కృషితో కఠోర శ్రమతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి ముందుకు తీసుకువెళ్లాలని కొన్ని కార్యక్రమాలు పెట్టుకొని అందులో ప్రత్యేకంగా ఈ రాష్ట్రాన్ని 2022 సంవత్సరం నాటికి దేశంలో మొదటి మూడు స్థానాల్లోకి తీసుకువెళ్లాలని, 2029 సంవత్సరం నాటికి మొదటి రాష్ట్రంగా తీసుకురావాలని, 2050 సంవత్సరం నాటికి ప్రపంచ దేశాల్లోనే గుర్తింపు పొందిన రాష్ట్రంగా తీసుకురావాలని, అభివృద్ధి చేయాలని ఒక దృఢ సంకల్పంతో ఒక మొక్కవోని దీక్షతో మరి ఇన్ని అడ్డంకులు ఉన్నా, ఇన్ని అవరోధాలు ఉన్నా రాళ్లు, ముళ్లు, అవరోధాలు, అడ్డంకులు ఉన్నా ముఖ్యమంత్రిగారు నిరంతర కృషితో శ్రమతో మరి రాష్ట్ర అధికారులందరి యొక్క ఇచ్చిన సపోర్టుతో ముందుకు తీసుకువెళుతున్నారు.

అదేవిధంగా ఈరాష్ట్ర ప్రజల రైతాంగం 34వేల ఎకరాలను 28వేల మంది రైతులు ముందుకు వచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇవ్వడం అనేది గొప్ప విషయం. ఈ విధంగా ఇన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ముఖ్యమంత్రిగారు ఈరాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారు. అయితే ప్రగతి పథంలో నడిపించడమేగాకుండా, అవినీతి రహిత పారదర్శకతతో కూడుకున్న జవాబుదారితనంతో కూడిన పరిపాలన అందించడం వల్ల 2017వ సంవత్సరంలో ప్రజల నుంచి satisfactory levels ఉంటే ఈరోజు 80శాతం satisfactory levels తీసుకువచ్చి దీనిని 90శాతానికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో మరి ఏదైతే ప్రభుత్వ బెనిఫిట్స్ ఇస్తున్నారో వాటన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళుతూ ముఖ్యమంత్రిగారే స్వయంగా మీకు ఇచ్చిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం అందిందా అని మీ డబ్బులు మీకు నిజాయితీగా అందుతున్నాయా, ఏదైనా ఇబ్బంది ఉందా తెలియజేయండి అని అడగటం ద్వారా ప్రజల్లో ఒక నమ్మకం, ఒక విశ్వాసం, ఈ ప్రభుత్వం మాకు అండగా ఉంది, ఈ ముఖ్యమంత్రిగారు మాకు అండగా ఉన్నారు. మేము పైకి రావడానికి ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మా కోసం పనిచేస్తోందనే విధానంలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. అయితే అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రిగారు ముందుకు వెళుతున్నారు. ప్రతీ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఒక మాట

చెబుతారు. పేదవాడి కళ్లలో ఆనందం చూడటానికి ఒక రూపాయి దగ్గర పది రూపాయలు ఖర్చు పెట్టినా నేను బాధ పడను. పేదవాడి ఆనందం, పేదవాడి సంక్షేమం, పేదవాడు కుటుంబంతో హాయిగా ఉండేటువంటి విషయాన్ని పేదవాళ్ల కోసం ఆలోచించేటువంటి ఒక మహోన్నతమైన వ్యక్తిగా తెలియజేస్తున్నాను.

ఈరోజు పెన్షన్లు. గతంలో కాంగ్రెస్ హాయంలో పెన్షన్ రూ.200ఇస్తే, ముఖ్యమంత్రిగారు రూ.1000లు ఇస్తున్నారు, ఈరోజు దానిని రూ.2000లకు పెంచారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రూ.24000 కోట్ల రూపాయలు పెన్షన్స్ కొరకు ఇవ్వడం జరిగింది. రూ.2000 పెంచిన పెన్షన్లు సంవత్సరానికి రూ.14000కోట్లు ఖర్చు పెట్టాల్సి అవసరముంది. అలాగే ప్రతీ మహిళకి పసుపు-కుంకుమ కింద గతసారి మొదటి విడతగా రూ.10వేల చొప్పున ఈరాష్ట్రంలో వడ్డీతోపాటు రూ.11వేల కోట్లు ఇవ్వడం జరిగింది. ఈరోజు 96 లక్షల మందికి రూ.10వేల చొప్పున రూ.9,400కోట్లు, మొత్తం రూ.21వేల కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతీ మహిళా ఒక పెద్దన్నగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు మాకు అండగా ఉన్నారు. మా ఆర్థికాభివృద్ధి కోసం మా కుటుంబం వృద్ధి కోసం, మా పిల్లల సంక్షేమం కోసం మా పిల్లల బాగుకోసం మా పెద్దన్నగా చంద్రబాబునాయుడు గారు ముందుకు వచ్చి మాకు ఈ పెట్టుబడి నిధి ఇచ్చారు. మాకు పసుపు కుంకుమల కింద ఇచ్చారు. నేను పండగ అని అనను, పండగంటే ఏ కుటుంబం అంటే ఆ కుటుంబమే ఉంటుంది. ఒక గ్రామంలో అమ్మవారి జాతర జరిగితే ఏవిధంగా అయితే రోడ్ల నిండా మనుషులు కనిపిస్తారో కుటుంబాలు, బంధువులు, చుట్టాలతో ఈరోజు మహిళలు ఎంతో సంతోషంగా పూల వర్షం కురిపిస్తూ, డాన్సులు చేసుకుంటూ, పాటలు పాడుకుంటూ అండగా మా చంద్రబాబునాయుడు గారు పెద్దన్నగా ఉన్నారని మమ్మల్ని గుర్తించారు. మా సంక్షేమం కోసమని తెలియజేయడం చాలా సంతోషం.

అదేవిధంగా చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, నిరుద్యోగ భృతి. చంద్రన్న బీమాలో రెండు కోట్ల అరవై లక్షల మంది సంఘటిత కార్మికులకు ఇస్తున్నారు. ఈరోజు రెండు లక్షల మందికి చంద్రన్న బీమ ఇంతవరకు గత 2016 నుంచి అక్టోబర్ రెండవ తారీఖు నుంచి అందుతుంది. చంద్రన్న చేయూతలో నైపుణ్యాభివృద్ధి కోసం ముప్పై వేల మంది యువతకు శిక్షణ ఇచ్చి వాళ్లకు ఉపాధి కల్పించే దిశగా చంద్రబాబునాయుడు గారు కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఈరోజు పెళ్లి కానుక. నిన్ననే మీటింగులో ఒక వికలాంగురాలు ముందుకు వచ్చి, అమ్మా, చంద్రన్న వల్ల నాకు లక్ష రూపాయలు పెళ్లి కానుకగా వచ్చిందని, చెక్కు మా చేతుల ద్వారా అందుకోవడం అనేది ఈ రాష్ట్రంలో పేదవాడికి ఏవిధంగా కృషి చేస్తున్నారన్న దానికి ఇది నిదర్శనం.

అదేవిధంగా నిరుద్యోగ యువత. నిరుద్యోగ యువత ఈరాష్ట్రంలో ఉన్నారు. వారికి మనోధైర్యం కలిగించాలి. ఆత్మవిశ్వాసం కలిగించాలనే ఉద్దేశంతో వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయలకు పెంచారు. ఈరోజు పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడం గానీ రాజధాని నిర్మాణం గానీ ఏదైతే రాయలసీమ కరవు ప్రాంతం ఉందో దానిని హార్టికల్చర్ హబ్‌గా మార్చడం గానీ ఏదైతే పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రూ.1600కోట్ల ఖర్చుతో ఈరోజు గోదావరి జలాలను కృష్ణాకు తరలించడం. కృష్ణా యొక్క ఆయకట్టుని పెంచడం, కృష్ణా డెల్టాకు నీరు అందించడం వల్ల 44వేల కోట్లరూపాయలు ఆర్థిక అభివృద్ధి రావడం. ఏదైతే రాయలసీమ నెల్లూరు జిల్లాలకు శ్రీశైలం రిజర్వాయరు నుంచి నీళ్ల ఇవ్వడం. ఇదంతా సుదూర ఆలోచనకి నిదర్శనం. వాస్తవాలను ఈరోజు ముఖ్యమంత్రిగారు చేసి చూపిస్తూ రాయ లసీమని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారంటే ఇది ముఖ్యమంత్రిగారి కృషి అని చెప్పకతప్పదు. అయితే ముగించే ముందు ఒక మాట చెబుతున్నాను. ఇది వాస్తవం. "అభివృద్ధి- ఆకాశానికి హద్దుగా సంక్షేమం అనేది పాతాళానికి దిగువుగా ఎక్కడైతే కిందస్థాయిలో అణగారిన వర్గాలు ఉన్నారో ఎవరైతే ప్రభుత్వం వైపు సంక్షేమం కోసం చూస్తారో అలాంటి వాళ్లకు సహాయం అందించడంలో ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గారు ఉన్నారనడానికి ఒకే నిదర్శనం". మనకు స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు దాటింది. ఈ 71 సంవత్సరాల్లో ఏ కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వాల్లో గాని ఏ నాయకుడైనా ఒక పేద కుటుంబంలో ఒక అణగారిన కుటుంబాల్లో వ్యక్తి చనిపోయినప్పుడు ఐదువేల రూపాయలు దహన సంస్కారాలకు ఇప్పించే ఏ నాయకుడైనా ఉన్నారంటే అది చంద్రబాబునాయుడు గారని చెప్పక తప్పదు. ఎందుకంటే గ్రామాల్లో చూస్తుంటాం. నిరుపేద కుటుంబాల్లో సభ్యులు ఎవరైనా చనిపోతే, బాధపడుతూ, ఏడుస్తూ, ఇంకొకవైపు దహన సంస్కారాలు ఎలా చేయాలి, ఎక్కడ అప్పు పుడు తుందని రెండు వేలు, మూడు వేలు ఇవ్వమని ఇరుగు, పొరుగు వారిని అడిగే పరిస్థితి. అలాంటి పరిస్థి తుల్లో మీకు నేనున్నాను అని దహన సంస్కారాలకు ఇచ్చే ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడుగా రని తెలియజేస్తున్నాను.

వాస్తవంగా నా కళ్ల ముందు జరిగిన విషయం చెబుతున్నాను. రాజమండ్రిలో అర్బన్ హౌసింగ్ కాలనీలో బుచ్చయ్యచౌదరిగారు ఎమ్మెల్యేగా అక్కడున్నారు. ఆరోజు మంత్రిగా నేను ఉన్నాను. ఒక పదహారు, పద్దెనిమిది సంవత్సరాలు వయసు ఉన్న అమ్మాయి రెండు చేతులు మోచేతులు పైనే ఉన్నాయి. సిఎం గారి ముందుకు వచ్చింది. సిఎం గారు ఏమి జరిగిందమ్మా అని అడిగారు. సార్ నాకు కరెంట్ షాకు కొట్టి రెండు చేతులు పోయాయని చెప్పిన వెంటనే సముద్రం ఉప్పొంగితే ఎలా నీరు వస్తుందో ఆ అమ్మాయి కళ్లలోంచి కన్నీరు అలా కార్చింది. ముఖ్యమంత్రిగారు ఆ సమయంలో

అచ్చైతున్నాడై ఆరోజు లక్షా యాభై వేల రూపాయలు ప్రకటించి ఆ అమ్మాయికి సహాయం అందించారు. అటువంటి పరిస్థితుల్లో రెండు చేతులు లేనటువంటి వ్యక్తులు ఏవిధంగా ఆడపిల్ల గానీ, మగ పిల్లాడు గానీ తెల్లవారి లేచిన దగ్గర నుంచి కాలకృత్యాలు తీర్చుకొని ఏవిధంగా స్నానం చేసి బట్టలు వేసుకొని దాహం వేస్తే ఒక గ్లాసు మంచి నీళ్లు కూడా తాగే పరిస్థితి కూడా లేనటువంటి పరిస్థితుల్లో ఉన్నా రెండు చేతులు లేని వాళ్లకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వడం అనేది మానవత్వ విలువలకు నిదర్శనం. అలాంటి మానవత్వం ఉన్న చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండటం ఈ రాష్ట్ర ప్రజలు చేసు కున్నటువంటి అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్ని తరాలైనా మళ్లీ ఇలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి వస్తేనే విభజన చట్టంలోని హామీలు అమలు జరుగుతాయి, ఈరాష్ట్రానికి న్యాయం జరుగుతుంది, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కోరుకునే ప్రతీ ఆంధ్రుడు కూడా ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ ఆయన నాయకత్వాన్ని ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటు నేను మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మ.1.20

మిస్టర్ స్పీకర్: ఆనందరావుగారూ, 8 నిమిషాలలో ముగించండి.

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు(అమలాపురం) : అధ్యక్షా, నమస్కారం. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈరోజు అమరావతి రాజధానిలోని వెలగపూడిలో శాసనసభలో మనం మాట్లాడుతున్నామంటే నాకు ఒక విషయం గుర్తుకు వస్తున్నది. ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో మొదటి సంవత్సరం పరిపాలన చేయడానికి అవకాశం లేనటువంటి పరిస్థితులు ఉన్నప్పటికీ తరువాత తరువాత పరిణామాలు చూసినపుడు ఊహకు అందని అద్భుతాలు ఇక్కడ నెరవేరుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎవరైతే ఉన్నారో వారంతా మన రాష్ట్రం విడిపోయిన తరవాత ఇలా ఉంటుందని, ఇంత అభివృద్ధి చెందుతుందని ఎవరూ ఊహించి ఉండరు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి పనులన్నీ అవుతాయని ఎవరూ ఊహించలేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కావచ్చు, సచివాలయం, శాసనసభ, శాసనపరిషత్తు నిర్మాణం కావచ్చు, హైకోర్టు భవన నిర్మాణం కావచ్చు, అదే విధంగా రూ.32వేల కోట్లతో అమరావతి నగరంలో మౌలికసౌకర్యాల పనులు జరుగుతున్నాయో అవన్నీ ఒక ఎత్తు అయితే లక్ష కోట్ల రూపాయలతో ప్రజలు ఎపుడూ ఊహించనంత సంక్షేమం అమలుజరుగుతోంది. ఇవన్నీ గవర్నర్ గారి ప్రసంగంలో చూసిన తరవాత, మేం ప్రత్యక్షంగా చూసిన తరవాత తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఉన్న మేము, రాష్ట్రంలోని అయిదు కోట్ల మంది ఆంధ్రులతోబాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18కోట్ల

తెలుగు జాతి అనుకుంటున్నదేమంటే అందుకు కారణం ఒకే ఒక సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు ఉన్నారు కాబట్టే ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రపంచం మొత్తం గుర్తించింది. సమర్థుడైన వ్యక్తి కుటుంబ యజమానిగా ఉంటే చదువు లేకపోయినా, ఆస్తులు లేకపోయినా, మరింకేమీ లేకపోయినా ఆ ఇంటిలో అన్నీ ఉంటాయి. సమర్థుడైన యాజమాని ఉంటే సైకిల్ ఉన్నవారు సైతం ఆరు నెలల్లో మోటార్‌సైకిల్ కొంటారు, కారు ఉన్నవారు మేడ కడతారు. సమర్థత లేనివారు అలా చేయలేరు. అందుకని సమర్థుడైన ముఖ్యమంత్రికి పరిపాలనానుభవం ఉంది కాబట్టే గవర్నర్‌గారి ప్రసంగంద్వారా మన రాష్ట్రంలో జరుగుతున్న ఇంత అభివృద్ధిని వినగలిగామంటే నేనే కాదు అయిదు కోట్ల మంది ఆంధ్రులేకాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 18కోట్ల మంది ఆంధ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి రుణపడి ఉంటారని తెలియజేస్తున్నాను. అబద్ధమనేది క్యారెక్టర్‌ను ఎలివేట్ చేస్తుంది. నాయకత్వంలో ఉన్నవారికి అది మరీ ఎక్కువగా ఉంటుంది. ఉన్నతస్థానంలో అనగా ప్రధానమంత్రిగానో, ముఖ్యమంత్రిగానో ఉన్నతస్థానంలో ఉన్నవారు కోట్లమందికి నాయకత్వం వహిస్తున్నవారు మాట్లాడే ప్రతి మాట జవాబుదారీగా ఉంటుంది. రాజ్యాంగ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి అలాంటి హోదాలలో ఉన్నవారి మాట చాలా విలువైనది. అలాంటిది నరేంద్ర మోదీగారు బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా తిరుపతి సభలో మాట్లాడుతూ నేను ప్రధానమంత్రిని అయితే ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప రాజధానిని నిర్మిస్తానని, ప్రత్యేక హోదా కల్పిస్తానని, మీరు కనీవినీ ఎరుగనంత ఆర్థికసహాయం చేస్తానని లక్షలాది మంది సమక్షంలో ఇచ్చిన మాటను ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు ఆ మాటను తప్పడమంటే వారు పచ్చి అబద్ధాలకోరుగా వారు ప్రపంచం ముందు నిలబడ్డారు. ఇది వాస్తవం. రాష్ట్రంలోని సామాన్యుడు కూడా బీజేపీ ప్రభుత్వ చర్యలను తప్పుపడుతున్నారు. ఇపుడు తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నదని విమర్శించే బీజేపీ పార్టీ వారు మాత్రం రాష్ట్రాన్ని విడదీసే ముందు పార్లమెంట్‌లో ఆ పార్టీతో కలిసిపోయారు. ఆవిధంగా రాష్ట్ర విభజనకు కారణమైన బీజేపీ ప్రభుత్వం కూడా ఇపుడు రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో రాజ్యసభలో అపుడు అరుణ్ జైట్లీ గారు కానీ, వెంకయ్య నాయుడుగారు కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామని చెప్పినా ఈరోజుకు ఏమీ ఇవ్వలేదు. కానీ గుజరాత్ రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.50వేల కోట్లు కేటాయించారు. గుజరాత్ రాష్ట్రంలో ఆయిల్ వెలికితీతకు ఒక కంపెనీ స్థాపించి నష్టాలలో ఉండగా దానిని ఓఎన్‌జీసీకి అప్పగించి ఆ నిధులతో గుజరాత్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. ఈ ప్రపంచంలో, ఈ దేశంలో ఆ విధంగా జరిగినట్లు నేనెక్కడా వినలేదు, చూడలేదు. భారతదేశంలో విడదీసిన రాష్ట్ర రాజధాని నిర్మాణానికి శంకుస్థాపనకు ఆహ్వానిస్తే వారు వచ్చినపుడు మన రాష్ట్ర రాజధాని నిర్మాణానికి ఆర్థికసహాయం ప్రధానమంత్రిగారు ప్రకటిస్తారని రాష్ట్రంలోని అయిదు కోట్లమంది ప్రజలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ప్రధానమంత్రిగారు రాజధాని నిర్మాణానికి పది వేల కోట్లో, అయిదు వేల కోట్లో ప్రకటిస్తారని దేశ ప్రజలందరూ ఊహించారు. వారి మనసులో తెలుగు జాతి పైకి రాకూడదని, అభివృద్ధి చెందకూడదని, రాజధాని నిర్మాణం పూర్తికాకూడదనే ఉద్దేశంతో వారు దుర్బుద్ధితో రాజధాని నిర్మాణానికి ఒక్క

రూపాయి కూడా కేటాయించలేదు. శాసనసభ్యులమైన మేం కూడా ఎవరైనా శంకుస్థాపనకు వెళితే మూడు లక్షలో, అయిదు లక్షలో ప్రకటిస్తాం. అలాంటిది స్వయాన భారతదేశ ప్రధానమంత్రిగారు ఈ రాష్ట్ర రాజధాని శంకుస్థాపనకు వచ్చి ఒక్క రూపాయి కూడా కూడా ఆర్థికసహాయం ప్రకటించకుండా కేవలం మట్టి, నీళ్లు ఇచ్చారంటే అలాంటి ప్రధానమంత్రి ఏ ఇతర దేశంలోనూ ఉండరు. చంద్రబాబు నాయుడుగారు సమర్థులు కాబట్టి మనం ఆర్థికసహాయం చేస్తే ఆ మొత్తంతో గుజరాత్‌నో, దిల్లీనో మించిపోయే రాజధానిని నిర్మిస్తారని, శంకుస్థాపన రోజునుంచే అమరావతి రాజధానిని తొక్కేయాలనే ఉద్దేశం వారి మనసులోనే ఉండడంతో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వెళ్లారంటే చాలా దారుణం. శంకుస్థాపనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కేవలం మట్టి, నీళ్లు ఇచ్చి అవహేళన చేసిన ప్రధానమంత్రిగారిని తెలుగుజాతి ఎప్పటికీ మరచిపోదని తెలియజేస్తున్నాను. రాష్ట్ర విభజననాటికి ఉన్న రెవెన్యూ లోటు రూ.16వేల కోట్లు ఉండగా ప్రస్తుతం అది రూ.32వేల కోట్లకు పెరిగింది. ఎంత లోటు ఉన్నప్పటికీ లక్ష కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినది ప్రభుత్వం. ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ చేయని విధంగా పింఛన్ల విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్నదన్న విషయాన్ని పింఛను పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ముఖ్యమంత్రిగారిని మెచ్చుకుంటున్నారు. గవర్నర్‌గారి ప్రసంగంలో తెలిపిన దానికన్నా పది రెట్లు ఎక్కువగా అమలుజరుగుతున్నదని గ్రామాలలో పింఛన్లు పొందుతున్నవారు చెప్పుకుంటున్నారు. ఇందాక విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడుతూ రాష్ట్రం ఖర్చు పెడుతున్న సొమ్ము ప్రజలదని చెప్పారు. మరి మోదీగారు ఖర్చు పెడుతున్న సొమ్ము ఎవరిది? అది మోదీగారి సొంత డబ్బులా? రాష్ట్రంలోని ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తుంటే అదే సొమ్ములోనుంచి అన్ని రాష్ట్రాల ప్రజలకు దామాషా పద్ధతిలో రూపాయికి ప్రతి రాష్ట్రంలోని జనాభాను బట్టి ఇన్ని పైసలు రావాల్సి ఉంటే అవి కూడా మన రాష్ట్రానికి సక్రమంగా ఇవ్వడంలేదు. సాధారణంగా రావల్సిన నిధులు కూడా ఇవ్వకుండా గుజరాత్‌కు లేదా ఎన్నికలు జరిగే మహారాష్ట్రకో ఎక్కువ నిధులు కేటాయించి మన రాష్ట్రానికి తక్కువ నిధులు కేటాయించి తగిన దామాషా పద్ధతిలో ఇవ్వకుండా మన తెలుగు జాతిని అవహేళన చేసి వివక్ష చూపించి తిరిగి మన రాష్ట్రం మీదనే నిందలు వేస్తున్నారు బీజేపీ నాయకులు.

1.30 PM

MR.SPEAKER: Please conclude.

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు : అధ్యక్షా, చాలా అంశాలున్నాయి గానీ రెండు నిమిషాల్లో ముగిస్తాను. ఈరోజు పోలవరం బ్యారేజీ నిర్మాణం ఈ సమయంలో కావడం అంటే ఆర్థిక లోటున్న సమయంలో, కొత్త రాష్ట్రం వచ్చిన సమయంలో, ఈ సమయంలో కావడమనేది మామూలు విషయం కాదు. ఎందుకంటే ఇప్పటికీ గ్రామాలకు వెళుతుంటే మాకర్థమవుతోంది. చంద్రబాబు నాయుడు గారు ఏదైతే తన మేథస్సుతో, కష్టంతో, పరిపాలన అనుభవంతో, పరిపాలన దక్షతతో అన్నీ తానై ఈరోజు ఈ రాష్ట్రంలో ఇన్ని వేల కోట్ల రూపాయల సంపద సృష్టికి ముఖ్యమంత్రి గారు పడ్డ కష్టం గానీ ఆయన

సృష్టించిన సంపదతో, ఆయన ఈ 5 సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు గానీ, వెళ్లాల్సినంత ప్రచారం వెళ్లలేదు. ముఖ్యంగా గ్రామాల్లో ఇంకా అంతగా ప్రచారం వెళ్లలేదు. ఎందుకంటే ఇందాక విష్ణుకుమార్ రాజు గారు పబ్లిసిటీ ఎక్కువైంది అన్నారు. పబ్లిసిటీ ఎక్కువ చేసింది కేంద్ర ప్రభుత్వం. ఎందుకంటే నోట్ల రద్దు విషయంలో గానీ, జిఎస్టీ విషయంలో గానీ ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి ఈరోజు అన్నీ బాగా చేసినట్లుగా ఒక గొప్ప పబ్లిసిటీకి నాంది పలికింది. అసలు పబ్లిసిటీతో ప్రధానమంత్రి అయిందే మోడీ గారు. పబ్లిసిటీ తగినంత లేకపోవడం వలన ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో చేసిన పథకాలన్నీ కింద స్థాయికి వెళ్లలేదు. అందుకే తమరిద్వారా కోరుకుంటున్నాను. పబ్లిసిటీ ఇంకా పెంచాలి. ఎందుకంటే చాలా స్కీములు ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ స్కీములలో సగం స్కీముల గురించి ప్రజలకు తెలియదు. అంటే మేనిఫెస్టోలో చెప్పినవి, చెప్పనివి కూడా ఈ ప్రభుత్వం చేయడం జరిగింది. నిజంగా ఆరోజు గుప్తుల కాలంలో భారతదేశ పరిపాలనలో చరిత్రలో ఒక స్వర్ణయుగం అని చెప్పారు. నిజంగా ఈ 5 సంవత్సరాల్లో ఏమీ లేని ఈ కొత్త రాష్ట్రంలో ఈ 5 సంవత్సరాల చంద్రబాబు నాయుడు గారి పరిపాలన స్వర్ణయుగం. గుప్తుల కాలాన్ని మించిన సంతోషాన్ని ఈరోజున ఈ రాష్ట్రంలో ప్రజలు అనుభవిస్తారని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Sri Philip C.Tocher garu, 3 minutes please.

SRI PHILIP C.TOCHER(ANGLO-INDIAN): Speaker garu, thank you for giving me this opportunity.

Sir, His Excellency the Governor's Address to the Sixth Joint sitting of both the Houses of AP State Legislature is a memorable one.

Speaker Sir, His Excellency the Governor clearly mentioned in his Address various developments, which took place in our state during the past four and a half years under the dynamic leadership of our Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu garu, and his Government.

Speaker Sir, on the other hand, it is sad note, that the Central Government had deceived our state in every aspect and this act of the Central Government has put us on a back-foot. But with the sincere and vigorous efforts of our Chief Minister Sri Nara Chandrababu Naidu garu, who is a visionary himself, we kept on moving in building our state. This was also mentioned by our Governor in his Address to the House.

Speaker Sir, our Chief Minister Sri Nara Chandrababu Naidu garu is working 24/7 for the development of our state. This has been noticed by all the people of Andhra Pradesh. Our state Government has brought out so many schemes, carrying

and covering mostly the down trodden and also vulnerable sections belonging to all communities. On the other hand, the Government is also building our state in all fields and this was also appreciated by our Governor during his Address.

Speaker Sir, in conclusion, I thank our Governor for his excellent Address presented by him to this August House, explaining all the facts and benefits worked out by our Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu garu and his Government. I pray God to bless our Chief Minister and his Government.

Thank you Speaker Sir, for giving me this opportunity.

మిస్టర్ స్పీకర్: జలీల్ ఖాన్ గారూ, మూడు నిమిషాల్లో ముగించండి.

శ్రీ జలీల్ ఖాన్(విజయవాడ-పశ్చిమం): ధన్యవాదాలు అధ్యక్ష. గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలియచేసే సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో నాలుగున్నర సంవత్సరాల నుంచి యావత్ రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతీ నియోజక వర్గంలో కూడా బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగింది. సిమెంటు రోడ్లు వేశాం, కాలువలు తవ్వాం, మంచినీటి సౌకర్యం కల్పించాం, కరెంటు పోకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. సార్, ఇంకొక విషయం 1994లో మహిళల కొరకు డ్వాక్రా సంఘాలను పెట్టింది కూడా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. మొన్న పసుపు కుంకుమ విషయంలో స్వయానా నా నియోజక వర్గంలో 21,000 మంది మహిళలను కలిసే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అలాగే 19,000 మందికి పింఛన్లు ఇచ్చాం. నేను ఒక మైనార్టీ ఎంఎల్ఏను కాబట్టి మైనార్టీల గురించి చెబుతాను. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా రూ.1150 కోట్లు మైనారిటీల కొరకు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. కడపలో గానీ, విజయవాడలో గానీ నా నియోజక వర్గంలో రూ.105 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం చేపడతున్నాం. రేపో,మాపో హజ్ హౌస్ పనులు కూడా ప్రారంభిస్తున్నాం. కళ్యాణ మండపం నిర్మాణం కొరకు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మైనారిటీల కోసం ఇవ్వని డబ్బు రూ.15 కోట్లు ఇచ్చి 5 అంతస్తుల మేడను ముస్లిం సోదరుల కోసం కడుతున్నారు. నా నియోజక వర్గం ఒకటే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ మండపాలకు డబ్బులు ఇస్తున్నారు. అట్లాగే విజయవాడలో మొన్న ఇంటర్మీడియట్ కొరకు జూనియర్ మహిళా కాలేజీని ఇచ్చారు. రూ.10 కోట్లతో అది నిర్మాణం పూర్తి కావస్తున్నది. ఈ రకంగా గొప్ప పనులు చేసుకుంటూ పోతుంటే బిజెపి సోదరుడు ఇందాక చెప్పినట్లు మట్టి, నీళ్లు ఇచ్చిన వాళ్లు మరలా ఇక్కడకు వచ్చి ఏమి చెప్పకుంటారు? ఆరోజు మా విజయవాడ ఎంపీ కేశినేని నాని గారు మోడీ గారిని నువ్వు డ్రామాలకు, సినిమాలకు పనికొస్తావు తప్ప, ప్రధానిగా ఉపయోగపడవని పార్లమెంటులో మోడీ గారి ఎదుటనే చెప్పడం జరిగింది.

MR.SPEAKER: Please conclude:

శ్రీ జలీల్ ఖాన్‌: కాబట్టి ఇటువంటి ముఖ్యమంత్రి గారు కావాలని... మేము రాజకీయాల్లో చాలా కాలం నుంచి ఉన్నా రాజకీయ నేతలే ప్రజలు కావాలని అనుకునే వారు. ఈరోజు ప్రజలే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కావాలనే పరిస్థితి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తీసుకుని వచ్చారంటే, నిజంగా ఇటువంటి ముఖ్యమంత్రి ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీమతి మీసాల గీత(విజయనగరం): ధన్యవాదాలు అధ్యక్ష. ఏదైతే 2014లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పరిపాలన చేపట్టిన నాటి నుంచీ ఈరోజు వరకూ, భవిష్యత్తులో కూడా దూరదృష్టితో ఆలోచించే విజన్ ఉన్న మహా నాయకుడు, మహా మనీషి కాబట్టి ఆబాలగోపాలాన్ని అంటే పుట్టబోయే బిడ్డ దగ్గరి నుంచీ పండు ముసలి వాళ్ల వరకూ ఈరోజు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ గురించి కూడా మొన్న గవర్నర్ గారు ఏదైతే తమ ప్రసంగంలో తెలియచేయడం జరిగిందో, అందుకు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు గానీ ఎక్కడైనా వార్డుల్లో తిరుగుతున్నప్పుడు గానీ ఎక్కడ ఉన్నప్పటికీ కూడా చంద్రబాబు నాయుడు గారి లాంటి ముఖ్యమంత్రి ఉండటం మన అదృష్టం. మరలా అటువంటి నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండాలని ఈరోజు ప్రజలు అంటున్నారంటే దానికి కారణం అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి, కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ లబ్ధి కలిగేలా చేయడం గానీ, పౌష్టికాహారాన్ని అందించడంతోబాటు ఇందాక సోదరులు వాసుపల్లి గణేష్‌కుమార్ గారు ఏదైతే చెప్పారో చిన్న బిడ్డ దగ్గరి నుంచి చక్కగా వైద్యసేవలను అందించడంలో గానీ కార్పోరేట్ స్థాయిలో వైద్యం ఉండేలా ఈరోజు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకోడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావడం జరుగుతున్నదంటే మన ప్రభుత్వం ఈరోజు చేస్తున్న అభివృద్ధికి మచ్చుతునకగా కచ్చితంగా మనం చెప్పుకోవాలి. ఈరోజు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ గానీ, చిన్నవాళ్లకు ఇంగ్లీష్ మీడియమ్ స్కూళ్లు గానీ, అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం గానీ, బాలికా విద్యను ప్రోత్సహించడం గానీ.... ఆరోజు అన్న నందమూరి తారకరామారావు గారు మహిళా విద్యను ప్రోత్సహించాలి, మహిళలందరూ చక్కగా చదువుకుని, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మంచి స్థాయిలో ఉండాలని ఏదైతే సంకల్పించి సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే విధంగా అక్కడ పద్మావతీ యూనివర్సిటీని పెట్టడం జరిగింది. ఈరోజు రాజకీయంగా మేమందరం ఇక్కడ ఈ స్థాయిలో ఉన్నామంటే ఆనాటి తెలుగుదేశం పార్టీ వేసిన బీజం ఈనాటికి మహా వృక్షమై మేమందరం ఈరోజు ఆ వృక్షం నీడలోకి రాగలగడం జరిగినందుకు గర్వంగా ఫీలవుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు బాలికలు చదువుకోడానికి గానీ విదేశీ విద్యా విధానం గానీ, ఐఏఎస్, ఐపిఎస్ గానీ ఏదైతే సివిల్స్ కోచింగ్ కొరకు ప్రతీ ఒక్కటీ కూడా ఈరోజు విద్యార్థులకు చేరువ చేస్తూ రావడం గానీ 11 కులాలకు కార్పోరేషన్లు ఇవ్వడంతోబాటు మరలా కొత్తగా మొన్న పది కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం గానీ ఎవరైతే పేద, బడుగు, బలహీన వర్గాల వారున్నారో అత్యంత వెనుకబడిన తరగతుల వారున్నారో వారందరికీ ప్రత్యేకమైన కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి చేతివృత్తుల వారందర్నీ కూడా ప్రోత్సహించడంతోబాటు, ఆనాడు ముఖ్యమంత్రి గారు ఆదరణ పథకం క్రింద ఏదైతే చేతివృత్తుల వారికి, కుల వృత్తుల వారికి పనిముట్లు ఇచ్చి ప్రోత్సహించడం జరిగిందో మరలా ఇప్పటికీ కూడా అదే విధంగా వారందర్నీ ప్రోత్సహిస్తూ వాళ్ల వృత్తులలో నైపుణ్యం కలిగి ఉండేలా నాణ్యత కలిగి ఉండేలాగా వాళ్లందరికీ శిక్షణతోపాటు ఆర్థికంగా సహకారాన్ని అందిస్తూ ప్రతీ కుటుంబంలో ప్రతీ డ్వాక్రా మహిళ కూడా, ఈరోజు ఎవరైతే 90 లక్షల మంది డ్వాక్రా మహిళలున్నారో వాళ్లందరికీ కూడా పసుపు, కుంకుమ క్రింద రూ.10,000 అందచేయడం జరుగుతున్నది.

1.40 PM

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలాగా కుట్టు మిషన్లను అందజేయడంతోబాటు, వారు బ్యాంకుల నుండి తీసుకునే ఋణాలకు వడ్డీ కూడా లేకుండా కోట్లాది రూపాయల ఋణాలను వారి ఉపాధి కోసమని వెచ్చించి ఈరోజు వారి ఇంట్లో ఉన్న పురుషుడి కంటే ఈ మహిళ ఆదాయం ఎక్కువ ఉండేలాగా చేయగలగడంలో ముందున్నామంటే, అది దేశం మొత్తం మీద తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మాత్రమే చెల్లింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమే అలా చేయగలిగినందుకు ఆ ప్రభుత్వంలో మేమందరం భాగస్వాములమైనందుకు సంతోషిస్తున్నాం. అలాగే మొన్నటి వరకు నిరుద్యోగభృతిగా వెయ్యి రూపాయలను అందిస్తూ ఈ మార్చి నెల నుంచి దానిని రూ.2000 లకు పెంచి అందించడానికి మన ప్రభుత్వం కృషి చేయడం, అందులో ప్రత్యేకంగా ఆ అంశాన్ని బడ్జెట్లోకి తీసుకురావడాన్ని మేమందరం చాలా సంతోషిస్తున్నాం. ఎందుకంటే మేము వెళ్లిన ప్రతి చోట అడుగుతున్నారు. చంద్రన్న పరిపాలనలో ఆడ పిల్లగా పుట్టడం గర్వంగా మేము ఫీలవుతున్నాం, వారికి అన్నీ చేస్తున్నారు. మరి అబ్బాయిలు ఉండే వారి పరిస్థితి ఏమిటని అడిగేవారికి మేము ఒకటే చెబుతున్నాం. ఎవరైతే డిగ్రీని పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీయువకులు ఉన్నారో, వాళ్లందరికీ రానున్న కాలంలో రూ.2 వేలు చొప్పున నిరుద్యోగభృతి వస్తుందంటే, దేశం మొత్తం మీద ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే రూ.2 వేల చొప్పున నిరుద్యోగభృతి ఇస్తున్నామని వాళ్లకు తెలియజేసినప్పుడు వాళ్లు చాలా సంతోషిస్తున్నారు. అదే విధంగా ప్రతి ఒక కుటుంబానికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో, ఇటు scattered house గానీ, housing for all గానీ మొత్తం అన్నింటిలో

కూడా 13 లక్షలకు పైగా గృహాల తాలుకు నిర్మాణాలు జరగడం గానీ, మొదటి విడత గృహ ప్రవేశాలను చేసుకోవడం గానీ, మళ్లీ రెండో విడత గృహ ప్రవేశాలను ఈ నెల 9వ తారీకున చేసుకోగలగడమనేది ప్రతి ఒక్కరూ సంతోషిస్తున్న పరిస్థితి ఉంది.

హుదూద్ తుఫాన్, తిత్లీ తుఫాన్, పెథాయ్ తుఫాన్ వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కార్యక్రమాలు గానీ, ప్రతిపక్ష నాయకులు ఏవైతే గత ప్రభుత్వానికి ముందు ఇవి మనం చేయలేమని తిరస్కరించినవన్నీ, తిప్పికొట్టి మ్యానిఫెస్టోలో చేర్చిన ప్రతి అంశాన్ని కూడా చేయడంతోబాటు, ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు కూడా ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయని ఈ సమావేశాల్లో మనల్ని అప్రీషియేట్ చేసే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వ పరిపాలన ఉండటం, ఆంధ్రరాష్ట్రంలోని ప్రతి ఒక్కరు చంద్రన్న మళ్లీ మీరే రావాలి, చంద్రన్న మళ్లీ మీరే రావాలని నినదించే స్థాయికి ఈరోజు రాగలగడమనేది చాలా సంతోషించాల్సిన విషయంగా భావిస్తున్నాను.

అలాగే రైతులకు రూ.24 వేల కోట్ల ఋణ మాఫీ చేసిన తర్వాత కూడా, మళ్లా రైతులకు ఈ బడ్జెట్లోనే రూ.5 వేల కోట్లను కేటాయించగలడం, రైతులకు సహాయాన్ని అందించగలగడం, గతంలో భూసార పరీక్షలను చేయించడం గానీ, రైతు రథాలను ఇవ్వడం గానీ, విత్తనాలు, ఎరువులను అందించడం గానీ, రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందనే ఉద్దేశంతో పరిపాలన చేసుకుంటూ ముందుకుపోతున్న మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అందరు కూడా, మేము గ్రామాల్లోకి వెళ్లినప్పుడు మమ్మల్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి అభినందనలను తెలియజేయమని కోరడం జరుగుతోందని చెప్పడానికి సంతోషిస్తున్నాం.

స్కూల్స్ విషయంలో మేము చిన్నప్పుడు చదువుకున్నప్పటి నుంచి ఈరోజు వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి గానీ, మౌలిక సదుపాయాలు గానీ, లక్షా 61 వేల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో జాయినవుతున్నారంటే మన ప్రభుత్వ పాఠశాలల తాలుకు పని తీరు గానీ, అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు గానీ, విద్యకు మన ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఎంతనేది అర్థమవుతుందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

మొన్న గవర్నర్ గారు వారి ప్రసంగాన్ని చేస్తూ ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గానీ, అభివృద్ధి సూచికలు గానీ, భారతదేశంలో ఏవైతే సూచకలు ఉన్నాయో, వాటిని మించిపోయి డబుల్ డిజిట్ గ్రోత్‌కి మనం రావడం గానీ, రాబోయే తరాలు, రాబోయే పరిపాలన విషయంలో, ఏదైతే విజన్

ఉందో 2022, 2029, 2050 నాటికి ప్రపంచంలోనే మన రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో ఉండేలాగా కృషి చేయడానికి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ప్రణాళికల రూపకల్పనలుగానీ, ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక నమ్మకాన్ని, భద్రతను, భరోసాను ఇస్తూ చేస్తున్న పరిపాలనకు సంబంధించి మన గవర్నర్‌గారు మొన్న వారి ప్రసంగంలో తెలియజేసిన అంశాలన్నింటికీ చాలా సంతోషిస్తూ, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలను తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ అత్తర్ చాంద్ బాషా(కదిరి) ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈ నాలుగున్నర సంవత్సరాలలో సంక్షేమాన్ని, అభివృద్ధిని గవర్నర్ గారి ప్రసంగం ప్రతిబింబింపజేసింది. ఎందుకంటే ఆ రోజు ఆశాస్త్రీయంగా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, ఆ రోజు రూ.16 వేల కోట్ల అప్పును నెత్తిన పెట్టి రాష్ట్రాన్ని అప్పజెప్పినప్పుడు, ఆస్తులన్నీ తెలంగాణాకు పోయినప్పుడు, మనమందరం ఎంతో బాధపడ్డాం. మా పిల్లల భవిష్యత్ ఏమిటని ప్రతి ఒక్కరూ ఆశతో ఎదురు చూసిన సందర్భంలో, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అపరభగీరథుడు, ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన కష్టంతో దాదాపు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఒక నాయకుడిగా, ఎలాంటి వనరులు లేకపోయినప్పటికీ, స్వయంగా వనరులను సమకూర్చుకొని, ఈ రాష్ట్రంలో అభివృద్ధి – సంక్షేమాన్ని రెండు కళ్లులాగా చూసుకుంటూ ముందుకుపోతూ, ప్రతి ఒక్కరి ముఖాల్లో, కళ్లల్లో ఆనందం/సంతోషం చూడాలనే ఒక మహాసంకల్పంతో, ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో, రాష్ట్రంలో ఏ విధంగా అభివృద్ధి సంక్షేమాన్ని అందించారో గవర్నర్ గారి ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఆనాడు మనందరం ఒక్కటే ఆశ పడ్డాము. రాష్ట్రం కష్టాల్లో ఉంది, ఇబ్బందుల్లో ఉంది, కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మనకు సహకరిస్తే ఈ రాష్ట్రంలో త్వరితగితిన అభివృద్ధి జరుగుతుంది. పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి గారి ఆశయం. దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రిగారు దాదాపు నాలుగు సంవత్సరాల్లో 29 సార్లు ఢిల్లీకివెళ్లి, ఆనాడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదిగారు ఎన్నికల సభలో తిరుపతి వెంకన్న సాక్షిగా చెప్పిన హామీలను నెరవేర్చాలి, నెరవేర్చండని, అవి మా హక్కులని, మా రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా గానీ, విభజన చట్టంలో పొందుపరచిన హామీల విషయంలో గానీ, పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వాల్సిన నిధుల విషయంలో గానీ, అమరావతి రాజధాని నిర్మాణాన్ని ఢిల్లీ తలదన్నే విధంగా నిర్మాణం చేస్తామని చెప్పిన హామీలను గానీ, వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే ప్రత్యేక నిధులు గానీ, విభజన చట్టంలో ఉన్న ఇవన్నీ కూడా అమలు చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రిగారు 29 సార్లు ఢిల్లీకి వెళ్లి విన్నవించినప్పటికీ,

కేంద్రం ఈ రాష్ట్రానికి ఏ విధంగా అన్యాయం చేసిందో, ద్రోహం చేసిందో, అయిదు కోట్ల మంది ఆంధ్రులను ఏ విధంగా మోసం చేసిందో, ఈరోజు రాష్ట్ర ప్రజానీకం గమనించారు. అందుకనే నాలుగు సంవత్సరాలు ఎదురు చూసిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రి నరేంద్ర మోది గారు చేసిన అన్యాయాన్ని ఎండగట్టేందుకు, ఆనాడు ధర్మ పోరాట దీక్షలు మొదలు పెట్టారు. దాదాపు 11 జిల్లాల్లో ధర్మ పోరాట దీక్షలు మొదలు పెడితే, ప్రతి ఒక్క దీక్షకు లక్షలాది మంది వచ్చి, ముఖ్యమంత్రి గారు చేస్తున్న దీక్షతో ఏకీభవిస్తూ, మేము మీ వెంట ఉన్నామని గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులను, దీవెనలను అందించారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు ఈరోజు ఇన్ని కష్టాలు, ఇన్ని ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్లలాగా చూసుకుంటూ ముందుకుపోతూ ఎవరికీ ఎలాంటి కష్టాలు ఇబ్బందులు రాకుండా చూస్తున్నారు.

1.50 PM

నిన్ననే చూశారు. దాదాపు 2019, ఫిబ్రవరి 2, 3 మరియు 4 వ తారీఖుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు సృష్టించారు. ఎవరైతే వృద్ధులున్నారో, ఎవరైతే వితంతువులున్నారో, ఎవరైతే వికలాంగులున్నారో, ఎవరైతే నా అక్క, చెల్లమ్మలున్నారో వాళ్లందరికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అన్నగా, అవ్వ, తాతలకు ఒక కొడుకుగా, కుటుంబంలో ఒక సభ్యుడిగా ఈరోజున ఉన్నారు. ఆ మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం సృష్టించి గౌరవ ముఖ్యమంత్రి గారు పసుపు - కుంకుమ కార్యక్రమం క్రింద గానీ, ఏదైతే పెన్షన్ల మొత్తాన్ని రెట్టింపు చేసి వాళ్ల కళ్లల్లో సంతోషాన్ని, ఆనందాన్ని మనమంతా చూడటం జరిగింది. ఆ సంతోషాన్ని, ఆనందాన్ని మనం చూసినప్పుడు నిజంగానే రాష్ట్ర ప్రజానీకం అంతా ఏమిటి ఈ పండుగ అని చెప్పి సంబరాలు చేసుకుంటూ సంతోషపడ్డారు. అది ఈ ముఖ్యమంత్రి గారికి ఈ రాష్ట్ర ప్రజల మీద ఉన్న చిత్తశుద్ధి అని చెప్పుకోవాలి.

మరీ ముఖ్యంగా ఏదైతే ఆరోజు విభజన సందర్భంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేకునే దిశగా ఎంతో మంచి ఆశయంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు వెళుతుంటే, ప్రతి ఒక్క అడుగులో కూడా మన రాష్ట్రంలో ఉండే ప్రతిపక్ష పార్టీ అడ్డంకులు సృష్టిస్తోంది. రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షపార్టీకి అవకాశం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వమంటే, చివరకు నరేంద్ర మోది గారి మీద మనం ప్రభుత్వం తరఫున హామీల అమలుపైన పోరాటం చేస్తుంటే, అలాంటి బి.జె.పి. పార్టీతో కేంద్రంలో మన ప్రతిపక్షపార్టీ ఒప్పందం చేసుకుని రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తోంది. మరొక కొత్త నాయకుడు ఈ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. కానీ, ఆయనకు ఏమి హక్కు ఉందని మేం అడుగుతున్నాం. ఎందుకంటే, ఆరోజున హైదరాబాద్‌లో మనమంతా ఉంటే, కనీసం ఈయనకు బిర్యానీ చేయడానికి రాదు, పప్పు, అన్నం చేయడానికి రాదు, టీ చేయడానికి రాదని మాట్లాడుతూ ఇలాంటి వారు మా రాష్ట్రంలో ఉండటానికి అర్హత లేదని చెప్పి మనందరినీ కట్టుబట్టలతో పంపించిన నాయకుడు మన రాష్ట్రం గురించి మాట్లాడుతుంటే, రాష్ట్ర ప్రజలందరూ సిగ్గుతో తలదించుకోవాలి. ఆయన చెప్పిన మాటలు ఎంత అగౌరవపర్చేవిగా ఉన్నాయంటే, ఐదు కోట్ల మంది ప్రజలను ఆయన అగౌరవర్చే విధంగా మాట్లాడారు. అటువంటి నాయకుడిని ఈరోజున ఇక్కడున్న ప్రతిపక్ష పార్టీ గానీ మరొకరు గానీ, నరేంద్ర మోదీ గారి ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తూ మన రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అధ్యక్షా, ఈరోజున మనం ఒకటే ఆలోచించుకోవాలి. ఎన్ని కష్టాలు, ఎన్ని ఇబ్బందులున్నా కూడా మన ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్షపార్టీ నాయకుడిగా ఉన్నప్పుడు చేసిన పాదయాత్ర సందర్భంలో ఆనాడు వారు ప్రజలకు ఏవైతే మాటలు చెప్పారో, అన్నింటినీ నెరవేరుస్తూ మరీ ముఖ్యంగా రైతులకు రూ. 24 వేల కోట్ల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్టుగానే ఈరోజున ఇప్పటికే రూ.15 వేల కోట్లకు పైగా రుణ మాఫీ చేసి రైతుల పక్షపాతిగా పేరుగాంచారు మన ముఖ్యమంత్రి గారని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు మరీ ముఖ్యంగా ఏదైతే నరేంద్ర మోదీ గారు ఆరోజున మన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పినప్పుడు మనమందరం ఎంతో ఆశతో ఎదురుచూశాం. కానీ, వారు మా యొక్క ఆశల మీద నీళ్లు చల్లారు. వారు అమరావతిలో నిర్మాణాలకు సంబంధించిన శంకుస్థాపనకు వచ్చి మన ఆశల మీద నీళ్లు చల్లి, మన ముఖం మీద మట్టి కొట్టిపోయారు. రాష్ట్ర ప్రజానీకం అంతా చాలా ఆశ్చర్యానికి గురైంది. అదే విధంగా రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని చెప్పి ఆరోజున వారు చెప్పగా మనమందరం కూడా ఎంతో ఆశతో ఎదురు చూశాం. ప్యాకేజీ వస్తుంది, మాలాంటి వెనుకబడిన ప్రాంతమై రాయలసీమలోని జిల్లాలకు సంబంధించిన మేమంతా, అనంతపురం జిల్లాకు చెందిన మేమంతా కూడా ఎంతో ఆశతో ఎదురుచూసి బాగా అభివృద్ధి చెందుతామని అనుకున్నాం. కానీ, ఏది ఏమైనప్పటికి కూడా మాలాంటి ఎడారి జిల్లాలకు అపర భగీరథుడిగా వేల కిలోమీటర్ల దూరంలో ఉండే కృష్ణా జలాలను పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా నీళ్లను తీసుకువచ్చి ఈరోజున హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా కాలువల్లో నీరు పారుతుంటే, చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు నీటిలో కళకళలాడుతుంటే, ఇది నిజమా, కలా అని చూసుకునే పరిస్థితి మా రాయలసీమ ప్రాంతంలో కనుబడుతోందనే విషయాన్ని మనం ఒకసారి గ్రహించాలి. అదే విధంగా నా నియోజకవర్గమైన కదిరి ప్రాంతానికి కూడా మొన్న చర్లోపల్లి రిజర్వాయర్ సామర్థ్యం 1.60 టి.ఎం.సి. ఉండగా ఆ రిజర్వాయర్‌కు హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువల ద్వారా నీటిని నింపడం జరిగింది. వేల కిలోమీటర్ల నుంచి హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువల ద్వారా మా ప్రాంతానికి కృష్ణా

వాటర్ వచ్చిందంటే మా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఆశ్చర్యంతో చూశారు. ఇది నిజమా, కలనా అని చూసి గంగమ్మకు పూజలు చేసి, హారతులు పట్టి కృష్ణా జలాలకు మా ప్రాంత ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.

MR. SPEAKER: please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషా(కదిరి): ఏ కార్యక్రమాన్నైనా సులభతరంగా చేసే మహానుభావుడు మన ముఖ్యమంత్రి గారని చెప్పేసి మనమందరం చెప్పుకోవల్సిన అవసరం ఉంది. అదే విధంగా మనకు కేంద్ర ప్రభుత్వం చెప్పి, ఇచ్చిన హామీల అమలు గురించి గానీ, మనం చెప్పిన ప్రతి ఒక్క విషయాన్ని కూడా ఏ విధంగా పెడచెవిన పెట్టి, ఏ విధంగానైతే మన ఆశల పైన కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందనే విషయాలను ఇప్పుడు సభలో చాలా మంది చెప్పారు. కాబట్టి నేను వాటి ప్రస్తావనకు పోను. అయితే, రెండు నిమిషాలు సమయం ఇస్తే, ప్రధానమైన ఒకటి, రెండు అంశాల గురించి ప్రస్తావించదలిచాను.

MR. SPEAKER: Conclude please.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: కంక్లూడ్ చేస్తాను సార్. ఏదైతే ఈరోజు ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూడా ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం లబ్ధి చేకూరింది. రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేసింది. అందులో భాగంగా దాదాపు రూ. 5,500.00 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రైతులకు ఇచ్చి ఆదుకున్న మహానుభావుడు మన ముఖ్యమంత్రి గారు. అదే విధంగా రైతు రథాలు గానీ, భూసార పరీక్షలు వంటి వాటివన్నీ ఈ ప్రభుత్వం చేస్తోంది. పసుపు కుంకుమ కార్యక్రమం క్రింద దాదాపు రూ. 21 కోట్లు నిన్నటి రోజున మా అక్క చెల్లెళ్లకు పసుపు కుంకుమ క్రింద మొత్తం ఇచ్చిన మహానుభావుడు మన ముఖ్యమంత్రి గారని చెప్పుకుంటూ, వారి ఆశీస్సులు, దీవెనలు గౌరవ ముఖ్యమంత్రి గారికి అందజేస్తున్నారు. అదే విధంగా వితంతువులకు, వృద్ధులకు పించన్ల నిమిత్తం రూ. 24 కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా నిరుద్యోగ భృతి క్రింద కుటుంబంలో ఒకరు ఉండని, ఇద్దరున్నా, ముగ్గురున్నా కూడా ఎంత మంది ఉన్నా కూడా ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఈరోజున నిరుద్యోగ భృతి క్రింద సహాయం చేస్తోంది ఈ ప్రభుత్వం. అదే విధంగా బి.సి.ల సంక్షేమం కోసం, అదే విధంగా ఎస్టీల, ఎస్సీల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పాటుపడుతోంది. మరీ ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ రాష్ట్రంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి పేరుతో ఎవరూ చేయని అభివృద్ధిని ఈ నాలుగున్నర యేళ్ల కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసింది. మైనారిటీలను ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు కంటికి రెప్పలా కాపాడుకుంటూ పోతున్నారు. మైనారిటీలను అభివృద్ధిపథంలో పయనించేట్టుగా గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు చేపడుతున్నారని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే, రాజశేఖరరెడ్డి గారి ఐదు సంవత్సరాలకు పైగా పరిపాలన సాగించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో 23 జిల్లాలుగా కలిసి ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు ఆయన కష్టపడి మైనారిటీల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన మొత్తం రూ. 452.00

కోట్లు కాగా, ఈ నాలుగున్నర యేళ్లలో ఈ యొక్క పదమూడు జిల్లాలున్నా చిన్న రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమం మరియు అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వం రూ. 2,900 కోట్లు ఖర్చు పెట్టడమే కాకుండా మైనారిటీ సంక్షేమం నిమిత్తం బడ్జెట్‌లో ఇప్పటి వరకు దాదాపు రూ. 4 వేల కోట్లు కేటాయించడం జరిగింది. మరీ ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో గతంలో కేటాయించిన రూ. 1,104.00 కోట్లకు బదులుగా ఈ బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమం నిమిత్తం రూ. 1,304.00 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే దాదాపు 18% కేటాయింపును పెంచి మైనారిటీ అభివృద్ధి, సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరిగింది. అందుకు గానూ రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక మైనారిటీ సోదరులందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, రాష్ట్రంలో ఈరోజున మైనారిటీలందరూ సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని మేం అడిగిన వెంటనే మసీదులకు సంబంధించిన మరమ్మత్తులకు, కొత్తగా మసీదులు కట్టుకోవడానికి, షాదీ మహాల్స్‌కు, ఉర్దూఘర్‌లకు అదే విధంగా ప్రత్యేకించి మైనారిటీ సంక్షేమ శాఖకు నిధులు కేటాయించి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అందులో భాగంగానే ముస్లిమ్ మహిళలకు కుట్టు మిషన్స్ ఇచ్చి, టైలరింగ్‌లో శిక్షణనివ్వడం ద్వారా మైనారిటీల కళ్లలో సంతోషం, ఆనందాన్ని నింపుకున్నారు. మరీ ముఖ్యంగా ఐదు పూటలా మసీదులో నమాజ్ చదివించే ఇమామ్‌లకు, మౌజాన్లకు ఈరోజున ఏ రాష్ట్రంలో లేని విధంగా గౌరవ వేతనం క్రింద మన ప్రియతమ ముఖ్యమంత్రులు నెలకు రూ. 5 వేలు ఇమామ్‌లకు, రూ. 3 వేలు మౌజన్లకు ఒక్కొక్కరికి ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతూ మైనారిటీలను ప్రోత్సహిస్తోంది. కాబట్టి, ఈ రోజు ఇంత పెద్దయెత్తున ఈ బడ్జెట్‌లో ముఖ్యమంత్రి గారు అన్ని కులాలతో పాటు మైనారిటీ అభివృద్ధి సంక్షేమానికి కూడా పెద్దపీట వేసినందుకు నేనొక మైనారిటీ శాసనసభ్యుడిగా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి రాష్ట్ర మైనారిటీలందరి తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఈ గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలియజేసే తీర్మానం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథ రెడ్డి గారూ...

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి): అధ్యక్షా, 2019, జనవరి 30వ తేదీన గవర్నర్, గౌరవనీయులు శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారు తన ప్రసంగంలో ఈ రాష్ట్రంలో ఈ నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు, ఈ ప్రభుత్వం అమలుచేసిన పథకాల గురించి చాలా చక్కగా, సూటీగా, స్పష్టంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రసంగం చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రజల్లో ఒక ఆలోచన వచ్చింది. ఈ విడిపోయిన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారి లాంటి ముఖ్యమంత్రి వస్తే, ఆయన పరిపాలనాదక్షుడు,

సమర్థవంతుడు, ఈ రాష్ట్రాన్ని చక్కగా పరిపాలిస్తాడు, ఉద్యోగస్తులందరికీ జీతాలు వస్తాయి, ఈ రాష్ట్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని చెప్పి ఒక ఆలోచనతో, ఒక ఉద్దేశంతో ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని చేశారు. ఒక అవినీతిపరుడు, ఒక దుర్మార్గుడు రాజకీయాల్లోకి వస్తే, ఈ రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుంది, ముక్కలు, ముక్కలుగా విడిపోతుందని చెప్పి జగన్మోహన్ రెడ్డి గారిని ఆరోజున ప్రజలు బహిష్కరించారు. ఎన్నికల్లో ఓడించారు. దానికి తగ్గట్టుగానే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలోని ప్రజల యొక్క రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈ రాష్ట్రంలో చారిత్రాత్మకమైన, విప్లవాత్మకమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపట్టారు. అనేక రకమైన సంస్కరణలను పాలనాపరంగా వారు చేపట్టి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంగ్ల భాష అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పథంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టినారని చెప్పి ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. అంతేకాకుండా దీంట్లో మనం చెప్పుకోవల్సిన విషయాలు చాలా ఉన్నప్పటికీ ప్రత్యేకించి కొన్ని కార్యక్రమాల గురించి చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, చాలా విషయాలను చాలా మంది గౌరవ సహచర సభ్యులు చెప్పడం జరిగింది. వాటి జోలికి నేను పోవడం లేదు గానీ, కొన్ని విషయాలను నేను ప్రస్తావించదలిచాను. అందులో భాగంగా రైతులకు రుణ మాఫీ క్రింద రూ. 24 వేల కోట్లు ప్రకటించడమనేది ఈ దేశ చరిత్రలోనే అసాధారణమైన, అద్భుతమైన ఒక రికార్డ్. ఎవరు కూడా గతంలో ఈ విధంగా రైతు రుణ మాఫీ చేసిన దాఖలాలు లేవు. మన గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాత్రమే రైతు రుణ మాఫీ చేశారు. అంతేకాదు, చాలా మంది చాలా విషయాలు చెప్పారు. ఒక విషయానికి వస్తే, ఇంతకు ముందు గౌరవ బి.జె.పి. పక్ష నేత శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు ఒక విషయం చెప్పారు. డబ్బులున్నాయి కదా, ఇస్తారు, ప్రజల సొమ్ము కదా! అని వారు చెప్పారు. అయితే, ఒక విషయం ఏమిటంటే, ఈ మధ్య కాలంలో ఈ ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 వేల చొప్పున పెన్షన్ ఇవ్వడమనేది మొత్తానికి ప్రజల్లో సంచలనాన్ని క్రియేట్ చేసింది. ఈరోజు ముసలివాళ్లు కట్టె పట్టుకుని పెన్షన్ మొత్తం పెంపు విషయంలో డ్యాన్స్‌లు చేస్తున్నారు. కారణమేమిటంటే, నా కొడుకుతో నాకు పని లేదు, నా కోడలితో నాకు పనిలేదు, నా పెద్ద కొడుకుగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్నారనే ధీమా వాళ్లకు వచ్చిందంటే, పేద ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత నిబద్ధత ఉందో, ఎంత చిత్తశుద్ధి ఉందో ఒకసారి ఎవరికైనా అర్థమౌతుంది. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు). అంతేకాకుండా ఎన్.టి.ఆర్. భరోసా కార్యక్రమం క్రింద గత నాలుగేళ్లుగా రూ. 24,618.00 కోట్లు పెడితే, ఇంతకు ముందే విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏదో పొడిచింది అని చెప్పారు. కేవలం రూ. 1,100.00 కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చిన మొత్తం. చాలా షేమ్.

2.00 PM

అధ్యక్షా, నా పెద్ద కొడుకు చంద్రబాబు నాయుడు గారు ఉన్నారన్న ధీమా వచ్చిందంటే పేద ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంతటి నిబద్ధత, చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోంది. అంతే కాకుండా అధ్యక్షా, ఎన్‌టీఆర్ భరోసాలో గత నాలుగు సంవత్సరాలుగా రూ.24,618కోట్లు ఖర్చు పెడితే ఇంత వరకు విష్ణు కుమార్ రాజు గారు చెప్పారు కేంద్ర ప్రభుత్వం ఏదో పొడిచింది అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుండి మనకు వచ్చింది కేవలం రూ.1100కోట్లు. పెన్షన్ అనేది 54లక్షల మంది వృద్ధులకు ఉంది. ఏడాదికి రూ.14000 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. ఈ ప్రభుత్వం పేదలను ప్రేమతో అభిమానంతో వారి బాగోగులను చూస్తూ పరిపాలిస్తోంది. అంతే కాకుండా ప్రధాన మంత్రిగా ఉన్నటువంటి నరేంద్రమోదీ గారి గుజరాత్ రాష్ట్రంలో కూడా రూ.500/- లోపే పెన్షన్ ఇస్తున్నారు. రూ.2000/- ల పెన్షన్ ఇస్తూ 54లక్షల కుటుంబాలను ఆదుకుంటున్నారు అంటే తప్పకుండా వారంతా చంద్రబాబు నాయుడు గారిని తన సొంత కుటుంబ సభ్యునిగా తమ పెద్ద కొడుకుగా చూసుకుంటున్నారని ఈ సందర్భంగా మీకు గుర్తు చేసుకుంటున్నాను.

అంతే కాకుండా పసుపు, కుంకుమ కార్యక్రమం గురించి కూడా చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రోజు దాదాపు 95లక్షల మంది డ్వాక్రా మహిళలు, అసలు మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహిళా సాధికారిత ఉందంటే దానికి కారణం ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాస్వాన్ని యావత్ భారత దేశానికే సాటి అని చెప్పిన వ్యక్తి మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు. ఆంధ్రుల శ్రమశక్తిని టెక్నాలజీని యావత్ ప్రపంచానికే చాటి చెప్పిన చంద్రబాబు నాయుడు గారిని చరిత్రలో చిర స్థాయిగా గుర్తుంచుకోవాలి. కారణమేమంటే 94 లక్షల మందికి ఈరోజున దాదాపు రూ.10వేల కోట్లు రెండవ విడుత పసుపు, కుంకుమ కింద ఇస్తున్నారు అంటే తమ సొంత అన్నకు కూడా, రక్తం పంచుకున్న తల్లిదండ్రులు కూడా చెయ్యలేని కార్యక్రమం. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా, చిరస్మరణీయులుగా చంద్రబాబు నాయుడు గారు మహిళల హృదయాల్లో అన్నగా నిలచిపోయారని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఇంత వరకు విష్ణుకుమార్ రాజు గారు చెప్పారు రూ.10,000/- కాదు 11000/- అని అంటే ఆయన ఒకటే అర్థం చేసుకోవాలి వైఎస్ రాజశేఖర రెడ్డి గారు తన ఐదు సంవత్సరాల కాలంలో ఈ డ్వాక్రా మహిళలకు ఇచ్చింది అధ్యక్షా, రూ.200కోట్లు. కిరణ్ కుమార్ రెడ్డి గారి ఐదు సంవత్సరాల కాలంలో రూ.2000కోట్లు ఇచ్చారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వారెవరూ చేయనంతగా, వారి ఊహకు అందనంతగా రూ.21,113కోట్లు ఈ డ్వాక్రా మహిళలకు ఇచ్చారు. అంటే ఈ రోజు రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు అంతా వారి భర్తలు చెప్పినా వినే పరిస్థితిలో లేరు.. చంద్రబాబు నాయుడు గారే.. ఒక సామెత ఉంది అధ్యక్షా దిక్కు లేని వారికి దేవుడే దిక్కు అన్నట్లుగా , ఇది అతి శయోక్తి కాదు. ఇప్పుడు దిక్కులేని పేద ప్రజలందరకూ చంద్రబాబు నాయుడు గారు దిక్కు అని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఇది కూడా చాలాచాలా మంచి కార్యక్రమమే అధ్యక్షా. అంతే కాకుండా చంద్రన్న బీమా.. ఈ రోజున కుటుంబ పెద్ద మరణిస్తే, ఆ భార్యకో, ఆ మహిళకు ఎన్ని ఇబ్బందులు ఉంటాయో

మీకు తెలియనిది కాదు అధ్యక్షా. అంటే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఇబ్బందులు పడకుండా ఉండాలని, వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆకస్మిక మరణం సంభవిస్తే, రూ.2.00 లక్షలు, ప్రమాద వశాత్తు మరణిస్తే, రూ.5.00 లక్షలు ఇస్తున్నారు. అంటే ఈనాడు కోట్లాది మంది ప్రజలకు ఇది చాలా మంచి జరుగుతోంది. ఒక చిన్న ఉదాహరణ అధ్యక్షా. మా ప్రాంతంలోని కొండకామర్ల అనే గ్రామంలో మురళీ అనే మెకానిక్ మరణించారు. వారి భార్య వయస్సు 24 సంవత్సరాలు. ముగ్గురు చిన్న పిల్లలు, వారు ఆడ పిల్లలు. ఇల్లు లేదు, సెంటు భూమి లేదు, ఇంట్లో సరుకులు లేవు. వారిని తల్లీ, తండ్రీ అత్తమామలు వదిలేశారు, కారణం ఏమంటే వారిది కులాంతర వివాహం. అటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు పెట్టిన పథకాలతోతో ఆ అమ్మాయికి రూ.2.00లక్షలు చంద్రన్న బీమ ఇచ్చాము. అదే సమయంలో ఆ అమ్మాయికి రూ.1.50 లక్షలతో ఇల్లు ఇచ్చాము. మరో రూ.1.00లక్ష బీసీ కార్పోరేషన్ లోను ఇచ్చాము. నేను స్వయంగా రూ.10వేలు ఇచ్చాను. మొత్తం రూ.4.60 లక్షలు. ఆమెభర్త చనిపోతే, ఆపదలో ఇబ్బందుల్లో ఉంటే ఆపద్బాంధవునిగా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన ఈ పథకాల వలన రూ.4.60లక్షలు ఒక గంటలో వచ్చాయంటే ఈ ప్రభుత్వం యొక్క పనితీరు ఎంత గొప్పగా ఉందో ఒకసారి ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే కాదు అధ్యక్షా, ఎన్‌టీఆర్ వైద్య సేవలు గురించి ఆయన చాలా గొప్పగా చెప్పారు, అంటే రూ.2.00లక్షలు ఎన్‌టీఆర్ వైద్య సేవలో ఇచ్చారు. దీనిలో 938 రకాల జబ్బులు కవరవుతున్నాయి. సుమారు 11లక్షల మందికి ఇచ్చి రాజశేఖరరెడ్డి గారు చాలాచాలా గొప్పగా కుయ్.. కుయ్.. అంటూ అరుస్తూ కూడా చెప్పారు అధ్యక్షా. ఆ రూ.2.00లక్షలను రూ.2.50లక్షలు చేశాము. తిరిగి ఈ రోజు రూ.5.00లక్షల చేస్తున్నాం. 1044 రకాల జబ్బులకు వర్తిస్తుంది. ఇంత వరకు కనీ, వినీ ఎరుగని రీతిలో రూ.4,758 కోట్లు ఖర్చు పెట్టడమే కాకుండా దాదాపు 18 లక్షల మంది లబ్ధి పొందారు అంటే ఈ ప్రభుత్వం పేదలకు ప్రాణాలు కూడా పోస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అంతే కాదు అధ్యక్షా, ఒక సామెత ఉంది. కొడుకు కష్టపడి పగలంతా పనిచేసి మధ్యాహ్నం ఇంటికి వస్తే, తల్లి కడుపుకెల్లి చూస్తుంది. పెళ్లాం, ఎవరూ ఏమి అనుకోకండి అధ్యక్షా, ఇది సామెత అధ్యక్షా, పెళ్లాం జేబుల వైపు చూస్తుంది అన్న సామెత ఉంది. బిడ్డ పొలం వెళ్లాడు, కష్ట పడ్డారు అలసి పోయారు అని ఇంటికి వస్తే అన్నం పెడుతుంది, అది తల్లి మనస్సు అధ్యక్షా. అదే భార్య జేబుల వైపు చూస్తుంది. ఈ తెలుగుదేశం పార్టీ పేదల కడుపుల వైపు చూస్తుంది అధ్యక్షా. అంటే వాళ్లు అన్నం తిన్నారా లేదా, కష్టపడుతున్నారా లేదా, సుఖంగా ఉన్నారా లేదా, ఈ నాలుగు కేజీల బియ్యాన్ని ఐదు కేజీలకు చేశాం ఆ బియ్యం అందాయా లేదా సక్రమంగా అందుతున్నాయా లేదా చూడటమే కాకుండా చంద్రన్న సంక్రాంతి సరకులు కూడా ఇచ్చి వాళ్ల కడుపులు చల్లగా ఉండాలని ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల జేబుల వైపు చూస్తోంది అధ్యక్షా. ఎట్లా ఈ డబ్బులు మనం కొట్టేద్దాము, ఎట్లా వీళ్లను ఇబ్బందులు పెడదాం, ఎట్లా వీళ్ల మీద దౌర్జన్యం చేద్దామని చూస్తోంది అధ్యక్షా. అంతే కాదు అధ్యక్షా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి, ఈ కాలంలో.. స్వర్ణయుగం అని చెబుతుంటారు

చంద్రబాబు నాయుడు కాలంలో రైతులందరకూ ఒక స్వర్ణ యుగము అధ్యక్షా. రూ.24వేల కోట్లు రుణమాఫీ ప్రకటించడమే కాకుండా రూ. 9,211కోట్లు ఈ నాలుగు సంవత్సరాల్లో పంట రుణాలు ఇచ్చాము. ఉద్యాన వన రైతులకు రూ.324కోట్లు ప్రకటించాం, చేనేత వర్గాలకు రూ.111కోట్లు రుణమాఫీ ప్రకటించి నభూతో నభవిష్యత్తుగా ఎవరూ, ఏ ప్రభుత్వం చేయనంతగా రైతులను ఆదుకున్నాము. ఒక్క వ్యవసాయంలోనే ఈ నాలుగు సంవత్సరాల్లో రూ.81,584కోట్లు ఖర్చు పెట్టామంటే రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఇంతకంటే పెద్ద నిదర్శనం ఇంకొకటి ఉండదు. వైఎస్ రాజశేఖర రెడ్డి పది సంవత్సరాల పరిపాలనా కాలంలో 24వేల మంది రెతులు ఆత్మహత్య చేసుకున్నారు. 2000మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 1600 ల మంది గీత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. 30 మంది స్వర్ణ కారులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే వైఎస్ ప్రభుత్వం రైతు రక్షణ ప్రభుత్వం కాదు ఆంధ్రప్రదేశ్ ఆత్మహత్యల ప్రదేశ్‌గా మార్చిన వీరు కూడా ఈ రోజు రైతుల గురించి మాట్లాడుతున్నారంటే ఒక్క సారి ఆలోచన చెయ్యాలి అధ్యక్షా. 2014వ సంవత్సరంలో ఎన్నికల ప్రణాళికలో పొందుపర్చేందుకు కూడా సాహసించని వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి గారు. ఆరోజు చెప్పారు అధ్యక్షా, రైతు రుణమాఫీ చేయలేము, అసాధ్యము అమెరికా అంత బడ్జెట్ కావాలన్న వ్యక్తి ఈ రోజు ఏ విధంగా రైతుల గురించి మాట్లాడుతారో నాకు అయితే అర్ధం కాలేదు. ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.4000 కోట్లు విత్తనాల సరఫరాకు ఇచ్చామని ఈ సందర్భంగా ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. అంతే కాకుండా ఒక విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో నంబరు వన్ స్థానంలో ఉన్నాం. పెట్టుబడిలేని వ్యవసాయంలో దేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా ఉందంటే దాని వెనుక చంద్రబాబు నాయుడు గారి కృషియే కారణం అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం బీసీల ప్రభుత్వం అధ్యక్షా, నిన్ననో మొన్ననో జగన్మోహన్ రెడ్డి గారు దిల్లీలో ఒక మాట మాట్లాడారు. ఒకే సామాజక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారు అని జగన్మోహన్ రెడ్డి గారు మొన్న ఎలక్షన్ కమీషన్‌కు చెప్పారు. ఒకే సామాజక వర్గానికి ప్రాధాన్యత ఇస్తుండేది కులగజ్జి ఉండేది రెడ్డిలో ఫీలింగ్ ఉండేది జగన్మోహన్ రెడ్డి గారికి అని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. ఆయన కాలంలో ఎనిమిది మంది రెడ్లు మంత్రులుగా ఉన్నారు. ముఖ్యమంత్రిగా ఆనాడు రాజశేఖర రెడ్డి గారు ఉన్నారు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ బోడె ప్రసాద్ అధ్యక్ష స్థానం వహించారు.)

స్పీకరుగా సురేష్ రెడ్డి గారు ఉన్నారు. ఆనాడు చీఫ్ విప్‌గా కిరణ్ కుమార్ రెడ్డి గారు ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి గారికి ఉన్న మూర్కత్వం ప్రపంచంలో ఎవరకూ ఉండదు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అని ఎల్లప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచన చేస్తుంటారు. మొన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, సర్వీసెస్‌లో ఒకే కులానికి చెందిన వారు, సీఐల నుండి డీఎస్పీగా ప్రమోషన్ ఇచ్చారు అన్నారు. వాటిలో ఇద్దరు మాత్రమే కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడు మంది ఉన్నారు అధ్యక్షా.

2.10 PM

అప్పుడే 2007వ సంవత్సరంలోనే శ్రీ తమ్మినేని సీతారాం గారు ఒక లిస్ట్ ఇచ్చారు. అంటే అటెండర్ నుంచి ఐఎఎస్ వరకూ అందర్నీ రెడ్లనే తీసుకున్నారు. అదేవిధంగా సర్పంచ్‌ల నుంచి మంత్రుల వరకూ అందర్నీ రెడ్లనే తీసుకున్నారు. అంటే ఆయన కాలంలో చిన్న చిన్న కార్పోరేషన్లలో కూడా రెడ్లను తీసుకున్నారు. ఈ రాష్ట్రంలో ఎవరికైనా కుల గజ్జి ఉందంటే అది ఒక్క జగన్మోహన్‌రెడ్డికే. తనకు ఉన్నట్లు మిగతా వాళ్లకి ఉంది అని చెప్పి ఆయన మాట్లాడుతున్నాడు. ఈ అభివృద్ధి చూసి, అంటే కళ్లు ఉండి చూడలేని ఒక గుడ్డివాడు, చెవులు ఉండి వినలేని ఒక చెవిటివాడిలా ఆయన మాట్లాడుతున్నాడు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతూ ఉంటే ప్రపంచంలోని దేశాలన్నీ పొగుడుతూ ఉంటే, ఆయనకు కనపడటం లేదంటే అంత అహంభావం, అతిశయం పనికి రాదు. అంటే ఎవరికైతే అహంభావం ఉందో, ఎవరికైతే అధికారం అనుభవించాలని ఉందో అటువంటి వాళ్లు బాగుపడిన దాఖలాలు ఈ చరిత్రలో లేనే లేవు అని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఎప్పుడూ కూడా సామాజిక న్యాయాన్ని పాటిస్తూ వచ్చారు. ఇవాళ కేబినెట్‌లో నలుగురు రెడ్లు మంత్రులుగా ఉన్నారు. అంతేగాకుండా కేబినెట్ హోదాలో చీఫ్ విప్‌గా నేను కూడా రెడ్డిగా ఉన్నానంటే ఆయన ఎల్లప్పుడూ సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించక ముందు ఏ ధన బలము, ఏ కుల బలము, ఏ కండ బలమూ ఉన్నోళ్లు, అగ్రకులంలో ఉండేవాళ్లే అధికారాలు అనుభవించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత కుల, మత, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మహిళలు, మైనార్టీలు ఈరోజు ఎంపీటీసీల నుంచి మంత్రుల వరకూ స్థానాలు లభిస్తున్నాయి అంటే, రాజకీయంలో ఒక చైతన్యాన్ని, ఒక స్ఫూర్తిని, ఒక అవగాహనను, ఒక ఆలోచనను రేకెత్తించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చెప్పి ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

అంతేకాదు, మోదీగారు ప్రధానమంత్రిగా ఉండేదానికి అర్హత లేదు. ఒక ప్రధానమంత్రిగా ఉండే వ్యక్తికి క్రెడిబిలిటీ, విశ్వసనీయత లేకపోతే, ఏవైతే విభజన చట్టంలో 19 అంశాలు ఉన్నాయో ...

(ఈ సమయంలో గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోకి వచ్చారు)

(బెల్)

ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని తు.చ. తప్పకుండా అమలుచేయాల్సిన అవసరం ఉంది. దానిని పక్కన పెట్టారూ అంటే ఆ బిజెపి పార్టీకి గాని, వాళ్లకు గాని క్రెడిబిలిటీ లేదు. ఒక్క విషయం. చంద్రబాబునాయుడుగారి లాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి లభించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం. కష్టం వస్తే కన్నకొడుకు లాగా, ఆపద వస్తే అన్నలాగా "ఆదుకోడు ఏ నాయకుడు చంద్రబాబునాయుడు లాగ" అన్నట్లు ఇక్కడ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెక్నాలజీ అయితేనేమి, ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలు అయితేనేమి, ఈ ప్రభుత్వం చేస్తోన్న నదుల అనుసంధానం అయితేనేమి, ఈ ప్రభుత్వం చేస్తోన్న ప్రజాయుత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు భారతదేశంలో ఏ ప్రభుత్వం వచ్చినా ఇంత సాహసించలేదు, అటువంటి కార్యక్రమాలు చేస్తోన్న ఈ ముఖ్యమంత్రిగారికి ఆ భగవంతుడు తిరుపతి వెంకటరమణ స్వామివారు ఇంకా శక్తిని, ధైర్యాన్ని, ఇంకా కష్టపడే శక్తిని ఇవ్వాలని కోరుకుంటూ, చివరిగా ఈ ప్రభుత్వానికి ఒకటే తారకమంత్రం. Viaduct, Region, Vision, Innovation, Accountability, Digitilization, Convergence, Communication and Technology. కళ్లు ఉండి చూడలేకపోవటమే నిజమైన అంధత్వం అని Herald Colonel చెప్పినట్లు ఈ బిజెపి పార్టీకి గాని, ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గాని ఇంత అభివృద్ధి జరుగుతూ ఉంటే రాష్ట్రంలో ఉండే ప్రజలంతా, మహిళలు అన్నగా చూస్తూ ఉంటే, ఒక దేవునిగా చూస్తూ ఉంటే ఈ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు... ఒకటి అధ్యక్షా, మొట్టమొదట 2014లో మేము మంత్రులం అయినప్పుడు గాని, ఎమ్మెల్యేలుగా అయినప్పుడు గాని ఈ కాలంలో ఎందుకు అయ్యాము, కష్టం వస్తుందనుకున్నాం గానీ, ఇప్పుడు మేము గర్వపడుతున్నాము. మా 175 మంది శాసనసభ్యులు, 26 మంది మంత్రుల కేబినెట్ ఇక్కడ ఉండడం, ముఖ్యమంత్రిగారి సమక్షంలో పనిచేయటం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తూ, ఈ గవర్నరుగారు చేసే ప్రసంగంలో చెప్పిన కార్యక్రమాలన్నీ చాలా చక్కగా, స్పష్టంగా ఈ రాష్ట్ర ప్రజలందరికీ అర్థమయ్యేటట్టు ఉన్నాయి కాబట్టి ఆ గవర్నర్‌కు కూడా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ మీదగ్గర సెలవు తీసుకొంటున్నాను. జైహింద్ సర్.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ముఖ్యమంత్రిగారి రిప్లై.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, గవర్నరుగారి అడ్రెస్‌కు ధన్యవాదాలు తెలియజేసే సందర్భంలో మాట్లాడిన సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. ఈరోజు గవర్నర్‌గారి అడ్రెస్‌లో 56 నెలలుగా ఏయే పనులు చేశాం, ప్రజలు దీనిని ఏవిధంగా స్వీకరించారు, ఏవిధంగా

ఉపయోగపడిందనే విషయాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజు చూస్తే, ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రభుత్వం ముందుకు పోయింది. ఒకటి, రెండు విషయాలే కాకుండా ప్రతీ ఒక్క దాంట్లో కూడా. ఆరోజు అనేక సమస్యలు ఉన్నాయి. ఆరోజు మీరు చూస్తే ఒకటి, రెండు సమస్యలు కాదు. విభజన జరిగి అగమ్యగోచరంగా ఉండే పరిస్థితి. అయితే ఏవిధంగా ఈ సమస్యలను అధిగమించామనే విషయంలో గవర్నరుగారి యొక్క ప్రసంగంలో చాలా స్పష్టంగా వారు చెప్పడం జరిగింది. ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీని పెట్టేటప్పుడు ఒక సిద్ధాంతాన్ని ఇచ్చారు. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు" అని ఎన్.టి. రామారావుగారు చెప్పారు. దాని ప్రకారమే ఆ స్ఫూర్తికి అనుగుణంగా పేదరికం లేని ఆరోగ్యకర, ఆనందమైనటువంటి సమాజాన్ని ఏర్పాటుచేయాలని ధ్యేయంగా పెట్టుకొని ఈ 56 నెలలు రాత్రింబవళ్లు పనిచేశాం. దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరినీ కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అయితే అధ్యక్షా, ఆరోజు కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌కు ఒక విజన్ పెట్టుకున్నాం. విజన్ 2020 పెట్టుకొని ఆరోజు సమైక్యాంధ్రప్రదేశ్ కోసం పనిచేశాం. అందుకే ఈరోజు హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో పెట్టగలిగాము. ఇక్కడకు వస్తూనే విజన్ 2022, విజన్ 2029, విజన్ 2050, మూడు నిర్దిష్టమైనటువంటి టైమ్స్ పెట్టుకొని దీని ప్రకారం ఏవిధంగా ముందుకుపోవాలనో, మనం ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం. దీన్ని ఒక మిషన్ అప్రోచ్‌గా తీసుకున్నాం. ఈరోజు ఈ ప్రాంతంలో ఉండే వనరులు కూడా మీరు ఒకసారి చూస్తే దగ్గరదగ్గర 974 కిలోమీటర్ల తీరప్రాంతం ఉండడం, ఇంకొకపక్కన ప్రజలు కూడా చాలా యాక్టివ్‌గా ఉండడం, క్రియేటివ్‌గా ఉండడం. అదే సమయంలో ఈ ప్రాంతంలో రెండు ప్రధానమైన సమస్యలు. ఒకటి, రాయలసీమలో కరవు. ఇంకొకపక్కన కోస్తల్ ఆంధ్రలో తుపాన్లు. ఈరోజు పశ్చిమబంగ ఉంది. వాళ్లకు తుపాన్లు పెద్దగా రావు. ఎందుకంటే కరవు కూడా లేదు. గంగా నది ఉంది, కరవు లేదు, తుపాన్లు కూడా లేవు. కానీ, మన రాష్ట్రంలో మీరు చూస్తే దివి సీమ దగ్గరనుంచి నిన్న వచ్చిన తిత్లీ గాని, పెథాయి గాని, ఈ తుపాన్లు వరకూ ఎప్పుడొచ్చినా ఈస్ట్‌కోస్టులో మనకు ఈ తుపాన్ల సమస్య ఉంటుంది. ఇంకొకపక్కన రాయలసీమలో అయితే సెకెండ్ రెయిన్ ఫాల్, lowest rainfall పడే జిల్లా అనంతపురం జిల్లా. ఇప్పటికే రాయదుర్గం లాంటి నియోజకవర్గాల్లో ఎడారిగా మారిపోయే సంఘటనలు కూడా ప్రారంభమయ్యాయి. దానిని కూడా De-desertification కోసం మనం ఒక మిషన్ అప్రోచ్‌తో పోతున్నాం. ఈ సమయంలో అందరూ భయపడ్డారు, ఆవేదన చెందారు. ఏమవుతామో అని ఒక భయభ్రాంతులయ్యే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఆదాయమంతా

హైదరాబాదుకే పోయింది. 54శాతం ఆదాయం 41.68శాతం పాపులేషన్‌కు వెళ్లింది. 46శాతం ఆదాయం 58.32శాతం పాపులేషన్‌కు వచ్చే పరిస్థితి వచ్చింది. అయితే మనం తీసుకున్న పనులు కూడా మీరు ఒకసారి ఆలోచిస్తే 7 మిషన్లు పెట్టాం. ఎక్కడా కూడా silo approach లేకుండా ఈ మిషన్ అప్రోచ్‌తో పోవాలనుకున్నాం. ఇంకొకపక్కన ఫోకస్ కోసం 5 గ్రిడ్లు పెట్టాం. Campaign modes కింద ఎక్కడికక్కడ "పొలం పిలుస్తోంది", "బడి పిలుస్తోంది" ఇలాంటి కార్యక్రమాలు పెట్టి మనం ముందుకుపోయాం.

ఇంకొకపక్కన ఒక స్ఫూర్తిని ఇవ్వడానికి నవ నిర్మాణ దీక్ష. జరిగిన అన్యాయాన్ని మర్చిపోకుండా, అదే సమయంలో భయపడిపోకుండా ఒక ధైర్యంతో మనం ముందుకుపోవాలి, ప్రతీ సంవత్సరం కొంతమంది కొన్ని దీక్షలు తీసుకుంటారు. అదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కోసం "నవ నిర్మాణ దీక్ష" తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అదేమారుగా ఒక మహా సంకల్పం. ఒక సంకల్పం చేసి ఆ సంకల్ప సాధన కోసం పనిచేస్తే ఏదైనా సాధ్యం. దీనికోసం కూడా ఈ కార్యక్రమం తీసుకున్నాం.

జన్మభూమి కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం. మనకు సమాజం ఏమి ఇచ్చిందనే దానికంటే, ప్రభుత్వం మనకు ఏమి ఇచ్చింది అనే దానికంటే, మనం జన్మభూమికి ఏమి ఇస్తున్నాం, సమాజానికి తిరిగి ఏమి ఇస్తున్నాం అనే కార్యక్రమం పైన జన్మభూమి కార్యక్రమం తీసుకున్నాం.

ఇంకొకపక్కన అభివృద్ధి, సంక్షేమం రెండు కార్యక్రమాలకూ ప్రాధాన్యత ఇచ్చాం. ఈరోజు రాత్రింబవళ్లు నేను కష్టపడినా, ఇక్కడ మంత్రులు కష్టపడినా, అధికార యంత్రాంగం కష్టపడినా, ఏ కొద్దిమంది కోసమో కాదు అధ్యక్షా, ఈరోజు మనందరం సంస్కరణల్లో ముందుకుపోతున్నాం. టెక్నాలజీ చాలా వెసులుబాటుగా వచ్చింది. అదే సమయంలో మీరు ఒకసారి చూస్తే ఏదైతే అభివృద్ధి సాధించి, ఈ సంపద సృష్టించి ఆ సంపదలో వచ్చే ఆదాయాన్ని మళ్లీ అట్టడుగున ఉండే పేదవారికి నిరంతరం అందజేయాల్సిన అవసరం ఉంది, దానికి కూడా శ్రీకారం చుట్టాం.

2.20 PM

ఇంతకు మునుపు హైదరాబాదులో సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నేను ఆరోజు ఆలోచించాను. ఒక economic student గా ఆలోచించాను. ప్రపంచమంతా ఒక నానుడి ఉండేది.

ఏదైతే అభివృద్ధి జరిగితే ఆ అభివృద్ధి ఫలితాలు trickled down అవుతాయని, కిందివారికి చేరుతాయని ఒక ఆలోచన ఉండేది. అది చేరడానికి చాలా సమయం పడుతుంది.

ఒక పెద్దదేశం, ఈ పెద్ద దేశంలో రియల్ టైంలో ఆర్థిక సంస్కరణల ద్వారా వచ్చిన ఫలితాలను క్రింది వర్గాలకు, అట్టడుగుల ఉండే పేదవారికి చేర్చాల్సిన బాధ్యత మనపైన ఉంది. నా ప్రయత్నం అది. నేను ఒకటే చెబుతున్నాను, ఇది పేదల ప్రభుత్వం, పేదవారికి అంకితభావంతో పనిచేస్తాం. నిరంతరం పేదలకు అందుబాటులో ఉండి వారి జీవన ప్రమాణాలు పెంచడమే ఈ ప్రభుత్వ ఏకైక ధ్యేయమని మరొక్కసారి మీ ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అభివృద్ధి, సంక్షేమం బ్యాలెన్స్ చేసుకుంటూ ప్రజల ఆరోగ్యం, ఆనందం చూస్తున్నాం. నేను అందుకే చెప్పాను హ్యాపీనెస్. నిన్న కేంద్రప్రభుత్వం బడ్జెట్ పెట్టింది. ఎప్పుడూ కూడా హ్యాపీనెస్ గురించి మాట్లాడలేదు. జీవన ప్రమాణాల గురించి మాట్లాడడం లేదు. కనీస అవసరాలు తీర్చే పరిస్థితులను గురించి మాట్లాడే పరిస్థితి లేదు. మనం ఆలోచించేది happiness with quality of life దీనికి కూడా మనం శ్రీకారం చుట్టాం. అందుకే మెరుగైన జీవన ప్రమాణాలు మనం ఇవ్వగలుగుతున్నాం.

ప్రజల భాగస్వామ్యానికి ఈ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే మనం ఒకసారి చూస్తే, నీరు-మీరు, ఎప్పుడూ కూడా మనం నేచర్‌తో అనుసంధానం కావాలి. నీటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి. అదేమాదిరి జలసిరికి హారతి ఇవ్వాలి. ఏదైతే ప్రకృతి ఉందో మనం మమేకం కావడమే కాదు ఈ ప్రకృతిని కాపాడుకోవాలి. అందుకే 'జలసిరికి హారతి' ని తీసుకొచ్చాం.

వ్యవసాయాన్ని పాజిటివ్‌గా ముందుకు తీసుకుపోవడం కోసం, రైతుకు అండగా ఉండడం కోసం 'ఏరువాక' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 'వనం-మనం' ద్వారా చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, కార్తీక వనమహోత్సవానికి కూడా శ్రీకారం చుట్టాం. 'ఆనంద ఆదివారం' కి శ్రీకారం చుట్టాం. సంక్రాంతి సంబరాలు గానీ సంక్రాంతి కానుకలు గానీ ఇవన్నీ ఇచ్చి మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం.

ఈ ఐదు సంవత్సరాలు మనం చేసిన పనుల వల్ల ప్రజల్లో ఒక తృప్తి వచ్చింది, ప్రజలు భాగస్వాములయ్యారు. ఈ ప్రభుత్వం నాది అనే భావన వచ్చింది. వీటన్నింటినీ కలిపి అటు గవర్నర్ అడ్రస్ గానీ, నిన్న ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రిఫ్లెక్షన్. ఆర్థికమంత్రి గారు ఒక మాట అన్నారు 'Did we imagine that our State would be the fastest growing economy in the country and continuously recording double digit growth' ఎవ్వరూ ఊహించలేదు అధ్యక్షా. అది కూడా

నాలుగున్నర సంవత్సరాలు వర్షాలు తక్కువ పడినా, వర్షాభావమున్నా కరవు వచ్చినా 11 శాతం అగ్రికల్చర్‌లో అభివృద్ధిని సాధించామంటే అది ఈ ప్రభుత్వానికి ఉండే ధృడసంకల్పమని మీకు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

Foreign Direct Investment కూడా, మనకే maximum Foreign Direct Investments వచ్చే పరిస్థితి వచ్చింది. దేశంలో మనం నంబర్ వన్‌గా ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. నిన్న ఒక ఆర్టికల్ చూస్తే (పేపర్‌ను చదువుతూ) State inflow drops by 21% All India level. ఈ ఫిగర్స్ కూడా ఏప్రిల్-సెప్టెంబర్ 2018 లో మొత్తం సర్వే చేసి చేశారు. ఈ సర్వే ప్రకారం గుజరాత్, ఆంధ్రప్రదేశ్ 249%, 300%, ఆంధ్రప్రదేశ్ 300 శాతం ఎఫ్‌డీఐ గ్రోయింగ్, దేశంలో number one State in attracting FDI అంటే దానికి చిరునామాగా మనం తయారయ్యాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

దానిని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్క పనిని కూడా ఒక ప్రతిష్టగా తీసుకున్నాం, శ్రద్ధ పెట్టాం, ఫోకస్ పెట్టాం, అనుకున్న లక్ష్యాలను సాధించడానికి మనం ముందుకు పోవడం జరిగింది.

అవార్డులను చూస్తే, (శాసనసభ ఆవరణలో ప్రదర్శనకు ఉంచిన రాష్ట్ర ప్రభుత్వ కృషికి వచ్చిన అవార్డులను ఉద్దేశించి) ఉదయం మీరు కూడా వచ్చారు అధ్యక్షా, అందరం ప్రారంభించాం. దేశంలో ఎవరికీ రానన్ని అవార్డులు 670 అవార్డులు మనకు వచ్చాయి.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ అవార్డులు రావడం కూడా ఒక ప్రతిష్టగా మనం తీసుకున్నాం. ఇది అరుదైన అనుభవం. ఇక్కడుండే మంత్రులను, రాష్ట్రంలోనుండే సెక్రటరీలను, అధికార యంత్రాంగాన్ని పూర్తిగా, మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బ్రహ్మాండంగా కష్టపడ్డారు, రాత్రింబవళ్లు కష్టపడ్డారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

దానికి ప్రతిఫలం ఈరోజు మనం దేశంలో నంబర్ వన్‌కు వచ్చే పరిస్థితికి వచ్చాం. నేను ఒక ఫీల్డ్ అని చెప్పడం లేదు. ease of doing business లో మనం నంబర్ వన్. ఒక సంవత్సరం కాదు, రెండు సంవత్సరాలు వచ్చాం. ఉదాహరణకు ఈ ప్రభుత్వం యొక్క పనితనాన్ని చూస్తే ease of doing business లో రెండు సంవత్సరాలు నంబర్ వన్ రావడం. ఒక సంవత్సర నంబర్ టూ రావడం, దీని కోసం India లోనున్న World Bank డైరెక్టర్ని అడిగితే ఆయన ఒకే మాట అన్నారు. ఇది ఒక అరుదైన అనుభవం, మామూలుగా ఒకసారి అవార్డు వస్తుంది. మళ్లీ కిందికి పోతారు. కానీ consistent గా రెండు సంవత్సరాలు నంబర్ వన్ రావడం, దీనికి కారణమేమని అడిగితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం persistent గా కష్టపడుతున్నది. కాబట్టే నంబర్ వన్ వచ్చారు, దీనిని అభినందనలు తెలుపుతున్నారని ఇండియాలోనుండే World Bank Director చెప్పారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

సంక్షేమం గురించి చెప్పాల్సివస్తే, నేను ఒకటే ఆలోచించాను, నేను కష్టపడినా, మంత్రులు కష్టపడినా, అధికార యంత్రాంగం కష్టపడినా పేదవాళ్ల కళ్లల్లో నీళ్లు రాకుండా చూడడం, పేదవాళ్ల ముఖంలో ఆనందం చూడాలనే ఏకైక కోరికతో కష్టపడ్డాం. అందుకే ఈ ప్రభుత్వం ఏ పని చేసినా పేదవాళ్లను గుర్తుపెట్టుకొని ముందుకు పోతున్నాం.

ప్రతి కుటుంబానికి నెలకు కనీసం పది వేల రూపాయలు రావాలని ముందుకు పోతే, నిన్ననే అంత్యోదయ గ్రామాలు 235 గ్రామలను కేంద్ర ప్రభుత్వం బేరీజు వేస్తే, అందులో 133 గ్రామాలు మన రాష్ట్రంలో ఉన్నాయంటే 50 శాతం కంటే ఎక్కువగా 29 రాష్ట్రాల్లో ఉన్నాయంటే అది ఈ ప్రభుత్వం సాధించిన విజయం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్క అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపాయికి కేజీ బియ్యం గానీ, కేంద్రప్రభుత్వం మానవత్వం లేకుండా రేషన్‌లో చక్కెర తీసివేస్తే, ఇక్కడ చక్కెర ఇవ్వడం గానీ, ఆరోగ్యం కోసం, పౌష్టికాహారం కోసం ఎక్కడికక్కడ మనం పెద్దయెత్తున పప్పు ఇవన్నీ సరఫరా చేయడం గానీ, పండగపూట కానుకలు ఇవ్వడం గానీ, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ కానుకలను ఇచ్చాం.

ఇవికాకుండా పేదవాళ్లకు ఆరోజు చెప్పాను, మీకు కన్న కొడుకుగా ఉంటా, పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పి నాలుగున్నర సంవత్సరాల్లో పది రెట్లు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం అధ్యక్షా.

(సభ్యులు బల్లలు చరిచారు)

పెన్షన్ రూ.200 నుంచి రూ.2,000 చేశాం, ఇది ఎవరూ ఊహించింది కాదు. కొంతమంది గింజుకుంటున్నారు. మీరు ఇవన్నీ చేస్తే మేము ఏంచేస్తామని అంటున్నారు. మీకోసం నేను చేయలేదు, ఎవరైతే పేద వాళ్లు ఉన్నారో, మీకు మీ కొడుకులు చూసుకోలేక పోయినా, మీ ఇంటికి నేను ఒక పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పి నా మాట నిలబెట్టుకున్నానని తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

నా ఆలోచన ఒకటే. పేదవాళ్లు కష్టంలో ఉన్నపుడు ఈ దేశం కోసం ఎన్నో కష్టాలు పడిన ప్రజలు, ఈరోజు వృద్ధులుగా ఉండడం, కొంతమందికి విధి వక్రించి అనారోగ్య సమస్యలు రావడం, కొంతమందికి భర్తలు చనిపోయి వితంతువులు కావడం, కొంతమందికి భర్త వదలిపెట్టడం వలన ఒంటరి మహిళలు కావడం వంటి సమస్యలు వచ్చాయి. నేను ఈరోజు గర్వంగా చెప్పగలుగుతున్నాను. భారతదేశం మొత్తం 670 జిల్లాలకు కేంద్రప్రభుత్వం ఖర్చుపెట్టే నిధులు రూ.6,564 కోట్లు అయితే మన 13 జిల్లాలకు మనం ఖర్చుపెట్టే నిధులు రూ.13,340 కోట్లు.

(సభ్యులు బల్లలు చరిచారు)

పేదరిక ప్రభుత్వం ఎవరిదని అడుగుతున్నాను, ఎవరిది పేదల ప్రభుత్వమని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం మానవత్వం కలిగిన ప్రభుత్వమని ఇవన్నీ ఖర్చుపెడుతున్నాం. అదే కేంద్రప్రభుత్వం ఇవేమీ లెక్కపెట్టుకోవడం లేదు. నాలుగు సంవత్సరాల్లో రూ.24,615 కోట్లు ఖర్చుపెట్టాం. ఇప్పుడు భారతదేశంలో మనం చూస్తే 54 లక్షల మంది రూ.2,000 పింఛన్ తీసుకొనే ఏకైక రాష్ట్రం, అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోతుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

2.30 PM

ఇంకొక పక్కన పసుపు-కుంకుమ ఇది నా మానస పుత్రిక. నేనే పెట్టాను ఈ పథకాన్ని. ఆరోజు కూడా ఆలోచించాను. పేదరికంలో ఉండే ఆడబిడ్డలను ఆదుకోవాలని, ఒక ఆదరణ ఇవ్వాలని పెట్టాను, ఆరోజు రివాల్వింగ్ ఫండ్ తీసుకువచ్చాను. అనేకవిధాలుగా వీళ్లలో కెపాసిటి బిల్డప్ చేశాం. ఆ తరువాత నేను వాళ్లని చూసినప్పుడు ఆ పట్టుదల, ఎంత పట్టుదలంటే ఒకసారి చెబితే అర్థం చేసుకొని ఇక్కడినుంచి ఒక మెసేజ్ ఇస్తే ఒక్క రోజులో అన్ని దగ్గర మీటింగులు పెట్టుకొని, మళ్లీ తీర్మానం చేసి పంపించే శ్రద్ధ ఉందంటే అంత పట్టుదల ఉన్న ఆర్గనైజేషన్స్ ఈ డ్వాక్రా సంఘాలు. అందుకే కాంగ్రెస్ హయాంలో చాలా ఇబ్బంది పడ్డారు. ఇంకొకపక్కన చూస్తే మైక్రో ఫైనాన్స్‌లో 20, 30శాతం వడ్డీ రేటు వేసి చాలా ఇబ్బందులు పెడితే నేను ఒకే మాట చెప్పాను. ఎవరన్నా మిమ్మల్ని బలవంతంగా వేధిస్తే మీరు నాకు చెప్పండి. మీరు చెల్లించొద్దని పిలుపు ఇచ్చి మేము ఆదుకున్నాం. ఈరోజు నేను వస్తూనే నేను ఆదుకుంటానని చెప్పాను. పసుపు కుంకుమ-1లో 8604 కోట్ల రూపాయలు 86లక్షల మందికి ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇంకొక పక్కన చూస్తే ఈరోజు మళ్లీ పదివేల రూపాయలు ఇచ్చాం. పసుపు కుంకుమ కింద ఈసారి చాలా బ్రహ్మాండంగా మామూలుగా కాదు. ఇది ఒక హిస్టరీ. చాలా బాగా జరిగింది. 93లక్షల 81వేల మందికి 9వేల 381కోట్ల రూపాయలు చెక్కులు ఇచ్చాం. డబ్బులు లేకపోతే జనవరిలో ఇచ్చాం. మళ్లీ ఫిబ్రవరిలో 3500రూపాయలు ఇస్తున్నాం. ఏప్రిల్‌లో నాలుగు వేల రూపాయలు ఇస్తున్నాం. అందర్నీ కూడా ఆదుకోవడానికి ముందుకు వెళ్లాం. ఇది గాకుండా ఈ పీరియడ్‌లో 63283 కోట్ల రూపాయలు బ్యాంకులో లింకేజీలు ఇప్పించాం. 2514 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాల కోసం వడ్డీ మాఫీ కూడా చేసి వాళ్లను ఆదుకున్నాం. అదేమారిగా నా ఆలోచన ఒక్కటే డ్వాక్రా సంఘాల ద్వారా ఇంకా పెద్ద ఎత్తున ముందుకు పోతాం. ఈరోజు నాకు ఒక ఆనందం, ఒక గర్వం. నాకు ఈ రాష్ట్రంలో 95లక్షల మంది అక్కలు గానీ, చెల్లెళ్లు గానీ ఉన్నారంటే నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఇది పూర్వజన్మ అనుబంధంగా భావిస్తున్నాను. ఈ పేద మహిళలను ఆధారంగా చేసుకొని భవిష్యత్తులో ఇది రెండవది ఇచ్చాం, మళ్లీ మళ్లీ ఇస్తాను. కన్న తల్లిదండ్రులు గానీ, మనసుండే అన్నదమ్ములు గానీ నిరంతరం ఆడబిడ్డలకు పసుపు కుంకుమ పెడ తారు. అదే సంప్రదాయాన్ని మా తొంబై ఐదు లక్షల మందికి నేను కొనసాగిస్తానని మరొక్కసారి మీ ద్వారా నేను హామీ ఇస్తున్నాను. వాళ్ల అభివృద్ధి కోసం శ్రీకారం చుట్టాను. వారికి కష్టాలు లేకుండా ఉండా లని శ్రీకారం చుట్టాను. ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఇది ఇచ్చాను. అందుకే ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తాం.

ఇంకొకపక్కన స్థానికంగా ఉండే వనరులు ఉపయోగించుకొని వాళ్లు ఆర్థికంగా పైకి రావడానికి ఏమేమి చేయాలో అవన్నీ చేపిస్తాం. ఇది గాకుండా నిన్నే మీరు చూశారు. ఈరోజు డ్రైవర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక ఆటో డ్రైవర్‌గానీ, ఒక ట్యాక్సీ డ్రైవర్ గానీ, లారీ డ్రైవర్ గానీ చాలా అవస్థలు పడుతున్నారు. అందుకే మొట్టమొదటి సారిగా మోటారు వెహికల్ టాక్సేషన్ అంతా రద్దు చేశాం. ఇది ఒక చరిత్ర.

ఇంకొకపక్కన మహిళా సాధికారికత సంస్థ మాదిరిగా, రైతు సాధికార సంస్థ మాదిరిగా, డ్రైవర్ల సాధికార సంస్థ తయారు చేసి ప్రతీ ఒక్క డ్రైవరు కూడా ఆత్మాభిమానంతో ముందుకు పోవాలని నేను మొన్న ఒక మాట చెప్పాను. మంచి డ్రైవర్ గా ఉండే వ్యక్తి ఏమి చేస్తాడంటే ప్యాసింజర్‌ని ఎక్కించుకున్నప్పుడు సురక్షితంగా అతను గమ్యానికి చేరుస్తాడు. అదే సమయంలో ఈ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభంలో ఉంటే, ఏమి చేయాలో తెలియకుండా ఉంటే, నేను కూడా నెంబర్ వన్ డ్రైవర్‌గా ఈ రాష్ట్రాన్ని సురక్షితంగా నడిపించి బ్రహ్మాండమైన పరిపాలన ఇచ్చి ఈరోజు గట్టెక్కించే పరిస్థితికి వచ్చాం. ఈరోజు మీరు చూస్తే ఒక లక్ష కోట్ల రూపాయలు సంక్షేమానికి ఖర్చు పెట్టాం. బిసి సంక్షేమానికి 43వేల కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40 వేల కోట్లు, ఎస్టీ లకు 14వేల కోట్ల రూపాయలు, ముసిమ్‌లకు 4వేల కోట్ల రూపాయలు, కాపులకు 4వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఇవన్నీ కూడా కలిపినప్పుడు ఒక లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక చరిత్ర సృష్టించిన ప్రభుత్వం, ఒక సంక్షేమ ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకొకపక్కన సబ్‌ప్లాన్‌లు భారీగా పెంచాం. ఈరోజు ఎస్సీలకు 32,813కోట్ల రూపాయలు ఎస్టీ లకు 8950కోట్ల రూపాయలు, బిసీలకు 25805 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకొకపక్కన ఈ సబ్ ప్లాన్‌కూడా ఎప్పటికప్పుడు ముందుకు తీసుకుపోతున్నాం. ఈ సంవత్సరం అయితే మళ్లీ ఎస్సీ సబ్‌ప్లా న్‌కి 28శాతం, ఎస్టీ సబ్‌ప్లాన్ 29శాతం, బిసి సబ్‌ప్లాన్ 33శాతం పెంచి ఏదైతే నేను బీసీలకు ఒకటే హామీ ఇచ్చానో తెలుగుదేశం పార్టీకి ప్రభుత్వానికి వెన్నెముక్క బిసిలు. ఇంతవరకు ఓట్లు వేసి గెలిపించారు. ఒకప్పుడు మేము అధికారంలో లేనప్పుడు వాళ్లను అణగదొక్కాలని చూశారు. ఎప్పుడు కూడా పార్టీకి అండగా నిలబడి ఆశీర్వదించారు. అందుకే వారి రుణం తీర్చుకోవడానికి 33శాతం ఈసారి బడ్జెట్‌లో సబ్‌ప్లాన్‌లో బిసిలకు పెంచామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంకొక పక్క అందరూ అడిగారు. జయహో బిసి పెట్టాం. అందరి అభిప్రాయాలను తీసుకున్నాం. చర్చలు చేశాం. అదేమారిగా సంఘ

నాయకులతో మాట్లాడాం. అందరితో మాట్లాడిన తరువాత చూస్తే మాకు కార్పొరేషన్ ఇవ్వండి. ఎక్కువ శ్రద్ధ పెడతామంటే కొత్తగా 11 కార్పొరేషన్లు ఇచ్చాం. ఇంకొకపక్కన 8 బీసీ ఫెడరేషన్లు ఉంటే అవి కూడా కార్పొరేషన్లు చేసి దగ్గర దగ్గర 20 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి దేశంలో ఒక వినూత్నమైన కార్యక్రమంతో ముందుకుపోయిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు ఇన్ని కార్పొరేషన్లు ఎక్కడా కూడా పెట్టలేదు.

(సభ్యులు బల్లలు చరిచారు)

దీని వల్ల ఫోకస్ పెరుగుతుంది. ఐదేళ్లలో ఫెడరేషన్ కార్పొరేషన్ ద్వారా 4,823కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఈ ఒక్క సంవత్సరానికి రూ.3వేల కోట్లు కేటాయించాం. ఒకప్పుడు ఆద రణ పెట్టాం. తరువాత ఒక్కటి కూడా ఆదరణ పనిముట్లు ఇచ్చిన సందర్భాలు లేవు. గడిచిన పది సంవత్సరాల్లో మళ్లీ ఆదరణ-2 తీసుకువచ్చి ఆధునిక పనిముట్లు ఇచ్చి ఎక్కడికక్కడ మీరు చూస్తే 8లక్షల కుటుంబాలకు సుమారు 4వేల కోట్ల రూపాయల విలువైన ఆధునిక పనిముట్లు అందించామంటే అది ఈ ప్రభుత్వానికి పేదవాళ్ల పైన ఉండే ప్రేమ.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇక్కడ కూడా కొంత శ్రద్ధ తీసుకున్నాం. ఏదైనా వాళ్లకు ఇవ్వాలంటే నేరుగా అవి తీసుకువెళ్లేందుకు ఖర్చు అవుతుందంటే కాదు మీటింగుకి రండీ, ఇవ్వన్నీ చూడండి కానీ మీ ఇంటికి వేరే వాహనాలు పెట్టి ఒక పైసా కూడా ఖర్చు లేకుండా మీ ఇంటికి పంపించే బాధ్యత తీసుకుంటామని చెప్పాము అలాగే ఇంటికి పంపించామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఇంకొకపక్కన ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, బిసి అన్ని కార్పొరేషన్స్‌లో లైవ్ స్టాక్‌కి ఎక్కువ శ్రద్ధ పెట్టాం. ఆవులు, గేదెలు కొని ఇచ్చాం. దీన్ని తీసుకువచ్చిన తరువాత ఒక వారం రోజులు మార్కెట్ యార్డులో పెట్టి టెస్ట్ చేసిన తరువాత ఈ ఎన్విరాన్‌మెంట్‌కి సరిపోతాయా? ఈల్డ్ ఏమైనా తగ్గుతుందా అనేది ఎవరైతే ఈ ఆవులు మేపుకోవడానికి సిద్ధపడతారో వాళ్ల సమక్షంలో పెట్టి వాళ్లు కూడా నమ్మిన తర్వాతనే వాళ్లకు అప్పజెప్పే పరిస్థితికి వచ్చామంటే ఈ ప్రభుత్వం ఏదో ప్రారంభం చేసి వదిలిపెట్టడం కాదు. ప్రతీ ఒక్కరికి లాభం కలగాలనే ఉద్దేశంతోనే ముందుకు పోయాం. ఈరోజు కాపుల విషయం మీరు చూశారు. బిసీలకు 50,100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాను. వాళ్ల హక్కులు కాపాడుతున్నాం. ఇంకా డిటేయిల్డ్‌గా వెల్ఫేర్ గురించి వస్తుంది అప్పుడు దీనిపైన ఇంకా వివరిస్తాను. అగ్రవర్ణాలకు న్యాయం చేశాం. ఈరోజు మీరు చూస్తే నాలుగు సంవత్సరాల్లో కాపులకు రిజర్వేషన్లు పెట్టి 4వేల కోట్ల రూపాయలు వారికి కేటాయించాం. ఈరోజు బిల్లులో అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు ఇస్తూ అందులో కాపులకు 5శాతం ఇస్తున్నాం. ఇది

ఒక చరిత్ర. ఎంతోమంది ఎన్నో విధాలుగా చేశారు. కాపుల్లో కూడా ఒక బాధ ఉంది. ఒకప్పుడు మేము బీసీల్లో ఉన్నాం తర్వాత వచ్చిన పాలకుల చిన్న చూపు వల్ల మేము ఓసీలకు వచ్చామని, చాలా బాధపడే పరిస్థితి ఉంది. ఈరోజు వాళ్ల ఆశలను నిజం చేసిన ఏకైక ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వమని నేను మీకు తెలియజేస్తున్నాను. 2004లో పెట్టారు, 2009వ సంవత్సరంలో మాట్లాడారు. మాటలకే పరిమితం చేశారు. నేను ఒక్కటే ఆలోచించాను. నేను ఇచ్చిన ప్రతీ ఒక్క మాట నిలబెట్టుకున్నాను చెప్పిన దానికంటే ఎక్కువ చేశాను తప్ప ఎక్కడా తక్కువ చేయలేదని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. అగ్రవర్ణాల్లో ఇంకా చాలా మంది పేద వాళ్లు ఉన్నారు. దేశంలో మొదటి సారి బ్రాహ్మణుల సంక్షేమానికి శ్రీకారం చుట్టాం. దేశంలో ఎక్కడా లేదు. అలాంటిది శ్రీకారం చుట్టి దగ్గర దగ్గర 220కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం. ఈ సంవత్సరం అయితే రూ.100 కోట్లు పెట్టాం.

మ.2.40

ఆర్యవైశ్యుల సంక్షేమంకోసం ఈ సంవత్సరం రూ.50కోట్లు కేటాయించాం. క్షత్రియులకు కూడా రూ.50కోట్లు కేటాయించాం. జనాభా దామాషా ప్రకారం పేదరికం క్రైటీరియాగా తీసుకొని అన్ని వర్గాలకు చదువు విషయంలో, సంక్షేమం విషయంలో అందరికీ కావలసిన విధంగా నిధులు కేటాయించి అందరినీ పైకి తీసుకొస్తున్నాం. ఎస్సీలలో స్వయంఉపాధికి ప్రాధాన్యం ఇచ్చాం. 2,66,780 మంది ఎస్సీలకు జీవనోపాధి కోసం రూ.3,795కోట్లు ఖర్చు పెట్టాం. జగ్జీవన్‌రాం పథకం కింద ఎస్టీలకు వంద యూనిట్లవరకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాను. అందుకోసం పది లక్షల కుటుంబాలకు రూ.70కోట్లు అవుతుంది. అదే విధంగా ఎస్టీలకు కూడా వంద యూనిట్లు ఉచితంగా ఇస్తున్నాం.

దివ్యాంగులకు ఇంతకు ముందు ట్రైసైకిళ్లు ఇస్తుండగా వారికి స్కూటర్లు అందజేసినది మా ప్రభుత్వం. పేదలకు ఎలాంటి ఇబ్బందులున్నా కూడా అధ్యయనం చేసి వాటిని అధిగమించేందుకు ఉదాహరణ తీసుకుంటే దివ్యాంగులు నడవలేరు కాబట్టి వారికి కూడా బయట తిరగాలని కోరిక ఉంటుందని, వారికి అవసరమైన స్కూటర్లు ఇవ్వగలిగితే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. కావున అలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. మైనారిటీల సంక్షేమం విషయంలోవారికి పెద్దయెత్తున నిధులు ఖర్చు చేసి గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉండగా షాదీఖానాలు నిర్మించాను. మౌజంలకు, ఇమామ్‌లకు పారితోషికం ఇచ్చాం. ఆ విధంగా మైనారిటీలను ఆదుకొనేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. కడప, విజయవాడలలో హజ్ హౌస్‌లు నిర్మిస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో హజ్ హౌస్ కట్టించాను. హైదరాబాదు నుంచి నేరుగా జెడ్డాకు హజ్ యాత్రకు వెళ్లే పరిస్థితి కల్పించాను. అదే విధంగా ఉర్దూను రెండో అధికార భాషగా అమలుచేసినది తెలుగుదేశం ప్రభుత్వమే.

బీమాను రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి ఇప్పటివరకు 2,10,000 కుటుంబాలకు రూ.2,685కోట్లు ఆర్థిక సహాయం చేశాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమం. ఆ విధంగా బీమా చేయించుకున్న వారు చనిపోతే అంత్యక్రియలకు వెంటనే రూ.5000 అందించి మిగిలిన రూ.4,95,000 పది పన్నెండు రోజులలో సెటిల్ చేసి వారిని ఆదుకుంటున్నాం. సహజ మరణం అయితే రూ.2లక్షలు ఇచ్చి ఆ కుటుంబాలు నడిపించే పరిస్థితులు తీసుకొచ్చాం. నేను కష్టపడేది మీ కోసం. మీరు మీ పిల్లలను బాగా పెంచుతారు, వారు పెద్ద అయిన తరవాత మీ వృద్ధాప్యంలో మిమ్మల్ని ఆదుకుంటారని సహజంగా భావిస్తారు. నాకు కూడా రాష్ట్ర ప్రజలు ఆశీర్వాదాలు, దీవెనలు ఇచ్చారు. నేను కష్టపడుతున్నది కొంతమంది పారిశ్రామికవేత్తల కోసం కాదు. రాష్ట్రంలో సంపద సృష్టించడానికి పరిశ్రమలు రావాలి. పరిశ్రమల స్థాపన ద్వారా వచ్చే ఆదాయాన్ని పూర్తిగా సంక్షేమం కోసం, ప్రజల జీవనప్రమాణాలు పెంచడంకోసం ఖర్చుపెడతానని మరొకసారి పేదవారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా మెరుగ్గా చేసి నేరుగా వారికి డబ్బులు ఇవ్వడం అంటే ఉపకారవేతనాలు అందించడం, బీమా అందించడం. మరొకపక్క రేషన్‌షాపుల ద్వారా బియ్యం అందించడం, అన్న క్యాంటీన్ల ద్వారా మూడు పూటలా భోజనం అందిస్తున్నాం. ఒక ఆటోడ్రైవర్ ఉదయం బయటికి వస్తే సంపాదించిన డబ్బులో సగం ఖర్చు పెడితేనే కానీ సరైన భోజనం దొరకదు. కానీ మూడు పూటలా అయిదేసి రూపాయల చొప్పున పౌష్టికాహారం అందిస్తున్నామంటే అది పేదవారి పట్ల ఈ ప్రభుత్వానికుండే అభిమానం. దేశంలో ఎక్కడా జరగని విధరగా అలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. అలాంటి సంక్షేమ పథకాలు అమలుచేస్తామని భరోసా ఇస్తున్నాను. అవన్నీ సక్రమంగా అమలుజరగాలంటే వ్యవసాయం, పరిశ్రమలతోబాటు సేవారంగం బాగుండాలి. అందుకోసం అన్నదాతా సుఖీభవకు శ్రీకారం చుట్టాం. గతంలో రైతులు పూర్తిగా ఆత్మవిశ్వాసం కోల్పోయి మరోపక్క అశాంతి, నిరాశలు పెరిగి గోదావరి జిల్లాల రైతులు క్రాప్ హాలిడే కూడా ప్రకటించారు. విద్యుత్ కోతలు పెరిగి తాము ఏమవుతామోననీ భయం, పొలం దగ్గరకు వెళితే పాముకాటుకు గురై చనిపోవడం, సంక్షోభాలు ఎదుర్కోలేక ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి చాలా దారుణంగా జరిగాయి.

అందుకే దేశంలో మొట్టమొదటిసారిగా ఒక రాష్ట్రం అతి పెద్ద రుణమాఫీ అంటే రూ.24వేల కోట్లు మాఫీ చేసినదంటే అది ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం ప్రభుత్వమే. ఇంతవరకు అంత పెద్ద మొత్తం రుణమాఫీ చేసిన రాష్ట్రం మరేదీ లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినది కేవలం రూ.6000మాత్రమే. మేం రుణమాఫీ చేసినది ఒక్కొక్క రైతుకు రూ.1,50,000. అన్నదాత అధైర్యపడకూడదని, రైతుకు భరోసా కల్పించేందుకు తిండి పెట్టే రైతు బాధపడుతుంటే అది దేశానికి అరిష్టం, మంచిది కాదనే ఉద్దేశంతో అలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రుణమాఫీ చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఒప్పుకోలేదు, ప్రధానమంత్రిగారిని కోరినా అంగీకరించలేదు, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి వినే పరిస్థితిలో కూడా లేరు. రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి మాఫీ చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. తెలంగాణ ప్రభుత్వం లక్ష

రూపాయలవరకు రుణ మాఫీ చేసినా వన్‌టైం సెటిల్మెంట్ వారు ఇవ్వకపోయినా సన్నకారు, చిన్నకారు రైతు అయినా రైతు రైతే కాబట్టి ఇవ్వాలని ఇచ్చాం. మనకున్న కష్టాలను అధ్యయనం చేసి ఒక స్ట్రాటజీ తయారుచేసి ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మార్చుకుంటున్నందున మనం కూడా ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరముంది. వ్యవసాయంలో మార్పులు చేర్పులు చేయాలని నిర్ణయించాను.

వ్యవసాయం నుంచి హార్టీకల్చర్‌వైపు ఎక్కువమందిని మళ్లించే ప్రయత్నం చేశాను. పాలు, పాల పదార్థాల వినియోగం పెరుగుతుంది కాబట్టి దానిపై ఎక్కువ శ్రద్ధ పెట్టాం. కోళ్ల పరిశ్రమ, చేపల పరిశ్రమ, మేకలు, గొర్రెల పెంపకానికి శ్రీకారం చుట్టాం. మన రాష్ట్రానికి వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. గోదావరి, కృష్ణా నదులు కూడా ఉండడంతో మన రాష్ట్రంలో చేపలు, రొయ్యలు ఎక్కువగా లభ్యమవుతాయి. ఆవిధంగా వ్యవసాయ సంక్షోభం నుంచి బయట పడగలిగాం. మనరాష్ట్రంలో వ్యవసాయరంగంలో 11శాతం వృద్ధిరేటు సాధించాం. ఎన్డీయే దేశవ్యాప్తంగా ఎన్నో మాటలు చెప్పినా దేశవ్యాప్తంగా వ్యవసాయ వృద్ధి రేటు 2.41 శాతం మాత్రమే. ఆ విధంగా వృద్ధి రేటు 2.41 శాతం వస్తే రైతుల ఆదాయం రెట్టింపు ఎప్పటికి అవుతుందో మిత్రులు విష్ణుకుమార్‌రాజుగారు ఆలోచించాలి. వ్యవసాయరంగంలో వృద్ధిరేటు సాధిస్తామని చెప్పి మరీ 11శాతం వృద్ధి రేటు సాధించాం. వ్యవసాయరంగంలో నాలుగున్నర సంవత్సరాలలో రైతుల ఆదాయం 97శాతం ఆదాయం పెంచిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఈ లెక్కలు నేను చెప్పడం లేదు, భారత ప్రభుత్వమే ధ్రువీకరించింది. కేంద్ర ప్రభుత్వం అందించిన అవార్డులే అందుకు రుజువు. నిన్న అమిత్ షా వచ్చి మాట్లాడారు, రేపు మోదీగారు వచ్చి మాట్లాడతారు. వారు మాట్లాడితే మేం సరైన సమాధానం ఇవ్వగలం. ఆ విషయం వారు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. కానీ వాస్తవాన్ని ఎవరూ మభ్యపెట్టలేరు. నిజం నిప్పులాంటిదని అందరూ గుర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ తీసుకొచ్చింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.5000కోట్లు కేటాయించాం. రుణమాఫీ చేసిన రూ.24వేల కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలోకి జమ అవుతాయి. నేనిచ్చిన మాట నూరు శాతం నిలబెట్టుకుంటాను. అది జరుగుతుంది. వ్యవసాయం దండగ అన్నారు ఒకప్పుడు, దానిని పండుగలాగా చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మరొకసారి మీ అందరికి హామీ ఇస్తున్నాను.

2.50 PM

అధ్యక్షా, దీనిని ఒక సవాలుగా తీసుకుంటాం. సమస్యలను పరిష్కరిస్తాం. ఈరోజు మీరు చూస్తే ఒకటి, రెండు కాదు దీంట్లో 24 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం. 5 సంవత్సరాలలో రూ.81,554 ఖర్చు పెట్టాం. తాజాగా రూ.20,000 కోట్లు పెట్టాం. ఇంకొకపక్క విత్తన భద్రత తీసుకుని వచ్చాం. మెగాసీడ్ పార్కు కొరకు కర్నూలులోని తంగెడంచలో శ్రీకారం చుట్టాం. మైక్రో న్యూట్రియంట్స్... బోరాన్ గానీ, జిప్సమ్ గానీ ఇలాంటి వాటికి రూ.247 కోట్లు ఖర్చు పెట్టి భూమిని సారవంతం చేశాం. కౌలు రైతులకు కూడా రికార్డు స్థాయిలో డబ్బులిచ్చాం. రూ.9211 కోట్లు కౌలు రైతులకు

డబ్బులిప్పించిన ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వం. డ్రౌట్ గానీ, సైక్లోన్‌కు గానీ రూ.4000 కోట్లు వాళ్లకు ఆర్థిక సహాయం చేశాం. ఈరోజున తెలంగాణకు 0.2 శాతం, అన్ని రాష్ట్రాలకు 2 శాతం, 2.4 శాతం వ్యవసాయంలో వృద్ధి వస్తే, మన రాష్ట్రానికి 11 శాతం వచ్చింది. రాబోయే రోజుల్లో 14 శాతం వ్యవసాయ అభివృద్ధి జరుగుతుంది. దానికి కూడా ప్రణాళిక తయారు చేశాం. ఈ సంవత్సరమైతే 17.78 శాతంతో దేశంలో నెం.1 ఎకనమిక్ గ్రోత్‌లో వ్యవసాయ అభివృద్ధిలో మనమున్నామని నేను మీకు తెలియచేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, నేను మొన్నే చెప్పాను. ప్రకృతి సేద్యం గురించి చెప్పాను. ఇది ప్రపంచానికే ఆదర్శం. ఎరువులు వేయకుండా, క్రిమి సంహారక మందులు వేయకుండా ఇప్పటికే 5 లక్షల మంది రైతులు 5 లక్షల ఎకరాల్లో చేస్తున్నారు. అంటే 8 శాతం చేస్తున్నారు. ఇదొక చరిత్ర. దీనికి ఏ విధంగా ముందుకు పోతున్నామో నేను దీనికి ఒక విజన్ డాక్యుమెంటు ఇస్తున్నాను. అప్పుడు మీకు చెబుతానని కూడా నేను మీకు తెలియచేస్తున్నాను. నేను నిన్న కూడా చెప్పాను. హార్టీకల్చర్ బాగా అభివృద్ధి అయిన తరువాత హార్టీకల్చర్‌లో నెం.1 అనంతపూర్, నెం.2 చిత్తూరు, నెం.3 కర్నూలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇదీ ఈ ప్రభుత్వం యొక్క దూరదృష్టి అని నేను మీకు తెలియచేస్తున్నాను. వాటర్ మేనేజిమెంటులో నదుల అనుసంధానం చేశాం. ఇంకొక ప్రక్కన మైక్రోఇరిగేషన్‌కు పెద్ద యెత్తున వెళ్లాం. ఈరోజు కడప, అనంతపూర్, చిత్తూరు ఈ జిల్లాల్లో పెద్ద యెత్తున జీ.వి.ఎ. కూడా రికార్డు అయ్యే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్కన రైతులకు 12,217 ట్రాక్టర్లు ఇచ్చాం. ఈ ఏడాది 11,564 ట్రాక్టర్లు ఇస్తున్నాం. రూ.450 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు పెట్టాం. 50 నుంచి 75 శాతం వరకూ ట్రాక్టర్‌పైన సబ్సిడీ ఇస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం వరకూ సబ్సిడీ ఇచ్చి మైక్రో ఇరిగేషన్‌ను పెద్ద యెత్తున పెంచుతున్నాం. ఊబరైజేషన్‌ను తీసుకుని వచ్చాం. ఎవరు కావాలన్నా ఒక యాప్‌లో కొడితే ట్రాక్టర్ లేకపోయినా, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ లేకపోయినా నేరుగా వచ్చి పనిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మనకు ఆహార భద్రత ఎంత ముఖ్యమో, పశువుల దాణాకు కూడా ఒక భద్రత అవసరం. పశువుల దాణాను ఒక భద్రత కార్యక్రమం క్రింద తీసుకుని ముందుకు పోయి 83,396 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేశాం. దీనికి ఇప్పటికే రూ.200 కోట్లు ఖర్చు పెట్టాం. ఎంతైనా పరవాలేదు. ఇంకా ముందుకు పోతాం. మొన్ననే గొర్రెలు పెంచుకునే వాళ్లు మాకు ఉచితంగా ఇన్సూరెన్స్ పెట్టండి లేకపోతే మేము నష్టపోతున్నామని అడిగారు. అందుకే ఈసారి బడ్జెట్‌లో రూ.200 కోట్లు ఖర్చు పెట్టి మొత్తం గొర్రెల కాపర్లు అందరికీ హామీ ఇస్తున్నాను. ఆ డబ్బులు ప్రభుత్వమే భరిస్తుంది. గొర్రెలకు ఉచిత ఇన్సూరెన్స్‌ను ప్రవేశ పెడుతున్నాం. ఆక్వాకు ముందుగానే ఒక రూపాయి, రెండు రూపాయిలు తగ్గించాం. మొన్న మరలా రెండు రూపాయలు తగ్గించాం. ఎక్కడా ఇబ్బంది

లేకుండా నీళ్లను కూడా ఆదుకుంటూ ఆక్వా కల్చర్‌ను ముందుకు తీసుకుపోయే పరిస్థితికి తీసుకు వచ్చాం.

అధ్యక్షా, చాలా వరకూ చిన్న చిన్న విషయాలకు జల జగడాల నుంచి జల భద్రత వైపు శరవేగంగా మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. 15 లక్షల పంట కుంటలు తవ్వాం. భూగర్భ జలాలను పెంచాం. ఎక్కడి వర్షాన్ని అక్కడే భూగర్భ జలాలుగా మార్చే పరిస్థితి తీసుకుని వచ్చాం. ఇంకొకపక్క ఆలోచిస్తే, అన్నీ చెరువులకు కాస్కేడ్స్ ఉంటే అవన్నీ మరలా పునరుద్ధరించాం. ఇంకోవైపు 62 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. రూ.64,333 కోట్లు ఖర్చు పెట్టాం. అదనంగా ఆయకట్టు ఇచ్చాం. 19 ప్రాజెక్టులు ఇప్పటికే ఇనాగరేషన్ చేశాం. దీనికి రూ.7411 కోట్లు ఖర్చు పెట్టాం. ఇంకొకపక్క 19 ప్రాజెక్టులకు ఆయకట్టు పెంచడం, ఇంకో 4 ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి. ఇవి కాకుండా మీరు చూస్తే 26 ప్రాజెక్టులు పురోగతిలో ఉండే పరిస్థితి వచ్చింది. ఇంకొక 14 ప్రాజెక్టులకు కూడా శ్రీకారం చుట్టాం. రాబోయే రోజుల్లో నదుల అనుసంధానం, అదే మాదిరిగా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చడం, మూడవది మైక్రో ఇరిగేషన్ ద్వారా సమగ్రవంతమైన నీటి విధానానికి శ్రీకారం చుట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చేస్తాం.

అధ్యక్షా, ఈరోజు పోలవరం మన జీవనాడి. ఈ పోలవరం నిన్నటికైతే 66.04 శాతం పనులు పూర్తయ్యాయి. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం ఈ సంవత్సరంలోపు పూర్తవుతుంది. డిసెంబరుకు అన్ని పనులు పూర్తవుతాయి. జూన్‌లో గ్రావిటీ ద్వారా నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటామని ఈ అసెంబ్లీ సాక్షిగా నేను మీకు తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, దీని కొరకు ఇప్పటికే రూ.10,545 కోట్లు ఖర్చు పెట్టాం. రూ.3500 కోట్లు ఇప్పటికే కేంద్రం చెల్లించాలి. డిపిఆర్ అప్రూవ్ చేయాలి. రేపు 8వ తేదీన మీటింగు పెట్టారు. ఒకవేళ వాళ్లు చేయకపోతే 11వ తేదీన మనం కూడా దిల్లీలో ధర్నా పెట్టాం. ఎందుకు చేయలేదో సమాధానం చెప్పవలసిన అవసరముంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. దీనిమీద నాలుగు సంవత్సరాల్లో 260 టిఎంసీల నీళ్లు గోదావరి నుంచి కృష్ణాకు పట్టిసీమ ద్వారా తీసుకుని వచ్చాం. ఈ నీళ్లన్నీ ఇక్కడ వాడుకుని, కృష్ణాలో వచ్చే నీళ్లు శ్రీశైలం నుంచి రాయలసీమలోని కరవు జిల్లాలకు వెళ్లాయి. ఇప్పటికే అనంతపురం జిల్లాలో చివరి భాగం మడకశిరకు నీళ్లు వెళ్లాలని చేస్తున్నాం. ఈ నెలలో అనంతపురం లోని మడకశిరకు కూడా నీళ్లు తీసుకు వెళ్లి చిత్తూరు జిల్లాలో కుప్పం వరకూ, చిత్తూరు వరకూ నీళ్లు తీసుకు వెళ్లే బాధ్యత తీసుకున్నాం. మొదటిసారి చిత్తూరు జిల్లాలో కూడా కృష్ణా నదీ జలాలు వెళ్లాయంటే ప్రజలు ఎంత ఆనందంగా ఉన్నారంటే అంత ఆనందంగా

ఉన్నారు. ఇది కలా, నిజమా అని తెలుసుకోలేని పరిస్థితుల్లో చాలా హ్యాపీగా ఫీలవుతున్నారు. అదీ ఈ ప్రభుత్వం చూపించిన చొరవ. అందులో కూడా persistence.... చాలా మందికి ఆశలు, ఆశయాలు ఉంటాయి. కానీ ఆశయాలు సాధించడానికి కొంత మంది పనులు ప్రారంభిస్తారు. కానీ అక్కడనే వదిలి పెడతారు. కొంత మంది మధ్యలో వదిలి పెడతారు. కొంత మంది మాత్రం చివరి వరకూ తీసుకు వెళతారు. ఆ పరిస్థితుల్లోనే ఈ ప్రభుత్వం ఎన్ని కష్టాలు వచ్చినా తప్పకుండా చివరి వరకూ తీసుకు పోయి ప్రజలకు అందించే బాధ్యత తీసుకుంటుందని నేను మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నదుల అనుసంధానం దేశానికే ఆదర్శం. చివరిగా నా ఆలోచన ఒకటే. నాగావళి వంశధార, గోదావరి, కృష్ణ, పెన్నా 5 నదుల అనుసంధానం జరగాలి. ఈ 5 నదుల అనుసంధానం చేసి చిన్న చిన్న నదులుంటే అవి కూడా అనుసంధానం చేసుకుని నీటి సమస్య లేకుండా చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని కూడా నేను మీకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, వ్యవసాయానికి ఏ విధంగానైతే ప్రాధాన్యత ఇచ్చామో పరిశ్రమలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముంది. మనం ఆరోజు అందరం భయపడిపోయింది, చాలా వరకూ ఆవేదన చెందింది ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీలు లేవు. కాబట్టి ఉద్యోగాలు ఏమవుతాయని ఆలోచించారు. భయభ్రాంతులయ్యారు. నేను ఒకటే చెప్పాను. చాలా వరకు ప్రజలు నమ్మే పరిస్థితిలో ఉన్నారు. ఒక విశ్వసనీయత ఉంది. తప్పకుండా ఇది జరుగుతుందని ఆరోజు చెప్పాను. అందుకనే ఒకటి, రెండు విషయాల్లో కాదు ease of doing business ప్రారంభించి మూడు సంవత్సరాలైంది. మొదటి సంవత్సరంలో మనం రెండవ స్థానంలో, గుజరాత్ మొదటి స్థానంలో ఉంది. రెండవ సంవత్సరానికి వచ్చేసరికి మనం నెం.1, గుజరాత్ ఎక్కడకో వెళ్లిపోయింది. మూడవ సంవత్సరంలో కూడా మనం నెం.1 కు వచ్చాం. భవిష్యత్తులో నేను హామీ ఇస్తున్నాను. ఎప్పుడూ శాశ్వతంగా ease of doing business లో మనమే నెం.1 గా ఉంటాం. ప్రపంచ దేశాలతో పోటీ పడతాం తప్ప ఎక్కడా వెనక్కు పోయే సమస్యే లేదు. ఇంకొకపక్కన దీని వలన పెట్టుబడులు బాగా వచ్చాయి. ఈరోజు ఆంధ్రప్రదేశ్ అంటే ఎక్కడ చూసినా ఒక బెస్ట్ బ్రాండ్ క్రింద తయారైంది. ఎక్కడికక్కడ వాళ్లకు అనుమతులు ఇస్తున్నాం. ఒకప్పుడు మీరు చూస్తే ఆంధ్రప్రదేశ్ మీద చాలా బ్యాడ్ ఇమేజ్ ఉండేది. మామూలు ఇమేజ్ కాదు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తే వాళ్లతో లాలూచీ పడి వాళ్లను బెదిరించి వాటాలు పెట్టుకుని వీళ్లతో పాటు వాళ్లను కూడా జైలుకు తీసుకు పోయిన సందర్భాలు.

3.00 PM

అధ్యక్షా, అందుకే నిన్న కియా మోటర్స్ ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడా కూడా రెండు పార్టీలు అటు గవర్నమెంటు, వారు కలిసి కరప్షనే ఉండకూడదని, ఒక కండీషన్ పెట్టుకునే పరిస్థితికి వచ్చారు. జర్మనీ నుంచి ఆ రోజు మీరు చూస్తే వోక్స్‌వ్యాగన్ ఫ్యాక్టరీ, one of the best factories, అన్ని విధాలుగా కష్టపడి తెప్పించాం. ఫ్యాక్టరీ పెట్టడానికి ఒప్పుకున్నారు. లోకేషన్‌ని కూడా విశాఖపట్నంలో

యాక్సెప్ట్ చేశారు. ఆ సమయంలో ఈ గవర్నమెంటు దిగిపోతే వెంటనే వాటాల కోసం ప్రయత్నం చేసి ఎక్కడికక్కడ పైరవీలుచేసి దాని మొత్తాన్నీ లూటీ చేయాలని ప్రయత్నం చేశారు. అప్పుడు మంత్రిగా ఉన్న బొత్సా సత్యన్నారాయణ ఈరోజు తిరుగుతున్నాడుగానీ, అందులో పని చేసిన ఎండిని జైల్లో పెట్టి ఉద్యోగాన్ని తీసేశారు. కానీ మన రాష్ట్రానికి వచ్చిన నష్టాన్ని మీరు చూస్తే, ఈ ప్రాజెక్టు పూణెకు వెళ్లిపోయింది. మన రాష్ట్రం నుంచి తప్పించే పరిస్థితికి వచ్చారు. ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. విదేశీ పెట్టుబడులు రావాలంటే ఒక విశ్వసనీయత ఉండాలి. ఒక బ్రాండ్ ఉండాలి. ఈరోజు పాతాళంలో ఉండే బ్రాండ్‌ని పైకి తీసుకొచ్చామంటే, ఒక విశ్వాసాన్ని కల్పించామంటే, అది ఈ ప్రభుత్వానికి ఉండే పేరుప్రఖ్యాతలు. ఒక బ్రాండ్‌ను ప్రమోట్ చేయగలిగాము. అది విశ్వసనీయత. అలాంటిది మనం చేసుకుంటూ ముందుకు పోయి, 19 శాఖల్లో 69 సేవలు ఎప్పటికప్పుడు ఇచ్చాం. 21 రోజుల సమయం పెట్టి ముందుగానే ఇవ్వగలుగుతున్నాం. ఇంకోప్రక్కన మూడుసార్లు ఇన్వెస్టర్స్ ప్రమోషన్ మీటింగులను పెట్టాం. విశాఖపట్నంలో Summit మూడుసార్లు నిర్వహించాం. 2015, 2016, 2017 సంవత్సరాల్లో కండక్ట్ చేశాము. ఆసియాలోనే అతి పెద్ద బ్లాక్ చైన్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ 2017లో పెట్టాము. Fintech Festival 2018 ఇంకొకసారి కూడా పెట్టాము. వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశాము. ఇవన్నీ మీరు చూస్తే, పెట్టుబడులు పెద్దఎత్తున వచ్చాయి. మామూలుగా ఆలోచిస్తే దేశంలో ఎక్కడా రానన్ని పెట్టుబడులు, రూ.15,60,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 2600 ఎంఓయులను చేశాము. ఇవన్నీ గనుక వస్తే భవిష్యత్తులో 32 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌గానీ, మిగిలిన ఇండస్ట్రీస్‌లో గానీ 14 లక్షల మందికి, దాదాపు పూర్తయినట్లు గానీ, పనులు ముమ్మరంగా జరిగే ఫ్యాక్టరీస్‌లో గానీ ఉద్యోగావకాశాలు వస్తాయని నేను మీకు తెలియజేస్తున్నాను. నిన్నే అధ్యక్షా మీరు చూస్తే, దేశంలో ఉండే అన్ని ఇండస్ట్రీస్ కూడా మన దగ్గర ఎలక్ట్రానిక్స్ మ్యానిఫ్యాక్చరింగ్ చేసే విధానాన్ని చూస్తుంటే, తిరుపతి ఒక హబ్‌గా ఎలక్ట్రానిక్స్ మ్యానిఫ్యాక్చరింగ్ జరిగే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ the emerging silicon corridor of India. అందులో వాళ్లు రాసింది మీరు చూస్తే, Andhra Pradesh has been a leader in developing electronics manufacturing and emerging technology dedicated electronics manufacturing cluster the first medical device and equipment manufacturing park dedicated cluster for auto and defence electronics manufacturing. It also has Fintec and innovation valley focussed on developing ahead of the entrepreneurial eco system. Andhra Pradesh has also pioneered the usage of emerging technology for governance across the departments leading to more effective and transparent monitoring and delivery of schemes. ఈ విధంగా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌ని గుర్తించే పరిస్థితికి వచ్చారు. ఒకప్పుడు ఒక్క ఫోన్ కూడా మన దగ్గర

అసెంబుల్ అయ్యే పరిస్థితి లేదు, తయారు చేసే పరిస్థితి లేదు. ఇప్పుడు గర్వంగా చెప్పగలుగుతున్నాం. ఈ దేశంలో వాడే 30 శాతం సెల్‌ఫోన్లు ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేసే పరిస్థితి వచ్చింది. Made in Andhra Pradesh. That is the biggest progress అని మీకు నేను తెలియజేస్తున్నాను. దీనితోనే సంతృప్తి చెందడం లేదు. ఇంకా పెద్దఎత్తున మనం ప్రమోట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎంఎస్‌ఎంఇలను కూడా పెద్దఎత్తున పెడుతున్నాం. 175 ఎంఎస్‌ఎంఇ పార్కులను ఎస్టాబ్లిష్ చేస్తాం. ఇప్పటికే మూడు లక్షల 30 వేల మందికి ఉద్యోగాలొచ్చాయి. చిన్న చిన్న పరిశ్రమల్లో పెద్దఎత్తున ఉద్యోగాలొస్తాయి. ఇంతకు మునుపు కరెంటు కూడా లేకుండా పరిశ్రమలన్నీ దెబ్బతినే పరిస్థితి ఉండేది. ఈరోజు ఈ ప్రభుత్వం ఉద్దేశం ఒక్కటే ఈ ఇండస్ట్రీస్ అన్నీ గనుక వస్తే, మన యువతకు ఉద్యోగాలొస్తాయి. నా ఆలోచన ఒక్కటే, యువత ఉద్యోగం కోసం ఆశపడటం కంటే ఇంకొకరికి ఉద్యోగాలను ఇచ్చే పరిస్థితిలో ఉండాలి. ఒక పారిశ్రామిక వేత్తగా తయారు కావాలి. ఒక entrepreneurగా తయారు కావాలనేది నా కోరిక. తప్పకుండా ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. ఎస్సీలకు గానీ, ఎస్టీలకు గానీ, బీసీలకు గానీ, మైనారిటీలకు గానీ, ఎవరైతే యువత ముందుకు వస్తారో వాళ్లకు ప్రోత్సాహకాలను ఇస్తాం. డ్వాక్రా సంఘాల వారు కూడా పెద్దఎత్తున ముందుకొస్తున్నారు. ప్రకృతి సేద్యం మనకొక వరం. దానిని కూడా ఉపయోగించుకొని వ్యవసాయాధార పరిశ్రమలను పెట్టుకునే పరిస్థితి ఉంటుంది. దాని కోసమే hub and spoke మోడల్‌లో పెద్దఎత్తున ఈ ఎంఎస్‌ఎంఇ పార్కులను పెడతాం. ఏమేమి కావాల్నో అక్కడ్నే అన్ని వసతులను క్రియేట్ చేస్తాం. వాళ్లకు కావాల్సిన ప్రోడక్ట్ టెస్టింగ్ గానీ, దానికి కావాల్సిన Laboratories గాని, ప్యాకింగ్ గానీ, వేర్ హౌసింగ్ గానీ, టెక్నాలజీ గానీ, లాజిస్టిక్స్ వర్కవుట్ చేసి డొమెస్టిక్ మార్కెట్, నేషనల్ మార్కెట్, ఇంటర్నేషనల్ మార్కెట్‌కు తీసుకుపోవడానికి ఏమేమి చేయాల్నో అవన్నీ చేస్తామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే కియా మోటర్స్‌ని మీరు చూశారు. ఆ రోజు ఎంతో కష్టపడి తీసుకొస్తే ఈ ప్రభుత్వం రూ.24,615 కోట్ల పెట్టుబడితో అనుబంధ సంస్థలుగానీ, ఇవన్నీ గానీ, ఒక ఎకో సిస్టం తీసుకొచ్చాం. ఇప్పుడు బీజేపీ వాళ్లు అంటున్నారు. మేము దానిని తీసుకొచ్చామని. వీళ్లు చెడగొట్టకుండా ఉంటే చాలు. ఎన్ని ప్రయత్నాలు చేయాల్నో అన్ని ప్రయత్నాలు చేశారు. ఢిల్లీలో మంత్రుల దగ్గరకెళ్లి మన రాష్ట్రానికి ఫండ్స్ ఇవ్వొద్దని అడ్డుపడితే, మెరిట్ ఉంటే మేమేమి చేస్తాం, వాళ్లు పని చేస్తుంటే ఎట్లా అడ్డుపెడతాం, మేము అడ్డుపెట్టలేమంటే కూడా ఒత్తిడి పెంచే పరిస్థితిలో వీళ్లు ఉన్నారు. వాళ్లెక్కడా సహకరించే పరిస్థితి లేదు. ఈరోజు ఇండస్ట్రీస్ అన్నీ వచ్చాయంటే, ప్రధానమంత్రికి అవకాశం ఉంటే మొత్తం ఇండస్ట్రీస్‌ని గుజరాత్‌కు తీసుకుపోయేవాడు. వాళ్లకు మన మీద నమ్మకం ఉంది కాబట్టి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చారు. తప్పకుండా గుజరాత్ కంటే మిన్నగా ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రీస్ వస్తాయి. పెద్ద

ఇండస్ట్రియల్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ తయారవుతుంది. దాంట్లో అనుమానమే లేదు. ఇసూజి మోటర్స్ గానీ, పెప్సీ, గెలాక్స్, Ganesha, Suzlon Energy, Colgate Palmolive, టాటా కెమికల్స్, బెర్జర్ పెయింట్స్, అరబిందో ఫార్మా, లారాస్ లాబ్స్, అప్సరా, హెల్త్‌కేర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, లుపిన్, Rexall Pharma ఇవన్నీ వచ్చాయి. ఇంకోప్రక్కన అపోలో టైర్స్ గానీ, అశోక్ లేల్యాండ్ గానీ, భారత్ ఫోర్జ్ గానీ, హీరో గ్రూప్‌గానీ, ఇవన్నీ కూడా రావడం జరిగింది. నేను అడుగుతున్నాను. వీళ్లు కూడా అధికారంలో ఉన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగారి తండ్రి కూడా అధికారంలో ఉన్నాడు. అప్పుడు ఒక్క ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చిందని చెప్పే ధైర్యం వీళ్లకు ఉందా అని అడుగుతున్నాను. నేను ఈరోజు చెప్పగలుగుతున్నాను. వందల ఇండస్ట్రీస్‌ని ఈ రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది. నీళ్లు లేని అనంతపురం జిల్లాలో ఎడారిగా మారిపోతుందనుకున్న అనంతపురం జిల్లాలో ఈరోజు కియా కార్లను తయారు చేసే స్థలంగా తయారు చేయడం వలన భూమి విలువ పెరిగింది. బ్రహ్మాండంగా ముందుకు పోయే పరిస్థితికి వచ్చారు. చివరకు కడపలో కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందుకు రాకపోయినా రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని పెట్టి కడపను కూడా ఒక పెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయడానికి ముందుకు పోతున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

3.10 PM

యువతలో నైపుణ్యం కొరకు ముందుకు వచ్చాం. I am very happy. రాష్ట్ర వ్యాప్తంగా 8,66,000 మందికి ట్రైనింగ్ ఇచ్చాం. ఈరోజు ముఖ్యమంత్రి యువనేస్తం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,50,000 మంది ఇప్పటికే ఉన్నారు. ఇంకా వస్తూనే ఉన్నారు. నిన్నే చెప్పాం. మళ్లీ ఎప్పుడో కాదు. వీళ్లెప్పుడో అది చేస్తాం, ఇది చేస్తామని చేత కాక చెబుతున్నారు గానీ, మళ్లీ 2019, మార్చి మాసం నుంచి రూ. 1,000/- నుంచి యువనేస్తం కార్యక్రమం క్రింద నిరుద్యోగభృతి క్రింద నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని చెప్పి కూడా ఈ సభలో ఈరోజే నేను అనౌన్స్ చేస్తున్నాను. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) అందుకు సంబంధించిన arrangements అన్నింటినీ చేస్తాం. మార్చి మాసం మొదటి నుంచే ఇస్తాం. అంటే, ఏది ఏమైనప్పటికి కూడా మా ఆలోచన ఒకటే. నా శక్తి కంటే మించి కూడా నేను కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడం గురించి ఆలోచన చేస్తున్నాను. యువతలో ఒక సంతృప్తి ఉండాలి. ఒక ఆనందం ఉండాలి. ఒక కాన్ఫిడెన్స్ ఉండాలి. యువతకు ఒక నమ్మకం రావాలనే ఉద్దేశంతో దీనికి శ్రీకారం చుట్టాం. ఇది పర్మనెంట్‌గా రూ. 2 వేలకే ఫిక్స్ కాకుండా ఎక్కడికక్కడ వీళ్లకు నైపుణ్యాన్ని పెంచి ఈరోజు దేశంలో మీరు చూస్తే, ఉద్యోగావకాశాలకు నైపుణ్యం బాగా ఉండే రాష్ట్రం ఏదంటే, దానికి చిరునామా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఒక ప్రక్క రాష్ట్రంలో, మరోప్రక్క దేశంలో, ఇంకో ప్రక్క ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం చేయడానికి అవసరమైన నైపుణ్యాన్ని యువతలో పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్నాం.

చదువుకున్న పిల్లలు ఇంట్లో పెద్ద వాళ్ల పైన ఆధారపడకుండా, వాళ్లకు కావల్సిన డబ్బులిచ్చి, వాళ్ల కాళ్ల పైన వాళ్లు నిలబడేందుకు గానూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అయితే, ఇక్కడకు వచ్చినప్పుడు ఇండస్ట్రీ కూడా ఇప్పుడిప్పుడే pick up అయింది. ఎప్పుడు కూడా ఇండస్ట్రీ ఒకసారి పెడితే, pick up కావడానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. పర్మిషన్లు రావాలి. అక్కడ నుంచి మరల లోన్లు తెచ్చుకోవాలి. అది శాంక్షన్ కావాలి, మళ్లీ కన్‌స్ట్రక్షన్ చేయాలి, ప్రొడక్షన్ రావాలి, ఇవి ఒక సైకిల్. కనీసం ఒకటిన్నర సంవత్సర కాలం నుంచి మూడు సంవత్సరాల కాలం సమర్థతను బట్టి పడుతుంది. ఆ విధంగా ఇప్పుడు ఎకో సిస్టమ్ స్టార్ట్ అయింది. ఇది కంటిన్యూ అవుతుంది.

అయితే, మనకు ఉండేది సర్వీస్ సెక్టార్ కూడా. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉండవల్సిన అవసరం ఉంది. ప్రపంచం మొత్తం సర్వీస్ సెక్టారే ఎక్కువగా ఉంటుంది. ఎడ్యుకేషన్ గానీ, హెల్త్ గానీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గానీ, హోటల్స్ గానీ లేకపోతే షాపింగ్ మాల్స్ గానీ, అమ్యూజ్‌మెంట్ పార్క్స్ గానీ, ఇవన్నీ మీరు చూస్తే, developed Countries చూస్తే, 80% సర్వీస్ సెక్టార్ పైనే ఆధారపడుతున్నాయి. ఇండస్ట్రీ పైన 20% ఆధారపడుతున్నాయి. వ్యవసాయం పైన ఆ దేశంలో ఉండే పరిస్థితులను బట్టి 5%-10% వరకే ఆధారపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం కూడా చూస్తే, మన దగ్గర రాజధాని నగరం లేకుండా పోవడం, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలు రావడం, మన దగ్గర ఇండస్ట్రీ కూడా సరిగ్గా లేకుండా పోవడం, పర్చేజింగ్ కెపాసిటీ కూడా తగ్గి హోటల్స్ కూడా మన దగ్గర లేకుండా పోయినందు వల్ల చాలా వరకు సర్వీస్ సెక్టార్ తక్కువగా ఉంది. ఇప్పుడిప్పుడే pick up అవుతోంది. దీని పైన ఎక్కువగా దృష్టి పెడతాం. హోటల్స్ అభివృద్ధికి పెద్దయెత్తున ఏర్పాటు చేయాలనే దిశగా ముందుకు పోతున్నాం. ఒక్క మన రాజధాని నగరంలోనే పదహారు హోటల్స్‌కు పర్మిషన్లు ఇచ్చాం. రాష్ట్రమంతా అన్నీ రకాలైన హోటల్స్ ఏర్పాటై, కనీసం రాబోయే రోజుల్లో ఒక లక్ష రూమ్‌లు ఈ రాష్ట్రంలో ఉండాల్సిన అవసరం ఉంది. దీని వల్ల లాజిస్టిక్స్ అన్నీ కూడా పెరుగుతాయి. ట్రాన్స్‌పోర్ట్ కావచ్చు, ఫ్లైట్స్ కావచ్చు, ట్రైన్స్ కావచ్చు లేకపోతే వ్యాపారాలు కావచ్చు. ఇవన్నీ పెరిగే పరిస్థితి వస్తుంది. దీనికి కూడా శ్రీకారం చుట్టాం. తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం మూడింటిలో ఉన్న ఎయిర్‌పోర్ట్స్‌ను ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్‌గా చేసుకోవడం, మెగాసిటీస్‌గా చేసుకోవడం, మిగిలిన అన్నీ సిటీస్‌ను కూడా స్మార్ట్ సిటీస్‌గా తయారు చేసుకోవడానికి మనం ముందుకు పోతున్నామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. మానవ వనరులను బాగా అభివృద్ధి చేస్తున్నాం. అదే మాదిరిగా మీరు ఎక్కడ చూస్తే అక్కడ ఫెస్టివల్స్‌ను ఎక్కువగా పెట్టాం. ఈ కార్యక్రమాలన్నీ చేసి, పెద్దయెత్తున సేవా రంగానికి ఒక ఊపు ఇవ్వాలని అనుకుంటున్నాం. ఇంకోపక్కన మీరు చూస్తే, ఇన్‌ఫ్రా అండ్ లాజిస్టిక్స్ హబ్. వైజాగ్‌లో మనం మొత్తం చూస్తే, విశాఖపట్టణం పోర్ట్ గానీ, అదేమాదిరిగా గంగవరం పోర్ట్ గానీ, కాకినాడ పోర్ట్ గానీ, కృష్ణపట్నం పోర్ట్ వంటివన్నీ ఉన్నాయి. ఇవి కాకుండా ఈరోజు కాకినాడ కమర్షియల్ పోర్ట్ వచ్చింది. రేపే ఇక్కడ బందరు పోర్ట్‌కు కూడా ఫౌండేషన్ వేస్తున్నాం. భావనపాడు పోర్ట్ ఏర్పాటు విషయాన్ని కూడా

ఫైనలైజ్ చేశాం. రామాయపట్నం పోర్ట్ ఏర్పాటుకు కూడా మొన్ననే నేను ఫౌండేషన్ వేశాను. ఇవన్నీ వస్తే, ఇప్పటికే మనం ఇండియాలో Sea Cargo లో రెండవ ప్లేస్‌లో ఉన్నాం. భవిష్యత్తులో మనం మొదటి ప్లేస్‌కు రావడానికి అన్నీ విధాల ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాం. ఇవే కాకుండా మూడు అంతర్జాతీయ విమానాశ్రయాలు మన రాష్ట్రానికి వచ్చాయి. సింగపూర్ దేశానికి డైరెక్టుగా మన దగ్గర్నుంచి ఫ్లైట్స్ వచ్చాయి. అందుకు కూడా అడ్డం పెట్టారు. ఎన్నో రకాలైన సమస్యలను సృష్టించారు. చివరకు Viability Gap Fund ఇస్తామంటే, first నెలలోనే breakthrough అయింది. Viability Gap Fund కూడా అవసరం లేకుండా మన వాళ్లు ప్రయాణించే పరిస్థితికి వచ్చారు. ఒకపక్కన భోగాపురం విమానాశ్రయం ఏర్పాటు కావల్సి ఉంది. ఓర్వకల్లు నందు విమానాశ్రయాన్ని మొన్నే inaugurate చేయడం జరిగింది. దామవరం నెల్లూరు దగ్గర, కుప్పం దగ్గర కూడా త్వరలోనే విమానాశ్రయాలు వస్తాయి. దొనకొండ వంటి వాటి చోట్ల కూడా విమానాశ్రయాల ఏర్పాటుకు work out చేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పన విషయంలో చాలా స్పష్టంగా ఉంది. రాష్ట్రంలోని అన్నీ విలేజెస్‌లో సిమెంట్ రోడ్లు వేసి, విలేజి నుంచి మైన్ రోడ్డుకు బి.టి.రోడ్స్ గానీ లేకుంటే సిమెంట్ రోడ్స్ గానీ వేసి అక్కడ నుంచి ట్రాఫిక్‌ను పట్టుకుని సింగల్ లైన్, డబుల్ లైన్, ఫోర్ లైన్, 8 లైన్ లాంటి రోడ్లను కూడా వేయాలని చెప్పి ఆలోచిస్తున్నాం. ఇవన్నీ కూడా మీరు చూస్తే, ఇంకోపక్కన జలమార్గానికి కూడా శ్రీకారం చుడుతున్నాం. జగ్గయ్యపేట – విజయవాడ మధ్య first phase అవుతుంది. ఇది అయిన తరువాత బకింగ్‌హాం కెనాల్ పూర్తి అవుతుంది. భవిష్యత్తులో మన దగ్గర ఎలాంటి ఇబ్బంది లేకుండా one of the best logistics hub గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తయారు అవుతుంది. ఇది కాకుండా కరెంటు విషయాన్ని మీరు చూస్తే, 23 మిలియన్ యూనిట్ల కరెంటు కొరత ఆరోజున ఉండింది. అక్కడ నుంచి మనం ఆలోచించాం. అంతకు మునుపు పవర్ కట్స్ ఉండేవి. Small Scale Industry నే మునిగిపోయింది. పెట్టుబడి పెట్టిన వాళ్లు దివాళా తీసారు. చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈరోజు రెండు నెలల లోపలే కరెంటు కోత అనేదే రాష్ట్రంలో లేకుండా చేసి, తిరిగి నాలుగున్నర సంవత్సరాలుగా కరెంటు కోత అనేదే లేకుండా చేశాం. 138 అవార్డులు ఈ డిపార్ట్‌మెంట్‌కు వచ్చినాయి. ఇవి కూడా ఒక హెడ్‌కాం పెట్టాం. రూ. 6.49 పైసల దగ్గర్నుంచి సోలార్ ఎనర్జీ రూ. 2.70 పైసలకు తగ్గించే పరిస్థితి వచ్చింది. ఈరోజున దీని పైన మీరు చూస్తే, రూ. 36,600.00 కోట్లు పెట్టుబడులు మేం తీసుకువచ్చాం. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాకు సంబంధించి 4 వేల మెగావాట్ల విద్యుత్తు, అతి పెద్ద సోలార్ పార్క్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను తగ్గించాం. ఆక్వా రంగానికి రూ. 2/- లకే యూనిట్ ఒక్కంటికి రేటు చొప్పున విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. ఇంకో పక్క ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా కరెంటును ఇచ్చాం. ఈరోజు విద్యుత్తు వినియోగం కూడా 957 యూనిట్ల నుంచి 1,474 యూనిట్లకు సామర్థ్యాన్ని పెంచగలిగాం. ఈరోజు నేను ఒకటే ఆలోచనతో చెప్పాను. భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచమని చెప్పిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో మనదే. అందుకు గల కారణం మన విజన్. మన ముందుచూపు కారణంగానే ఈ పని చేయగలిగామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకాదీన్ని లాజికల్‌గా ముందుకు తీసుకుపోవడానికి సోలార్ ఎనర్జీ సామర్థ్యాన్ని పెంచి అన్నీ మోటారు వెహికల్స్ కూడా మన రాష్ట్రంలో ఎక్కడ కూడా చూస్తే, కరెంటుతోటే, ఎనర్జీతో నడిచేటట్టు చేస్తాం.

అధ్యక్షా, ఇంకోపక్క మానవ వనరులు. మీరు బడ్జెట్‌లో చూసినప్పుడు పెద్దయెత్తున ఈరోజు రూ. 29,955.00 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. ఇది దేశంలో ఎక్కడ లేని విధంగా మనం ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చాం. ఇంకోపక్కన మానవ వనరులలో, Knowledge Economy లో నంబర్ 1 గా మనం ఉండాలనుకుంటున్నాం. Government of India వాళ్లు ఇస్తామన్న 11 Institutions కు ఇంకా శ్రీకారం చుట్టకపోయినా నామమాత్రంగా నిధులిచ్చినా, ఆలస్యం చేసినా కొన్ని మనం ప్రైవేట్‌కు కూడా ఇచ్చిన కారణంగా ఆ రకమైన యూనివర్శిటీస్ వచ్చాయి. ఇవన్నీ కనుక వస్తే, one of the best eco system అనేది మన దగ్గర తయారౌతుంది. నా ఆలోచన ఒకటే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక Knowledge Economy వైపుకు తీసుకుపోవాలని, ఆరోజు వేసిన ఫౌండేషన్ వల్ల ఈరోజు చాలా బ్రహ్మాండంగా సిలికాన్ వ్యాలీలో highest per capita income ఎవరంటే, మన వాళ్లు సంపాదించే పరిస్థితి వచ్చిందంటే, అది తెలుగువారికి ఉండే చొరవ. నిన్నా, మొన్న మన పిల్లలు అక్కడ ఉన్నత చదువుకోసం అమెరికా దేశానికి పోతే, అక్కడ కూడా కొన్ని ఇబ్బందులు క్రియేట్ చేశారు. కానీ, వాళ్లేమి తప్పుడు పనులు చేయడానికి పోలేదు. చదువుకోవడానికి పోయారు. Government of India కు కూడా చెప్పాం. గట్టిగా మేం పోరాడుతాం. మన పిల్లల్ని మళ్లీ సురక్షితంగా తిరిగి ఇక్కడకు తీసుకువచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని తెలియజేస్తూ, అదే సమయంలో కూడా మన పిల్లలు ఒకటే ఆలోచించాలి. బ్రోకర్లు ఉంటారు. కొంత మంది దొంగలు కూడా ఉంటారు. కొంత మంది మిమ్మల్ని మభ్య పెడతారు. వాళ్ల ఉచ్చులో పడకుండా మనం కూడా జాగ్రత్తగా ఉండి, మన రాష్ట్రానికి కూడా మంచి పేరు రావాలి, మీకు కూడా ఇబ్బందులు ఉండకూడదని చెప్పి మరొకసారి నేను అప్పీల్ చేస్తున్నాను.

ఇంకోపక్కన వినూత్నమైన వైద్య పథకాలు తీసుకువచ్చాం. బడ్జెట్‌లో రూ. 4,300.00 కోట్ల నుంచి రూ. 8,500.00 కోట్లకు కేటాయింపులు పెంచాం. ఈ సంవత్సరంలోనైతే రూ.10,032.00 కోట్లకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగినాయి. ఇంకోపక్కన ఎన్.టి.ఆర్.వైద్య సేవ క్రింద రూ. 2.50 లక్షలుంటే, అది చాలదనుకుంటే, అందరికి కూడా రూ. 5.00 లక్షల వరకు వైద్య సేవ క్రింద ఇవ్వడానికి ఏప్రిల్ మాసం ఫస్ట్ నుంచి ఈ కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇంకోపక్కన సి.ఎమ్.రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్కొక్క సారి రూ. 15 లక్షల నుంచి రూ. 16 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతోంది. ఎవరైనా పేద వారైతే, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, డబ్బుల వల్ల ఇబ్బంది పడకుండా పూర్తిగా ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంది. అనేక సేవలను, ఒకటి, రెండు కాదు. ఎన్.టి.ఆర్. బేబి కిట్స్ గానీ, ఇంకోపక్క తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ గానీ, ఇలాంటి వినూత్నమైన పథకాలు తీసుకువచ్చినాం. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు పెట్టాం. చంద్రన్న సంచార చికిత్స పెట్టాం. డయాలసిస్ పెట్టాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకైతే ఫ్రీగా డయాలసిస్ చేయడమే కాకుండా నెలకు రూ. 2,500/-

ల దగ్గర్నుంచి రూ. 3,500/- ల వరకు ఎవరైతే కిడ్నీ పేషంట్లు ఉన్నారో వాళ్లకు పెన్షన్ క్రింద ఇచ్చే పరిస్థితికి వచ్చాం. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) ఇంకోపక్క ఎన్.టి.ఆర్. వైద్య పరీక్షల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 58 లక్షల మందికి ప్రయోజనం చేకూర్చాం. Med Tech Park గురించి ఇప్పుడే చెప్పాను. జోన్ గురించి చెప్పాను. దీనికైతే ఇప్పటికే పది జాతీయ అవార్డులు, నాలుగు అంతర్జాతీయ అవార్డులు వచ్చే పరిస్థితి వచ్చింది. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) ఇంకో పక్కన ఒకప్పుడు తలసరి వైద్య పరీక్షల ఖర్చు రూ. 5,770/- లు ఉంటే, దాన్ని రూ.575/- లకు తగ్గించామంటే, 90% తగ్గించి పేదవాళ్లకు అండగా ఈరోజున మనం ముందుకుపోయే పరిస్థితికి వచ్చామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఈరోజున రాష్ట్రంలో మీరు ఒకసారి చూస్తే, 1 లక్ష 87 వేల సైకిళ్లను స్కూల్స్‌కు వెళ్లి చదువుకునే బాలికలకు ఉచితంగా ఇచ్చాం. ఈ సంవత్సరం ఈరోజు వరకు మొత్తం 3,18,102 సైకిళ్లను స్కూల్‌కు వెళ్లే బాలికలకు ఉచితంగా ఇచ్చి, చదువుకోమని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. విదేశీ విద్య కోసం రూ.10 లక్షల నుంచి రూ. 15 లక్షలకు పెంచడం జరిగింది. ఇంతవరకు ఆ విధంగా ఎక్కడా, ఎవరూ ఇవ్వలేదు. ఎంతైనా పర్వాలేదు. ఎన్ని వందల కోట్లైనా పర్వాలేదు. మెరిట్ ఉండే అభ్యర్థి చదువుకోవాలనే కలను నిజం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) ఇంకోపక్కన ఈరోజు మీరు చూస్తే, పెద్ద యెత్తున ఉద్యోగస్తులను కూడా ఆదుకున్నాం. గతంలో కూడా 43% పి.ఆర్.సి. ఫిట్‌మెంట్ ఇచ్చాం. ఇంకో పక్క అరవై సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును పెంచాం. ఇంకోపక్కన మీరు చూస్తే, 70 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్లకు 10% అదనంగా వేతనాన్ని పెన్షన్ క్రింద పెంచాం. పోలీస్ కానిస్టేబుల్స్ అందరికీ ప్రమోషన్లు ఇచ్చాం. జీవితంలో ఒకసారి, రెండు సార్లు రావాలనే ఉద్దేశంతో వాళ్లకు పదోన్నతులు కల్పించాం. నగదు రహిత వైద్య చికిత్సను అందించాం. హెల్త్ కార్డులు జారీ చేశాం. కాంట్రాక్ట్ లెక్చరర్లకు కనీసం టైమ్ స్కేలు ఇవ్వాలని, వాళ్లకు కూడా టైమ్ స్కేలు ఇచ్చే పరిస్థితికి వచ్చాం. వి.ఆర్వోలకు జీతాలు పెంచాం. అంగన్‌వాడీ వర్కర్లకు జీతాలు పెంచాం. ఆశా వర్కర్లకు పెంచాం. వెలుగు సిబ్బంది, హోం గార్డ్స్‌కు పెంచాం.

3.20 PM

నగదు రహిత వైద్య చికిత్సలకు హెల్త్ కార్డులు జారీ చేశాము. కాంట్రాక్టు లెక్చరర్స్‌కు కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని టైమ్ స్కేల్ ఇచ్చాము. వీఆర్వోలకు జీతాలు పెంచాము. అంగన్వాడీ వర్కర్లకు, ఆశా వర్కర్లకు జీతాలు పెంచాము, వెలుగు సిబ్బంది, హోమ్ గార్డులు, గ్రామ సమైఖ్యలకు animators కు పెంచాము. గోపాల మిత్రలు పెంచాము, నరేగా ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను పెంచాము ఇంత వరకు మీరు చూస్తే పైనుండే అధికారులనే కాకుండా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారిని కూడా గౌరవించాలని మూడు రెట్లు వాళ్లయొక్క జీతాలను పెంచిన ఏకైక ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వమని నేను మీకు తెలియజేస్తున్నాను. మళ్లా ఇప్పుడు ఇంటీరియం ఉంది, అలాగే సీపీఎస్ విధానంలో పనిచేసే వారు

అడిగారు కానీ సాధ్యాసాధ్యాలను మనం అనలైజ్ చేసుకుని సీపీఎస్ మన చేతుల్లోనే కాదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా ఉన్నారు. But, at the same time ఉద్యోగస్తులను ఆదుకోవడంలో అందరికంటే ముందు ఈ ప్రభుత్వం ఉంటుందని మరొక్కసారి ఈ సభద్వారా వారికి కూడా హామీ ఇస్తున్నాను. అదే సమయంలో ఏ విధంగా చేయాలనో మనం బేరీజు వేసుకుని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. నా ఉద్దేశ్యంలో ఒకటే. సమాజంలో అందరకూ న్యాయం జరుగాలి. ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు పోవాల్సిన అవసరం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను. మరొకపక్కన రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం చేసే వారు ఉన్నారు. అధ్యక్షా, డ్వాక్రా సంఘాలకు మొన్నటి వరకు ఇచ్చేది రూ.100/- ఇస్తున్నారు. ఐతే దీనివలన నామ మాత్రంగా వారికి డబ్బులు రావడం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి ఒక్క రూ.600/- లే ఇవ్వడం వారంతా చాలా సార్లు నాకు చెప్పారు. 88,296 మంది మహిళలు ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అందుకే నేను ఆలోచించాను కష్టాల్లో ఉన్నాం అయినా ఫర్వాలేదు రూ.1000/- నుండి ఒకే సారి రూ.3000/-లకు పెంచుతున్నాం. దీనిపైన రూ.265కోట్లు ఖర్చు అవుతుంది. కేంద్రం ఇవ్వడం లేదు ఇవ్వకపోయినా ఫర్వాలేదు, ఈ ఆడ బిడ్డలు కష్టపడటానికి వీలు లేదని రూ.3000/-లకు పెంచుతున్నామని నిన్ననే వారు నా దగ్గరకు వచ్చిన సందర్భంలో వారికి హామీ ఇచ్చాను. ఈ రోజు ఈ శాసనసభలో గవర్నర్ అడ్రస్ సందర్భంలో చెబుతున్నాను. మిస్ అయిన వీరికి కూడా రూ.1000/- నుండి రూ.3000/-లకు పెంచుతూ వారికి కూడా న్యాయం చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకున్నాం. తద్వారా రూ.265 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. అది కూడా ఇస్తామని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా మరొక పక్కన పెద్ద ఎత్తున ఇళ్లు నిర్మించే కార్యక్రమం రేపు తొమ్మిదవ తారీఖున అతి పెద్ద పండుగ అది గృహ ప్రవేశ పండుగ. దీనికి రూ.80వేల కోట్ల రూపాయలతో 30లక్షల ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నాం. ఇప్పటికే 11లక్షల ఇళ్లు నిర్మించాము. రేపు తొమ్మిదవ తారీఖున 04 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. మిగిలిన ఇళ్లను కూడా తొందర లోనే పూర్తి చేస్తాం. అందుకనే నేను ఒకటే ఆలోచించాను పేదవాడికి ఇంటి కలను నిజం చేయాలని అది కూడా మామూలు ఇల్లు కాదు అధ్యక్షా వారికి నచ్చిన విధంగా ఇల్లు కట్టిస్తున్నాము. పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకు ఆ టెక్నాలజీ చూసిన తరువాత, నిర్మించిన ఇంటిలోకి వెళ్లిన తరువాత ఎంత ఆనందంగా ఉన్నారంటే అంత ఆనందంగా ఉండే పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలోని ప్రజానీకానికి నేను ఒకటే విన్నవిస్తున్నాను. 2022 లోగా ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను నిజం చేసే బాధ్యతను ఈ ప్రభుత్వానిదే, అందులో అనుమానమే లేదు. ఇంటి జాగా లేకపోతే ల్యాండ్ అక్విజేషన్ చేస్తాం, ఇళ్లు కట్టిస్తాం దీనికి కూడా ఒక పద్ధతి ప్రకారం ముందుకు

పోతున్నాం. పట్టణ ప్రాంతాల్లో trunk infrastructure కానీ inside infrastructure కానీ పూర్తి చేసే బాధ్యతను తీసుకున్నాం. ఇంకొక పక్కన అధ్యక్షా, గ్రామాల్లో మీరు చూస్తే, వాడవాడలా సిమెంట్ రోడ్లు ఈనాడు మీరు చూసినప్పుడు పెద్ద ఎత్తున నాలుగు సంవత్సరాల్లో 24వేల కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు వేశాము. ఇప్పటికే ఇంకా 8వేల కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయి. ఇందుకు రూ.12000కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. రెండు సంవత్సరాల్లో నూటికి నూరు శాతం అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. ఎక్కడా మట్టిలో బురదలో తిరిగే పరిస్థితి లేకుండా పరిశుభ్రమైన గ్రామాలుగా తయారు చేస్తాం. ఎల్ఈడీ బల్బులు.. ఒకప్పుడు వీధి దీపాలు ఆరిపోయి భయంకరమైన కారు చీకటి ఉండేది. 27,52,000 బల్బులు గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఎనర్జీ పొదుపు చేసి మొత్తం రీప్లేస్ చేయగలిగాము. ఇది కూడా ఒక చరిత్ర అని మీకు తెలియజేస్తున్నాను. దేశంలోనే నంబరు వన్ మనమే ప్రారంభించాము ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. మనమే ముందుగా చేశాం తరువాత దేశం అంతటా ఫాలో అయ్యారు. నూటికి నూరు శాతం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎల్ఈడీ బల్బులు వాడకంలోకి తెచ్చిన ఏకైక రాష్ట్రం అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరొకపక్కన అధ్యక్షా ఒకప్పుడు ఆత్మనూన్యతా.. మరుగుదొడ్లు లేవు. నేను పాదయాత్ర చేసినప్పుడు చూశాను. అంతటా మరుగుదొడ్లు కావాలని అడిగారు. వారు చాలా అవమానాలు భరించే వారు. ఈ రోజున ఏమాత్రం రాజీ లేకుండా ఒకప్పటి 34 శాతం నుండి 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు వెళ్లాం. ఓడీఎఫ్‌కు వెళ్లాం. దీనిపైన రూ.4200 కోట్లు ఖర్చు పెట్టాం. నేను గర్వంగా చెప్ప గలుగుతున్నాను. ఐదు సంవత్సరాలుగా మరుగుదొడ్లు నిర్మించి ఎక్కడా బహిరంగ మల విసర్జన లేకుండా మరుగుదొడ్లను నిర్మించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ఆ కల్చర్ కూడా తీసుకు వస్తున్నాం. ముందు ఎవరూ బహిరంగ మల విసర్జన చేస్తూ అనారోగ్యానికి కారకులు కాకూడదని దీనిపై కూడా ముందుకు పోతున్నాం. ఇంకొక పక్కన చెత్త సేకరణ కూడా చేపట్టాం. ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమం తీసుకు వచ్చాం. ట్రై సైకిల్స్ పెట్టాం, ట్రై సైకిల్స్ పెట్టి ఇంటింటికి వెళ్లి చెత్త కానీ, పశువుల పేడను కాని సేకరించి వాటిని కాంపోస్ట్ షెడ్స్ నందు చేర్చుతాం. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 9వేల కాంపోస్ట్ షెడ్స్ నిర్మించాము. ఆ షెడ్స్‌నుండి కాంపోస్ట్ ఎరువుగా మార్చి ఒక యాప్ ద్వారా సందేశం పంపిస్తే తిరిగి ఆ ఎరువు మీ పొలానికి తీసుకువచ్చే పరిస్థితికి వచ్చాం. ఈ నెలలోపల అన్నీ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి పశువుల పేడను కూడా సేకరించి ఎరువుగా మార్చి తిరిగి వారి పొలానికే పంపించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంది. మరొక ప్రక్కన అధ్యక్షా, గ్రామ పంచాయితీలు 422 నిర్మించాము, ఇంకుడు గుంతలు పెద్ద ఎత్తున చేశాం, చెక్ డ్యామ్‌లు కట్టాము, ఊట చెరువులు నిర్మించాము. ఆరువేలకు పైగా అంగన్వాడీ సెంటర్స్‌ను నిర్మించాము. పశువులకు గోకులాలు కట్టాము.

326 పెద్ద గోకులాలు కట్టి 24వేల మినీ గోకులాలను ప్రజలకు శాంక్షన్ చేశాం. ఇవన్నీ కూడా ఎవరూ ఊహించని విధంగా మనం చేశాము. మంచినీటి కోసం కార్పోరేషన్ పెట్టి జలధార ప్రాజెక్టు తీసుకు వచ్చాం. రూ.22వేల కోట్లు ఖర్చుపెట్టి రాగల మూడు సంవత్సరాల్లో ఇప్పటికే రూ.16వేల కోట్లతో టెండర్లు పిలిచాము. ఇంకొక రూ.6వేల కోట్లకు పిలవాల్సి ఉంది. ప్రతి ఒక్క ఇంటికి కుళాయిద్వారా సురక్షితమైన నీటిని అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. ఇది కూడా పూర్తి చేస్తాం. ఇంకొక పక్క ఎన్‌టీఆర్ సుజల కింద రూ.1315 కోట్లతో 4500 గ్రామాల్లో మంచినీరు అందించే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరిగింది. ఇవి కాకుండా ఇంకొక ప్రక్కన భూగర్భ మురుగు నీటి పారుదల కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాం. రెండు వేల జనాభా కలిగిన గ్రామాల్లో రాగల రెండు సంవత్సరాల్లో నూటికి నూరు శాతం భూగర్భ మురుగునీటి పారుదల సౌకర్యం కల్పిస్తాం. మిగిలిన గ్రామాల్లో soak pits ఏర్పాటు చేస్తాం, దానిని కూడ Underground drainage కి తీసుకు వస్తాం. ఇవన్నీ పూర్తి అయిన తరువాత గ్రామాల్లో చెట్లు నాటేందుకు సోషల్ ఫారెస్ట్రీ నుండి ఒక అధికారిని ఉంచాము. ఇవన్నీ పూర్తి చేసి సుందరమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతాం. నేను ఎన్నోసార్లు చెప్పాను ప్రతి ఒక్క ఊరిలో చెట్లు ఉండాలి, ఆహ్లాదకరంగా ఉండాలని చెప్పాను. ఇవి జరిగితే గ్రామాలు ఒక పరిశుభ్రమైన గ్రామాలుగా, స్మార్ట్ గ్రామాలుగా తయారు అవుతాయి. ఇవి కాకుండా 110 పట్టణాల్లో రూ.4700కోట్లతో ఇప్పుడు పనులు అయ్యాయి. రూ.68వేల కోట్ల రూపాయలతో పనులు ప్రతిపాదించాము. చాలా వరకు ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఈరోజు మీరు చూస్తే water supply కానీ, drainage కానీ, roads కానీ కాలువలు కానీ మరొకప్రక్క waste energy కింద కొన్ని power plants కానీ వీధి దీపాలు కానీ మౌలిక సదుపాయాలు కానీ పూర్తి చేసి మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. ఇవన్నీ పూర్తి అయితే అటు పట్టణ, ఇటు గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుండి విద్యుత్‌ను తయారు చేసే 09 ప్రాజెక్టులు తీసుకు వచ్చాం. అవి తొందరలోనే పూర్తి అవుతున్నాయి. చెత్త నుండి కాంపోస్ట్ తయారు చేసేందుకు 38 తీసుకు వచ్చాం. మెప్మా కార్యక్రమాలు కూడా చాలా బాగున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ మీరు చూసినప్పుడు పట్టణ ప్రాంతాల్లోబ్రహ్మాండంగా, 9,58,000 ఇళ్లకు మామూలుగా గేటెడ్ కమ్యూనిటీ కంటే బ్రహ్మాండంగా ఇళ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పెద్దఎత్తున 5,29,826 ఇళ్ల పనులు పూర్తి అవుతున్నాయి. రేపు కూడా కనీసం 1.50 లక్షల ఇళ్లు ఈ సంవత్సరంలో పూర్తి చేసేవిధంగా అందులో 75వేల ఇళ్లు అన్ని విధాలుగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇంకొక పక్కన అధ్యక్షా, అమరావతి ఇక్కడే ఉన్నాం ఇక్క డ కూడా మళ్లీ 28వేల మంది రైతులు 34వేల ఎకరాల భూమి ఎంత ఉదారంగా ఇచ్చారంటే మనందరం ఎప్పటికప్పుడు

వాళ్లను మెచ్చుకోవాలి వాళ్లను అభినందించాలి, వాళ్లు స్ఫూర్తి దాతలుగా మిగిలి పోయారు. అలాంటి రైతులను మరొక్కసారి ఈ శాసనసభ ద్వారా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

3.30 PM

అక్కడి నుంచి మనం ప్రారంభించాం. రూ.39,875కోట్ల విలువ చేసే trunk infrastructure కి శ్రీకారం చుట్టాం. మొన్నే నూతన రాష్ట్రంలో నవ్యాంధ్రప్రదేశ్‌లో న్యాయ శాఖకు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాం. హైకోర్టు ఇక్కడినుంచే పనిచేస్తోంది. మొన్నే transit High Court చూశాం. చాలా బ్రహ్మాండంగా వచ్చింది. అసలు హైకోర్టు బిల్డింగు, ఒక ఐకానిక్ బిల్డింగ్ బౌద్ధ స్థూపం ఆకారంతో బ్రహ్మాండంగా వస్తోంది. ఇది కూడా అయితే ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి చాలామంది వస్తున్నారు. ఒక్కసారి అమరావతి ప్లాన్స్ చూసి, ఒక్కసారి అమరావతిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు చూసిన తర్వాత మనల్ని విమర్శించేవారే ఉండరు. కాదూ, మనం ఇంత తక్కువ సమయంలో ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేశామని ప్రతీ ఒక్కరూ అభినందించడమే కాదు, గర్వపడే రోజు వస్తుంది. అది దగ్గర్లో ఉంది అని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మన interim complex గాని, High Court తీసుకురావడం గాని, అక్కడ జరిగే కట్టడాలు గాని, Infrastructure గాని, ఇవన్నీ మీరు చూస్తే ఒక బ్రహ్మాండమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇవన్నీ కూడా పూర్తవుతాయి. నా కల, నా ఆశ ఒకటే. రాజధాని కట్టడం చాలా కష్టమైన పని. సంక్షోభం. నేను ఆరోజు ఒకటే ఆలోచించాను. ఒక క్రైసెస్‌లో opportunity వెతుక్కోవడం ఒక నాయకుడికి ఉండే విజ్ఞత, అదే నేను ప్రదర్శించాను. ఎవరు ఎన్ని చెప్పినా, ఎట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలి. తెలుగుజాతికి ఒక బ్రహ్మాండమైన నగరంగా, ప్రపంచంలోనే 5 బ్రహ్మాండమైన నగరాలలో ఒక రాజధానిగా మనది ఒకటి ఉంటుంది.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటి నగరానికి మనం శ్రీకారం చుట్టాం. చాలావరకు ప్రజలు భాగస్వామ్యం ఇచ్చారు. వాళ్లూ బాగుపడ్డారు, మనమూ బాగుపడ్డాం. ప్రపంచంలో ఉండే బెస్ట్ టెక్నాలజీస్‌ని ఉపయోగించాం. బెస్ట్

కన్సల్టెంట్స్‌ను పెట్టుకున్నాం. మనం తయారుచేస్తున్నాం అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ చేయటానికి కారణం ఈరోజు పరిపాలనలో మీరు చూస్తే ఒక సుపరిపాలనకు నాంది పలికాం. జవాబుదారీతనం తీసుకొచ్చాం. నేను ముందే చెప్పాను. ఈరోజు గ్రిడ్లతో స్టార్ట్ చేసి, మిషన్‌తో స్టార్ట్ చేసి వయాడక్ట్ వరకూ తీసుకొచ్చాం. ఈరోజు కొత్తగా నేను ఒక మాట చెప్పాను. Pre stands for Vision. విజన్ లేకుండా ఏ పని చేసినా అది random కింద ఉంటుంది. పరిపూర్ణంగా ఉండదు. ఫలితాలు రావు. అందుకనే విజన్ చాలా స్పష్టంగా, ఎన్ని కష్టాలున్నా ఒకే మాట చెప్పాను. 2022కి మూడు అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా ఉంటాం, ఉండి తీరతాం.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

2029కి నంబర్ వన్ అంటే దానికి చిరునామాగా మనం ఉంటాం. 2050కి ప్రపంచంలోనే ఒక అత్యున్నతమైన స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆ విజన్ మనం తయారుచేసుకున్నాం. ఇది సాధించడం పెద్ద కష్టం కాదు. ఫోకస్ కావాలి.

అందుకనే ఈరోజు మనం Innovation. ఒక LED Bulb is an innovation. రాజధానికి భూములు ఇవ్వడం ఒక పెద్ద innovation. రేపు రాబోయే రోజుల్లో ఎల్లుండి మళ్లీ ఒక విజన్ ఏదైతే మనం అనుకున్నామో 2019-24 మాట్లాడినప్పుడు చెబుతాను. Next level of innovations కు వెళ్తున్నాం.

మూడవది Accountability. పై నుంచి కింది వరకూ జవాబుదారీతనం. ఒక చీఫ్ సెక్రటరీ దగ్గర్నుంచి, ఒక చీఫ్ మినిష్టరు దగ్గర్నుంచి, లాస్ట్ మైల్‌లో ఉండే వార్డు మెంబరు వరకూ, లాస్ట్ మెంబర్‌లో ఉండే గ్రామాధికారి వరకూ జవాబుదారీతనం రావాలి. అందుకనే Accountability తీసుకొచ్చాం.

"D" stands for Digitalization, Viaduct. De stands for Digitalization అంటే ఎక్కడికక్కడ టోటల్‌గా computerization అవుతుంది. ఆన్‌లైన్లో ఉంటుంది. డేటా ఎవ్వరూ ట్యాంపర్ చేయలేరు. ఎవ్వరూ అబద్ధాలు చెప్పలేరు. అక్కడి నుంచీ ఆ డేటా అందరికీ అందుబాటులో ఉంటుంది. So that inter departments coordination easy అవుతుంది. ఇప్పుడు ఫైనాన్స్ ఉంది. CFMS పెట్టాం. CFMS పెట్టాం కాబట్టి ఎక్కడ డబ్బులున్నాయి, ఎక్కడ డబ్బులు లేవు, ఎవరు ఖర్చు పెట్టారు, ఎవరు ఖర్చు

పెట్టలేదు, ఎవరు ఎందుకు ఖర్చు పెట్టలేదు, ప్రయార్టీ సెక్టారులో ఎందుకు ఖర్చు పెట్టలేదో మనకు వచ్చే పరిస్థితి వస్తుంది. దానికి శ్రీకారం చుట్టాం.

Total Government లో ఈ – ప్రగతి తీసుకొచ్చాం. ఇంకొకపక్కన మీరు చూస్తే అనేక విధాలుగా మనం ముందుకు తీసుకుపోయి ఈ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టే పరిస్థితికి వచ్చాం.

అదేమారుగా ఇంకొకపక్కన "U" for Uberization. ఇప్పటికే చాలా ప్రాక్టీస్ చేశాం. గ్రామాల్లో చెత్త కలెక్ట్ చేయటం Uberization. అదేమారుగా అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ ఎవరికి కావాలంటే వాళ్లకు ఇవ్వడం Uberization. ఇంటింటికీ వెళ్లి పేడ తీసుకొచ్చి కాంపోస్ట్‌గా కన్వర్ట్ చేసి పొలాలకు పంపించడం Uberization. కొన్ని లక్షల మంది పనిచేసే వ్యవస్థను కొన్ని వేల ఆర్గనైజేషన్స్‌తో మనం చేసి ఈ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చాం. సమయం ఆదా అయింది. ఖర్చు తగ్గింది. ఇలాంటి కార్యక్రమాలతో ముందుకుపోయాం.

అదేమారుగా convergence. ఇప్పుడు నరేగా ఉంది. దేశంలో ఎక్కడా చేయలేదు. 25 డిపార్టమెంట్లతో convergence తీసుకొచ్చాం. మన డబ్బులు పెట్టాం. సిమెంట్ రోడ్లు వేశాం, అంగన్‌వాడీ భవనాలు కట్టాం, పంచాయతీ భవనాలు కట్టాం, బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటుచేసుకున్నాం. ఇంకొకపక్కన ప్లే గ్రౌండ్స్ కట్టాం. కాంపౌండ్ వాల్స్ కట్టాం. This is where this Government stands.

అదేమారుగా "T". Technology. ప్రపంచంలో ఉండే టెక్నాలజీని తీసుకొచ్చాం. IT తో అనుసంధానం చేశాం. Transformation కు దోహదం చేశాం. ఈరోజు అందుకే నేను ఇంత ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. మీ అందరి ముందు నిలబడగలుగుతున్నాను. కేంద్రప్రభుత్వం ఇన్ని ఇబ్బందులు పెట్టినా నిలదొక్కుకోగలిగామూ అంటే అదీ మన సమర్థత, మన కష్టం, మనం ఉపయోగించిన viaduct.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అందుకే అధ్యక్షా, ఇంకోపక్కన మీరు చూస్తే, persistence కూడా. నిరంతరం మనం ఒకసారి ఒక పని అనుకొని వదిలిపెట్టలేదు. మధ్యలో వదిలిపెట్టలేదు. ఏమాత్రం నీరుగార్చలేదు. నిరంతరం పర్యవేక్షించాం. వారం వారం పోలవరం మీరు చూస్తే సోమవారాన్ని పోలవరంగా మార్చుకున్నాం. నీరు – ప్రగతి పైన సమీక్షలు చేశాం. ఎన్నో సమస్యలు, అడ్డంకులు వచ్చాయి. అధిగమించాం. గట్టిగా

ప్రయత్నాలు కూడా చేశాం. దానివల్ల మనం ముందుకుపోగలిగాం. ఈరోజు అనుకున్న విజయాన్ని సాధించామని నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎవ్వరైనా పోలవరం దగ్గరకు వెళ్లి ఇన్ని సంవత్సరాల్లో, ఇంత బ్రహ్మాండంగా చేయగలిగారా లేదా చూసి వాళ్ల మనస్సాక్షిగా మాట్లాడితే నేను అభినందిస్తాను తప్ప, కళ్లు లేని కబోది మాదిరిగా మాట్లాడితే దానికి సమాధానమే లేదని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఇంత పెద్ద ప్రాజెక్టు ఎక్కడా జరగడం లేదు. జరిగే అవకాశం కూడా లేదు. అందుకే నేను ఆలోచించాను. ఒక జీవితంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టారు, మనం కూడా చెప్పుకుంటున్నాం, శ్రీశైలం జలాశయం కట్టారు. మనం చెప్పుకుంటున్నాం. కానీ ఈ contemporary గా ఇక్కడ ఉండే వ్యక్తి, చదువుకునే పిల్లలు గాని, గ్రామాల్లో ఉండేవాళ్లు గాని, రైతు గాని జీవితంలో ఈ ప్రాజెక్టు కట్టిన తర్వాత కాదు, కట్టే సమయంలో ఒకసారైనా చూస్తే ఎంత శ్రమపడ్డారో వాళ్లకు అర్థం అవుతుంది. అది చేయమని కోరుతున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అందుకే దానికి కావలసిన కార్యక్రమాలు ఏర్పాటుచేశాం. చూసినవాళ్లు అభినందిస్తూ ఉంటే నాకెంతో సంతోషం. ఎందుకు అధ్యక్షా ఈ ప్రభుత్వానికి ఇంత కష్టం. ఏ ప్రభుత్వమూ కష్టపడనంత కష్టపడుతున్నామూ అంటే ప్రజల అభినందన, ప్రజల ఆశీస్సులు. ప్రజలు దీనిని recognize చేయాలి. అందుకనే మనం చేస్తున్నాం. అందుకే నేను చెప్పాను. పోలవరం జీవనాడి. దీంట్లో రాజీనే లేదు. ఎన్ని కష్టాలైనా పెట్టని, తప్పకుండా పోలవరాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిది అని చాలా స్పష్టంగా చెప్పాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ పట్టుదలతోనే ముందుకుపోయాం. ఈరోజు విజయాన్ని సాధించాం. మీరు ఒకసారి చూస్తే అధ్యక్షా, దేశంలో, ప్రపంచంలో ఎవరూ ఎక్కడా చేయలేదు. 32,315క్యూబిక్ మీటర్లు ఒకేరోజు 24 గంటల్లో కాంక్రీటు వేసి గిన్నీస్ రికార్డు సృష్టించామంటే అదీ ఈ ప్రభుత్వం యొక్క పట్టుదల.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకొకపక్క CBIP, Government of India ఇచ్చారు. Best implementation Project 2018. అంటే దానికి చిరునామా మన పోలవరం అని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇవన్నీ కూడా ఎందుకంటే ఒక పట్టుదలకు మారు పేరుగా మనం ముందుకు పోయాం. ఇవన్నీ వస్తే కరవును, సమస్యలను అధిగమిస్తాం. అందుకనే ఈరోజు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ రాష్ట్రంలో ఉపయోగిస్తున్నాం.

People's Hub తీసుకొచ్చాం, Land Hub తీసుకొచ్చాం. భవిష్యత్తులో నేను హామీ ఇస్తున్నాను. మీ భూమి ఎవ్వరూ tamper చేసే పరిస్థితి ఉండదు. Land disputes ఉండవు. ప్రతీ ఒక్క భూమిని Geo-fencing చేస్తాం. అదేమారుగా మీరు ఆలోచిస్తే మీ ఆధార ముద్ర లేకుండా దానిని ట్రాన్స్‌ఫర్ చేసే పరిస్థితి రాదు. ప్రతీ ఒక్క రికార్డు ఆన్‌లైన్లో ఉంటుంది. ఏరోజు మీరు చూడాలన్నా మీ భూమి మీ పేరుతో ఉందా లేదా అని నేరుగా మీరు మీ యాప్‌లో చూసుకునే convenience create చేస్తాం. ఒక్క దగ్గర కూడా ఒక్క రూపాయి అవినీతి లేకుండా సుపరిపాలనకు శ్రీకారం చుడతాం. ఈరోజు మీరు చూస్తే ఎక్కడా కూడా ఇది జరగలేదు.

ఒకసారి Digitalization లో ఒక పింఛను ఇచ్చినప్పుడు, ఒకప్పుడు పింఛన్లు ఇష్టానుసారంగా left & right రాసుకొని, చనిపోయిన వాళ్ల పేర్లతో పింఛన్లు తీసుకున్నారు. కడాన దెయ్యాలు కూడా పింఛన్లు తీసుకున్న రోజు ఆరోజు. ఈరోజు దెయ్యాలు లేవు. దెయ్యాలు స్మశానంలో ఉన్నాయి. కానీ మనుషులు మాత్రం ఊళ్లల్లో ఉన్నారు. ప్రతీ ఒక్కరికీ, బ్రతికుండే వాళ్లకే పింఛను ఇచ్చే ఏర్పాటుచేసిన ఏకైక ప్రభుత్వం, ఒక్క పైసా అవినీతి లేకుండా చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదేమారుగా ఈరోజు మీరు ఒకసారి చూస్తే ఒక పింఛను విషయమే కాదు, అన్నీ కూడా transparent గా తీసుకొచ్చాం. ఒకప్పుడు ఎన్ని లక్షల ఇండ్లు కట్టారు? Left & Right డబ్బులు దోచుకున్నారు. అడ్రెస్‌లు లేవు. ఈరోజు అయితే వాళ్లు కుయ్యో మొర్రో అని బాధపడుతున్నారు. మేము ఇల్లు కట్టుకోలేదు, మా పేరు లేదు, మా పేరుతో కట్టేసుకున్నారు, మా పేరు రికార్డుల్లోకి ఎక్కించారు, మమ్మల్ని ముంచేశారు అని చెప్పి బాధపడే పరిస్థితికి వచ్చారు.

3.40 PM

ఈరోజు దానికి కూడా జియో రెఫరెన్స్, జియో ట్యాగింగ్ పెట్టాం. తప్పుడు లెక్కలు ఎవరూ రాయకుండా మొత్తం చేసే పరిస్థితికి వచ్చాం.

Global Competition Index లో మన దేశం 58వ స్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ 49వ స్థానానికి వచ్చాం. ఇంకోపక్క టాప్ 25కి రావాలనుకుంటున్నాం. Ease of doing business లో రెండో స్థానానికి వచ్చాం. Singapore లోనుండే Lee Kuan Institute విడుదల చేస్తే నంబర్ వన్ స్థానానికి వచ్చాం. World Happiness Index లో భారతదేశం 130కి పడిపోతే మనం 74 నుంచి 44 స్థానానికి వచ్చాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

రాబోయే రోజుల్లో Happiness Index లో Top 10 లో మనం ఉంటాం. నా ఆలోచన ఒకటే మనిషి అన్న వాడు ఆనందంగా ఉండాలి, స్ట్రెస్‌తోనో, బాధలతోనో బాధపడడం కాదు. Ease of doing లో అగ్రస్థానంలో ఉంటామని తెలియజేస్తున్నాను. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నానికి అనేక అవార్డులు వచ్చాయి. ఇంకోపక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని Electronics, Innovations, international.. ఇవన్నీ కూడా మనం చూసినపుడు ఎక్కడా లేనివిధంగా మనం వీటికి శ్రీకారం చుట్టాం. అనేకమందికి ఉద్యోగాలు వచ్చాయి. కడాన ఆంధ్రప్రదేశ్‌ను ఒక సేఫ్ ప్లేస్‌గా తయారుచేయాలని, ఒక సుస్థిరమైన ప్రదేశం, సుస్థిరమైన పాలన ద్వారా, సురక్షిత శాంతిభద్రతలు, ఎవరైనా తప్పుచేస్తే CC cameras, Command Control Rook, Body wear Cameras, Cyber Grid, Cyber Security, Locked House non-trick System వీటన్నింటినీ పెట్టుకొని, ఎవరు తప్పు చేసినా 24 గంటల్లో దానిని ఎస్టాబ్లిష్ చేసి ఎవరైతే దోషులున్నారో వారిని మనం యాక్షన్ తీసుకొనే

పరిస్థితులు వస్తున్నాయి. దీనివల్ల చాలా వరకు ముందుకు పోతాం. ఇవన్నీ మనం చేశాం. ప్రతిపక్షం ఏం చేశారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం ఉందా? ప్రజలు దేనికోసం మీకు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఓట్లు వేశారు. శాసనసభకు రమ్మని కదా, సభలో కూర్చోమని కదా, ప్రజా సమస్యలను చర్చించమని కదా, వచ్చారా మీరు, ఇదేనా బాధ్యత! కానీ మీకు జీతాలు మాత్రం కావాలి. మీరు శాసనసభకు రాలేని వాళ్లు జీతాలు ఎందుకు తీసుకోవాలండీ, మీటింగులు మాత్రం పెట్టుకోవాలి. ఎందుకూ టీఏ, డీఏల కోసం. అక్కడ కమిటీల మీటింగులు పెట్టుకోవాలి, ఇక్కడ అసెంబ్లీకి రారు, ఇదేనా మీ నిరసన. ఎవరికి చెబుతారు ఇవన్నీ..

ఇంకోపక్క పార్లమెంట్‌లో అక్కడ ఇష్యూలపై పోరాడవలసివస్తుందని నరేంద్రమోదీని చూస్తే బయపడిపోయి, అక్కడ మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చేసిన పని ఏంటి? పారిపోయారు, అక్కడ పోరాడే పరిస్థితి లేదు, ఒకప్పుడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడే మీరు, ఆరోజు బీజేపీతో నేను మాట్లాడితే, నేను ఆరోజు చెప్పాను, ఈరోజు చెప్పాను, నాయకుడు అనే వాడు సరైన సమయంలో, సరైన నిర్ణయం తీసుకుంటానని చెప్పి, సరైన సమయంలో నిర్ణయం తీసుకొని, ఈ రాష్ట్రానికి న్యాయం చేసి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ

(సభ్యులు బల్లలు చరిచారు)

మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చేసిన పనేంటి, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు, మీ భవిష్యత్ కోసం, మీ కేసుల కోసం ఊడిగం చేసే పరిస్థితికి వచ్చారు. ఇదెక్కడి న్యాయం. చాలా దుర్మార్గమైన కార్యక్రమం.

ఇంకోపక్కన అడుగడుగునా అడ్డం పడ్డారు. పోలవరానికి అడ్డుపడ్డారు. పట్టిసీమకు అడ్డు పడ్డారు. రాజధానిపై అడ్డుపడ్డారు, ట్రైబ్యునల్‌కు వెళ్లారు. కడాన రాజధానిలో చెరుకుతోట తగులబెట్టి కావాలని ప్రభుత్వం చేసిందని, ప్రభుత్వం చేసిన కార్యక్రమం క్రింద సృష్టించే పరిస్థితికి వచ్చారు.

కడాన విశాఖపట్నంలో మనం పెద్దయెత్తున ఇన్వెస్టర్స్ మీట్ పెడితే జనవరి 26 రిపబ్లిక్ డే నాడు వెళ్లి జల్లికట్టు స్ఫూర్తిగా నేను గొడవ చేస్తానంటే తిరిగి పంపించే పరిస్థితికి వచ్చింది. ఎంత దుర్మార్గమో మీరే అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

పట్టిసీమపై ఆరోపణలు చేశారు, ఎన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. రాజధాని కడుతూవుంటే భూమి ఇవ్వకమునుపే లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, అసలు భూమి రైతుల దగ్గర ఉంటే అవినీతి ఎక్కడ జరుగుతుందని నేను అడుగుతున్నాను. ఏదో ఇక్కడ ట్రేడింగ్

జరిగిపోయిందని, ఆపేరు చెప్పి కొందరు భూములు కొనేశారని, ఎంత దుర్మార్గమైన కార్యక్రమాలు చేశారు.

కడాన ప్రపంచ బ్యాంకు డబ్బులు ఇస్తామంటే వారికి పిటీషన్స్ పెట్టారు. పెట్టుబడిదారుల కోసం నేను అమెరికాకు వెళితే అక్కడి ఎంబసీకి, అందరికీ ఫోన్లు చేసి లేనిపోని ఆరోపణలు పెట్టి, ఎవరూ రానివ్వకుండా భయభ్రాంతులు చేశారు. కడాన ఎంత నీచంగా పోయారంటే.. ప్రపంచంలో ఇంత నీతిమాలిన ప్రతిపక్షం ఉందా అని, ప్రపంచంలోని వారంతా ఆశ్చర్యపోయేవిధంగా తప్పుడు పనులు చేశారంటే అది వీరి (ప్రతిపక్షంను ఉద్దేశించి) విజ్ఞత అని నేను తెలియజేస్తున్నాను.

అధికారులను బెదిరించారు, బస్ యాక్సిడెంట్ అయ్యింది, ఇమ్మీడియట్‌గా అందరినీ.. వేరే రాష్ట్రం వారు ఉన్నారు. వారందరినీ పోస్టుమార్టం చేసి పంపిస్తారని పోతే, నేనేమి చేస్తానంటే, బస్ యాక్సిడెంట్ అయ్యింది, కలెక్టర్‌గా నేను నా డ్యూటీని చేస్తున్నానంటే, నీవు నేను చెప్పకపోయినట్లు చేయకపోతే, నిన్ను కూడా నాతోపాటు జైలుకు తీసుకొపోతానంటే.. ఎక్కడికి పోతుంది ఈ రాష్ట్రమని అడుగుతున్నాను. చాలా దుర్మార్గమైన పనులు చేశారు.

కడాన పోలవరం కాలువను తెగ్గొట్టారు. నాకు ఆశ్చర్యం వేసింది, పోలవరం కాలువ ఎక్కడ తెగ్గొట్టకూడదో అక్కడే తెగే పరిస్థితిని తీసుకొచ్చారు. నేను ఆరోజే చెప్పాను, ఇంత దుర్మార్గం, అన్యాయం చేయడమేంటి అని చెప్పాను. ఇలాంటివి అన్నీ చేశారు.

కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడరు. త్రిపుల్ తలాక్‌పై స్పందించరు, పెరిగిన పెట్రోల్ ధరలపై స్పందించరు. ఇంకోపక్క కేసీఆర్, కేటీఆర్ ఫెడరల్ ఫ్రెంట్ భూటకపు ఫ్రెంట్. నిన్న మనం చూశాం కేసీఆర్ యొక్క గొప్పతనం, రెండుసార్లు మమతా బెనర్జీ దగ్గరకు వెళ్లాడు. ముందు వెళ్లాడు, తరువాత ముఖ్యమంత్రి అయిన తరువాత వెళ్లాడు. మొన్న ఆమెపై సీబీఐ దాడులు చేస్తే దేశమంతా ఖండించింది, కడాన నవీన్ పట్నాయక్ కూడా ఖండించాడు. కేసీఆర్, జగన్ మాత్రం ఖండించలేదు. వీళ్లు ఎంత గొప్ప నాయకులు, అంటే పిల్లి పాలు తాగుతూ నన్ను ఎవరూ చూడలేదని అనుకుంటుందన్నట్లు, వీళ్లిద్దరూ ఆడే కపట నాటకం దేశమంతా అర్థమయ్యింది. వీళ్లు నరేంద్రమోదీ ముగ్గురు కలిసి, ముగ్గురు మోదీలు కలిసి మోదీ ఫ్రెంట్ పెట్టి ఈరోజు రాష్ట్రాన్ని, దేశాన్ని భ్రష్టుపట్టించే పరిస్థితికి వచ్చారు. అలాంటి భ్రష్టు రాజకీయాలకు శ్రీకారం చుట్టింది వీళ్లేనన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

వీళ్ల ఉద్దేశం ఏమిటి? మనం కష్టపడ్డాం, నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా కేంద్రం సహకరించకపోయినా, ప్రత్యేకహోదాను ఇవ్వకపోయినా, విభజన చట్టంలోనున్న హామీలను అడుగడుగునా మనకు సహకరించక నష్టపరచిన ధైర్యంగా ముందుకు వెళ్లగలిగాం. ఈ సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను. నాలుగున్నర సంవత్సరాలో నంబర్ వన్ రాష్ట్రం ఏదంటే దానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ ఉంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

అభివృద్ధిలో, సంక్షేమంలో, ఆనందంలో, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో, మీరు ఏది తీసుకున్నా 670 అవార్డులే దీనికి సాక్షమని మరొక్కసారి మీద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

(సభ్యులు బల్లలు చరిచారు)

మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చేసే పనులన్నీ కుట్రలు, కుతంత్రాలు, చేతకానితనం, ఒకటీ, రెండు కాదు, రైతులను రెచ్చగొట్టడం, తునిలో ట్రైన్‌ను తగులబెట్టడం. నేను ఈరోజు ధైర్యంగా చెప్పాను. ఇది అవుతునే బిల్లు పెట్టాం, కాపులకు ఐదు శాతం రిజర్వేషన్స్ ఇచ్చాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

అది అయిన తరువాత ఈస్ట్ గోదావరికి పోయి కాపుల విషయం వస్తే ఇది నా పరిధిలో లేదని చెప్పారు. తునిలో ట్రైన్ తగులబెట్టడానికి ఈయన (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) పరిధిలో ఉంది, కానీ కాపులకు రిజర్వేషన్స్ ఇవ్వడం ఈయన పరిధిలో లేదు. ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను. ఇదెక్కడి ద్వంద వైకరి అని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

ఒకటీ, రెండు కాదు, చాలా దుర్మార్గంగా చేసే పరిస్థితికి వచ్చారు. లాలూచీ రాజకీయాలు ఇప్పుడే కాదు, అటు బీజేపీ, ఇటు జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ కలిసి ఈ రాష్ట్రానికి ఎన్ని విధాలా ఏమి చేయాలో అన్నీ చేసే పరిస్థితికి వచ్చారు.

కేంద్ర ప్రభుత్వం సహకరించివుంటే మనకు ఇన్ని కష్టాలు వచ్చేవా అని ఈ సభ ద్వారా అడుగుతున్నాను. ఆరోజు వీళ్లు సహకరించి మనకు ఇవ్వాల్సిన రూ.13,000 కోట్లు అధనంగా రావాలి, రూ.3,900 కోట్లు ఇచ్చారు, రూ.12,000 కోట్లు రావాలి. పోలవరానికి డీపీఆర్లు రివైజ్ చేసి, ఈవాళ నిధులు సకాలంలో మంజూరు చేసి, సకాలంలో పరిమితులు ఇచ్చివుంటే 80 శాతానికి పూర్తి చేసేవాళ్లం.

రూ.23,000 కోట్లు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ మాదిరి మనకు కూడా ఇచ్చివుంటే ఈరోజు ఏడు జిల్లాల్లో ఎంత అభివృద్ధి అయ్యేవాళ్లం. రాజధాని నిర్మాణంలో ఒక్క సంవత్సరంలో మనకు వచ్చిన ఆదాయం, అంటే కేంద్ర ప్రభుత్వానికి ట్యాక్సుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఆ డబ్బులు మనకు తిరిగి ఇచ్చిఉంటే ఎంత వెసులుబాటు వచ్చేది.

కడప స్టీల్‌ప్లాంట్, కాకినాడ పెట్రో కెమికల్స్ కాంప్లెక్స్ గానీ, దుగరాజపట్నం గానీ, విశాఖపట్నం రైల్వే జోన్ గానీ ఇవన్నీ ఇచ్చినవుంటే మనం ఎంత ముందుకు పోయేవాళ్లం.

3.50 PM

మనల్ని అన్ని సమసల్లో ఇబ్బందులు పెట్టే పరిస్థితికి వచ్చారు. మన రాష్ట్రానికి అన్యాయం చేశారు. దేశం ఏమైనా బాగుపడిందా అంటే దేశాన్ని కూడా బాగు చేయలేదు. ఈరోజు ఆర్థిక రంగం ఎన్డీయే గవర్నమెంట్ హయాంలో కుదేలయ్యే పరిస్థితికి వచ్చింది. పెద్ద నోట్ల రద్దు చూస్తే పెద్ద farse గా తయారైంది. పేద, మధ్య తరగతి కుటుంబాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జీఎస్టీ అమలు అస్తవ్యస్తంగా తయారై చాలా సమస్యలు వచ్చాయి. పెట్రోలు, డీజిల్ ధరలు అయితే ఆకాశాన్ని అంటే పరిస్థితికి వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల్లో అభద్రతా భావం వచ్చింది. ముస్లింలు అయితే ఏమి చేయాలో దిక్కు తెలియకుండా భయపడిపోయే పరిస్థితికి వచ్చారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. ఈరోజు దేశంలో 45 సంవత్సరాల్లో ఎప్పుడు లేనంత నిరుద్యోగ సమస్య వచ్చిందని కేంద్ర ప్రభుత్వం agency SSO ఇస్తే వాళ్లపైన ఒత్తిడి పెట్టి ఆ రిపోర్టు మార్చమంటే, మేము రిపోర్టు మార్చము అవసరమైతే ఉద్యోగానికి రాజీనామా చేస్తామని త్యాగం చేసినటువంటి వ్యక్తులు ఆ మెంబర్లని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా డబ్బులు ఇవ్వమని ఆర్‌బిఐ గవర్నర్‌ని బెదిరిస్తే, నేను డబ్బులు ఇవ్వను మీరు ఏమైనా చేసుకోమని, అవసరమైతే నేను ఆర్‌బిఐ గవర్నర్ పదవీ వదులుకుంటానని రాజీనామా చేశారంటే ఇవన్నీ అధికార దుర్వినియోగానికి పరాకాష్టని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

రైతుల అశాంతి చాలా దారుణం. ఏ రైతు ఆనందంగా లేడు. రెండింతల ఆదాయం మాటల్లో మిగిలింది, ఎక్కడా ప్రొక్యూర్‌మెంట్ లేదు చాలా దారుణంగా తయారయ్యారు. ఇవన్నీ కూడా చూస్తే ఒక పక్కన ముంబాయిలో రైతుల మార్చ్ గాని, ఢిల్లీలో ముట్టడించడం గానీ, తమిళనాడులో ఆందోళన గానీ ఒకదిక్కున కాదు, ఎక్కడ చూసినా.. మధ్యప్రదేశ్‌లో రైతులు ఆందోళనలు చేయడం, ఒక పద్ధతి లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. రైతుల ఆర్థికపరిస్థితిలు ఈ ప్రభుత్వ హయాంలో పాతాళానికి దిగిపోయే

పరిస్థితికి వచ్చింది. చాలా అవస్థలో ఉన్నారు. ఇంకొక దిక్కున నిరుద్యోగం అనేది పరాకాష్ట ఇది . చాలా తీవ్రంగా తయారైంది. నిరుద్యోగులంతా ఉద్యోగాలు రాలేదని నిరాశ, నిస్పృహలతో కొట్లాడే పరిస్థితికి వచ్చారు. ఇంకొకపక్కన మనల్ని గురించి మాట్లాడతారు.

నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ఒకొక్క బ్యాంకులో 15లక్షలు వేస్తామని అన్నారు. ఎక్కడ 15లక్షలు అని అడుగుతున్నాను. మీరు చెప్పారా లేదా అని అడుగుతున్నాను? ఇంకొక పక్కన రాఫేల్‌లో 43వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగితే ఎంక్వైరీ వేయమంటే వేయకుండా, సైనికుల భద్రత వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితికి వచ్చి మీరు ఈరోజు ముందరకు పోయే పరిస్థితికి వచ్చారు. దీనిపైన ఎంక్వైరీ వేయమంటే వేయరూ. కడాన సుప్రీంకోర్టుకే మీరు గ్రామర్ చెప్పే పరిస్థితికి వచ్చారు. మేము అట్లా ఇవ్వలేదు, ఇట్లా ఇచ్చాం. మేము కొత్తగా గ్రామర్ అంతా కరెక్టు చేశాం. మళ్లీ మీరు రిపోర్టు మార్చండి, జడ్జిమెంట్ మార్చండనే పరిస్థితికి వచ్చారంటే ఇదేక్కడి న్యాయమని తెలియజేస్తున్నాను. బ్యాంకులు మొత్తం చీటింగ్, అన్ని బ్యాంకులు దివాళ తీశాయి. బ్యాంకులను దోచుకున్న వాళ్లందరూ విదేశాలకు వెళ్లిపోయారు. వాళ్లు మాత్రం విదేశాలకు వెళ్లిపోతే శుభ్రంగా మీరు వీసాలు ఇప్పించి ఇప్పుడే మేము పట్టుకోస్తామని చెప్పి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఈ ప్రభుత్వం చేశాం. అగ్రిగోల్డులో అవినీతి జరిగింది. వాళ్లు సరిగా చేయలేకపోయారు. ఏమాత్రం కూడా ఉపేక్షించలేదు అందర్నీ అరెస్టు చేసి లోపల పెట్టాం. కోర్టులో ఉంది కాబట్టి కోర్టు ద్వారా ప్రయత్నం చేస్తున్నాం .. 250కోట్ల రూపాయలు ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లో పేదవాళ్లను ఆదుకోవాలి.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతీ ఒక్క ఆస్తిని కూడా జప్తి చేసి, ప్రతీ పేదవాడికి చివరి పైసా వరకు ఇవ్వాలని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. మీలో ఈ స్ఫూర్తి ఎక్కడుందని నేను అడుగుతున్నాను. అవసరమైతే ఒక యాక్టు పెట్టండి. వీళ్ల ఆస్తులను జప్తి చేయండి. ఎందుకు చేయలేకపోయారని నేను అడుగుతున్నాను. కాదు లాలూచి. మీ యాక్టుల వల్ల మేము కూడా ఇబ్బందులు పడుతున్నాం. అదే కేంద్రప్రభుత్వం అవినీతిపరుల వల్ల గట్టిగా ఉండి ఒక మంచి పటిష్టమైన నిర్ణయం తీసుకుంటే యాక్టులు తీసుకువచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇవన్నీ చేసి, దేశం అంతా అతలాకుతలం అయిపోతే ఇప్పుడు మీరు చేసేదేంటి, అందరీ మీద ఒత్తిడులు, కేసులు పెడతారు, సిబిఐ వాడతారు. ఇంకొకపక్కన నన్ను, మీరు సిబిఐని ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారని అడుగుతున్నారు? ఎస్.. విత్ డ్రా చేశాను. మీ సిబిఐ కంటే మా ఏసిబి వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంది, చాలా బాగా పనిచేస్తున్నారు, సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా

తెలియజేస్తున్నాను. మీరు ప్రత్యర్థుల పైన వాడుతున్నారు. ఇది చాలా దుర్మార్గం. మీరు నాలుగేళ్ల మునుపు ఎక్కడున్నారు. మీరు కూడా అపొజిషన్‌లో ఉన్నారు. ఆరోజు ఉండే గవర్నమెంట్ మీమీద ఇదే మారిగా చేసి ఉంటే మీరు రోడ్డు మీదకు వచ్చేవాళ్ల అని అడుగుతున్నాను. ఈరోజు మీరు చేసే తప్పుడు విధానంలో ఈడిని ఉపయోగిస్తారు. ఇంకొకపక్కన ఇన్‌కంటాక్స్‌ని ఉపయోగిస్తారు. ఇంకొకపక్కన ఒత్తిడులు పెంచుతారు పెంచి అన్ని నాయకత్వాన్ని... నేను 40ఏళ్లు రాజకీయాలు చేశాను. 40ఏళ్ల నా నాలెడ్జ్ ఉంది. నేను సక్రమైన రాజకీయాలు చేస్తే ఈదేశానికి ఒక ఆస్తి. నేనొక్కడినే కాదు. ఏ రాజకీయ నాయకుడైనా మంచి చేసే వాళ్లంతా ఈదేశానికి ఒక ఆస్తి ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవ సరముంది. ఒక కార్పొరేట్ లీడర్ రతన్ టాటా లాంటి వాళ్లు 40,50 ఏళ్లు పనిచేస్తారు. ఇంకొక పక్కన మీడియా కూడా 30,40 ఏళ్లు కష్టపడి పైకి వచ్చి ఉంటారు. అదేమారిగా మీరు చూస్తే ఆఫీసర్లు కష్టపడి ప్రతిభావంతులైన ఆఫీసర్లు కూడా వచ్చారు. ఐఎఎస్ ఆఫీసర్లు వచ్చారంటే ఒక కల. ఎవరో ఒక పాపని అడిగితే నువ్వు ఏమి అవుతావంటే, నేను ఐఏఎస్ ఆఫీసర్‌ని అవుతానంటారు. ఎందుకోసం అంటే ప్రజ లకు మేలు చేస్తాను అందుకే ఐఏఎస్ అవుతామని స్ఫూర్తి దాయకంగా చిన్న పిల్లలు కూడా చెబుతున్నారు. ఇలాంటి వాళ్లను ఇష్ట ప్రకారం 360డిగ్రీ రివ్యూ అంట.. ఎవరో ఒక ఐదుమందిని పెడతా రంట ... వాళ్లకు performance appraisal లేవంట, కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు లేవు. మీరు కడాన ముగ్గురు నలుగురు కూర్చొని వాళ్ల జాతకాలు రాస్తారండీ, ఇదేనాండీ అడ్మినిస్ట్రేషన్, ఎవరు నేర్పించా రండి, భయపడిపోయారు, భయపడిపోయి నరేంద్ర మోదీగారికి ఆయన కాలేజీకి పోయాడో లేదో నాకు తెలియదు. చాలా మంది డిస్ప్యూట్ కూడా చేస్తున్నారు. అదివేరే విషయం కానీ వ్యవస్థలను పతాన వ్యవస్థలకు తీసుకువెళ్లారు. చాలా దుర్మార్గం. చాలా బాధాకరం అందరికంటే ముఖ్యంగా నాయకులను తయారు చేయడం చాలా కష్టం. ఏ ఫీల్డైనా, అలాంటి నాయకులను పతానవస్థకి తీసుకువస్తే , దేశానికి పతనం తప్పదు. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. కడాన మీకు కావలసింది, కేసిఆర్, జగన్ లాంటి నాయకులే కావాలి. ఈదేశంలో అది కుదరదు. ఎవరు పాటికి వాళ్లుంటారు. సిబిఐ ఆఫీసర్‌ని కమీషనర్ ఆఫ్ పోలీసు మీదకు ఆదివారం పంపించారు. వేరే రోజు దొరకలేదా అని అడుగుతున్నాను. ఇంత దుర్మార్గమైన విధానం. అది నాలుగైదు సంవత్సరాలు ముందు జరిగిన శారదా స్కాంలో ఎలెక్షన్ ముందు మీకు జ్ఞాపకం వచ్చింది. అందరిని ఫిక్స్ చేస్తున్నారు. అందరినీ భయభ్రాంతులు చేస్తున్నారు. ఎక్కడికక్కడ భయపెడుతున్నారు. మేము రాత్రింబవళ్లు ఎందుకు ఆలోచిస్తామండి. ఒక్క చిన్న తప్పు చేయకూడదని టెక్నికల్‌గా,లీగల్‌గా తప్పు చేయకుండా ఉండాలని, నీతినిజాయితీగా ఉండాలని... నేనుఅందుకే నరేంద్ర మోదీ గారికి ఒక మాట చెప్పాను.రూ.500, రూ.2000లు రద్దు చేయండి. రూ.100,200లు పెట్టండి. ఈ ఎలెక్షన్స్‌లో డబ్బులు పంచే పని పోతుంది. మొత్తం డిజిటల్ కరెన్సీ

తీసుకురండి. కావాలంటే digital currency కి cost effectiveగా compare to physical currency తెమ్మని నేనే చెప్పాను. అది తీసుకువస్తే ఈ బాధ లేదు. ఎందుకు మేము ఇంత కష్ట పడాలి. కష్టపడి ఎందుకు డబ్బులు పైన ఆధారపడాలి. కష్టపడిన వ్యక్తులు, నిజాయితీగా ఉండే వ్యక్తులు భయపడుతూ పనిచేయాలా అండి. ఎవరి కోసం ప్రతీరోజు భయపడుతూ పని చేయాలండి. అందుకే నేను ఆలో చించాను. నాకష్టాజీతం ప్రజలకు వెళ్లాలి కాబట్టి పసుపు-కుంకుమ కింద నా ఆడబిడ్డలకు ఒకొక్కరికి పది వేల రూపాయలు ఇచ్చానంటే అది నా స్ఫూర్తి .

(సభ్యులు బల్లలు చరిచారు)

ముసలి వాళ్లను వాళ్ల పిల్లలు చూసుకోకపోయిన నేను పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పాను. పెద్ద కొడు కుగా ఉండి నా నిజాయితీ నిరూపించుకొని భవిష్యత్తులో కూడా చేస్తానని చెప్పాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇలాంటివి మనం చేస్తూంటే, మీరు చేసేవన్నీ చేసి... దేశాన్ని భ్రష్టు పట్టించి ఇబ్బందులు పెట్టి ఎన్ని పనులు చేయాలో అన్ని పనులు చేస్తున్నారు. నేను అందుకనే ఒక్కటే చెబుతున్నాను. ఈరోజు నాలుగున్నర సంవత్సరాలు మనం చేసిన పనుల వల్ల ఒక తృప్తి.. నా రాజకీయ జీవితం 40ఏళ్లు మొదటి సారి 1978లో నేను ఈ అసెంబ్లీకి ఎంటర్ అయ్యాను. 40సంవత్సరాలు పైన కంప్లీట్ చేశాను. అదేమా రిగా ముఖ్యమంత్రిగా కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో highest record నాదే. మళ్లీ నవ్యాంధ్రప్రదేశ్‌లో ఫస్ట్ టైం ముఖ్యమంత్రి అయ్యాను. దేశ రాజకీయాలు ప్రభావితం చేసే విధంగా అనే విధాలుగా ప్రధాన మంత్రు లను ఎంపిక చేశాం, ప్రధానమంత్రులతో పనిచేశాం, అదేమారిగా ప్రధానమంత్రులు నాపై కోపం పడినా కూడా పనిచేసిన సందర్భాలున్నాయి. కానీ ఈరోజు ఒకటి ఆలోచిస్తే ఈనాలుగున్నర సంవత్సరాల్లో నేను చేసిన పనులు నాజీవితంలో ఎప్పుడూ చేయలేదు. అలాంటి తృప్తి ఆనందం నాకు ఉందని చెప్పి తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఒక ఊరులో ఒక ఆడబిడ్డ నా అన్న నాకు పసుపు-కుంకుమ కింద పదివేల రూపాయలు పంపించాడు. నా తల్లిదండ్రులు, నా అన్నదమ్ములు ఇద్దరు ఇవ్వలేదు.కానీ రక్తానుబంధం పనిచేయలేదుగానీ పూర్వ జన్మ అనుబంధం పనిచేసిందని మా ఆడబిడ్డ చెప్పినప్పుడు ఒక అన్నగా నేను గౌరవించినప్పుడు దాని కంటే తృప్తి ఏముందని తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఒక కన్న తండ్రి, పిల్లలు చూసుకోకపోతే, ఇంట్లో వాళ్లు గౌరవించకపోతే నేను ఈరోజు రెండువేలరూపాయలు పంపిస్తే అక్కడ ఉండే కోడలు కూడా ఆయన్ని గౌరవించి ఆయన ఒకటే అంటున్నాడు...

సా.4.00

నా పెద్ద కొడుకు రెండు వేల రూపాయలు పంపించాడు కాబట్టి మీరు నన్ను గౌరవిస్తున్నారని అంటున్నాడు. దానికంటె నాకు ఆనందం ఏముంటుంది? అలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాం. మనిషి పుట్టుక నుంచి చనిపోయేవరకు శ్రద్ధ పెట్టాం. బిడ్డ గర్భంలో ఉన్నప్పటినుంచి వారు పెరిగి పెద్దవారై వృద్ధాప్యం తరవాత చనిపోయేవరకు వారికి గౌరవప్రదమైన వీడ్కోలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. సింగపూర్ మాజీ అధ్యక్షులు రాసిన థర్డ్ వరల్డ్ టు ఫస్ట్ వరల్డ్ అనే పుస్తకంలో "ఒక ప్రాంత భవిష్యత్తు ఆ ప్రాంత సహజవనరులపైన మాత్రమే ఆధారపడి ఉండదు. ఆ వనరులన్నింటినీ సద్వినియోగం చేసి సంపద సృష్టించి ఆ సంపద పంపిణీలో తన ప్రజలందరినీ సంపన్నులను చేసేదే సమర్థ నాయకత్వం. ఇది చారిత్రక సత్యం. ఏ యుగంలోనైనా ఇది వాస్తవం. చరిత్రలో మాటల నాయకులు కొట్టుకుపోతారు. చేతల నాయకులే చరిత్రలో నిలుస్తారు. ఇది అక్షర సత్యం" అని చెప్పారు. సింగపూర్ చాలా చిన్న దేశం. మన రాష్ట్ర వైశాల్యంలో 1/200 ఉంటుంది. చాలా చిన్న దేశం. మన రాష్ట్ర జనాభా 5కోట్లు అయితే ఆ దేశ జనాభా యాభై లక్షలు. మన జనాభాలో పదోవంతు ఉంటుంది. అలాంటి చిన్న దేశం. వాస్తవంగా చెప్పాలంటే ఒక మత్స్యకార గ్రామాన్ని మహానగరంగా నిర్మించారు. అమెరికా ఉత్తర కొరియాల మధ్య విబేధాలను పరిష్కరించుకొనే దేశంగా సింగపూర్ తయారైనదంటే అది వారి నీతి, నిజాయతీ, వారు చూపించిన చొరవ, అక్కడున్న పటిష్టమైన నాయకత్వం, శాంతిభద్రతలని మీకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ చేయడం పెద్ద కష్టం కాదు. మనం కూడా ఆ దిశలో ముందుకెళ్లాలి. గత నాలుగున్నర సంవత్సరాలుగా మనం ఏమి చేశామో గవర్నర్‌గారి ప్రసంగంలో అవన్నీ చెప్పుకున్నాం. వచ్చే ఆర్థికసంవత్సరానికి కావలసిన బడ్జెట్‌ను ఆర్థికమంత్రిగారు సభలో ప్రవేశపెట్టారు. ఎల్లుండి మరొకసారి 2019-24వరకు ఏమి చేయబోతున్నామో మనమందరం సమష్టిగా ఆలోచిద్దాం. ప్రజలకు ఒక మంచి సంకల్పం ఈ సభద్వారా ఇస్తూనే భవిష్యత్తులో మనం ఏమి చేస్తామో వారికి కూడా చెప్పాల్సిన అవసరముంది. దానికి శ్రీకారం చుడదామని సభకు తెలియజేస్తున్నాను. ఈ నాలుగున్నర సంవత్సరాలలో మనం ఏమి చేశామో వారికి చెప్పాలిన అవసరముంది. ఈ నాలుగున్నర సంవత్సరాలలో మనం చేసిన పనులన్నీ చర్చించుకున్నాం. ఆ చర్చలో చాలామంది భాగస్వాములయ్యారు. ప్రజలు కూడా చాలా ఉత్సాహంతో మనకు సహకరించారు. ఇలాంటి చరిత్ర సృష్టించే సమయంలో నేను ముఖ్యమంత్రిగా ఉండడం ఈ సభలో మంత్రులుగా, సభ్యులుగా అందరూ ఉండడం, మనవలన ఈ రాష్ట్రానికి న్యాయం జరిగినందుకు నేనెంతో

గర్వపడుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. అందరికీ నమస్కారం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

MR.SPEAKER: Now, the question is;

That the following motion moved by Sri Koona Ravi Kumar is before the House. That an address presented to the Governor as follows;

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the 13th Session are deeply grateful to the Governor for the address which he has pleased to deliver to the Legislative Assembly on 30th January, 2019".

(PAUSE)

The motion was carried.

MR.SPEAKER: Now, the Government resolution is moved by the Hon'ble Chief Minister.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ తీర్మానం ఇంతకు ముందు సమైక్య ఆంధ్ర రాష్ట్రంలో కూడా పెట్టడం జరిగింది. మతమార్పిడి చేసుకున్న షెడ్యూల్డు కులాల క్రిస్టియన్లకు, ఇతర షెడ్యూల్డు కులాలవారితో సమాన హోదాకు అవసరమైన రాజ్యాంగ సవరణకై భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ చేయనున్న తీర్మానం. ఎందుకంటే, చాలామంది షెడ్యూల్డు కులాలవారు మతం మార్చుకుని క్రిస్టియన్లు అవుతున్నారు. కానీ వారు ఆర్థికంగా పైకి వచ్చే పరిస్థితి ఉండదు. వారు మతం మార్చుకున్నారని వారిని బీసీ–సి గ్రూపులో చూపుతున్నారు. దీనివలన వారికి చాలా అన్యాయం జరుగుతున్నది. ఇంతకు మునుపు కూడా ఒక తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాం. మరలా మరొక తీర్మానానికి శ్రీకారం చుట్టి ఈరోజు చేస్తున్నాం. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ఎస్సీల మనోభావాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

మత మార్పిడి చెందిన షెడ్యూల్డ్ కులాల క్రిస్టియన్లకు ఇతర షెడ్యూల్డ్ కులాల వారితో సమాన హోదా కల్పనకు అవసరమైన రాజ్యాంగ సవరణకై భారత ప్రభుత్వాన్ని కోరుతూ

ఆంధ్రప్రదేశ్ శాసన సభ తీర్మానం

తేదీ:06.02.2019

మన సమాజంలో అంతర్భాగమైన కుల వ్యవస్థ మనుషుల మధ్య అడ్డుగోడలు సృష్టించింది. తరతరాల వారసత్వంగా వస్తున్న కుల వ్యవస్థ అసమానతలను పెంచి పోషించింది. హిందూ మత విశ్వాసాలను అనుసరిస్తున్న ప్రజలను కులవ్యవస్థ సామాజిక వర్గాలుగా విడదీసింది. ఎంతో వివక్షకు కారణమయ్యింది. పుట్టుక ఆధారంగా వారి సంతతికి సామాజిక గౌరవం, హోదా, హక్కులు లభిస్తున్నాయి. ఉన్నత వర్గాలవారే హక్కులు, సామాజిక గౌరవాన్ని అనుభవిస్తూ అట్టడుగు వర్గాల వారు హక్కులకు దూరమై ఆఖరికి జీవనోపాధికి ఎంచుకున్న వృత్తుల్లోనూ అపరిశుభ్రంగా భావించే వృత్తులను బలవంతంగా ఎంచుకోవాల్సింది. అస్పృశ్యత కులవ్యవస్థలో అంతర్భాగమైంది.

తత్ఫలితంగా వారు దోపిడీకి, అణచివేతకు గురవుతున్నారు. పేదరికంలో మగ్గుతున్నారు. సామాజికాభివృద్ధిలో అర్ధవంతమైన భాగస్వామ్యం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే అభివృద్ధికి దూరంగా మానవ హక్కులను నిరాకరించినట్లయ్యింది.

కులవ్యవస్థ నుంచి ఎదురవుతున్న అవమానాలు,అణచివేతను, ఆధిపత్యాన్ని తప్పించుకుని స్వేచ్ఛగా, సగౌరవంగా జీవించాలన్న ఆంకాంక్షతో అట్టడుగు వర్గాలవారు మత విశ్వాసాలు మార్చుకుంటున్నారు. హిందూ సమాజంలో ఇమడలేక దళితులు క్రైస్తవ, బౌద్ధ, సిక్కు మతాలకు మారిపోయారు. కానీ కులవ్యవస్థ జాడ్యం అక్కడ కూడా వెన్నాడుతోంది. ఆయా మతాల్లో వారు వేరుగా ఒక సమూహంగా వుండాల్సిన దుస్థితి నెలకొంది. అక్కడా సమానత్వం లేదు. సమభావం లేదు. ఫలితంగా వారి మతమార్పిడి ఉద్దేశం నెరవేరలేదు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో కులవ్యవస్థ ఏర్పర్చిన అసమానతలను తొలగించడానికి భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ వారి కృషి, మేధస్సుతో రచింపబడిన భారత రాజ్యాంగం ద్వారా పొందిన విధివిధానాల ద్వారా ఉపాధి, విద్యలో షెడ్యూల్డ్ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. అస్పృస్యత నిర్మూలనకు, దురాగతాల నిర్మూలనకు చట్టాలు చేయబడి, సామాజిక ఆర్థికాభివృద్ధికి ఉపప్రణాళికలను అమలు చేయడం జరిగింది.

ఆర్టికల్ 341 ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి రాజ్యాంగ ఉత్తర్వు 1950 మరియు 1976 రాజ్యాంగ సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో 59 కులాలను షెడ్యూల్డు కులాల జాబితాలో చేర్చారు. ఆ ఉత్తర్వు

ప్రకారం 'Not withstanding anything contained in paragraph 2, no person who profess a religion different form Hindu, shall be deemed to be a member of Scheduled Castes' అని పేర్కొన్నారు. ఈ పేరాను 1956లో సవరించి సిక్కులను, 1990లో మరో పర్యాయం సవరించి బౌద్ధులను షెడ్యూల్డ్ కులాల పరిధిలోకి తెచ్చారు. అలా షెడ్యూల్డు తరగతుల వారు బౌద్ధ మతంలో చేరినా, సిక్కు మతంలో చేరినా వారికి యధావిధిగా రాజ్యాంగబద్ధమైన షెడ్యూలు తరగతుల రిజర్వేషన్లు, అస్పృశ్యత, దురాగతాలకు వ్యతిరేకంగా అందజేసే రక్షణ, సామాజిక ఆర్ధికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వర్తింపజేశారు. క్రైస్తవ మతంలో చేరిన షెడ్యూల్డ్ కులాల వారికి వీటిని నిరాకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977లో జీవోనెం 341 dt.30.8.1977 తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్ధిక సంస్థ ద్వారా అమలయ్యే Non Statutory రాయితీలైన ఆర్ధిక భద్రతా పథకాలు దళిత క్రిస్టియన్లకు వర్తింపజేశారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ జీవో 191 తేదీ 29.07.1986 ద్వారా షెడ్యూల్డ్ హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వారికి 12% ప్రవేశాలను కల్పించింది.40% బీసీలకు కేటాయించిన గృహాలలో 10% గృహాలను మైనారిటీలకు (క్రిస్టియన్లు కలిపి) సాంఘిక సంక్షేమ శాఖ జీవో 90 తేదీ 24.9.2001 ద్వారా 10% శాతం గృహాలను మైనారిటీలకు కేటాయించింది. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లను కూడా వర్తింపజేస్తూ జీవో తెచ్చింది.

సామాజిక దురాచారాలైన అస్పృశ్యత, అంటరానితనాన్ని, మరియు అణచివేతను అధిగమించడానికి తమ పూర్వీకులు క్రైస్తవ మతానికి మారినా, ఆశించిన ఫలితాలు రాలేదని ప్రభుత్వానికి కొందరు వ్యక్తులు, సంస్థల నుంచి అభ్యర్ధనలు, విజ్ఞప్తులు అందుతున్నాయి. క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారి సామాజిక ఆర్ధిక పరిస్థితులు మరియు సామాజిక రుగ్మతలు అలాగే ఉండిపోయాయి. వెలివేసినట్లుగా గ్రామానికి దూరంగా నివసిస్తూ అవే ఆచార వ్యవహారాలను పాటిస్తూ ప్రతికూలతలను ఎదుర్కొంటున్నారు. చట్టబద్ధమైన రాయితీల విషయంలో దళిత క్రిస్టియన్లకు మరియు సిక్కుమతం, బౌద్ధమతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారి మధ్య వివక్ష ఉంది.

సమ్మిళిత విధానంతో సమాజంలోని అన్ని వర్గాల వారు అభివృద్ధి ఫలాలను అనుభవించాలన్న ఉద్దేశంతో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారి విజ్ఞప్తులు సబబుగా భావించి మరియు వారు క్రైస్తవ మతం స్వీకరించిన తరువాత కూడా అస్పృశ్యత లాంటి దురాచారాలకు గురవుతున్నారని భావించి వారు సిక్కుమతం మరియు బౌద్ధమతంలోకి మారిన వారితో సమానంగా చూడాలని నిశ్చయించింది.

కావున క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారికి కూడా షెడ్యూల్డ్ కులాల హోదాను కల్పించడానికి అనువుగా రాజ్యాంగ సవరణ తేవాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్ధించాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇందువల్ల ఏ మతానికి చెందిన వారయినా సమాన హక్కులు, రక్షణ, మరియు రాయితీలు షెడ్యూల్డ్ కులాల వారితో సమానంగా పొందే అవకాశం ఏర్పడుతుంది.

4.10 PM

శ్రీ నారా చంద్రబాబు నాయుడు.. : అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించవలసిందిగా అందర్నీ కోరుకుంటూ మనం ఏదైతే ఇందులో చెప్పామో పేదరికమే ఒక క్రైటీరియాగా తీసుకోవాలి. మతాలు కాదు, కులాలు కాదు, ప్రాంతాలు కాదు. ఎక్కడ పేదరికం ఉంటే అక్కడ ఉండవలసిన అవసరముంది. వారసత్వంగా మనం ఒకసారి ఆలోచిస్తే షెడ్యూల్డ్ కూలాలకు గానీ, షెడ్యూల్డ్ తెగలకు గానీ ఆస్తులు ఉండవు. వాళ్ల శారీరక కష్టమే వాళ్లకు డబ్బులు సంపాదించే మార్గముంటుంది. వెనుకబడిన వర్గాలు కూడా చేతివృత్తులు, కులవృత్తుల ఆధారంగా ముందుకు పోతారు. అందుకే ఈ ప్రభుత్వం ఒకటే ఆలోచించింది. అటు ముస్లిమ్‌లు గానీ, ఇటు క్రిస్టియన్లు గానీ, ఎస్సీలు గానీ ఎవరైతే ఉన్నారో మతాలకు అతీతంగా ఆలోచించి ప్రతీ ఒక్కరికీ న్యాయం చేయాలి. అందుకే చాలా సార్లు చెప్పాను. నా మతం పేదరికం, నా కులం పేదరికం. పేదవాళ్లు ఎక్కడుంటే అక్కడ తెలుగుదేశం పార్టీ ఉంటుంది. వాళ్లకు అండగా నిలబడుతుంది. వాళ్లకు న్యాయం చేస్తుంది. అందుకే ఈ సభ ద్వారా మనమందరం ఆలోచించేది ఎవరైతే షెడ్యూల్డ్ కులాల వారున్నారో వారికి అన్యాయం జరుగుతున్నది. కాబట్టి మనమందరం కూడా ఎవరైతే క్రిస్టియన్ మతంలో చేరినా, లేదా ఏ మతంలో చేరినా వాళ్లు ఏ కులంలో అయితే పుట్టారో ఆ కులంలో ఉండే ఇబ్బందులన్నీ ఇంకా వారిని వెంటాడుతున్నాయి కాబట్టి వాళ్లకు తప్పకుండా షెడ్యూల్డ్ కులాల్లో వచ్చే అన్ని రిజర్వేషన్లు గానీ, అన్ని వసతులు గానీ వర్తింప చేసే విధంగా భారత ప్రభుత్వం నిర్ణయం చేయవలసిన అవసరముంది. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరూ బలపరచి ఆమోదించవలసిందిగా మరొక్కసారి అందర్నీ కోరుకుంటూ ఆమోదిస్తారని ఆశిస్తూ అందరికీ నమస్కారాలు. జైహింద్.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

MR.SPEAKER: Philip garu...

Sri PHILIP C.TOCHER: On behalf of the Christian Community of our State of Andhra Pradesh, I thank our Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu garu for his kind gesture towards the Christian Community. Help for the community has been extended from time to time in every welfare aspect. I support this resolution totally on behalf of all Christian Community.

Thank you Sir.

శ్రీమతి బి.యామినీబాల(శింగనమల) : ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు ఒక చరిత్ర. గతంలో ఉన్న అంశాలు, నేడు ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా, రాబోవు దినాల్లో కూడా గుర్తించి అన్ని వర్గాల వారికి కూడా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ

తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. గతంలో ఉన్న రాజ్యాంగబద్ధమైన చట్టాలు మార్పులతో సహజంగానే మతం, కులం అన్నటు వంటిది భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. అటువంటి సమయంలో మన నవ్యాంధ్రప్రదేశ్‌లో నూతన ఒరవడులను తీసుకొచ్చి ఇన్ని డైవర్సిటీలు ఉన్నటు వంటి కుల, మతాలు ఎన్ని ఉన్నప్పటికీ కూడా ఐకమత్యం అన్న దానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతీ ఒక్క వర్గాన్ని కూడా ఈరోజు సమ సమాజంలో వారు కూడా మానవులు, మనతోపాటే నివసిస్తున్నారు వారికి కూడా కావలసిన హక్కులు, చట్టాలు, బాధ్యతలు ఉండాలన్న అంశంతోటి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం, ఈరోజు అగ్రకులాల్లో ఉన్నటు వంటి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారందరికీ కూడా ఈరోజు కార్పోరేషన్ల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి కళ్లల్లో ఆనందాన్ని చూడాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలకు నాంది పలికారు.

అధ్యక్షా, ఒకసారి మనం ఆలోచన చేసినప్పుడు దళిత క్రైస్తవుల గురించి ఇప్పటి వరకూ ఎవరూ కథలు, ప్రార్ధనలు చేసి పాటలు పాడినవారే గానీ ఇంత లోతుగా ఆలోచించి బి.సి.సి. ఒక శాతం రిజర్వేషన్ ఉన్న వారి గురించి ఒక మంచి తీర్మానం తీసుకు రావడం జరిగింది. ఈ రోజు సభలో ఉన్న అన్ని వర్గాలు, జాతులు, తెగలు, కులాలు, మతాలు అన్నింటినీ కూడా గౌరవిస్తూనే వారికి కూడా సమ సమాజంలో తగు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఒక మంచి సంకల్పం, ఆ సంకల్పానికి అందరూ సహకరించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

అధ్యక్షా, ముఖ్యంగా క్రీస్తు జన్మ అన్నది లోకానికి వెలుగు అని చెబుతారు. ఆ క్రైస్తవ మతంలో కూడా క్షమా గుణం చాలా గొప్పదని చెబుతారు. ముఖ్యంగా బైబిల్ అంతా చదివితే 365 సార్లు భయపడుకుము అన్న పదం కనిపిస్తుంది. ఎందుకంటే ఆరోజు రాసినప్పుడు,చెప్పినప్పుడు ఉన్న వారు ఎవరో గానీ ప్రతీరోజూ మనం ఎదుర్కొనే సమస్యలకు ఒక ధైర్యాన్ని, నమ్మకాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ మతంలో ఎందుకు చేరాము అన్న దానికి పూర్వాపరాలను ఒకసారి ఆలోచిస్తే సువిశాల భారతదేశంలో వర్గాల వారీగా, పనుల వారీగా విభజన చెంది, తిరిగి తారతమ్యాలు తారాస్థాయికి చేరుకున్నప్పుడు కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు విభేధాలతోటి కులాలనే వృత్తులుగా, వృత్తులనే మరలా మతాలుగా తిరిగి ఈ గజిబిజి నుంచి భయపడిన అత్యల్ప వర్గాలకు దిక్కుతోచని పరిస్థితులున్నాయి. ఆ దిశగా ఇందాక తీర్మానంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా సిక్కులకు మరీ ముఖ్యంగా బౌద్ధులకు కూడా డా.అంబేద్కర్ గారు సరైన ప్రాధాన్యత ఇచ్చారు. ఆ దిశగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానం దళిత క్రైస్తవులకు ఒక భరోసాను, నమ్మకాన్ని ఇచ్చి ఈరోజు ఈ తీర్మానంలో సకల సౌకర్యాలు దళితులకు ఏ విధంగా ఉన్నాయో వీరికి కూడా ప్రతిపాదించాలని ఒక మంచి తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈ క్రొత్త తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తున్న ఈ తరుణంలో ఇదొక శుభ పరిణామం. ఆ దేవ దేవుని ఆశీర్వాదాలు గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, this is a very good resolution. క్రైస్తవుల మతంలోకి ఇతర షెడ్యూల్డ్ కులాల్లో పుట్టినప్పటికీ కూడా ఎంతో peace loving people.. క్రైస్తవులు. వాళ్లు నిజ జీవితంలో ప్రతీ ఆదివారం చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తారు. షెడ్యూల్డ్ కులాల వాళ్లు కేవలం మతం పరంగా వాళ్లకు జన్మత: వచ్చిన హక్కును మార్చే పరిస్థితి ఉండకూడదు. కాబట్టి ఈ తీర్మానాన్ని నేను పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను.

MR. SPEAKER: Resolution moved. Now, the question is:

మత మార్పిడి చెందిన షెడ్యూల్డ్ కులాల క్రిస్టియన్లకు
ఇతర షెడ్యూల్డ్ కులాల వారితో సమాన హోదా కల్పనకు
అవసరమైన రాజ్యాంగ సవరణకై భారత ప్రభుత్వాన్ని కోరుతూ
ఆంధ్రప్రదేశ్ శాసన సభ తీర్మానం
తేదీ:06.02.2019

మన సమాజంలో అంతర్భాగమైన కుల వ్యవస్థ మనుషుల మధ్య అడ్డుగోడలు సృష్టించింది. తరతరాల వారసత్వంగా వస్తున్న కుల వ్యవస్థ అసమానతలను పెంచి పోషించింది. హిందూ మత విశ్వాసాలను అనుసరిస్తున్న ప్రజలను కులవ్యవస్థ సామాజిక వర్గాలుగా విడదీసింది. ఎంతో వివక్షకు కారణమయ్యింది. పుట్టుక ఆధారంగా వారి సంతతికి సామాజిక గౌరవం, హోదా, హక్కులు లభిస్తున్నాయి. ఉన్నత వర్గాలవారే హక్కులు, సామాజిక గౌరవాన్ని అనుభవిస్తూ అట్టడుగు వర్గాల వారు హక్కులకు దూరమై ఆఖరికి జీవనోపాధికి ఎంచుకున్న వృత్తుల్లోనూ అపరిశుభ్రంగా భావించే వృత్తులను బలవంతంగా ఎంచుకోవాల్సింది. అస్పృశ్యత కులవ్యవస్థలో అంతర్భాగమైంది.

తత్ఫలితంగా వారు దోపిడీకి, అణచివేతకు గురవుతున్నారు. పేదరికంలో మగ్గుతున్నారు. సామాజికాభివృద్ధిలో అర్థవంతమైన భాగస్వామ్యం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే అభివృద్ధికి దూరంగా మానవ హక్కులను నిరాకరించినట్లయ్యింది.

కులవ్యవస్థ నుంచి ఎదురవుతున్న అవమానాలు,అణచివేతను, ఆధిపత్యాన్ని తప్పించుకుని స్వేచ్ఛగా, సగౌరవంగా జీవించాలన్న ఆంకాంక్షతో అట్టడుగు వర్గాలవారు మత విశ్వాసాలు మార్చుకుంటున్నారు. హిందూ సమాజంలో ఇమడలేక దళితులు క్రైస్తవ, బౌద్ధ, సిక్కు మతాలకు మారిపోయారు. కానీ కులవ్యవస్థ జాఢ్యం అక్కడ కూడా వెన్నాడుతోంది. ఆయా మతాల్లో వారు వేరుగా ఒక సమూహంగా వుండాల్సిన దుస్థితి నెలకొంది. అక్కడా సమానత్వం లేదు. సమభావం లేదు. ఫలితంగా వారి మతమార్పిడి ఉద్దేశం నెరవేరలేదు.

స్వాతంత్ర్యానంతరం దేశంలో కులవ్యవస్థ ఏర్పర్చిన అసమానతలను తొలగించడానికి భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ వారి కృషి, మేధస్సుతో రచింపబడిన భారత రాజ్యాంగం ద్వారా పొందిన విధివిధానాల ద్వారా ఉపాధి, విద్యలో షెడ్యూల్డ్ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. అస్పృస్యత నిర్మూలనకు, దురాగతాల నిర్మూలనకు చట్టాలు చేయబడి, సామాజిక ఆర్థికాభివృద్ధికి ఉపప్రణాళికలను అమలు చేయడం జరిగింది.

ఆర్టికల్ 341 ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి రాజ్యాంగ ఉత్తర్వు 1950 మరియు 1976 రాజ్యాంగ సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో 59 కులాలను షెడ్యూల్డు కులాల జాబితాలో చేర్చారు. ఆ ఉత్తర్వు

ప్రకారం 'Not withstanding anything contained in paragraph 2, no person who profess a religion different form Hindu, shall be deemed to be a member of Scheduled Castes' అని పేర్కొన్నారు. ఈ పేరాను 1956లో సవరించి సిక్కులను, 1990లో మరో పర్యాయం సవరించి బౌద్ధులను షెడ్యూల్డ్ కులాల పరిధిలోకి తెచ్చారు. అలా షెడ్యూల్డు తరగతుల వారు బౌద్ధ మతంలో చేరినా, సిక్కు మతంలో చేరినా వారికి యధావిధిగా రాజ్యాంగబద్ధమైన షెడ్యూలు తరగతుల రిజర్వేషన్లు, అస్పృశ్యత, దురాగతాలకు వ్యతిరేకంగా అందజేసే రక్షణ, సామాజిక ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వర్తింపజేశారు. క్రైస్తవ మతంలో చేరిన షెడ్యూల్డ్ కులాల వారికి వీటిని నిరాకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977లో జీవోనెం 341 dt.30.8.1977 తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ ద్వారా అమలయ్యే Non Statutory రాయితీలైన ఆర్థిక భద్రతా పథకాలు దళిత క్రిస్టియన్లకు వర్తింపజేశారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ జీవో 191 తేదీ 29.07.1986 ద్వారా షెడ్యూల్డ్ హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వారికి 12% ప్రవేశాలను కల్పించింది.40% బీసీలకు కేటాయించిన గృహాలలో 10% గృహాలను మైనారిటీలకు (క్రిస్టియన్లు కలిపి) సాంఘిక సంక్షేమ శాఖ జీవో 90 తేదీ 24.9.2001 ద్వారా 10% శాతం గృహాలను మైనారిటీలకు కేటాయించింది. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లను కూడా వర్తింపజేస్తూ జీవో తెచ్చింది.

సామాజిక దురాచారాలైన అస్పృశ్యత, అంటరానితనాన్ని, మరియు అణచివేతను అధిగమించడానికి తమ పూర్వీకులు క్రైస్తవ మతానికి మారినా, ఆశించిన ఫలితాలు రాలేదని ప్రభుత్వానికి కొందరు వ్యక్తులు, సంస్థల నుంచి అభ్యర్థనలు, విజ్ఞప్తులు అందుతున్నాయి. క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారి సామాజిక ఆర్థిక పరిస్థితులు మరియు సామాజిక రుగ్మతలు అలాగే ఉండిపోయాయి. వెలివేసినట్లుగా గ్రామానికి దూరంగా నివసిస్తూ అవే ఆచార వ్యవహారాలను పాటిస్తూ ప్రతికూలతలను ఎదుర్కొంటున్నారు. చట్టబద్ధమైన రాయితీల విషయంలో దళిత క్రిస్టియన్లకు మరియు సిక్కుమతం, బౌద్ధమతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారి మధ్య వివక్ష ఉంది.

సమ్మిళిత విధానంతో సమాజంలోని అన్ని వర్గాల వారు అభివృద్ధి ఫలాలను అనుభవించాలన్న ఉద్దేశంతో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డు కులాల వారి విజ్ఞప్తులు సబబుగా భావించి మరియు వారు క్రైస్తవ మతం స్వీకరించిన తరువాత కూడా అస్పృశ్యత లాంటి దురాచారాలకు గురవుతున్నారని భావించి వారు సిక్కుమతం మరియు బౌద్ధమతంలోకి మారిన వారితో సమానంగా చూడాలని నిశ్చయించింది.

కావున క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారికి కూడా షెడ్యూల్డ్ కులాల హోదాను కల్పించడానికి అనువుగా రాజ్యాంగ సవరణ తేవాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇందువల్ల ఏ మతానికి చెందిన వారయినా సమాన హక్కులు, రక్షణ, మరియు రాయితీలు షెడ్యూల్డ్ కులాల వారితో సమానంగా పొందే అవకాశం ఏర్పడుతుంది.

(PAUSE)

The motion was adopted and the resolution was Passed.

GOVERNMENT BILLS:

1. THE ANDHRA PRADESH VALUE ADDED TAX (AMENDMENT) BILL, 2019. (L.A. BILL NO.10 OF 2019)

MR.SPEAKER: I shall now request the Minister for Finance and Planning, Commercial Taxes and Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019.

SRI YANAMALA RAMAKRISHNUDU (Minister for Finance and Planning, Commercial Taxes and Legislative Affairs): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, the Minister shall explain the salient features of the Bill.

4.20 PM

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా ఇది చాలా చిన్న బిల్లు. చాలా మందికి హెల్ప్ చేసే బిల్లు. ఇంతకు ముందు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరిగినప్పుడు దానిని రూ.4 చేయడం జరిగింది. దాని మీద పెట్రోల్ బంకు వాళ్లు, వినియోగదార్లు రిప్రజెంటేషన్స్‌ని సమర్పిండం జరిగింది. అదే విధంగా నేషనల్ లెవల్లో విపరీతంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతూ ఉంటే మనం కొద్దిగా రెస్పాండ్ కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1100 కోట్లు నష్టమైనప్పటికీ నాలుగు రూపాయలది రెండు రూపాయలకు తగ్గించిన సందర్భం. దానికి సంబంధించిన బిల్లుని పాస్ చేయాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Finance and Planning, Commercial Taxes and Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

2. DAMODARAM SANJIVAYYA NATIONAL LAW UNIVERSITY (AMENDMENT) BILL, 2019. (L.A. BILL NO. 1 OF 2019)

MR.SPEAKER: I shall now request the Minister for Rural Housing and I & PR to move the motion for taking into consideration Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019.

SRI KALAVA SRINIVASULU (MINISTER FOR RURAL HOUSING AND I & PR): Sir, I beg to move on behalf of the Minister for Law and Justice, Skill Development, Youth, Sports, Unemployment Benefits, NRI Empowerment and Relations:

"That the Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, ఇందులో చిన్న సవరణ ఉంది. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం చట్టం 2008లో 32వ చట్టంలో నిబంధనల క్రింద అత్యధిక జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తిని లేదా ఆయన నామ నిర్ధేశితుని

విశ్వవిద్యాలయ విజిటర్‌గా కలిగి ఉన్నాయి. అయితే ఆ చట్టంలో ఇలాంటి నిబంధన ఏది లేదు. అందువల్ల భారత సర్వోన్నత న్యాయ స్థాన ప్రధాన న్యాయమూర్తి లేదా భారత సర్వోన్నత న్యాయ స్థాన ప్రస్తుత న్యాయమూర్తుల నుండి ఆయన నామ నిర్ధేశితుడు విశ్వవిద్యాలయ విజిటర్‌గా ఉండవలెనని, అతడు విశ్వవిద్యాలయ వ్యవహారాలకు సంబంధించి ఏదైనా విషయముల పై నివేదికలు తెప్పించుకునే హక్కును కలిగి ఉండవలెనని విశ్వవిద్యాలయ సాధారణ కౌన్సిల్‌కు సిఫార్స్ సూచించవలెనని ప్రతిపాదిస్తున్నాము. దానితోబాటు ఈ దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 2015-16 వరకు ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కేటగిరీ క్రింద అభ్యర్థులను చేర్చుకున్నదని మరియు సదరు చట్టంలో 2016, 14 చట్టంలో సవరించబడిందని, దాని ప్రకారం మొత్తం మంజూరైన సీట్లలో 50 శాతం సీట్లు 1974 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం భర్తీ చేయబడవలెనని, అట్లాగే 40 శాతం అఖిల భారత ప్రాతిపదికన కేటాయించబడవలెనని మిగిలిన 10 శాతం విదేశీ పౌరులకు మరియు ప్రవాస భారతీయులకు కేటాయించబడవలెనని సాధారణ కౌన్సిల్ భావించింది. అయితే రెండు సంవత్సరాల నుంచి దరఖాస్తుదారులు లేనందువల్ల ఈ సీట్లు భర్తీ కాలేదు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టం 2008లోని 43వ పరిచ్ఛేదనాన్ని సవరించుటకు విదేశీ పౌరులు, భారత ప్రవాస భారతీయులతోసహా ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కేటగిరీని చేర్చాలని వారు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు సవరణలను తీసుకురావడానికి ప్రతిపాధించడమైనది. ఎందుకంటే, హైదరాబాద్‌లోని ఉన్నత న్యాయ స్థాన గౌరవ ప్రధాన న్యాయమూర్తి ఆదేశానుసారం ప్రభుత్వంచే విశ్వవిద్యాలయాలకు రూ.35 కోట్లను గ్రాంటుగా కేటాయిస్తున్నందువల్ల ఈ సవరణ అవసరమైనది. కాబట్టి దీనిని పరిగణనలోనికి తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: The question is:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Rural Housing and I & PR (on behalf of the Minister for Law and Justice) to move the motion for passing Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019.

SRI KALAVA SRINIVASULU (MINISTER FOR RURAL HOUSING AND I & PR): Sir, I beg to move on behalf of the Minister for Law and Justice, Skill Development, Youth, Sports, Unemployment Benefits, NRI Empowrment and Relations:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

3. THE ANDHRA PRADESH STATE COUNCIL FOR PHYSIOTHERAPY BILL, 2019. (L.A. BILL NO. 2 OF 2019).

MR.SPEAKER: I shall now request the Minister for Minority Welfare and Medical Education to move the motion for taking into consideration the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019.

SRI N.MD.FAROOK (MINISTER FOR MINORITY WELFARE AND MEDICAL EDUCATION): Sir, I beg to move.

"That the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, the Minister shall explain the salient features of the Bill.

శ్రీ ఎన్.ఎండి ఫరూక్(వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి) : స్పీకర్ సార్. ఇది ఫిజియోథెరపీ బిల్లు. దేహ సంబంధమైన చికిత్స రంగంలో విద్యా ప్రమాణాలను సమన్వయం గావించేందుకు మరియు నిర్ధారించేందుకు, మరియు ఫిజియోథెరపీ ప్రాక్టీస్‌ను క్రమబద్ధం చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిజియోథెరపిస్టుల కొరకు రిజిస్టరును నిర్వహించి, ఫిజియోథెరపీ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిలు ఏర్పాటును మరియు అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయాలకు నిబంధించుటకైన బిల్లు ఇది. గతంలో మన రాష్ట్రంలో మెడికల్ కౌన్సిల్ బిల్లు ఉంది.

పారామెడికల్ బోర్డు ఉంది. అదే విధంగా నర్సింగ్ కౌన్సిల్ కూడా ఉంది. దీనిమీద చట్టబద్ధత రావాలనే ముఖ్యఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు అవసరం కాబట్టి దీని మీది అజమాయిషి ప్రభుత్వంలో ఉండాలని ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. చిన్న బిల్లు దీనిని ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 51, Schedule Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 51, Schedule Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 51, Schedule Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Minority Welfare and Medical Education to move the motion for passing the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019.

SRI N.MD.FAROOK (MINISTER FOR MINORITY WELFARE AND MEDICAL EDUCATION): Sir, I beg to move.

"That the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019 be passed".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

4. THE ANDHRA PRADESH SRI SIMHACHALAM VARAHA LAKSHMI NARASIMHA SWAMY DEVASTANAM PANCHAGRAMALU (REGULARISATION

OF OCCUPATIONS OF HOUSES AND HOUSE SITES) BILL, 2019. (L.A. BILL NO. 3 OF 2019)

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Registration, Stamps & Endowments) to move the motion for taking into consideration the Andhra Pradesh Sri Simhachalam Varaha Lakshmi Narasimha Swamy Devastanam Panchagramalu (Regularisation of Occupations of Houses and House Sites) Bill, 2019.

SRI K.E. KRISHNA MURTHY, DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION, STAMPS & ENDOWMENTS): Sir, I beg to move

"That the Andhra Pradesh Sri Simhachalam Varaha Lakshmi Narasimha Swamy Devastanam Panchagramalu (Regularisation of Occupations of Houses and House Sites) Bill, 2019 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

4.30 PM

MR. SPEAKER: Motion moved. Now, the Deputy Chief Minister, Revenue will explain the salient features of the Bill.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి: అధ్యక్షా..........

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి: అధ్యక్షా............

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి: ఏమైనా మీరు అడుగుతారా..........

మిస్టర్ స్పీకర్: ఓ.కె. సత్యనారాయణ మూర్తి గారూ.............

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి): అధ్యక్షా, ప్రసంగించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు స్వాతంత్ర్యం వస్తే భారతదేశం ప్రజానీకం ఎంత ఆనందించారో ఇవాళ మా జిల్లాలో ఉన్న లక్ష కుటుంబాలు అంత ఆనందిస్తున్నాయి. ఇవాళ తమ దయ వలన, ముఖ్యంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దయ వలన, గౌరవ రెవెన్యూ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గారైన శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి గారి దయ వలన ఈ బిల్లు వల్ల లక్ష కుటుంబాలకు విముక్తి లభిస్తోంది. గత పద్దెనిమిది సంవత్సరాలుగా పేద వాళ్లు ఇళ్లు కూడా కట్టుకోలేనటువంటి పరిస్థితి మా దగ్గర ఉంది.

అధ్యక్షా, ఈరోజు నేను తమరికి చూపిస్తాను. ఈ బిల్లు గురించి ముందే ఈనాడు దినపత్రికలో వ్రాసారు. అక్కడ ఉండే పేద ప్రజలు తమ బిడ్డలకు పెళ్లి కూడా చేయలేనటువంటి పరిస్థితి ఉంది. అటువంటి కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. ఇళ్లు కూలిపోతే మరమ్మత్తులు కూడా చేసుకోలేనటువంటి పరిస్థితి అక్కడ నివాసం ఉండే పేదవాళ్లకు ఉంది.

అధ్యక్షా, ఇది యాక్చువల్‌గా ఆనాడు మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఈ సమస్య ఉన్నప్పుడు G.O.No. 578 ను జారీ చేసి రెగ్యులరైజేషన్ చేసుకోమని చెప్పి అవకాశం కల్పిస్తే, ఒక నాలుగు వేల కుటుంబాలు పనిని ప్రారంభించిన ప్రక్రియలో దుర్మార్గపు చర్య ఏమిటంటే, డా.రాజశేఖర రెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం, మా దరిద్రం, మా వినాశనానికి దారి తీసింది. ఆయన ముఖ్యమంత్రి అయినాక ఏదో కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందనేట్టుగా ఇంతకంటే మెరుగైన జి.వొ. జారీ చేస్తానని, పేదలకు అండగా ఉంటామని చెప్పి, ఆరోజు ఒక కమిటీ ఏర్పాటు చేసి దుర్మార్గపు చర్యగా ఈ రాష్ట్రంలో ఉన్న దేవాలయ భూములు అమ్మాలని, ఆయన ప్రక్రియ ప్రారంభించి ఆక్రమించాలని ప్రయత్నిస్తే, పీఠాధిపతులు 2005వ సంవత్సరంలో హైకోర్టుకు వెళ్లి స్టే తెస్తే, ఈరోజు వరకు హైకోర్టులో స్టే అనే ఒక నెపం మీద గత ప్రభుత్వం గత పదేళ్లుగా కనీసం ఆ భూములను రెగ్యులరైజేషన్ చేయడం గానీ, ఆ కేసు కోర్టులో ఏ దశలో ఉందని గానీ, అఫిడెవిట్ గానీ ఫైల్ చేయనటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు మొట్టమొదటి కేబినెట్‌లో, విశాఖపట్టణం నగరంలో జరిగిన కేబినెట్‌లో డెసిషన్ తీసుకుని తదనుగుణంగా కేసు న్యాయ స్థానంలో పెండింగ్‌లో ఉండటం వలన ఈ నాలుగేళ్లు రెవెన్యూ అధికారులు గానీ, ముఖ్యంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు గానీ అనేక సందర్భాల్లో మాట్లాడి మొత్తం మీద తుది దశకు తీసుకువచ్చారు.

అధ్యక్షా, ఈరోజు మా జిల్లాలో పరిస్థితి ఎట్లా ఉందంటే, నిన్నా, మొన్న పసుపు కుంకుమ పండుగ, పెన్షన్ల పండుగ కాగా ఇవాళ మాకు విముక్తి కల్గింది. ఎన్ని కుటుంబాలంటే చెప్పనలవి కాదు. నేను కూడా ఆ విషయంలో ఈ నాలుగున్నరేళ్లలో నరక యాతన పడ్డాను. నాతో పాటు జిల్లాలోని నా సహచర శాసనసభ్యులు ఆ యాతన అనుభవించాం. విముక్తి కల్గించినందుకు గానూ నిజంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఈ చట్టం అమలుకు ముందుకువచ్చి, తద్వారా అక్కడుండే పేద ప్రజానీకాన్ని విముక్తులను చేసేందుకు గానూ నేను నిజంగా వారికి పాదాభివందనం చేస్తున్నాను. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు) నిజంగా పాదాభివందనం చేస్తున్నాను. ఏదో రాజకీయం కోసం, రాజకీయ లబ్ధి కోసం కాదు. పేద కుటుంబాల కల సాకారమైంది. నా నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలున్నాయి. కలలోకూడా ఊహించలేదు. వాళ్ల ఏడుపులు నా కళ్లెదుటే మెదులుతూ ఉండేవి. పెళ్లిళ్లు కాని అమ్మాయిలతో వచ్చి నా దగ్గర ఏడుపులు ఏడ్చే వాళ్లు. అక్కడ ఉండే కుటుంబాలన్నీ చిన్న, మధ్య తరగతి కుటుంబాలే. కొందరైతే ఉన్న స్థలంలో కనీసం ఒక గది కూడా నిర్మించుకునే స్థోమతలేక, మరమ్మత్తులు కూడా చేసుకునే పరిస్థితిలో లేరు. ఈ చట్టం ద్వారా వాళ్లకు విముక్తి లభించే అవకాశం ఉంది. ఈ చట్టం సభ ముందుకు తెచ్చినందుకు నేను మనస్ఫూర్తిగా, నిజంగా నా జీవితం ధన్యమైంది ఈరోజున అని తెలియజేస్తున్నాను. 18 రోజుల పాటు నేను ఆమరణ నిరాహార దీక్ష చేశాను. దాని ఫలితంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గత సభలో తమరు అనుమతించారు. రెవెన్యూ శాఖ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు మాటిచ్చారు. అనుకున్న మాట ప్రకారంగా ఈరోజు ఈ రకమైన చట్టాన్ని తీసుకుని

వచ్చినందుకు మరొకసారి వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి గారిని సభాముఖంగా కోరుతున్నాను. ఎప్పుడెప్పుడని వెయ్యి కళ్లతో గత 18 సంవత్సరాలుగా పేద ప్రజానీకం ఎదురుచూస్తోంది. దయవుంచి సంబంధిత అధికారులకు సత్వరమే ఆదేశాలిచ్చి తమరు ఏదైతే కమిటీ వేస్తామన్నారో ఆ కమిటీని వేసి త్వరితగతిన ఏదైతే ఇండ్లు గానీ, ఇంటి స్థలాలు గానీ ఇప్పించవల్సిందిగా కోరుతున్నాను. నేను దయవుంచి రెవెన్యూ శాఖ ఉప ముఖ్యమంత్రి గారిని కూడా కోరుతున్నాను. ఇండ్ల స్థలాలను కొనుకున్నారు. వంద, యాభై గజాలు, ఇరవై గజాల ప్రకారం కొనుక్కుని కూతురుకు గానీ, కొడుకు గానీ ఇవ్వాలనే ఆలోచనతో, పెళ్లిళ్ల చేయాలనే ఆలోచనతో ప్రజానీకం ఉంది. దయవుంచి అక్కడ ఇండ్ల స్థలాలకు సంబంధించిన రెగ్యులరైజేషన్ గానీ, ఇండ్లు గానీ ఇచ్చే విషయంలో త్వరితగతిన తమరు కమిటీని constitute చేసి,వ వాళ్లకు విముక్తి కల్గించవల్సిందిగా వారిని కోరుకుంటూ, ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి గారికి పాదాభివందనం చేస్తూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణ బాబు గారూ..........

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు(విశాఖపట్టణం తూర్పు) : ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు విశాఖపట్టణం జిల్లాలో సింహాచలం భూముల్లో నివసించే పేద ప్రజలందరికీ శుభపరిణామం. ఈ నాలుగు సంవత్సరాలు అసెంబ్లీకి వచ్చినా గానీ ఈరోజు వచ్చినంత ఆనందం మా విశాఖపట్టణం జిల్లా ఎమ్మెల్యేలకు ఏ రోజు లేదు. ఆరోజు 19 ఆగస్టు మాసం, 2000 వ సంవత్సరంలో ప్రభుత్వం జి.వో. నంబర్: 578 ను తీసుకువచ్చి ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సుమారు 400 నుంచి 500 మందికి పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆ తరువాత రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చి ఆ జి.వో. ను రద్దు చేయడం వలన సుమారు ఈ పది, పదహేను సంవత్సరాల నుంచి ఆ సింహాచలం భూముల్లో నివసించే పేదవాళ్లు గానీ, వృద్ధులు గానీ అనేక మంది నానా ఇబ్బందులు పడి కమ్మలపాకల్లో, షెడ్డుల్లో ఉండి నానా ఇబ్బందులకు గురి అయినారు. నిజంగానే ఈరోజు ఆ భూముల్లో నివసించే పేదలందరికి కూడా మొదటిది సంక్రాంతి పండుగైతే, రెండవది పెన్షన్ల పండుగ, మూడవది పసుపు కుంకుమ పండుగ కాగా నాలుగవది ఈ బిల్లు సభ ముందుకు వచ్చి చట్టంగా అమలుకావడం. అందుకనీ ఆ ప్రజలందరి తరఫున, విశాఖపట్టణం జిల్లా ఎమ్మెల్యేందరి తరఫున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు కాబట్టి ప్రజా ప్రతినిధులు కూడా తగు సూచనలు చేస్తారు. వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఉదాహరణకు రేటు ఫిక్స్ చేసే విషయంలో గానీ, తదితర వాటిల్లో సూచనలు, సలహాలను తీసుకుని త్వరితగతిన గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి ఆయన చేతుల మీదుగా పేదలకు పట్టాలిప్పించవల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు .

మిస్టర్ స్పీకర్: వెంకటేష్ గారూ...... Be brief, please.

శ్రీ పెందుర్తి వెంకటేష్(రాజానగరం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ సింహాచలం భూములకు సంబంధించిన బిల్లును నేను కూడా స్వాగతిస్తున్నాను. ఎందుకంటే, కోరుకొండ నందలి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఇనాం భూములు కూడా ఇదే పరిస్థితిలో ఉన్నాయి. ఈ బిల్లును జి.వో. గా చేసేటప్పుడు ఆ కోరుకొండకు చెందిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఇనాం భూములు కూడా ఈ బిల్లులో వచ్చే విధంగా దానికి కూడా తగిన మార్కెట్ రుసుము చెల్లించే విధంగా చర్యలు తీసుకుని, వాళ్లందరికి కూడా ముఖ్యంగా రైతులకు అనడం కంటే కూడా అక్కడ ఒక గ్రామం ఏర్పడిపోయింది. అందరూ అక్కడ ఇండ్లు కట్టుకున్నారు. ఇండ్ల స్థలాలుగా ఆ భూమి ఏర్పడిపోయింది. ఆ ఇండ్ల స్థలాలకైనా పట్టాలిచ్చే విషయమై ముందుగా బిల్లులో ఏర్పాటుచేయవల్సిందిగా గౌరవ రెవెన్యూ శాఖ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారూ.......

